సంపుటి-12, సంచిక-3
15వ శాసనసభ
సమావేశము-X

వెల : రూ.17-00
మార్చి 18, 2023
శనివారం
(శక సంవత్సరము-1944
ఫాల్గుణ-26)

सत्यमेव जयते

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

విషయసూచిక

క్రమ సంఖ్య	విషయం	పేజీ నం.
1.	సభ ప్రారంభం (ఉ.గం.9.00లకు)	1
2.	వాగ్రూప ప్రశ్నలు-సమాధానాలు, సభా కార్యక్రమం	1 - 27
3.	ప్రతిపక్షసభ్యుల సస్పెన్షన్	27 - 28
4.	వాగ్రూప ప్రశ్నలు-సమాధానాలు కొనసాగింపు	28 - 42
5.	వాయిదా తీర్మానం తిరస్కరణ (తేది:17.03.2023నాటి ముఖ్యమంత్రిగారి ఢిల్లీ పర్యటనలో ప్రధాన మంత్రి మరియు హోంశాఖ మంత్రిగారితో చర్చించిన విషయాలను సభకు తెలియజేయుట గురించి)	42
6.	సభా సమక్షంలో ఉంచబడిన పత్రములు	42
7.	డిమాండ్స్ ప్రవేశపెట్టుట	43 - 44
8.	కోత ప్రతిపాదనలు ప్రవేశపెట్టుట	45
9.	డిమాండ్స్‌పై చర్చ	45 - 75
10.	కోత ప్రతిపాదనలు వీగిపోవుట	75 - 76
11.	డిమాండ్స్ ఆమోదం	76 - 77
12.	ప్రభుత్వ బిల్లులు ప్రవేశపెట్టుట 1. The Andhra Pradesh Dotted Lands (Updation in Re-Settlement Register) (Amendment) Bill, 2023. 2. The Andhra Pradesh Rights in Land and Pattadar Pass Books (Amendment) Bill, 2023. 3. The Andhra Pradesh (Andhra Area) Inams (Abolition and Conversion into Ryotwari) (Amendment) Bill, 2023.	77 - 79

13.ప్రభుత్వ బిల్లులపై చర్చ, ఆమోదం 79 - 83

4. The Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2023.

5. The Andhra Pradesh Para Veterinary and Allied Council Bill, 2023.

14. స్వల్ప వ్యవధి చర్చ 83 - 115

(ప్రపంచ పెట్టుబడిదారుల సదస్సు -పెట్టుబడులు-యువతకు నైపుణ్యాభివృద్ధి-ఉపాధి)

15. సభ వాయిదా (మ.గం.3.17ని.లకు) 115

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రిసైడింగ్ ఆఫీసర్స్ :

గౌరవ సభాపతి	:	శ్రీ తమ్మినేని సీతారాం
గౌరవ ఉప సభాపతి	:	శ్రీ కోలగట్ల వీరభద్ర స్వామి

అధికారులు :

కార్యదర్శి	:	శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ ఎం.విజయరాజు శ్రీ పి.వి.సుబ్బారెడ్డి
ఉప కార్యదర్శులు	:	శ్రీ కె.రాజ కుమార్ శ్రీమతి ఆర్.వనితారాణి శ్రీ కె.వెంకటేశ్వరరావు శ్రీ డి.జగన్‌మోహన్‌రావు
సహాయ కార్యదర్శులు	:	శ్రీమతి కె.భారతి శ్రీమతి డి.విజయ కుమారి శ్రీమతి జి.భారతలక్ష్మి శ్రీ ఆర్.శ్రీనివాసరావు శ్రీమతి వై.వి.రజని శ్రీ వి.విశ్వనాథం శ్రీ ఎం.ఈశ్వరరావు శ్రీమతి ఎస్.ఇందిరా కుమారి శ్రీ డి.వి.రమణయ్య శ్రీ వి.బిక్షం
చీఫ్ రిపోర్టర్	:	శ్రీమతి ఆర్.ఎస్.శైలజ

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

శనివారం, మార్చి 18, 2023

(సభ ఉదయం గం.9.00లకు ప్రారంభమైనది – గౌరవ సభాపతి అధ్యక్ష స్థానం వహించారు.)

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU) (టెక్కలి): (మైకు లేకుండా) అధ్యక్షా, మేము అత్యంత ప్రాధాన్యత గల అంశంపై వాయిదా తీర్మానం ఇచ్చాము. దానిపై మాట్లాడేందుకు అనుమతించండి సార్.

MR.SPEAKER: Now, Question Hour. Question No.1788, పంటలపై మాండూస్ తుపాను ప్రభావం.

ప్రశ్న నెం.1788 (31) <u>పంటలపై మాండస్ తుపాను ప్రభావం</u>

సర్వశ్రీ ఏలూరి సాంబశివరావు, పయ్యావుల కేశవ్, డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ఎం.ఎల్.ఏ.లు.,

గౌరవనీయులైన హోం శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారాన్ని తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో మాండూస్ తుపాను కారణంగా రైతులు తమ వ్యవసాయ, వాణిజ్య మరియు ఉద్యానవన పంటలను నష్టపోయారని ప్రభుత్వం దృష్టికి తేవడమయిందా;

ఆ) అయితే, జిల్లా వారీగా పంటల వారీగా విస్తీర్ణం మరియు నష్టం వివరాలు;

ఇ) నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన హోంశాఖ మంత్రి గారి తరఫున వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి (శ్రీ కాకాణి గోవర్ధన్ రెడ్డి):

అ) అవునండీ.

ఆ) జిల్లావారీగా, పంటల వారీగా వివరాలు అనుబంధం I నుండి IIIలో జత చేయటం జరిగింది.

ఇ) పంట నష్టపరిహారం రూ.76,98,70,000లు అందించడం, 17,669 మంది రైతులకు 13,206 క్వింటాళ్ల కంటింజెంట్ విత్తనాలను 80శాతం రాయితీపై సరఫరా చేయడం మరియు నష్టాన్ని తగ్గించేందుకు విద్య మరియు అవగాహన ప్రచార కార్యక్రమాలతో సహా బాధిత రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది.

అనుబంధం - I (వ్యవసాయ పంటలు)

మాండూస్ తుఫాను కారణంగా జిల్లాల వారీగా నష్టపోయిన వివరాలు :

వరుస సంఖ్య	జిల్లా పేరు	రైతుల సంఖ్య	పంట నష్టాలు (హెక్టార్లు)	ఉత్పాదక రాయితీ (లక్షలలో)
1.	బాపట్ల	32647	17944.80	2658.66
2.	ప్రకాశం	28559	25259.12	2550.48
3.	గుంటూర్	6894	4717.79	700.62
4.	కృష్ణా	3445	1664.71	249.71
5.	నంద్యాల	1966	1568.02	162.53
6.	ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు	950	786.293	81.36
7.	వైఎస్ఆర్ కడప	776	454.39	65.71
8.	తిరుపతి	554	277.56	40.59
9.	అన్నమయ్య	876	243.01	36.18
10.	చిత్తూరు	782	257.75	35.87
11.	అనంతపురం	209	155.37	22.74
12.	అనకాపల్లి	156	125.48	18.82
13.	యన్‌టిఆర్	499	107.52	16.13
14.	శ్రీ సత్య సాయి	192	99.53	14.15
15.	డా. బిఆర్.అంబేద్కర్ కోనసీమ	14	5.32	0.80
వెరశి మొత్తం		78519	53666.665	6654.33

అనుబంధం - II (వ్యవసాయ పంటలు)

మండూస్ తుఫాన్ కారణంగా దెబ్బతిన్న పంటల వారీ ప్రాంతాలు క్రింది విధంగా ఉన్నాయి. :

వరుస సంఖ్య	జిల్లా పేరు	రైతుల సంఖ్య	పంట నష్టాలు (హెక్టార్లు)	ఉత్పాదక రాయితీ (లక్షలలో)
1.	వరి	46481	25762.15	3864.322
2.	మినుము	18797	15606.04	1560.604
3.	బొబ్బర్లు	6236	5526.95	552.695
4.	పొగాకు	4815	5257.31	525.731
5.	జొన్న	931	765.14	52.030
6.	ప్రత్తి	243	208.65	31.298
7.	మొక్కజొన్న	504	244.21	30.526
8.	వేరుశనగ	330	143.17	21.476
9.	శనగ	80	74.64	7.464
10.	పెసలు	41	40.35	4.035
11.	చెరకు	19	12.21	1.832
12.	కందులు	18	14.96	1.496
13.	నువ్వులు	6	3.80	0.258
14.	సోయాబీన్	4	2.45	0.245
15.	ఆముదం	2	2.69	0.183
16.	రాగి	12	1.95	0.132
మొత్తం (పంటలు)		78519	53666.66	6654.33

అనుబంధం - III (ఉద్యానవన పంటలు)

మాండూస్ తుఫాను కారణంగా దెబ్బతిన్న పంటలు జిల్లాల వారీగా మరియు పంటల వారీగా వివరాలు క్రింది విధంగా ఉన్నాయి :

వరుస సంఖ్య	జిల్లా పేరు	పంట పేరు	33 శాతం పైగా దెబ్బ తిన్నప్రాంతం	ఉత్పాదక రాయితీ (రూ. లక్షలలో)	దెబ్బతిన్న మొత్తం రైతుల సంఖ్య
1	2	3	4	5	6
1	డిహెచ్ఓ ప్రకాశం	మిరప	1362.06	204.31	2419
		కూరగాయలు	45.09	6.76	65
		కొత్తిమీర	42.12	3.16	63
		అరటి	1.83	0.46	7
		బొప్పాయి	4.5	0.68	4
	మొత్తం		1455.6	215.36	2558
2	డిహెచ్ఓ బాపట్ల	కూరగాయలు	0.2	0.03	1
		మిరప	862.76	129.41	1701
	మొత్తం		862.96	129.44	1702
3	డిహెచ్ఓ గుంటూరు	మిరప	1864.42	279.66	2877
	మొత్తం		1864.42	279.66	2877
4	డిహెచ్ఓ నెల్లూరు	మిరప	1190.14	178.52	2407
		అరటి	1	0.25	3
		తమలపాకు	4.37	3.28	47
		పూవులు	1.63	0.24	4
		బొప్పాయి	43.46	6.52	44
		టమోటా	0.7	0.11	2
		కూరగాయలు	45.79	6.87	108
		పుచ్చకాయ	2.32	0.35	2
	మొత్తం		1289.41	196.13	2617
5	డిహెచ్ఓ చిత్తూరు	టమోటా	197.53	29.63	480
		కూరగాయలు	112.95	16.94	263
		మిరప	77.56	11.63	324
		కొత్తిమీర	3.24	0.24	8

		పుచ్చకాయ	18.8	2.82	47
		బొప్పాయి	5.9	0.89	9
		అరటి	6.8	1.7	22
		మామిడి	0.8	0.16	2
		తమలపాకు	0.35	0.26	6
		పూవులు	15.51	2.33	46
	మొత్తం		439.44	66.6	1207
6	డిహెచ్ఓ అన్నమయ్య	అరటి	208.87	52.22	297
		కూరగాయలు	29.21	4.38	68
		మిరప	2.87	0.43	9
		పూవులు	44.17	6.63	108
		బొప్పాయి	2.6	0.39	2
		టమోటా	144.23	21.63	293
		పుచ్చకాయ	3.94	0.59	7
		కర్బూజ	1.63	0.24	3
		కొత్తిమీర	0.8	0.06	3
	మొత్తం		438.32	86.58	790
7	డిహెచ్ఓ తిరుపతి	అరటి	37.76	9.44	63
		రేగు	0.6	0.12	2
		కూరగాయలు	20.11	3.02	54
		మిరప	208.74	31.31	565
		పూవులు	2.79	0.42	10
		జామ	0.4	0.08	1
		నిమ్మ	0.5	0.1	1
		మెలాన్స్	1.5	0.23	1
		బొప్పాయి	2	0.3	3
		టమోటా	12.19	1.83	30
		పసుపు	0.36	0.05	2
		పుచ్చకాయ	4.68	0.7	5
	మొత్తం		291.63	47.6	737
8	వై.ఎస్.ఆర్.జిల్లా	అరటి	22.7	5.68	30
		కూరగాయలు	1.2	0.18	1

		మిరప	1.54	0.23	3
		పూవులు	1.8	0.27	2
		ఉల్లి	8.07	1.21	9
		బొప్పాయి	2.62	0.39	5
		టమోటా	7.25	1.09	12
	మొత్తం		45.18	9.05	62
9	డిహెచ్‌ఓ నంద్యాల	మిరప	11.87	1.78	21
		ఉల్లి	1.2	0.18	3
	మొత్తం		13.07	1.96	24
10	శ్రీసత్యసాయి	అరటి	5.38	1.35	6
		కూరగాయలు	1.33	0.2	3
		మిరప	7	1.05	7
		కర్బూజ	1	0.15	2
		బొప్పాయి	1.3	0.2	1
		టమోటా	14.04	2.11	13
		పుచ్చకాయ	1.2	0.18	2
	మొత్తం		31.25	5.23	34
11	అనంతపురము	అరటి	1.5	0.38	4
		మిరప	4.58	0.69	7
		కొత్తిమీర	16.49	1.24	11
		కర్బూజ	0.94	0.14	1
		టమోటా	10.13	1.52	9
	మొత్తం		33.64	3.96	32
	వెరసి మొత్తం		6764.92	1041.57	12640

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU): (లేచి నిలబడి) అధ్యక్షా, వాయిదా తీర్మానం తీసుకోండి సార్.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ఏ తీర్మానం తీసుకోవాలో, తీసుకోకూడదో అది చైర్ నిర్ణయిస్తుంది. మీరు డిమాండ్ చేయకండి. దయచేసి మీరు కూర్చోండి.

శ్రీ ఏలూరి సాంబశివరావు, డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి గారు......

(గౌరవ సభాపతి పిలిచిన ఇరువురు సభ్యులు సభలో ఉన్నప్పటికీ స్పందించలేదు.)

MR.SPEAKER: Question No.1915 on Promotions of Police Constables is deemed to have been answered.

<u>PROMOTIONS OF POLICE CONSTABLES</u>

L.A.Q No.1915(32)

Sri Alla Rama Krishna Reddy, M.L.A

Will the Minister for Home be pleased to state:

a. Whether it has been brought to the notice of the Government the irregularities taken place in promotions, particularly in Constable Promotions in the APSP-6th Battalion, Mangalagiri; and
b. If so, the steps taken by the Government to resolve the irregularities?

<u>MINISTER FOR HOME AND DISASTER MANAGEMENT (SMT. TANETI VANITHA):</u>

a. No Sir.

   The promotions to the category of Police Constables as Head Constables particularly in 6th Battalion, APSP, Mangalagiri, are being given as per the norms issued in G.O.Ms.No.85, Home Department, dated:28.04.1997.

b. Does not arise.

(ప్రధాన ప్రతిపక్ష పార్టీ సభ్యులు సర్వశ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు, డా.డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి, బెందాళం అశోక్, ఏలూరి సాంబశివరావు, వెలగపూడి రామకృష్ణ బాబు, పి.జి.వి.ఆర్. నాయుడు, మంతెన రామరాజు, శ్రీమతి ఆదిరెడ్డి భవాని, నిమ్మకాయల చినరాజప్ప, గద్దె రామ్మోహన్ తదితరులు 'విశాఖ రైల్వే జోన్ తెచ్చారా?' 'వెనుకబడ్డ జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజి తెచ్చారా?' 'దుగిరాజపట్నం తెచ్చారా?' అని రాసి ఉన్న ప్లకార్డులు పట్టుకుని పోడియం వద్దకు వచ్చి సభకు అంతరాయం కలిగించసాగారు.)

(పోడియం వద్దనున్న ప్రతిపక్ష సభ్యులు శ్రీ వెలగపూడి రామకృష్ణ బాబు మాట్లాడుతూ సార్, ఢిల్లీ వెళ్లి జగన్ గారు ఏమి తెచ్చారో చెప్పమనండని, శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ సార్, మన జిల్లాకు నిధులు రాలేదు, దానిపై చర్చించండని గౌరవ సభాపతితో అన్నారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): నేను సభ్యుల పేర్లు పిలిచాను కదా! వారు అప్పుడు మాట్లాడలేదు. వారికి అవసరం లేదు.

(పోడియం వద్ద నిలబడి ఉన్న ప్రధాన ప్రతిపక్ష పార్టీ సభ్యులు సభకు అంతరాయం కలిగించసాగారు.)

ప్రతి రోజూ సభకు అంతరాయం కలిగించడం కరెక్టు కాదు. సభ్యులు బాధ్యతగా వ్యవహరించాలి.

(ప్రధాన ప్రతిపక్ష పార్టీ సభ్యులచే సభలో తీవ్ర అంతరాయం)

మీకు కామన్ సెన్స్ ఉందా? మీరు మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి.

(సార్, ఇంతకన్నా ప్రాధాన్యత గలిగిన అంశం ఏముందని శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు గౌరవ సభాపతితో అన్నారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ఇదొక్కటే కాదు.. రాష్ట్రానికి సంబంధించి చాలా ప్రాధాన్యత కలిగిన అంశాలున్నాయి. దయచేసి మీరంతా కూర్చోండి.

(సార్, పోలవరం ప్రాజెక్టు, వెనుకబడిన జిల్లాల అభివృద్ధి ప్రాధాన్యత గల అంశాలు కాదా అని శ్రీ వెలగపూడి రామకృష్ణ బాబు అన్నారు)

MR.SPEAKER: Now Question No.1888

ప్రశ్న నెం. 1888 (40) **మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ విభాగంలో ఖాళీలు**

శ్రీమతి నాగులపల్లి ధనలక్ష్మి, శ్రీమతి కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, శ్రీమతి ఉండవల్లి శ్రీదేవి, శ్రీమతి కంగాటి శ్రీదేవి, శ్రీమతి జొన్నలగడ్డ పద్మావతి, ఎం.ఎల్.ఎ.లు.

గౌరవనీయులైన మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారాన్ని తెలియజేస్తారా;

అ) ఇప్పటివరకు మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖలో ప్రభుత్వం భర్తీ చేసిన ఖాళీల సంఖ్య వివరాలేమిటి; మరియు

ఆ) 2014 నుండి 2019 వరకు ప్రభుత్వం భర్తీ చేసిన ఖాళీల సంఖ్య వివరాలేమిటి?

గౌరవనీయులైన మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి కె.వి. ఉష శ్రీచరణ్):

అ) 2019-2020 నుండి ఇప్పటివరకు భర్తీ చేయబడిన ఖాళీల వివరాలు

వరుస సంఖ్య	వర్గం	గౌరవ వేతనం	రెగ్యులర్	అవుట్ సోర్సింగ్	కాంట్రాక్ట్	మొత్తం
1.	అంగన్‌వాడీ	10833	0	0	0	10833

	వర్కర్లు/ఏడబ్ల్యుహెచ్					
2.	సూపర్‌వైజర్లు	0	771	0	0	771
3.	సిడిపిఓలు/ఏసిడిపిఓలు	0	130	0	0	130
4.	ఏపిడి/ఏడి/పిడి/జెడి/ ఆరెజెడి/ఏఓ/ఏఏఓ	0	23	0	0	23
5.	మినిస్టీరియల్ సిబ్బంది	0	61	0	0	61
6.	క్లాస్-4	0	3	3	123	129
7.	ఎస్ఆర్‌సిడబ్ల్యు/ఓఎస్‌సి డివిసెల్/ఐసిపిఎస్/ఎన్ఎన్ఎం	0	0	43	138	181
	మొత్తం	**10833**	**988**	**46**	**261**	**12128**

ఆ) 2014-15 నుండి 2019 వరకు భర్తీ చేయబడిన ఖాళీల వివరాలు.

వరుస సంఖ్య	వర్గం	గౌరవ వేతనం	రెగ్యులర్	అవుట్ సోర్సింగ్	కాంట్రాక్ట్	మొత్తం
1.	అంగన్‌వాడీ వర్కర్లు/ఏడబ్ల్యుహెచ్	2375	0	0	0	2375
2.	సూపర్‌వైజర్లు	0	546	0	3	549
3.	సిడిపిఓలు/ఏసిడిపిఓలు	0	70	0	0	70
4.	ఏపిడి/ఏడి/పిడి/జెడి/ ఆరెజెడి/ఏఓ/ఏఏఓ	0	16	0	0	16
5.	మినిస్టీరియల్ సిబ్బంది	0	90	5	63	158
6.	క్లాస్-4	0	17	38	157	212
7.	ఎస్ఆర్‌సిడబ్ల్యు/ఓఎస్‌సి డివిసెల్/ఐసిపిఎస్/ఎన్ఎన్ఎం	0	0	0	638	638
	మొత్తం	**2375**	**739**	**43**	**861**	**4018**

శ్రీమతి కొట్టగుల్లి భాగ్యలక్ష్మి (SMT. KOTTAGULLI BHAGYA LAKSHMI)(పాడేరు): అధ్యక్షా, మేము అడిగిన ప్రశ్నలకు చాలా క్లుప్తంగా మంత్రిగారు సమాధానం చెప్పినందుకు మీద్వారా వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. వ్యవసాయం, విద్య, వైద్య రంగంతో పాటు మహిళా, శిశు

సంక్షేమ శాఖకు కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు నేడు ఎంత ప్రాధాన్యతనిస్తున్నారో గౌరవ మంత్రి గారు ఈ సభ ద్వారా తెలియజేయడం జరిగింది.

ఉ.9.10

తల్లి గర్భం దాల్చిన దగ్గర నుండి తన బిడ్డకు జన్మనిచ్చేంత వరకు, పాలిచ్చే తల్లులకు పూర్తి స్థాయిలో పోషణ, సమృద్ధిగా ఉండాలనే ఉద్దేశంతోనే గౌరవ ముఖ్యమంత్రి గారు సంపూర్ణ పోషణ కాన్సెప్ట్ తీసుకొచ్చారు. గిరిజన ప్రాంతంలో నివశించే మహిళలు చాలా బలహీనంగా ఉంటారు, పౌష్టికాహార లోపంతో ఇబ్బందులు పడుతున్నారని సంపూర్ణ పోషణ, సంపూర్ణ పోషణ ప్లస్‌ను కూడా తీసుకొచ్చారు. ఇది చాలా గొప్ప విషయం. తల్లులు పూర్తి స్థాయి పోషకాహారం తీసుకోవడం వలన ఆరోగ్యవంతులైన బిడ్డకు జన్మనిస్తారని, తద్వారా ఆ కుటుంబంతోపాటు ఆరోగ్యకరమైన సమాజం ఏర్పడగలదని గౌరవ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి గారు సంకల్పించి ఒక చక్కటి కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంతకు మునుపు గౌరవ మంత్రి గారు సమాధానం చెబుతూ గత ప్రభుత్వంలో ఉన్న సిబ్బందిని మూడింతలు రెట్టింపు చేశామన్నారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖలో సుమారు 12,123 పోస్ట్‌ల నియామకం చేయడం ద్వారా Grass root levelలో Government ambitions మేరకు రాష్ట్రంలోని ఏ ఒక్క గర్భిణీ స్త్రీ, శిశువు పోషకాహారలోపంతో ఉండకూడదు, proper nutritionతో చక్కగా పెరగాలనే ఉద్దేశంతో ఇటువంటి కార్యక్రమాన్ని తీసుకొచ్చారు. గత ప్రభుత్వంలో శిథిలావస్థ దశకు చేరుకున్న గ్రామ, పట్టణ ప్రాంతాల్లోని అన్ని అంగన్వాడీ కేంద్రాలను, ఆసుపత్రులను, పాఠశాలలను నాడు-నేడు కార్యక్రమం క్రింద పునరుద్ధరించే పనులు చేస్తున్నాం. గౌరవ ముఖ్యమంత్రి గారి ఆలోచన మేరకు ప్రజా ప్రతినిధులుగా తామంతా గడప, గడపకు వెళ్లాలనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాము.

మారుమూల గిరిజన ప్రాంతాలకు, తండాలకు కొండలు ఎక్కి, వాగులు దాటుకుంటూ మేము వెళుతున్న సందర్భంలో చాలా చోట్ల అంగన్వాడీ భవనాలు లేనట్లు గుర్తించాము. అక్కడ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ బడ్జెట్‌లోనే మా గిరిజన ప్రాంతాల వారికి అవసరమైన మినీ, కొత్త అంగన్వాడీ భవనాలు నిర్మించేందుకు కావలసిన నిధులు కేటాయించాలని తమ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

(ముఖ్యమంత్రి గారి ఢిల్లీ పర్యటనపై సభలో చర్చ జరగాలంటూ పోడియం ముందున్న ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేయసాగారు)

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ **(SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING, COMMERCIAL TAXES, SKILL DEVELOPMENT,**

TRAINING AND LEGISLATIVE AFFAIRS): అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారి ఢిల్లీ పర్యటన గురించి చెబుతాను. వారికి వినే ఓపిక ఉందో లేదో.. ప్రతి రోజు సభకు రావడం, ఎప్పుడెప్పుడు సస్పెండ్ చేస్తారు, సస్పెండ్ చేస్తే వెళ్లిపోదామనే ఒక రకమైన ఆశ వారిది. వారు ఆశా జీవులు. ముఖ్యమంత్రి గారి ఢిల్లీ పర్యటనపై వారు చర్చించి అందులో వారు పాల్గొనాలని అనుకుంటే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు 30 సార్లు ఢిల్లీ వెళ్లారు. 30 చర్చలు జరుపుకుందామా? ముఖ్యమంత్రి గారు ఢిల్లీ పర్యటన ఎక్కువ శాతం రాష్ట్ర పునర్విభజన చట్టంలో పొందుపర్చబడి, ఇంకా పెండింగ్‌లో ఉండి పరిష్కారం కాని అంశాలపై చర్చించేందుకే ఢిల్లీ వెళ్లారు. గత ప్రభుత్వం కేంద్రంలోని ఎన్‌డీఏ ప్రభుత్వంలో భాగస్వాములుగా పని చేసినప్పటికీ, పెండింగ్‌లో ఉంచిన అంశాలపై చర్చించేందుకే ఢిల్లీకి వెళ్లవలసి వచ్చింది. పోలవరం ప్రాజెక్ట్ పనులు సగభాగం కూడా పూర్తి చేయకుండా నట్టేట్లో వదిలేసిన పాపం గత ప్రభుత్వానిదే. పోలవరం జాతీయ ప్రాజెక్టు అయినందున అంచనాలు పెంచుకునేందుకు గౌరవ ముఖ్యమంత్రి గారు ఢిల్లీ వెళ్లి అడగడం జరిగింది. ఈ విషయం కూలంకషంగా చర్చిద్దాము. పోలవరం ప్రాజెక్ట్‌లో ఎందుకు గ్యాప్‌లు పెట్టారు, ఎందుకు scouring జరిగింది, ఎందుకు రంధ్రాలు పడ్డాయో చర్చిద్దామా అధ్యక్షా. 2014-2019 వరకు దాదాపు రూ.17వేల కోట్లు పరిమితి దాటి వారి ప్రభుత్వంలో అప్పు చేస్తే , అది మాకు సంబంధం లేదు, 14వ ఆర్థిక సంఘం సిఫార్స్‌కు సంబంధించింది అంటున్నారు. గత ప్రభుత్వానికి సంబంధించింది, ఆర్థిక సంఘం సిఫార్స్‌లు మాకు సంబంధం లేదు అన్నారు కాబట్టి 15వ ఆర్థిక సంఘం కాలంలో మాకు నిధులు ఇవ్వాలని కోరాము. విషయాలన్నింటిపై సమగ్ర చర్చ జరుపుకుందాం. గౌరవ ముఖ్యమంత్రి గారు రాష్ట్ర ప్రయోజనాలపై మాట్లాడతారు. ముఖ్యమంత్రులు ఢిల్లీ వెళ్లిన విషయంపై చర్చించడం ఎక్కడన్నా జరుగుతుందా? వారు మాట్లాడేదానికి అర్థం లేదు. వాయిదా తీర్మానం అంటున్నారు, అసలు వాయిదా తీర్మానం అంటే ఏమిటి? ఏదైనా జరగరానిది జరిగితే, ఆ విషయంపై అత్యవసరంగా చర్చించేందుకు వాయిదా తీర్మానం తీసుకొస్తారు. గౌరవ ముఖ్యమంత్రి గారు ఢిల్లీకి వెళ్లిన విషయంపై వాయిదా తీర్మానం ఎవరన్నా కోరుతారా? పోడియం ముందున్న ప్రతిపక్ష సభ్యులలో సీనియర్ సభ్యులు కొందరున్నారు. వారికి తెలియదా ఆ విషయం. వారు ఎంతటి జ్ఞానవంతులు? చాలా ఆశ్చర్యంగా ఉంది. 2014-2019 మధ్య కాలంలో ఎన్నో విధాలుగా అప్పటి ప్రభుత్వం ఫెయిల్ అయింది. పునర్విభజనకు సంబంధించిన చాలా అంశాలు పెండింగ్‌లో ఉన్నాయి. ఎన్నిసార్లు ఢిల్లీకి వెళ్లారు, ఎందుకు వెళ్లారు, రాత్రికి రాత్రి హైదరాబాద్ నుండి ఎందుకు పరిగెత్తుకుంటూ వచ్చారన్న విషయాలన్నింటినీ చర్చకు తీసుకుందాం, చర్చించుకోవచ్చు. ఇవన్నీ ఉన్నందుకే ఈ నాటి ప్రతిపక్ష పార్టీ స్థితి ఇలా ఉంది. దయచేసి వారి స్థానాలకు వెళ్లి కూర్చోమని తమద్వారా మనవి చేస్తున్నాను. స్కూలు విద్యార్థులు ఉదయాన్నే స్కూలుకు వెళ్లి

ప్రేయర్‌కు హాజరైనట్లుగా రోజూ ఉదయాన్నే సభకు వచ్చి, పోడియం దగ్గర చేరి సభ జరగకుండా ఆటంక పరచటం ఎందుకు? నిన్నటి తరహాలో వారికి కేటాయించిన సమయం కన్నా కొంత ఎక్కువ సమయం తీసుకోమనండి అధ్యక్షా, మా సమయాన్ని కొంత తగ్గించి అయినా వారు మాట్లాడేందుకు ఆ సమయం ఇచ్చినా మాకు అభ్యంతరం లేదు. సీఎంగారి ఢిల్లీ పర్యటన మీద వాయిదా తీర్మానం అడుగుతున్నారు అసలు వాయిదా తీర్మానం అంటే అర్థం తెలుసా అని మీ ద్వారా వాళ్లను అడుగుతున్నాను. వారి విధానం ఎలా ఉందంటే మీరు టిఫిన్ ఏమి తిన్నారో చెప్పండి అనే విషయంపై వాయిదా తీర్మానం ఇచ్చేటట్లున్నారు. దయచేసి వారి స్థానాలకు వెళ్లి కూర్చోవాల్సిందిగా తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): దయచేసి కూర్చోండి.

(బడ్జెట్ సమావేశాలు జరుగుతుండగా, ఆదివారం కూడా సభను నిర్వహించుకోనున్నందున గౌరవ ముఖ్యమంత్రి గారు ఢిల్లీ వెళ్లాల్సినంత అత్యవసరం ఏంటి అధ్యక్షా అని పోడియం ముందున్న ప్రతిపక్ష సభ్యులు శ్రీ కె.అచ్చెన్నాయుడు అన్నారు)

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING, COMMERCIAL TAXES, SKILL DEVELOPMENT, TRAINING AND LEGISLATIVE AFFAIRS): అధ్యక్షా, తమ అధ్యక్షతన జరిగిన బీఏసీలో గౌరవ ప్రతిపక్ష మరియు బీఏసీలో సభ్యులు కె.అచ్చెన్నాయుడు గారు సోమవారం సభకు సెలవు ఇచ్చుకుని ఆదివారం కావాలంటే సభను నిర్వహించుకుందామని కోరారు కదా అధ్యక్షా! వారి మాటను గౌరవించి ఆదివారం కూడా సభను నిర్వహించుకునేందుకు తమరు, గౌరవ ముఖ్యమంత్రి గారు అంగీకరించారు. ఆ విషయం గౌరవ సభ్యులకు తెలియదా? పోడియం ముందున్న ప్రతిపక్ష సభ్యుల్లో గౌరవ సభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు గారేమో కాదంటారు, అచ్చెన్నాయుడు గారేమో అవును, ఆదివారం సభ నిర్వహించమని అడిగానని ఒప్పుకుంటున్నా అన్నారు. ఆ విధంగా ప్రతిపక్ష సభ్యుల తీరు ఉంది.

(పోడియం ముందున్న ప్రతిపక్ష సభ్యులు వారిచ్చిన వాయిదా తీర్మానంపై సభలో చర్చ చేపట్టాలని కోరసాగారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): దయచేసి వెళ్లి కూర్చోండి.

ఉ.9.20

(అప్పటికే పోడియం, వెల్‌వద్దనున్న ప్రతిపక్ష సభ్యులు "అసెంబ్లీ జరుగుతున్నప్పుడు సిఎం అత్యవసరంగా దిల్లీ వెళ్లి ఏమి తెచ్చారు, విశాఖ రైల్వే జోన్ తెచ్చారా" అని రాసి ఉన్న ప్లకార్డులతో నిలబడి, సిఎం దిల్లీ పర్యటనపై చర్చ జరగాలంటూ నినాదాలు చేయసాగారు)

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING, COMMERCIAL TAXES, SKILL DEVELOPMENT, TRAINING AND LEGISLATIVE AFFAIRS): అధ్యక్షా, అచ్చెన్నాయుడుగారు one of the senior Members, మంత్రిగా కూడా పనిచేశారు. ఫోర్ టైమ్స్, ఫైవ్ టైమ్స్ ఎమ్మెల్యే అనుకుంటాను. ఎక్కడైనా, ఎవరైనా సిఎం గారి దిల్లీ పర్యటన మీద వాయిదా తీర్మానం ఇస్తారా? అసలు దేశ చరిత్రలో చూడండి. ఈ రాష్ట్రంలోనే కాదు, నాకు తెలిసి ఒక ముఖ్యమంత్రి పర్యటన మీద వాయిదా తీర్మానం ఇచ్చిన జ్ఞానవంతులు, గుణవంతులు వీళ్లు తప్ప దేశ చరిత్రలో ఎవరూ ఉండరు. ఎవరైనా ఈ విధంగా వాయిదా తీర్మానం ఇస్తారా? దీనికి ఇంత సమయం వృథానా?

ఇంకొకటి అధ్యక్షా, వాళ్లకు సంబంధించిన సమయం, వాళ్లకు సంబంధించిన సదుపాయాలను లక్షణంగా, సంతోషంగా over and above వాడుకుంటున్నారు.... ఇట్లా సభను ప్రతి రోజూ disturb చేయడం.

(సభాపతి చైర్ వద్దనున్న ప్రతిపక్ష సభ్యులు విశాఖ రైల్వే జోన్ ఏది, ప్రత్యేక ప్యాకేజీ ఏది సర్ అన్నారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ప్రశ్న నం.1789

ప్రశ్న నం.1789 (33) **రాష్ట్రంలో చుక్కల భూములు**

సర్వశ్రీ అశోక్ బెందాళం, అనగాని సత్యప్రసాద్, డా.నిమ్మల రామానాయుడు, డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి – ఎమ్మెల్యేలు.

గౌరవనీయులైన రెవెన్యూ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలో చుక్కల భూముల పేరుతో అవకతవకలు జరుగుతున్నాయన్న విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకురావడమయిందా?

ఆ). 2019 నుండి ఇప్పటివరకు చుక్కల భూములుగా ప్రభుత్వం ద్వారా ప్రకటించబడిన ఎకరాల విస్తీర్ణం గల భూమి జిల్లా వారీ వివరాలు మరియు

ఇ) చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు బాధ్యులైన వారిపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన రెవెన్యూ శాఖ మంత్రి (ధర్మాన ప్రసాదరావు)ః

అ) చుక్కల భూముల పేరిట ఎటువంటి అవకతవకలు జరగలేదు.

ఆ) 2019 నుండి ఇప్పటివరకు ఎటువంటి అదనపు భూమిని చుక్కల భూమిగా ప్రభుత్వం ప్రకటించిలేదు.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(గౌరవ సభాపతి స్థానం వద్దనున్న ప్రతిపక్ష సభ్యుల నినాదాలు కొనసాగింపు)

ప్రశ్న నం. 1918 (35) **ప్రాంతీయ ఆరోగ్య కేంద్రాలు**

శ్రీ నిమ్మకాయల చిన రాజప్ప – ఎమ్మెల్యే.

గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) ప్రాంతీయ ఆరోగ్య కేంద్రాలలో భవనాలను నిర్మించినప్పటికీ, కాకినాడ జిల్లాలోని పెద్దాపురం మరియు సామర్లకోట మునిసిపాలిటీలలో సౌకర్యాల కొరత వల్ల అవి క్రియారహితమయ్యాయన్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకురావడమయిందా?

ఆ) అయితే, అందుకు గల కారణాలేమిటి?

ఇ) పేద రోగులకు సౌకర్యాలను కల్పించడానికి మరియు వాడుకలోకి వాటిని తీసుకురావడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి విడదల రజిని)ః

అ) పెద్దాపురం మరియు సామర్లకోటలలో ప్రాంతీయ ఆరోగ్య కేంద్రం ఏదీ లేదు. అయితే, కాకినాడ జిల్లాలోని పెద్దాపురం మరియు సామర్లకోటలలో రెండు కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు పనిచేస్తున్నాయి. రెండు సిహెచ్‌సీలను నాడు-నేడు క్రింద చేపట్టి పటిష్టరచడమయింది. రూ.731.00లక్షల మొత్తంతో పెద్దాపురంలో 50పడకలక సిహెచ్‌సీని పూర్తి చేసి తేది:19.05.2022న అప్పగించడం జరిగింది. రూ.286.00లక్షల మొత్తంతో సామర్లకోటలోని 30పడకల సిహెచ్‌సీని పూర్తి చేసి తేది:27.08.2021 న అప్పగించడం జరిగింది. ప్రజలకు ఆరోగ్య సేవలను అందించేందుకు రెండు భవనాలను వాడుకలోకి తీసుకురావడం జరిగింది. అవి క్రియారహితంగా లేవు.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ) నిర్మించిన భవనాలు పేద రోగులకు సేవలను అందిస్తున్నాయి.

(గౌరవ ప్రతిపక్ష సభ్యులు నిమ్మకాయల చిన రాజప్పగారు గౌరవ సభాపతి స్థానం వద్ద నినాదాలు చేయసాగారు)

(నినాదాలు కొనసాగింపు)

ప్రశ్న నం.1852 (36) **ఉద్దానం కిడ్నీ రోగులకు సాయం**

సర్వశ్రీ / శ్రీమతి ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి, గొర్లె కిరణ్ కుమార్ – ఎమ్మెల్యేలు.

గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) ఉద్దానం ప్రాంతంలోని కిడ్నీ రోగులకు మెరుగైన సంరక్షణను అందించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

ఆ) 2014 నుండి 2019వరకు ఈ రోగులకు అందించిన ఆర్థిక సహాయమెంత?

ఇ) 2019నుండి ఈ రోగులకు అందించిన ఆర్థిక సహాయం వివరాలేమిటి?

గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి విడదల రజిని):

అ) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్దానం దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధి విషయంపై దృష్టిని సారించింది మరియు దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధుల (సికెడి) నియంత్రణ కొరకు 2019 నుండి 2023(తాజా స్థితి) వరకు ఈ క్రింది చర్యలను అవలంబించడమవుతున్నది.

i) ఉద్దానం ప్రాంతంలోని అన్ని నివాసాలలో క్రమం తప్పకుండా స్క్రీనింగ్‌ను నిర్వహించడమవుతున్నది.

ii) అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మరియు కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలలో లేబొరేటరీ పరీక్షలను నిర్వహించడమవుతున్నది.

iii) ఉచితంగా దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధి (సికెడి) చికిత్సకు వినియోగించే 37రకాల ఔషధాలను అందించడమవుతున్నది.

iv) ఉద్దానం ప్రాంతంలో 69డయాలసిస్ యూనిట్లను నెలకొల్పడం జరిగింది.

v) తేదీః26.10.2019 నుండి సికెడి రోగులకు నెలకు రూ.2,500 నుండి రూ.5,000లకు నెలవారీ పింఛన్లను పెంచడం జరిగింది.

vi) వైఎస్ఆర్ పింఛను కానుక క్రింద 2019 నుండి డయాలసిస్ చేయించుకునే వారికి నెల పింఛన్‌ను రూ.2,500 నుండి రూ.10,000లకు పెంచడం జరిగింది.

vii) శ్రీకాకుళం జిల్లా, పలాసాలో 200పడకల కిడ్నీ పరిశోధనా ఆవిష్కరణ మరియు రోగి సహాయక (కృప) కేంద్రాన్ని మంజూరు చేయడం జరిగింది.

viii) ఉద్దానం ప్రాంతంలో సురక్షిత త్రాగు నీటిని అందించడానికి 742కోట్లతో ఉద్దానం సురక్షిత త్రాగు నీటి ప్రాజెక్టును మంజూరు చేయడం జరిగింది.

ఆ) 2017 నుండి 2019వరకు డయాలసిస్ రోగులకు నెలకు రూ.2,500లు ఆర్థిక సహాయాన్ని అందించడమయింది. అనుబంధం -ఎ గా వివరాలను సభా సమక్షంలో ఉంచడం జరిగింది.

ఇ) పింఛను చెల్లింపు వివరాలను అనుబంధం -బి గా సభా సమక్షంలో ఉంచడమయింది.

అనుబంధం-ఏ

ప్రశ్న నెం.1852 (ఎస్)లోని (బి) అంశానికి సమాధానం 2014 నుండి 2019 వరకు సికెడి & డయాలసిస్ రోగులకు అందించిన ఆర్థిక సహాయ వివరాలు

వరుస సంఖ్య	ఉద్దానం ప్రాంతం	2017-18			2018-19		
		సికెడి	డయాలసిస్	మొత్తం	సికెడి	డయాలసిస్	మొత్తం
1	ఇచ్ఛాపురం (అర్బన్)	0	0	0	0	4	4
	ఇచ్ఛాపురం	0	3	3	0	12	12
2	కంచిలి	0	13	13	0	20	20
3	కవిటి	0	51	51	0	74	74
4	మందస	0	11	11	0	22	22
5	పలాస	0	3	3	0	15	15
6	సోంపేట	0	12	12	0	20	20
7	వజ్రపుకొత్తూరు	0	38	38	0	53	53
	మొత్తం	0	131	131	0	220	220

అమబంధం –బి

ప్రశ్న నెం.1852(ఎస్) లోని (సి) అంశానికి సమాధానం 2019 నుండి సికెడి & డయాలసిస్ రోగులకు అందించిన ఆర్థిక సహాయ వివరాలు

వరుస సంఖ్య	ఉద్దానం ప్రాంతం (మండలం)	2019-20			2020-21			2021-22			2022-23		
		సికెడి	డయాలసిస్	మొత్తం	సికెడి	డయాలసిస్	మొత్తం	సికెడి	డయాలసిస్	మొత్తం	సికెడి	డయాలసిస్	మొత్తం
1	ఇచ్ఛాపురం (అర్బన్)	0	4	4	0	5	5	0	5	5	0	5	5
	ఇచ్ఛాపురం	8	12	20	7	13	20	4	24	28	2	23	25
2	కంచిలి	5	21	26	6	23	29	3	14	17	3	22	25
3	కవిటి	56	85	171	83	98	181	61	120	181	21	137	158
4	మందస	18	27	45	22	24	46	12	45	57	4	52	56
5	పలాస	5	22	27	7	16	23	2	17	19	0	27	27
6	సోంపేట	15	27	42	5	24	29	3	20	23	1	20	21
7	వజ్రపుకొత్తూరు	29	58	87	29	47	76	13	45	58	7	39	46
	మొత్తం	166	256	422	159	250	409	98	290	388	38	325	363

శ్రీమతి రెడ్డి శాంతి (SMT. REDDY SHANTHI)(పాతపట్నం): ధన్యవాదాలు అధ్యక్షా. ఆరోగ్య శాఖ మంత్రిగారికి నమస్కరిస్తూ, అలానే ఈ రోజు గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆరోగ్య ప్రదాతగా, 5కోట్ల ప్రజల ఆరోగ్యమే సౌభాగ్యంగా భావిస్తూ, అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పిస్తూ, ఆరోగ్యశ్రీలో 3,000పైన ఆరోగ్య చికిత్సలను ప్రతిపాదిస్తూ, ఆరోగ్య ఆసరా అందిస్తూ, అలానే మా శ్రీకాకుళం జిల్లా, ఉద్దానంలోని ప్రజల కిడ్నీ సమస్యలు, అలానే ఇంతకుముందు ప్రతిపక్ష నాయకుడిగా జగన్మోహన్‌రెడ్డిగారు ఉన్నప్పుడు శ్రీకాకుళం జిల్లా, ఉద్దానం ప్రాంతానికి వచ్చి... ఒక ఉదాహరణ చెబుతాను. గత ప్రభుత్వం అక్కడ కిడ్నీ సమస్యలు ఎలా వస్తున్నాయి, రోజుకు ఎంతమంది చనిపోయినా పట్టించుకోని పక్షంలో, అప్పుడు జగన్మోహన్ రెడ్డిగారు అక్కడికి వచ్చి ప్రజల సమస్యలను తెలుసుకుని, ఉద్దానం గ్రామంలో ఉండే ప్రజలందరితో సమీక్షను ఏర్పాటుచేసి, ప్రతి కుటుంబాన్ని కలిసి కిడ్నీ వ్యాధి ఎలా వస్తోంది, దీనికి ఎలాంటి ట్రీట్‌మెంట్ ఇవ్వాలని పరిశోధన చేశారు. పరిశోధన చేసిన తరవాత అక్కడ మంచినీటిలోని కొన్ని సమస్యల వల్ల కిడ్నీ సమస్య

వస్తుందని తెలిసిన వెంటనే పాతపట్నం నియోజకవర్గం, హిరమండలం రిజర్వాయర్ నుంచి నీటిని "ఉద్దానం మంచినీటి పథకం" కింద తీసుకొచ్చి ఏడు మండలాల్లో ఉన్న 8లక్షల మంది ప్రజలకు మంచినీటి సౌకర్యం అందించాలని గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారు వారి ఉజ్వల భవిష్యత్తు కోసం, ప్రజల ఆరోగ్యం కోసం రూ.750కోట్ల పైన నిధులతో మంచినీటి పథకాన్ని తీసుకొచ్చారు.

గత ప్రభుత్వ ఆలస్యం, నిర్లక్ష్యానికి గురైన కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఆ రోజు జగన్మోహన్ రెడ్డిగారు ఏదైతే మాట ఇచ్చారో, ముఖ్యమంత్రి అయిన మరుక్షణం నెలకు రూ.5,000ల పింఛను, డయాలసిస్ చేసుకునేవారికి రూ.15,000లు పింఛను ఇస్తూ, భగవంతుడి స్వరూపమైన ధన్వంతరి అవతారంలో మన ఆంధ్రప్రదేశ్‌లో వెలసిన ముఖ్యమంత్రిగారికి మనస్ఫూర్తిగా ఈ సభ ద్వారా, మీద్వారా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. గౌరవ మంత్రిగారిని అడగదలచింది ఏమంటే, రానున్న కాలంలో పలాసలో కిడ్నీ పరిశోధన కేంద్రం, 200పడకలతో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆల్‌మోస్ట్ పూర్తి కావస్తున్నాయి. వాటిని ఎంత తొందరగా ఓపెన్ చేస్తారు, ప్రజల ఆరోగ్యం గురించి ముఖ్యమంత్రిగారు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఆరోగ్యశ్రీ పథకం ఈ రోజు ప్రపంచ ఖ్యాతి చెందింది. భారతదేశమంతా మన ఆరోగ్యశ్రీ పథకాన్ని, అదే విధంగా ప్రజల పట్ల నిబద్ధత, మంచి ఆలోచన, ఆ ఆరోగ్య సమస్యల పరిష్కారానికి ధన్వంతరి స్వరూపంగా వెలసిన గౌరవ ముఖ్యమంత్రిగారిని ప్రశంసిస్తోంది. శ్రీకాకుళం జిల్లాలో రావలసిన కిడ్నీ రీసెర్చ్ సెంటర్, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని తొందరగా ప్రారంభించాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. గత ప్రభుత్వాన్ని ప్రజలందరూ గుర్తించారు. వాళ్లకు ప్రజలే బుద్ధి చెబుతారు. గొప్ప మానవతావాదిగా, మనకు ఒక చేతితో మంచి ఆరోగ్యాన్ని అందిస్తూ, మరొక చేతితో మంచినీరు అనే అమృతాన్ని అందిస్తున్న ధన్వంతరి స్వరూపం అయిన ముఖ్యమంత్రిగారికి మరొక్కసారి ధన్యవాదాలను తెలియజేస్తున్నాను.

(నినాదాలు కొనసాగింపు)

ఉ.9.30

(అప్పటికే గౌరవసభాపతి స్థానం వద్దకు వెళ్లిన ప్రతిపక్షసభ్యులు ప్లకార్డులను చేబూని సీఎం ఢిల్లీ పర్యటనపై రహస్యాలు బయట పెట్టాలంటూ నినాదాలు చేయసాగారు)

శ్రీమతి విడదల రజిని (SMT. VIDADALA RAJINI) (MINISTER FOR HELATH, FAMILY WELFARE AND MEDICAL EDUCATION): ధన్యవాదాలు అధ్యక్షా, గౌరవసభ్యులు ఉద్దానానికి సంబంధించి ఇప్పటివరకు మన ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి? అలాగే గత

ప్రభుత్వంలో ఇచ్చిన ఫైనాన్షియల్ అసిస్టెన్స్ ఏమిటి? మన జగనన్న ప్రభుత్వం అందజేస్తున్న ఫైనాన్షియల్ అసిస్టెన్స్ ఏమిటి అనే విషయాల మీద వారు ప్రశ్న వేశారు. Prevention is better than cure అని అంటారు. ఇది వైద్యరంగంలో ఒక బేసిక్ ప్రిన్సిపల్. ఈ బేసిక్ ప్రిన్సిపల్‌ను టీడీపీ వాళ్లు గత ప్రభుత్వ పాలనలో ఏ విధంగా ఆదమరిచారో అర్థం కావడం లేదు.

(అప్పటికే గౌరవసభాపతి స్థానం వద్దకు వెళ్లిన ప్రతిపక్షసభ్యులు ప్లకార్డులను చేతబూని సిఎం ఢిల్లీ పర్యటనపై రహస్యాలు బయట పెట్టాలి అంటూ సభాపతిపైకి పేపర్లు విసరసాగారు)

అధ్యక్షా, గత ప్రభుత్వంలో ఉద్దానాన్ని పట్టించుకుంటే బాగానే ఉండేది. కానీ వాళ్లు ఏమాత్రం పట్టించుకున్న పాపాన పోలేదు. గత ప్రభుత్వంలో ఉద్దానాన్ని అధ్వానంగా మార్చారని తెలియజేస్తున్నాను. ఉద్దానం గురించి నేను కూడా విన్నాను. స్వయంగా నేను, మా అధికారులందరూ కలిసి ఆ ప్రాంతానికి వెళ్లాం. ఆ జిల్లా వాసులుగా అక్కడ వాళ్లకు ఎంత తీవ్రమైన సమస్య ఉందో మీకు కూడా తెలుసు. అలాంటి సమస్య గత హయాంలో చంద్రబాబునాయుడు గారికి, టీడీపీ ప్రభుత్వం కళ్లకు కనిపించలేదా అని అడుగుతున్నాను లేదా కనిపించినా కనిపించనట్లు దాటేసుకుని వెళ్లారా అనేది కూడా అర్థం కావడం లేదు. మన ప్రభుత్వంలో మన జగనన్న ముఖ్యమంత్రి అయిన వెంటనే ఉద్దాన సమస్యకు సంబంధించి serum creatinine, greater than 1.5 కనుక నమోదు అయితే వాళ్లు కిడ్నీ ఎఫెక్టెడ్ కిందకు వస్తారు. ఆ స్టేజ్‌లో ఎవరికైతే డిటెక్ట్ అయ్యిందో వాళ్లకు మెడికల్ మేనేజ్‌మెంట్‌కు సంబంధించి మన ముఖ్యమంత్రి గారు సీకేడి పేషెంట్స్ అని వాళ్లందరికీ రూ.5,000ల చొప్పున ఇస్తున్నారు. ఇది గత టీడీపీ ప్రభుత్వం ఏ మాత్రం చెయ్యలేదు. ఎవరైతే కిడ్నీ డయాలసిస్ చేయించుకుంటున్నారో వాళ్లకు చంద్రబాబునాయుడు గారి హయాంలో కొంతమందికి 2017 తరవాత రూ.2500 ఇచ్చామా అంటే ఇచ్చామనే పేరుకు ఇచ్చారు. అదే మన నాయకుడు మొదటి రోజు నుంచి డయాలసిస్‌కు వెళ్తున్న పేషెంట్స్ అందరికీ రూ.10,000ల చొప్పున జగనన్న ప్రభుత్వం పింఛను అందజేస్తూ న్యాయం చేస్తోంది. ఇదీ ప్రజల పట్ల జగనన్నకు ఉన్న concern.

(అప్పటికే గౌరవసభాపతి స్థానం వద్దకు వెళ్లిన ప్రతిపక్షసభ్యులు ప్లకార్డులను చేతబూని సీఎం ఢిల్లీ పర్యటనపై రహస్యాలు బయట పెట్టాలి అంటూ సభాపతిపైకి పేపర్లు విసరసాగారు)

అంతేకాదు అధ్యక్షా, ఈ ఉద్దానంలో ఏడు మండలాలు, రెండు మున్సిపాలిటీలు, 807 గ్రామాలు, సుమారు 6.50లక్షల పైగా జనాభా ఉంటారు. వీళ్లందరికీ అక్కడ టెస్ట్‌లు చేసి, కావలసిన మందులు సరఫరా చేస్తున్నాం. మామూలుగా డయాలసిస్ మందులు అంటే 25 రకాలు ఉంటాయి.

కానీ నిపుణులు అయిన nephrologists ఇచ్చిన సలహాల మేరకు కిడ్నీ రిలేటెడ్ జబ్బులకు సంబంధించి అడిషనల్‌గా 12 మందులను మనం అందుబాటులోకి తీసుకొచ్చి మొత్తం 37 రకాల డ్రగ్స్‌ను వాళ్లందరికీ అందుబాటులోకి తీసుకొచ్చాం. పూర్తి స్థాయిలో వాళ్లు డయాలసిస్ చేసుకోవడానికి కావచ్చు, అలాగే శ్రీకాకుళం జిజిహెచ్ నుంచి అక్కడున్న సిహెచ్‌సిలకు ఒక టైం షీట్ మ్యానర్‌లో ఆ మండలాలకు వచ్చి ఆ పేషెంట్స్‌ను డాక్టర్‌లు చూడడం జరుగుతుంది. ఇవే కాదు. Prevention is better than cure అని ఇందాకే చెప్పాను. అసలు ప్రివెన్షన్ గురించి మనం పట్టించుకోవాలి కదా! ప్రివెన్షన్ కోసం మన ప్రభుత్వం ఏవైతే రీసెర్చెస్ చేస్తోందో ఆ రీసెర్చెస్‌లో one of the root cause can be water అని అన్నారు. అలా అన్నందుకే అక్కడ నీటి వల్ల ఆ ప్రాంత ప్రజలు ఇబ్బంది పడుతున్నారేమో దీనికి ఒక శాశ్వత పరిష్కారం ఇవ్వాలని అక్కడ ఉన్న హిరమండల్ నుంచి వంద మీటర్ల తాగునీటి పైప్‌లైన్ తీసుకొచ్చి దాదాపు రూ.742కోట్ల వ్యయంతో వేశారు. వాటికి సంబంధించిన పనులు జూన్‌లో పూర్తవుతాయి. ఆ ప్రాంత ప్రజలకు శాశ్వత పరిష్కారం క్రింద మంచినీరు ఇవ్వబోతున్నాము. మళ్లీ చెబుతున్నాను సార్. రూ.742కోట్లతో ఉద్దాన ప్రాంత ప్రజలకు తాగునీరు మన జగనన్న ప్రభుత్వం కల్పించబోతోంది.

(ప్రతిపక్షసభ్యులచే అంతరాయం కొనసాగింపు)

ఉద్దాన ప్రాంత ప్రజలకు ఇబ్బంది లేకుండా రానున్న కాలంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో 200 పడకల డయాలసిస్ యూనిట్‌ను రూ.50కోట్ల వ్యయంతో పలాసలో అందుబాటులోకి తీసుకొచ్చి, 151 మంది మెడికల్ స్టాఫ్‌ను ఏర్పాటు చేసి మెరుగైన వైద్య సేవలు అందించబోతున్నాం. అక్కడ ఉన్న ప్రాంత ప్రజలకు ......

(ప్రతిపక్షసభ్యులచే అంతరాయం కొనసాగింపు)

అధ్యక్షా, వాళ్లు ఎందుకు ఇంతలా అరుస్తున్నారు. ఏడు మండలాలకు సంబంధించిన ఒక సమస్య కళ్లకు కనిపించని వాళ్లు ఇప్పుడు మంచి చేస్తున్న జగనన్న ప్రభుత్వం మీద ఇలా అరుస్తారా? ఇదా వాళ్లకు ఉన్న సంస్కారం? డెడికేషన్ అంటే జగనన్న ప్రభుత్వంలో ఉంది. ఒక సమస్యను అర్థం చేసుకుని, దానిని పరిష్కరించాలంటే it's not a joke. It's not an easy thing. It is very serious. ఆ కమిట్‌మెంట్, డెడికేషన్, సీరియస్‌నెస్ ఈ రోజు మన జగనన్న ప్రభుత్వానికి ఉంది కాబట్టే ఆ ప్రాంత ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటున్నాము. మీ ద్వారా ఉద్దానం ప్రజలకు ఒకటే

తెలియజేస్తున్నాను. జగనన్న ప్రభుత్వం ఉద్దానం ప్రజలకు అండగా ఉంటుంది. ఉద్దానం ప్రజలకు, వాళ్ల భావి తరాలకు జగనన్న అండగా ఉంటాడనే మెసేజ్‌ను మీ ద్వారా ఆ ప్రాంత ప్రజలకు అందజేస్తున్నాను.

(సిఎం దిల్లీ పర్యటన స్వప్రయోజనాలా, రాష్ట్ర ప్రయోజనాలా అని డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, ఇతర సభ్యులు అంటూ సభాపతిపైకి పేపర్లు విసరసాగారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ప్రశ్న నం.1868

ప్రశ్న నెం.1868 (34) **పేదలందరికీ ఇళ్లు**

సర్వశ్రీ అన్నంరెడ్డి అదీప్‌రాజ్, జక్కంపూడి రాజా, గొల్ల బాబురావు, పుప్పాల శ్రీనివాసరావు, అన్నాబత్తుని శివకుమార్, చింతల రామచంద్రా రెడ్డి-ఎమ్మెల్యేలు

గౌరవనీయులైన గృహనిర్మాణ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారాన్ని తెలియజేస్తారా

అ) నవరత్నాలు – పేదలందరికీ ఇళ్లు పథకం క్రింద లబ్ధి పొందిన వ్యక్తుల సంఖ్య మరియు పేదలకు గృహాల మంజూరు చేసేందుకు అనుసరించిన విధివిధానాలు ఏమిటి?

ఆ) ఇప్పటివరకు నిర్మించిన గృహాల సంఖ్య వివరాలు,

ఇ) 2019, జూన్ నుండి ఇప్పటివరకు ఈ నిర్మాణాల కోసం ప్రభుత్వం ఖర్చు చేసిన మొత్తం ఎంత?

గౌరవనీయులైన గృహనిర్మాణ శాఖ మంత్రి(శ్రీ జోగి రమేష్):

అ) 1. నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు కార్యక్రమం క్రింద 21,25,778 గృహాలు మంజూరయ్యాయి.

2. ఆయా పథకాల క్రింద నిర్ణయించిన విధివిధానాలను తగువిధంగా అనుసరిస్తూ అర్హత గల కుటుంబాలకు గృహాలు మంజూరు చేయడమవుతున్నది. వివరాలు అనుబంధంలో జతపరచడమయింది.

ఆ) నవరత్నాలు – పేదలందరికీ ఇళ్లు కార్యక్రమం క్రింద 4,40,756 గృహాలు పూర్తయ్యాయి.

ఇ) ఇప్పటివరకు రూ.42,973 కోట్ల మొత్తాన్ని ఖర్చు చేయడమయింది.

'పేదలందరికీ ఇళ్ళు' కు సంబంధించి శ్రీ అన్నంరెడ్డి అదీప్‌రాజ్ మరియు 5 గురు ఇతర ఎంఎల్ఏలు ఇచ్చిన ప్రశ్న నెం.1868లోని ఖండం (ఎ)(II)కి అనుబంధం.

1. ఎన్‌పిఏ కింద పేదలకు గృహాల మంజూరుకు అవలంబించిన విధివిధానాలు (అర్హత ప్రమాణాలు) ఈ క్రింది విధంగా వివరించబడ్డాయి.

పిఎంఏవై – వైఎస్ఆర్ పట్టణ బిఎల్‌సి పథకానికి సంబంధించి భారత ప్రభుత్వ ఎంఓహెచ్-యుఏ ద్వారా తెలియచేయబడిన పిఎంఏవై – పట్టణ బిఎల్‌సి మార్గదర్శకాలు మరియు పిఎంఏవై – వైఎస్ఆర్ గ్రామీణ పథకానికి సంబంధించి భారత ప్రభుత్వ ఎంఓఆర్‌డి ద్వారా తెలియచేయబడిన పిఎంఏవై – గ్రామీణ ఈ క్రింది మార్గదర్శకాల ప్రకారం గృహాలు మంజూరు చేయబడ్డాయి.

ఎ) **పిఎంఏవై – వైఎస్ఆర్ పట్టణ బిఎల్‌సి మరియు ఏహెచ్‌పి (అర్హత ప్రమాణాలు)**

i. బిఎల్‌సి వర్టికల్‌కి సంబంధించి సొంతస్థలాలు / ప్రభుత్వం కేటాయించిన స్థలాలు కలిగి ఉండటం.

ii. 2011 జనాభా లెక్కల ప్రకారం అన్ని చట్టబద్ధమైన పట్టణాలు మరియు తదుపరి తెలియచేయబడిన పట్టణాలు నోటిఫైడ్ ప్లానింగ్ /పట్టణ అభివృద్ధి అథారిటీ పరిధిలోకి వచ్చే ప్రాంతాలు మిషన్ పిఎంఏవై(యు)లో వర్తింపుకు అర్హత కలిగి ఉంటాయి.

iii. లబ్ధిదారుని కుటుంబములో భర్త, భార్య, అవివాహిత కుమారులు మరియు అవివాహిత కుమార్తెలు ఉంటారు.

iv. ఒక సంపాదించే వయోజన సభ్యుడు (వైవాహిత స్థితితో సంబంధం లేకుండా) అతడు/ఆమెకు పక్కా ఇల్లు (భారతదేశంలోని ఏ ప్రాంతంలోనైనా అతని/ఆమె పేరు మీద అన్ని వాతావరణాలకు అనుకూలమైన నివాస యూనిట్ ఇల్లు) లేనట్లయితే ఆ వ్యక్తిని ప్రత్యేక కుటుంబంగా పరిగణించవచ్చు.

v. లబ్ధిదారుని కుటుంబం భారతదేశంలోని ఏ ప్రాంతంలోనైనా అతని/ఆమె పేరు మీద లేదా అతని/ఆమె కుటుంబంలో ఏ సభ్యుని పేరు మీద అయినా పక్కా గృహం కలిగి ఉండకూడదు.

vi. రూ.3,00,000/- (మూడు లక్షల రూపాయలు) వరకు వార్షికాదాయం ఉన్న కుటుంబాలను ఈడబ్ల్యుఎస్ కుటుంబాలుగా నిర్వచించడమవుతుంది.

బి) **పిఎంఏవై – వైఎస్ఆర్ గ్రామీణ**

i. భారతప్రభుత్వ గ్రామీణాభివృద్ధి మంత్రాలయం, ప్రధానమంత్రి ఆవాస్‌యోజన (గ్రామీణ) అమలు కోసం రూపకల్పన ప్రకారం లబ్దిదారుల గుర్తింపు మరియు ఎంపిక జరుగుతుంది.

ii. అర్హత కలిగిన కుటుంబాలను గుర్తించడం కొరకు SOCIO ECONOMIC AND CASTE CENSUS 2011 డేటా మరియు ఆవాస్ + జాబితా ఉపయోగించబడుతుంది. దీనిని గ్రామసభల ద్వారా ధృవీకరించడమవుతుంది మరియు జిల్లాస్థాయిలో ఏర్పాటు చేయబడిన అప్పీలేట్ కమిటీ ద్వారా ఆమోదించడమవుతుంది.

iii. అర్హత కలిగిన లబ్దిదారులలో క్రింది మినహాయింపు ప్రక్రియకు లోబడి కచ్చాగోడ మరియు కచ్చాపైకప్పులో గదులులేని, ఒకటి (లేదా) రెండు గదులలో నివసిస్తున్న కుటుంబాలు మరియు ఇళ్ళులేని వారందరు చేరి ఉంటారు.

ఈ క్రింది పేర్కొనబడిన గృహస్తులు పిఎంఏవై – వైఎస్ఆర్ గ్రామీణ్ పథకానికి అనర్హులు:-

1) ఇదివరకే పక్కా ఇల్లు కలిగి ఉన్నవారు.

i. మోటారుగల రెండు/మూడు/నాలుగు చక్రాల వాహనం/ఫిషింగ్ బోటు.

ii. యాంత్రికీకరించిన రెండు/మూడు/నాలుగు చక్రాల వ్యవసాయ పరికరాలు.

iii. రూ.50,000/- లేదా అంతకంటే ఎక్కువ క్రెడిట్ పరిమితి ఉన్న కిసాన్ క్రెడిట్‌కార్డు.

iv. ప్రభుత్వ ఉద్యోగిగా ఏ సభ్యుడైనా ఉన్న కుటుంబం.

v. ప్రభుత్వంతో వ్యవసాయేతర సంస్థలు నమోదు చేసుకున్న కుటుంబాలు.

vi. నెలకు రూ.10,000 కంటే ఎక్కువ సంపాదిస్తున్న వారున్న కుటుంబాలు.

vii. ఆదాయపు పన్ను చెల్లించటం.

viii. వృత్తి పన్ను చెల్లించటం.

ix. స్వంత రిఫ్రిజిరేటర్‌ను కలిగి ఉండటం.

x. ల్యాండ్ లైన్‌ఫోన్ కలిగి ఉండటం.

xi. కనీసం ఒక నీటిపారుదల పరికరంలో 2.5 ఎకరాలకు పైగా నీటిపారుదల గల భూమి కలిగి ఉండటం.

xii. రెండు లేదా అంతకంటే ఎక్కువ పంట కాలాలకు 5 ఎకరాలు లేదా అంతకంటే ఎక్కువ నీటిపారుదల భూమి కలిగి ఉండటం.

xiii. కనీసం ఒక నీటిపారుదల పరికరంతో కనీసం 7.5 ఎకరాలు లేదా అంతకంటే ఎక్కువ భూమిని కలిగి ఉండటం.

2) అర్హత ఉన్న కుటుంబాలు జాబ్‌కార్డు మరియు ఆధార్ కార్డు నంబర్లను కలిగి ఉండాలి.

3) నష్టనివారణ ప్రాతిపదికన ప్రతి గ్రామ పంచాయతీకి ఎస్‌సి, ఎస్‌టి, ఇతరుల కోసం ప్రాధాన్యతా జాబితాను వ్యవస్థ ద్వారా రూపొందించడమవుతుంది.

4) కేటాయించిన ఇళ్ళలో కనీసం 60 శాతం ఎస్‌సి/ఎస్‌టిలకు మరియు 40 శాతం ఎస్‌సి/ఎస్‌టిలు కాని వారికి కేటాయించడమవుతుంది. వీలైనంత వరకు 5 శాతం ఇళ్ళు దివ్యాంగులకు మంజూరు చేయబడతాయి.

(సీఎం ఢిల్లీ పర్యటన స్వప్రయోజనాలా, రాష్ట్ర ప్రయోజనాలా అని డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, ఇతర సభ్యులు అంటూ సభాపతిపైకి పేపర్లు విసరసాగారు)

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ **(SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING, COMMERCIAL TAXES, SKILL DEVELOPMENT, TRAINING AND LEGISLATIVE AFFAIRS):** అధ్యక్షా, మీ ఓపికకు, సహనానికి కూడా జోహార్లు. ఇంత అన్యాయమా? ఎక్కడైనా చరిత్రలో ముఖ్యమంత్రి గారి పర్యటనపై వాయిదా తీర్మానం ఇస్తారా? షేమ్.. గౌరవసభ్యులలో సీనియర్ మాజీ ఉపముఖ్యమంత్రి (శ్రీ నిమ్మకాయల చినరాజప్ప), ఒక సీనియర్ మాజీ మంత్రి(శ్రీ కె.అచ్చెన్నాయుడు) ఉన్నారు. ముఖ్యమంత్రి గారి పర్యటన మీద వాయిదా

తీర్మానం ఇస్తారా? అంటే వాళ్లకు సభ పట్ల ఉన్న గౌరవం ఏ విధంగా ఉందో స్పష్టంగా కనపడుతోంది. ఇది సభ ద్వారా రాష్ట్రం మొత్తానికి తెలియాలి. వాస్తవానికి 2014లో నేను ప్రతిపక్షపార్టీ సభ్యునిగా ఉండగా ఒక రోజు నేను మాజీ మంత్రులతో చర్చించాను. అప్పుడు వాళ్లు చెప్పింది ఏమిటంటే పొద్దున్నే రోజూ వాయిదా తీర్మానం తీసుకోవడం, ఆ వాయిదా తీర్మానం తీసుకున్న తరవాత రోజు మొత్తం వెల్‌లోకి రావడమనేది చంద్రబాబునాయుడు గారు ఇంతకుముందు ప్రతిపక్షపార్టీలో ఉన్నప్పుడు మొదలు పెట్టారని మాజీ సీనియర్ మంత్రులు చెప్పారు.

ఉ.9.40

వాళ్లు ఏదో ఒక వాయిదా తీర్మానం ఇస్తారు. వాళ్ల ఐడియా చర్చ చేయాలని గాని, పార్టిసిపేట్ చేయాలని గానీ కాదు. బ్యానర్లు పట్టుకుని గౌరవ సభాపతి స్థానం పక్కన నిలబడతారు. ఎందుకు పక్కన వచ్చి నిలబడతారంటే కెమేరాల్లో పడాలి. తద్వారా మీడియా... ఇది తప్ప వేరే ఆలోచన ఏమీ లేదు. నిన్న కూడా మీరు సమయం ఇచ్చారు. ఆ సమయం కాదని అదనంగా సమయం తీసుకున్నారు. ఆ సమయం కాక మరలా అదనంగా సమయం ఇవ్వమని మేము కూడా వాళ్ల తరఫున మీకు చెప్పాము. ఇది చాలా అరుదు. ప్రతిపక్షం కోసం పాలకపక్షమే అధ్యక్షుల వారిని రెక్వెస్ట్ చేయడం అరుదుగా జరుగుతుంది. మేము అది కూడా రెక్వెస్ట్ చేశాం. మాట్లాడే సభ్యుల తరవాత కావాలంటే వాళ్లకే మైకు ఇవ్వమని, అదనంగా సమయమివ్వమని కూడా చెప్పాము. అయినా కూడా వాళ్లకు మాట్లాడే ఉద్దేశం లేదు. ఎందుకంటే వాళ్ల దగ్గర సబ్జెక్ట్ లేదు. ఎంతసేపు సభ జరిగితే అంతసేపు రిలే ద్వారా బయటకు మెసేజ్ పంపించాలి. వాళ్లకు కావలసింది అంతే. చర్చ కాదు, సబ్‌స్టెన్స్ కాదు, కంటెంట్ కాదు. దయచేసి సభను ఆర్డర్‌లో పెట్టండి. లేదా వాయిదా వేయండి. లేదా సస్పెండ్ అయినా చేయండి. నిర్ణయం మీకే వదిలిపెడుతున్నాను.

(ప్రతిపక్ష సభ్యులు గౌరవ సభాపతి స్థానం పక్కన ప్లకార్డులు పట్టుకుని నిలబడ్డారు)

(సి.ఎమ్. ఢిల్లీకి వెళ్లిన రహస్యాలు బట్టబయలు చేయాలంటూ నినాదాలు చేస్తూ ఎజెండా ప్రతులను చింపి గౌరవ సభాపతి స్థానం పైకి చల్లారు.)

శ్రీ దాడిశెట్టి రామలింగేశ్వరరావు(రాజా) (SRI DADISETTI RAMALINGESWARA RAO) (RAJA) (MINISTER FOR ROADS AND BUILDINGS): అధ్యక్షా, ఒక జాతీయ పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు గారు. ఆయన కూడా పోడియం పైకి ఎక్కి ఏమిటిది? ఆయన హుందాగా ఉండాలి కదా! ఒకసారి చూసుకోమని చెబుతున్నాను. అధ్యక్షుడే పోడియం ఎక్కే ఈ పద్ధతి ఏమిటి? మీకు అడ్డుగా పేపర్లు పెట్టడం, మీమీద ఈ రకంగా దాడి చేస్తే ఎలా? మీ ఓపికకు కూడా హద్దు ఉంటుంది. వాళ్ల మీద యాక్షన్ తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

(సి.ఎమ్.ఢిల్లీ పర్యటన స్వప్రయోజనాలా, రాష్ట్ర ప్రయోజనాలా అంటూ టీడీపీ సభ్యులు నినాదాలు చేశారు)

శ్రీ అన్నంరెడ్డి అదీప్ రాజ్ (SRI ANNAMREDDY ADEEP RAJ) (పెందుర్తి): ధన్యవాదాలు అధ్యక్షా. గౌరవ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి గారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజా సంకల్ప పాదయాత్ర చేపట్టారు. వారి సుదీర్ఘ పాదయాత్రలో రాష్ట్రంలో ఉన్న ప్రజల ఇబ్బందులను, కష్టాలను చూసి మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ఎటువంటి బాధలు, ఇబ్బందులు ఉండకూడదు, పాదయాత్రలో చూసిన ప్రతి ఇబ్బందిని తీర్చి వాళ్లకు మేలు చేయాలనే సంకల్పంతో నవరత్నాల ద్వారా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ఈ రాష్ట్రంలో అందిస్తున్నారు. ఇందులో ముఖ్యమైనది పేదలందరికీ ఇళ్లు. ఒకసారి మనం గతంలోకి వెళితే దివంగత ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి హయాంలో ఇచ్చిన ఇళ్ల పట్టాలు తప్ప మళ్లీ 2014 నుంచి 2019 వరకు కనీసం ఒక్కరంటే ఒక్కరికి కూడా ఇళ్ల పట్టా ఇచ్చిన పాపాన పోలేదు. కానీ ఎన్‌టిఆర్ హౌసింగ్ పేరు చెప్పుకుని నిజమైన లబ్ధిదారులను పక్కనబెట్టి మేడలు, మిద్దెలు ఉన్న టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు, జన్మభూమి కమిటీ సభ్యులకు ప్రభుత్వ భూములను ధారాదత్తం చేసిన సందర్భం మనందరికీ తెలుసు. కానీ మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశ చరిత్రలో ఎప్పుడూ జరగని విధంగా, ఎవరూ కనీవినీ ఎరుగని విధంగా సుమారు 30 లక్షల పైచిలుకు మందికి జగన్మోహన్ రెడ్డి గారు ఇళ్ల పట్టాలివ్వడమే కాకుండా ఇళ్లను కట్టించే కార్యక్రమాన్ని కూడా ముందుకు తీసుకువెళుతున్న సందర్భాన్ని మనమందరం చర్చించుకోవాలి. నేను చాలా గర్వంగా చెబుతున్నాను. ఎందుకంటే కేవలం మా పెందుర్తి నియోజకవర్గంలోనే ఇళ్ల పట్టాల ద్వారా, బిఎల్‌సీ హౌసింగ్ ద్వారా సుమారు 32 వేల మందికి శాశ్వత నివాసం కల్పించే అవకాశం జగన్మోహన్ రెడ్డి గారు మాకిచ్చారు. 32 వేల మంది అంటే ఇంటికి ముగ్గురు అనుకున్నా సుమారు లక్ష మందికి ఇవాళ శాశ్వత నివాసం కేవలం పెందుర్తి నియోజకవర్గంలోనే ఇవ్వగలిగామని గర్వంగా చెబుతున్నాను. ఇతర నియోజకవర్గాలలో కూడా 52 వేల మందికి ఇళ్ల స్థలాలిచ్చాం. అంటే సుమారు 2,50,000 మందికి శాశ్వత నివాసం జగన్మోహన్ రెడ్డి గారి ఆశీస్సులతో కల్పించగలిగాం. ఎక్కడో కొండల్లోనో, అడవుల్లోనో ఇవ్వకుండా మెయిన్ రోడ్లను అనుకుని, హైవేలను ఆనుకుని ఉన్న విలువైన భూములను పేదలందరికీ అందించాము. పేదవాళ్లుగా ఉన్న కొన్ని లక్షల మందిని లక్షాధికారులుగా చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి గారికే దక్కుతుంది. చాలా మంది జగన్మోహన్ రెడ్డి గారు ఊళ్లు నిర్మించారని చెబుతున్నారు. ఊళ్లు కాదు జగన్మోహన్ రెడ్డి గారు మండలాలను, పట్టణాలను నిర్మిస్తున్నారని తెలియచేస్తున్నాను.

(సి.ఎమ్.ఢిల్లీ పర్యటనపై సభలో ప్రకటన చేయాలి, సిఎమ్ ఢిల్లీ పర్యటనపై సభలో చర్చ జరగాలంటూ టీడీపీ సభ్యులు నినాదాలు చేశారు)

అధ్యక్షా, ఒక్క ఉదాహరణ చెబుతాను. జగన్మోహన్ రెడ్డి గారు మొదటి నుంచీ మన ప్రభుత్వంలో ఎక్కడా పార్టీ చూడం, మతం చూడం, కులం చూడం, రాజకీయం చూడం అని చెబుతుంటారు. దీనికి ఒక్క ఉదాహరణ చెబుతున్నాను. ఎందుకంటే మా పెందుర్తి నియోజకవర్గంలో పరవాడ మండలంలో......

(అంతరాయం)

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING, COMMERCIAL TAXES, SKILL DEVELOPMENT, TRAINING AND LEGISLATIVE AFFAIRS): అధ్యక్షా, ఇదేమీ బాగలేదు. మీకు ఎంత ఓర్పు, సహనం ఉన్నా this is very undemocratic. సభ గౌరవం, మర్యాద పాటించకుండా ప్రతిపక్ష సభ్యులు ఈ విధంగా పేపర్లు చల్లడం బాగలేదు. దయచేసి సభ ఆర్డర్‌లోనైనా ఉండనివ్వండి. వాయిదా అయినా వేయండి. లేదా సస్పెండ్ అయినా చేయండి. ఇది బాగోలేదు. ఎందుకంటే ఈ విధంగా రోజూ ప్రవర్తిస్తూ పోతే సభ గౌరవం, మర్యాద కూడా తగ్గిపోతుంది.

అధ్యక్షా, శాసన వ్యవహారాల మంత్రి రోజు సస్పెన్షన్ చదువుతారని గౌరవ సభ్యులు చెబుతున్నారు. నేను చదవకుండా ఉండే అవకాశం వాళ్లేమైనా నాకు ఇస్తున్నారా? నేను ఎంతసేపు కాచుకుని ఉండేది? మీరు ఎంతో ఓర్పుతో ఉన్నారు. అర్ధగంట అయింది. పెళ్లిలో అక్షింతలు చల్లినట్లు పేపర్లు మీమీద చల్లుతున్నారు. ఇదేమైనా సాంప్రదాయమా, గౌరవమా, ఏంటిది? పైగా శాసనసభా వ్యవహారాల మంత్రి రోజూ సస్పెన్షన్ చదువుతాడంటే, చదవకుండా ఉండేందుకు నాకేమైనా అవకాశం ఇచ్చారా? బడ్జెట్ మొదలుపెడితే అల్లరి, బడ్జెట్ మీద చర్చించేందుకు అల్లరి. మాట్లాడండయ్యా అంటే అల్లరి. కూర్చోండయ్యా అంటే అల్లరి. గౌరవిస్తామంటే అల్లరి. వాళ్లకు కావలసింది ఏమిటి? వాళ్ల ఆలోచనంతా.... నిన్న కూడా అంతే. మధ్యాహ్నం భోజనం టైమ్ అవగానే లేవడం, భోజనం చేయడం, సాయంత్రానికి ఒక్కరు కూడా కనబడరు. బాగా రెస్ట్ తీసుకుని మరలా సాయంత్రం మీడియా ముందుకు వెళతారు. వాళ్లకు ఎక్కడైనా బిజినెస్‌లో పార్టిసిపేట్ చేద్దామని ఉందా? మీరు బాగా గమనించండి. మధ్యాహ్నం 12.30 గం.ల వరకు అల్లరి చేస్తారు. తరవాత సస్పెన్షన్‌కి గురవుతారు. తరవాత అందరూ బాగా భోజనం చేసి సాయంత్రం 5 గం.ల వరకు పడుకుంటారు. మరలా సాయంత్రం 5 గం.లకు కెమేరాల ముందుకు వెళతారు. ఈ రోజు టిఫిన్ టైమ్... పొద్దున్నే వచ్చారు.

అధ్యక్షా, మీరు బాగా గమనించండి. సస్పెండ్ అయ్యి వెళతారు. టిఫిన్ చేస్తారు. మరలా హ్యాపీగా రెస్ట్ తీసుకుంటారు. అధ్యక్షా, నాకు తెలిసి వాళ్లు ఆనందంగా నవ్వుకుంటూ వెళతారు. కావాలంటే చూడండి. అందర్నీ గమనించండి. హ్యాపీగా నవ్వుకుంటూ వెళతారు. ఎందుకంటే వాళ్లకు కూడా ఈ సభలో ఉండాలని లేదు. వాళ్లకు వాళ్ల లీడర్ సభలో అల్లరి చేయండి అని చెప్పి ఉంటారు. తొందరగా వెళ్లిపోదామని వాళ్లు అల్లరి చేస్తున్నారు. Sir, with your permission, I beg to move:

"That Under Sub Rule (2) of Rule 340 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I request that the following Members may be suspended from the service of the House for today i.e. 18th March, 2023 ".

1) Sri Atchannaidu Kinjarapu
2) Sri Nimmakayala China Rajappa
3) Smt. Adireddy Bhavani
4) Sri Bendalam Ashok
5) Sri P.G.V.R.Naidu (Gana Babu)
6) Sri Gadde Ramamohan Rao
7) Sri Velagapudi Ramakrishna Babu
8) Sri Mantena Ramaraju
9) Sri Gottipati Ravikumar (Bujji)
10) Sri Yeluri Sambasiva Rao
11) Dr. Dola Sree Bala Veeranjaneya Swamy

MR.SPEAKER: Motion moved. Now, the question is.

"That Under Sub Rule (2) of Rule 340 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I request that the following Members may be suspended from the service of the House for today i.e. 18th March 2023".

1) Sri Atchannaidu Kinjarapu
2) Sri Nimmakayala China Rajappa
3) Smt. Adireddy Bhavani
4) Sri Bendalam Ashok
5) Sri P.G.V.R.Naidu (Gana Babu)
6) Sri Gadde Ramamohan Rao
7) Sri Velagapudi Ramakrishna Babu
8) Sri Mantena Ramaraju
9) Sri Gottipati Ravikumar (Bujji)
10) Sri Yeluri Sambasiva Rao
11) Dr. Dola Sree Bala Veeranjaneya Swamy

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the following Members named are suspended from the service of the House for today i.e. 18th March, 2023.

ఉ.9.50

శ్రీ చిర్ల జగ్గిరెడ్డి (SRI CHIRLA JAGGIREDDY) (GOVERNMENT WHIP): ధన్యవాదాలు అధ్యక్షా, రాష్ట్రంలో అనేక సమస్యలు, ఇబ్బందులతో ప్రజానీకం సతమతమవుతుంటే పవిత్రమైన ఈ సభలో చర్చించేందుకు అవకాశం ఉంటుంది. ఎంతో ఖర్చు చేసి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం సభ నిర్వహిస్తుంటే ప్రతిపక్ష సభ్యులు వారి నియోజకవర్గంలోని ప్రజాసమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చే విషయాన్ని మరిచిపోయి, మాట్లాడేందుకు ఎటువంటి సబ్జెక్ట్ లేకపోవడంతో వాళ్ల ప్రవర్తన ఆ రకంగా ఉన్నట్టుగా మేమంతా భావిస్తున్నాం, రాష్ట్ర ప్రజలు కూడా గమనిస్తున్నారు. ముఖ్యంగా గత ప్రభుత్వంలో రాష్ట్ర హోం మినిస్టర్‌గా పనిచేసిన నిమ్మకాయల చినరాజప్ప గారు కూడా గౌరవ సభాపతి స్థానం దగ్గర నిల్చొని ఉన్నారు. వారు ప్రాతినిధ్యం వహిస్తున్న పెద్దాపురం నియోజకవర్గానికి సంబంధించిన ప్రజా సమస్యలు కూడా ఉన్నాయి. అయినా అన్నింటినీ పక్కన బెట్టి వాళ్లతో జతకలిసి వారు కాలయాపన చేస్తున్నారు. అయినా ఈ రోజు గౌరవ ముఖ్యమంత్రి గారి ఢిల్లీ పర్యటన పైన చర్చ జరగాలని ప్రతిపక్ష సభ్యులు అడుగుతున్నారు. గతంలో వారి నాయకుడు ముఖ్యమంత్రి హోదాలో ఢిల్లీకి 30 పర్యాయాలు వెళ్లి ఆనాటి ఢిల్లీ పెద్దల కాళ్లు పట్టుకుని వారిపై ఉన్న కేసులను మాఫీ చేయించుకోవడానికి వెళ్లిన వాస్తవాన్ని వాళ్లు మరచిపోయారు. గతంలో కేంద్ర హోం మినిస్టర్‌గా పనిచేసిన చిదంబరంగారి కాళ్లు పట్టుకుని ప్రాధేయపడిన రోజులను వాళ్లు మరచిపోయారు. కానీ గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు రాష్ట్ర సమస్యలను, ఇబ్బందులను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రాష్ట్ర ప్రయోజనాలను కాపాడే నిమిత్తం ఢిల్లీ వెళ్లారు. జగన్మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రి హోదాలో సింహంలా పోరాడి రాష్ట్ర ప్రయోజనాలను సాధించడానికి ధైర్యంగా ఢిల్లీ వెళ్లారు. ఇవాళ అన్ని దినపత్రికల్లో వార్తా కథనాలు వచ్చాయి. వాళ్ల నాయకుడిలా చీకట్లో కార్యక్రమాలేమి మా నాయకుడు చేయడం లేదు. మా నాయకుడు ఏది చేసినా ట్రాన్స్‌పరెంట్‌గా చేస్తారు. వాళ్ల దగ్గర మాట్లాడే విషయంలేక, ధైర్యంలేక, సబ్జెక్ట్‌లేక, కనీసం నియోజకవర్గాల్లో ప్రజల మధ్య తిరగలేని పరిస్థితి ఉండి, ప్రభుత్వం చేపట్టిన ఏ ఒక్క సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపైన మాట్లాడే అవకాశం లేక కొట్టుమిట్టాడుతున్నారు. వాళ్లు చివరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చరిత్రహీనులుగా మిగిలిపోతారు. ధన్యవాదాలు.

(ప్రతిపక్ష సభ్యులు సర్వశ్రీ కె. అచ్చెన్నాయుడు, డా.డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి, శ్రీమతి ఆదిరెడ్డి భవాని, ఏలూరి సాంబశివరావు, గొట్టిపాటి రవికుమార్, బెందాళం అశోక్, నిమ్మకాయల చినరాజప్ప, వెలగపూడి రామకృష్ణబాబు, పి.జి.వి.ఆర్.నాయుడు, మంతెన రామరాజు మరియు గద్దె రామ్మోహన్ గౌరవ సభాపతి పోడియం చుట్టూ నిలుచుని తమ చేతుల్లో ఉన్న కాగితాలను చించి గౌరవ సభాపతి స్థానం నుంచి వెదజల్లుతూ " సిఎమ్ ఢిల్లీ పర్యటనపై సమగ్రమైన చర్చ జరగాలి" "విశాఖకు రైల్వే జోన్ తెచ్చారా" అని రాసి ఉన్న ప్లకార్డ్స్ చేబూని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

(సభలోకి మార్షల్స్ వచ్చారు)

(సస్పెండ్ అయిన ప్రతిపక్ష సభ్యులు సభ నుంచి బయటకు వెళ్లారు)

శ్రీ జక్కంపూడి రాజా (SRI JAKKAMPUDI RAJA)(రాజానగరం): ధన్యవాదాలు అధ్యక్షా, ఇవాళ ఫైనాన్స్ మినిస్టర్ గారు స్పష్టంగా చెప్పినట్లుగా కేవలం తెలుగుదేశం పార్టీ ప్రతిపక్ష సభ్యులు నిత్యం ఏదో రకంగా హౌస్‌లో గందరగోళం సృష్టించి తొందరగా బయటకు వెళ్లడానికి ప్రయత్నం చేస్తున్నారు తప్ప మరొకటి కాదు. వాస్తవంగా వాళ్లు చిత్తశుద్ధితో ప్రజా సమస్యలపై మాట్లాడే పరిస్థితి కనిపించడంలేదు. ఢిల్లీ పర్యటనకు ముఖ్యమంత్రి గారు ఎందుకు వెళ్లారనే మాట తెలుగుదేశం పార్టీ సభ్యులు అడిగితే కచ్చితంగా జరిగిన వాస్తవం మాట్లాడుకోవాల్సివస్తే ఓటుకు నోటు కేసు ద్వారా గత ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు గారు తాకట్టు పెట్టిన ప్రత్యేక హోదాను సాధించడం కోసం ముఖ్యమంత్రి గారు కేంద్ర ప్రభుత్వం దగ్గరకో లేదా ప్రధానమంత్రి గారి దగ్గరకో వెళ్లారని చెప్పాల్సిన పరిస్థితి. అలాగే కేంద్ర ప్రభుత్వం నిర్వహించాల్సిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని కేవలం ఏటీఎంలా ఉపయోగించుకోవడం కోసం రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోకి తీసుకుని ప్రతి ప్రాజెక్టు, ప్రతి కాంట్రాక్ట్ మీద ఏ రకంగా సొమ్ము చేసుకోవాలనే ప్రయత్నం చేసిన చంద్రబాబు నాయుడు గారి వలన ఇవాళ పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ఏదైతే నిలిచి పోయిందో ప్రభుత్వం ఎదుర్కొంటున్న ఇబ్బందుల పరిష్కారంతో పాటు నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరుచేసి పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయండని అడిగేందుకే జగన్మోహన్ రెడ్డి గారు ఢిల్లీలోని కేంద్ర ప్రభుత్వం దగ్గరకు వెళ్లారు తప్పితే చంద్రబాబు నాయుడు గారి మాదిరిగా చీకట్లో వెళ్లి నాలుగుగోడల మధ్య కేంద్ర ప్రభుత్వ పెద్దల కాళ్లు పట్టుకునే పరిస్థితి ఉండదు. ముఖ్యమంత్రి గారు ధైర్యంగా దమ్మున్న నాయకుడిగా ఆనాడు కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలను ఎదురించి, most powerful ladyగా ఉన్న సోనియా గాంధీ గారిని ఎదిరించి, వారితో విభేదించి బయటకు వచ్చి ఆ రోజుల్లోనే

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని స్థాపించిన నాయకుడు జగన్మోహన్ రెడ్డి గారు. అంతేకాకుండా ఈమధ్య కాలంలో జరిగిన పరిణామాలను మనం గుర్తు చేసుకోవాలి. ఉత్తరాంధ్రలో ఇటీవల ప్రధానమంత్రి గారి పర్యటన జరిగింది. బహిరంగ సభ కూడా అక్కడ ఏర్పాటు చేశారు. ఆ సభలో గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రధానమంత్రి గారి సమక్షంలో బహిరంగంగా ధైర్యంగా ఒక మాట చెప్పారు. గతంలో ఏ ముఖ్యమంత్రి గారు కూడా బహుశా అలా చెప్పి ఉండరు. నేను కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంతో కలిపి ఎక్కడైనా ప్రయాణం చేస్తున్నానంటే అందుకు కారణం రాష్ట్ర ప్రజల ప్రయోజనాలకే తప్ప ఏ మాత్రం సొంత ప్రయోజనాల కోసం కాదనే మాటను లక్షల మంది జన సమూహంలో స్పష్టంగా చెప్పారు. ప్రధానమంత్రి గారు ఉన్న వేదిక పైనుంచే ముఖ్యమంత్రి గారు బహిరంగంగా స్పష్టం చేశారు.

ఇవాళ కేవలం ప్రభుత్వం మీద ఏ రకంగా బురదజల్లాలనే ప్రయత్నం ప్రతిపక్ష పార్టీ సభ్యులు చేస్తున్నారు తప్ప మరొకటి కాదు. సభలో గందరగోళం సృష్టించి ప్రభుత్వాన్ని అయోమయంలో పెట్టి సస్పెండ్ అయి సభ నుంచి బయటకు వెళ్లిపోవాలనే ఆలోచనతో ప్రయత్నం చేస్తున్నారు తప్ప మరొకటి కాదు. నిజంగానే మీ సహనానికి, ఓపికకు నమస్కరించాలి. గౌరవ సభాపతి స్థానం వద్దకు ప్రతిపక్ష సభ్యులు చేరి ఇష్టానుసారంగా పేపర్లు చింపి వెదజల్లడం, నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నా కూడా మీరు చాలా ఓపికగా, వాళ్లకు మంచిగా నచ్చజెప్పి సభలో కూర్చోబెట్టాలనే ప్రయత్నం చేశారు. అందువల్ల మీకు కృతజ్ఞతలు చెప్పాల్సిన అవసరం ఉందని తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కరణం ధర్మశ్రీ (SRI KARANAM DHARMASRI) (GOVERNMENT WHIP): ధన్యవాదాలు అధ్యక్షా, ప్రతిపక్ష సభ్యులకు ఏ పని లేక ఏదోరకంగా సభలో గలాటా, అలజడి సృష్టించడం దినచర్యగా పెట్టుకున్నారు. సర్కస్ కంపెనీలాగా ఒక చోట విన్యాసం చేసినాక అక్కడే మరి కాసేపు విన్యాసం చేస్తే ఎవరూ చూడరనే కారణంగా మరో చోటుకు వెళ్లి, సర్కస్ కంపెనీ వాళ్లు జనరల్‌గా విన్యాసం చేస్తుంటారు. వాళ్ల పబ్బం గడుపుకోవడం కోసమో, పొట్టకూటి కోసమో కొంత మంది ప్రయత్నిస్తుంటారు. కానీ ప్రతిపక్ష సభ్యులు అలా కాదు. ప్రతిపక్ష సభ్యులు సభలో రోజుకు ఒక విన్యాసం చేయాలనే లక్ష్యాన్ని పెట్టుకుని, తీరా సభకు వచ్చి గౌరవ సభాపతి స్థానం దగ్గరకు ఏదో ఒక నెపంతో చేరుతున్నారు. చేరడమే కాకుండా చేతిలో ఉన్న కాగితాలను చింపి, గౌరవం లేకుండా మీపైన అక్షింతలు వేసినట్లుగా వేస్తున్నారు. కానీ అక్షింతలు కాదు. వాస్తవానికి అక్షింతలు చల్లితే ఒకరకంగా ఆనందంగా ఉంటుంది. కానీ ఇక్కడ అక్షింతలు కాదు, ప్రతిపక్ష సభ్యులు రోజుకో రకంగా వింతలు ప్రదర్శిస్తూ కాగితాలు వెదజల్లడం చేస్తున్నారు.

అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు నిన్న దిల్లీ పర్యటనకు ఏ పర్పస్ కోసం వెళ్లారన్నది క్లియర్‌గా ఈ రోజు అన్ని న్యూస్ పేపర్స్‌లో రాశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి రావలసిన బకాయిల గురించి, పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ క్రింద కేంద్రం నుంచి రావలసిన రూ.30వేల కోట్లు అడగడం గురించి వెళ్లారని అన్ని పేపర్లలో వ్రాశారు. ఒకపక్క అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరుగుతున్నా , సమావేశాలకు ఎటువంటి ఆటంకం కలగకూడదనే ఉద్దేశంతో నిన్న సాయంకాలం గౌరవ ముఖ్యమంత్రి గారు దిల్లీ వెళ్లి ప్రధానమంత్రి గారిని కలిసి రాష్ట్రానికి రావలసిన నిధులను బాధ్యతాయుతంగా అడిగినట్టుగా సమాచారం అంతా తేటతెల్లమవుతుంటే, ప్రతిపక్ష సభ్యులు అవేమి తెలియనట్లుగా నటిస్తూ సభలో గందరగోళం సృష్టించి బయటకు వెళ్లారు. అచ్చెన్నాయుడు గారు కూడా వెనుకబడిన ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన వారే. వెనుబడిన ఉత్తరాంధ్ర ప్రాంత సమస్యలపై ప్రధానమంత్రి గారితో ముఖ్యమంత్రి గారు మాట్లాడిన సంగతి పేపర్లలో వచ్చింది. చిన్నరాజప్ప గారి తూర్పు గోదావరి జిల్లాకు సంబంధించిన ఇష్యూస్‌పై కూడా ప్రధానమంత్రి గారితో ముఖ్యమంత్రి గారు చర్చించినట్టుగా న్యూస్ పేపర్లలో వచ్చింది. అదే విధంగా పోలవరం ప్రాజెక్టు గురించి కూడా వార్తలు వచ్చాయి. ప్రతిపక్ష సభ్యులకు అవేమి తెలియనట్టుగా సభకు వచ్చి విన్యాసం చేసి బయటకు వెళ్లారు. ఏదో రకంగా సభలో గలాటా సృష్టించాలి, ఏదో రకంగా రేపొద్దున పేపర్లలో, ఎల్లో మీడియాలో కథనాలు రావాలనే ఉద్దేశంతో కేవలం పనిగట్టుకుని నిత్యం ప్రతిపక్ష సభ్యులు చేస్తున్న ప్రక్రియలో ఇది ఒక భాగమే తప్ప మరొకటి కాదు. ప్రతిపక్ష సభ్యుల వింతపోకడలను అందరూ ముక్తకంఠంతో ఖండించవలసిన అవసరం ఉంది. ప్రతిపక్ష సభ్యులు ఏ పని లేనప్పుడు ఏదో ఒకటి చేసి తద్వారా గందరగోళం సృష్టించి, అలజడి సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. వారిది మంచి పద్ధతి కాదు. మీరు తీసుకున్న నిర్ణయం సహేతుకమైనది. ముమ్మందు ప్రతిపక్ష సభ్యులు రోజుకొక విన్యాసం చేసే ప్రయత్నం చేస్తే ముందుగానే గమనించి వారిపై చర్యలు చేపట్టాలి. ఇందాక జక్కంపూడి రాజా గారు చెప్పినట్టుగా మీరు చాలా ఓపిక పడుతున్నారు. నిజంగానే మీలో ఓర్పు, మార్పు రెండూ కనబడుతున్నాయి. సభలో చాలా మంది అన్నారు. మీ వాయిస్ వినిపిస్తే చాలు, పులకరించినట్టుగా ఉంటుందని చాలా మంది చెప్పారు. మీలో మార్పు కనిపిస్తుంది. గౌరవప్రదమైన స్థానంలో కూర్చున్నందుకు మీలో వచ్చిన మార్పు కారణం సీటు ప్రభావమో కాదో తెలియదు. మీలో అటువంటి మార్పు, ఓర్పు రావడం నిజంగా ఆశ్చర్యం కలిగిస్తుంది. వాళ్ల ప్రవర్తన బాగోలేదు. మాకే ఇబ్బందిగా ఉంది. మీకు మాత్రం ఏమీ అనిపించడం లేదు, వాళ్లపై కోపం రావడం లేదు. సహనంగా నచ్చజెప్పే ప్రయత్నం చేస్తున్నప్పటికీ వాళ్లలో మార్పు కనిపించడం లేదు. ఇప్పటికైనా సరే చాలా డిమాండ్స్ సభ ముందు ఉన్నాయి. డిమాండ్స్ పైన చర్చ మొదలైతే గౌరవ సభ్యులు చాలా ఇష్యూస్‌పైన మాట్లాడుకునే

అవకాశం ఉంటుంది. దయచేసి కాలాతీతమైంది సత్వరమే హౌస్ బిజినెస్ స్టార్ట్ చేస్తే బాగుంటుందని నా మనవి.

శ్రీ కొరముట్ల శ్రీనివాసులు (SRI KORAMUTLA SREENIVASULU) (GOVERNMENT WHIP): అధ్యక్షా, ప్రతి రోజు ప్రతిపక్ష సభ్యులు ఒక అంశం, సబ్జెక్ట్ అనేది లేకుండా సభకు వచ్చి సమయాన్ని వృథా చేసే కార్యక్రమాన్ని చేస్తున్నారు. గౌరవ సభాపతి స్థానం దగ్గరకు ప్రతిపక్ష సభ్యులు చేరి దిల్లీ దిల్లీ అని నినాదాలు చేస్తున్నారు. వారు అన్నట్లుగానే ఒకసారి వెనక్కు వెళ్లి గతంలో దిల్లీకి వెళ్లి వాళ్ల నాయకుడు చంద్రబాబు నాయుడు గారు చేసిన ఘనకార్యాల గురించి మనం మననం చేసుకోవాలి. ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిన కారణంగా అర్ధాంతరంగా రాత్రికి రాత్రే హైదరాబాద్ నుంచి పారిపోయి అమరావతికి వచ్చి టెంపరరీ పేరున టెంపరరీ ట్రాన్సిట్‌ను ఏర్పాటుచేసిన ఘనత వాళ్ల నాయకుడిదే. వారు చేసిన నిర్వాకం వల్ల విభజనకు సంబంధించిన పెండింగ్ ఇష్యూస్ నేటి వరకు పరిష్కరింపబడలేదు. పెండింగ్‌లో ఉన్న అంశాల పరిష్కారానికి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, ఉత్తరాంధ్ర, రాయలసీమ వంటి వెనుకబడిన ప్రాంతాల సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకునే విధంగా గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రధానమంత్రి గారితో చర్చిస్తుంటే, దాన్ని తట్టుకోలేక, జీర్ణించుకోలేక ప్రతిపక్ష సభ్యులు గౌరవ సభాపతి స్థానం దగ్గరకు చేరి గందరగోళం సృష్టించడం శోచనీయం. ముఖ్యంగా *** ఉన్న అచ్చెన్నాయుడు గారు ఒకవైపున, మాజీ హోం మినిస్టర్ చినరాజప్ప గారు *** మీ స్థానం దగ్గర నిలుచుని చేతుల్లో ఉన్న పేపర్లను చింపేసి మీపై వెదజల్లడం చాలా బాధకరమైన విషయం.

అధ్యక్షా, ఈ సందర్భంగా ఒకటే చెప్పదలచాను. భవిష్యత్తులో సభలో ప్రతిపక్ష సభ్యుల ప్రవర్తనపై ఒక రూల్‌ను మనం తయారుచేయవలసిన అవసరం ఉంది. ఎందుకంటే ప్రతిపక్ష సభ్యులు సభా సమయాన్ని వృథా చేయడంతో పాటు సభా సంప్రదాయాలను హేళన చేసే విధంగా ప్రవర్తిస్తున్నారు. నేను ఇప్పటి వరకు పది, పదిహేను బడ్జెట్ సమావేశాలను చూసి ఉంటాను. ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టే సమయంలో ప్రతిపక్ష సభ్యులు ప్రభుత్వానికి సహకరించి అవసరమైతే సలహాలు, సూచనలు చేయాలి. కానీ ప్రతిపక్ష సభ్యులు ప్రవర్తన సహేతుకంగా లేదు. సభలో పేపర్లు చింపేసి సస్పెండ్ అయి బయటకుపోయి మళ్లీ మీడియా ముందు ప్రత్యక్షమవుతారు. వాళ్ల ప్రవర్తన బయట కూడా సరిగా లేదు. వాళ్లు సభకు తండోపతండాలుగా రావడం, బయట గేటు దగ్గర మార్షల్స్‌తో గొడవపడటం కూడా మనం చూస్తున్నాం. వాళ్ల ప్రవర్తన చూస్తుంటే ప్రజా సమస్యలపైన, సభ పైన, ప్రజల సంక్షేమం

*** Expunged as ordered by the Chair

గురించి దృష్టి సారించడంలేదనేది స్పష్టంగా తెలుస్తుంది. అందుకు కారణం చంద్రబాబు నాయుడు గారు డైరెక్షన్ ఇస్తారు, వాళ్లు సభకు వచ్చి *** ఎగరడం, సభను తప్పుదోవ పట్టించడం జరుగుతోంది.

ఉ.10.00

భవిష్యత్తులో ఈ విధమైన సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన నిబంధనలతో ఒక చట్టాన్ని ప్రవేశపెట్టాలని కోరుతున్నాను.

శ్రీ చింతల రామచంద్రా రెడ్డి (SRI CHINTHALA RAMACHANDRA REDDY)(పీలేరు): అధ్యక్షా, గత సెషన్‌కు ఈ సెషన్‌కు మీలో చాలా మార్పు వచ్చింది. ప్రతిపక్ష సభ్యులు పోడియం పైకి వచ్చి, పేపర్లను చింపి మీపై వేస్తూ మిమ్మల్ని ఎంత రెచ్చగొట్టినా మీరు ఎంతో సహనంతో సభను నిర్వహిస్తూ చిరునవ్వులు చిందిస్తూ ఉన్నారు. దీనికి మిమ్మల్ని మేము అభినందిస్తున్నాము.

అధ్యక్షా, ఏ సభ్యులైతే సభకు వచ్చి ప్రతి రోజూ అంతరాయం కలిగిస్తూ సస్పెండ్ అయి బయటకు వెళ్లిపోతున్నారో వారికి ప్రభుత్వం టిఎ, డిఎలు ఎందుకు ఇవ్వాలి? ఎవరైతే సభలో ప్రతి రోజూ గొడవ చేసి బయటకు వెళ్లిపోతున్నారో వారికి ప్రభుత్వం కల్పించే సదుపాయాలను కట్ చేయండి. ఈ విషయంలో దయచేసి మీరు ఒక రూలింగ్ ఇవ్వండి. మీకు అటువంటి అధికారాలు ఉన్నాయి. ఎందుకంటే, వారు మీడియా కవరేజి కోసం ఇక్కడకు వచ్చి గొడవ చేయడం, మార్షల్స్ రావడం, వారు బయటకు వెళ్లిపోవడం ప్రతి రోజూ ఇదే తంతు నడుస్తోంది. ప్రశ్నోత్తరాల సమయంలో ప్రభుత్వం నుంచి ఎవరైతే సభ్యులు సమాధానాలు రాబట్టాలని అనుకుంటున్నారో వారందరికీ ప్రతి రోజూ నిరాశ ఎదురవుతోంది. ఈ విషయంలో మీరు ఒక రూలింగ్ ఇవ్వాలని, ప్రభుత్వం నుంచి వారు పొందే టిఎ, డిఎలను కట్ చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ బియ్యపు మధుసూదన్ రెడ్డి (SRI BIYYAPU MADHUSUDHAN REDDY)(శ్రీకాళహస్తి): అధ్యక్షా, నేడు ప్రతిపక్ష సభ్యులు సభకు వచ్చి ముఖ్యమంత్రి గారి ఢిల్లీ పర్యటన గురించి మాట్లాడుతున్నారు. మనం సాధారణంగా అపోలో వంటి ఆసుపత్రికి వెళితే ఒక రోజు కాకపోతే రెండో రోజు కూడా సమయం పట్టవచ్చు. ముఖ్యమంత్రి గారు ప్రధానమంత్రి గారి అపాయింట్‌మెంట్ ఇదివరకే అడిగితే నిన్ననే ఇచ్చారు. దేనికోసం ఆయన ఢిల్లీ వెళ్లారు? గతంలో ఆ మహానుభావుడు అప్పులు చేసి వెళ్లిపోతే, పోలవరాన్ని ముంచేస్తే మన రాష్ట్రం కోసం, రాష్ట్ర ప్రజల కోసం ముఖ్యమంత్రి గారు నిన్న ఢిల్లీకి వెళ్లారు. ఆయన పాకిస్తాన్ ప్రధానమంత్రి గారిని కలిశారా? మన

*** Expunged as ordered by the Chair

భారతదేశ ప్రధానమంత్రి గారిని కలిశారు. ఆయనను కలవకూడదని వారు అంటుంటే ఇది ఎంత అన్యాయం? ఏ విషయమైనా చంద్రబాబు నాయుడు గారు రాజకీయం చేయగలడు. ఆంధ్రాకి డబ్బు రాకూడదనేది ఆయన కోరిక. ఇది మంచి పద్ధతి కాదు. పోడియం పైకి వారు ఎక్కి మీమీద పేపర్లు వేయడం మాకు చాలా బాధ అనిపించింది. మీమీద వాళ్లు పదిసార్లు పేపర్లు విసిరినా చాలా సహనంతో ఉన్నారు. మీలో చాలా మార్పు వచ్చింది. ఏదో ఒక చిన్న ఇష్యూ జరిగినా రాష్ట్రంలో ఆ ఇష్యూని పెద్దగా చేయాలని, స్పీకర్ గారు సభలో కోప్పడితే దానిని పేపర్‌లో హెడ్‌లైన్లలో వేయాలని చంద్రబాబు నాయుడుగారు చూస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి గారు ప్రజల మనిషి. చంద్రబాబునాయుడుగారిలా ఎవరికీ తెలియకుండా వెళ్లి కాళ్లు, చేతులు పట్టుకునేది లేదు. జగన్మోహన్ రెడ్డి గారు కష్టపడుతూ ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోతున్నారు. కాబట్టి దిల్లీకి ఒకసారి కాదు, పదిసార్లు పోతాము. ఎందుకంటే, మేము పేద ప్రజల కోసం వెళుతున్నాము. వాళ్లకు టీవీ ఛానళ్లు ఉన్నాయి. రాత్రి వరకూ ఆ ఛానళ్లలో దిల్లీ పర్యటన గురించి చర్చలు పెడతారు. వాళ్లు చేసే దుష్ప్రచారం మంచి పద్ధతి కాదని మీద్వారా తెలియజేస్తున్నాను.

MR. SPEAKER: Thank you very much. మీకందరికీ ఒక విషయం చెప్పాలి. నేను చాలా సహనంగా, మౌనంగా ఉన్నానని మీరంతా అంటున్నారు. ఎందుకంటే, వారిది బాధ్యతా రాహిత్యం, నాది బాధ్యత.

(సభలో హర్షధ్వానాలు)

ఈ సభను సజావుగా నడిపించవలసిన బాధ్యత సభాపతిగా నాపై ఉంటుంది. ఎంతో విశ్వాసంతో, నమ్మకంతో ఈ సభా నాయకుడు నాకు ఈ బాధ్యతను అప్పజెప్పారు. చరిత్రలో కళంకితుడిగా నేను ఉండదలచుకోలేదు. మౌనం అంటే సహనం. మౌనానికి కూడా ఒక భాష ఉంది. ఈ విషయాన్ని వారు అర్థం చేసుకోవాలి. ప్రజలకు తెలియనివ్వండి. శాసనసభ అనేది ఒక అద్దం లాంటిదని నేను సభాపతిగా బాధ్యతలు స్వీకరించిన మొదటి రోజునే చెప్పాను. అద్దం ముందు నిలబడితే మన ప్రతిబింబమే కనిపిస్తుంది. మనం శాసనసభలో ఏమి చేస్తున్నా, మాట్లాడుతున్నా ప్రజలకు కనిపిస్తుంది, వినిపిస్తుంది. కాబట్టి మన మీద చాలా బాధ్యత ఉంది. వారు ఒక ఆలోచనతో ఆ విధంగా చేస్తే చేయవచ్చు. కానీ, సంయమనంగా సభను నడిపించవలసిన బాధ్యత మనపై ఉంది. ఇక్కడ ఏమి జరుగుతున్నదో ప్రజలు గమనిస్తున్నారు. పరిస్థితి మరీ చేయదాటిపోతుంటే శాసనసభకు, సభాపతికి రాజ్యాంగం కల్పించిన విస్తృతమైన అధికారాలు ఉన్నాయి. వాటిని ఉపయోగించడం పెద్ద సమస్య కాదు. ఆ విధమైన చర్యలు తీసుకునే పరిస్థితి రాకుండా ఉండడం చాలా అవసరం. ఈ సభ,

సభా నాయకుడు, గౌరవసభ్యులంతా నాకు అప్పగించిన బాధ్యత పట్ల ఎల్లప్పుడూ కృతజ్ఞతతో వ్యవహరిస్తానని తెలియజేస్తూ మిగిలిన సభా వ్యవహారాలను నిర్వహిద్దాము.

శ్రీ అన్నంరెడ్డి అదీప్ రాజ్ (SRI ANNAMREDDY ADEEP RAJ): అధ్యక్షా, నేను ఇంతకుముందు సభలో మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్రంలోనే కాక పెందుర్తి నియోజకవర్గంలో పేద వారికి ఇళ్ల పట్టాలను అందించడం ద్వారా ఎంత మంది పేద వారికి మేలు జరిగిందో చెప్పాను.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): క్వశ్చన్ అవర్ అయిపోయింది.

శ్రీ అన్నంరెడ్డి అదీప్ రాజ్ (SRI ANNAMREDDY ADEEP RAJ): అధ్యక్షా, ఒక్క నిమిషంలో క్లోజ్ చేస్తాను. మన ప్రభుత్వంలో ఎక్కడా కులం చూడం, మతం చూడం, పార్టీ చూడం, రాజకీయం చూడం అని మనం చాలా సందర్భాల్లో చెబుతూ ఉంటాము. దానికి ఒక ఉదాహరణ చెబుతాను. మా పెందుర్తి నియోజకవర్గం,పరవాడ మండలంలో వెన్నెలపాలెం గ్రామం ఉంది. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా ఆ నియోజకవర్గానికి శాసనసభ్యుడిగా మరియు ఆ ప్రభుత్వంలో మంత్రిగా శ్రీ బండారు సత్యనారాయణ మూర్తి పనిచేశారు. ఆయన స్వంత గ్రామమైన వెన్నెలపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గొంప మారినాయుడు గారి భార్య గొంప సునీత గారికి నేడు మనం ఇంటి పట్టాను ఇచ్చాము. అంతేగాక, ఆ మండలంలోనే వాడి చీపురిపల్లిలో తెలుగుదేశం పార్టీ నుంచి ఎంపీటీసీగా నామినేషన్ వేసిన శివలక్ష్మి గారికి కూడా మనం ఇంటి పట్టాను ఇచ్చామని తెలియజేస్తున్నాను. మా జిల్లాలో అత్యధిక ఇళ్ల పట్టాలను మా నియోజకవర్గంలో ఇచ్చినప్పటికీ మా సొంత గ్రామమైన రాంపురంలో సుమారు 254మందికి ఇళ్ల పట్టాలు మంజూరైనప్పటికీ తెలుగుదేశం పార్టీ వారు అక్కడున్న ప్రభుత్వ భూమిపై కోర్టుకు వెళ్లడం వల్ల ఆటంకం ఏర్పడింది. గృహనిర్మాణ శాఖ మంత్రి గారి దృష్టికి కూడా ఈ విషయాన్ని తీసుకెళ్లడం జరిగింది. ఆ ఇళ్ల పట్టాలకు సంబంధించి సుమారు 6 ఎకరాల భూమిని మేము ఐడెంటిఫై చేశాము. సంబంధిత మంత్రి గారు ఈ విషయంలో సత్వరమే తగిన చర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఉ.10.10

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): మినిస్టర్ యానిమల్ హస్బెండరీ.. ప్రశ్న వేసిన (ప్రశ్న నం.1869 వెటర్నరీ అంబులెన్స్‌లు) సభ్యులు సభలో లేరు కాబట్టి if you can accept it, I am going to postpone it and I will go for another agenda subject.

DR.SEEDIRI APPLARAJU: Ok sir,

MR.SPEAKER: Thank you..

శ్రీ చింతల రామచంద్రా రెడ్డి (SRI CHINTHALA RAMACHANDRA REDDY): అధ్యక్షా, ఈ రాష్ట్రంలో 30లక్షల మందికి ఇళ్లు నిర్మించాలని గౌరవ ముఖ్యమంత్రి గారు ఆలోచన చేయడం అద్భుతమైన ప్రక్రియ, గొప్ప యజ్ఞం. ఇప్పటికే 4,40,756 గృహాలు పూర్తి చేయడం ఒక చరిత్ర. ఇంతకు మునుపు రాజశేఖరరెడ్డి గారు ఈ రాష్ట్రంలో పూరింటిలో నివశించే వారు లేని విధంగా పక్కా ఇళ్లు నిర్మించాలని సంకల్పిస్తే.. జగన్మోహన్‌రెడ్డి గారు మరో అడుగు ముందుకేసి జగనన్న కాలనీల నిర్మాణమే కాదు, ఆ కాలనీలే జగనన్న ఊర్లుగా రూపుదిద్దుతున్న మాట వాస్తవం. మౌలిక సదుపాయాలతో కూడిన కాలనీలు నిర్మించాలని గౌరవ గృహనిర్మాణ శాఖ మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను. ఈ విషయంలో విద్యుత్, రూరర్ వాటర్ సప్లై విభాగాల మధ్య సమన్వయం కొరవడిందన్న విషయాన్ని గౌరవ గృహ నిర్మాణ శాఖ మంత్రి గారి దృష్టికి తీసుకొస్తున్నాను. పీలేరు శాసనసభ్యునిగా నేను ఆత్మ సంతృప్తి చెందుతున్నాను. నేను నాలుగు పర్యాయాలు శాసనసభ్యునిగా ఎంపికయ్యాను. గత ప్రభుత్వాలు చూసిన అనుభవం ఉంది. కానీ ఇంత పెద్ద ఎత్తున గృహనిర్మాణాలు చేపట్టడం ఈ ప్రభుత్వంలోనే చూస్తున్నాను. పీలేరు నియోజకవర్గ కేంద్రంలో జిల్లాకు చెందిన గౌరవ మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గారు, పార్లమెంటు సభ్యుల చొరవతో పదివేల మందికి ఇళ్ల పట్టాలు మంజూరు చేసి ఇళ్లు నిర్మించడం గొప్ప తృప్తిని కలిగించింది. ఎందుకంటే భవిష్యత్‌లో మాజీ శాసనసభ్యునిగా అటువైపు వెళ్లాల్సి వచ్చినప్పుడు ఆ గృహాలను చూసి, నా పదవీ కాలంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్మించిన ఇళ్లు ఇవే అని చెప్పుకుని సంతోషిస్తాను. గృహ నిర్మాణాల బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నందుకు సంతోషంగా ఉంది. వన్ టైమ్ సెటిల్ మెంట్ కింద ఎవరైతే పదివేల రూపాయలు చెల్లించారో అటువంటి వారందరికీ క్లియరెన్స్ సర్టిఫికేట్ ఇప్పించాలంటూ లబ్ధిదారుల నుండి విజ్ఞప్తులు అందుతున్నాయి కాబట్టి వెంటనే ఆ సమస్యను పరిష్కరించాలనీ, అర్హులైన వారికి ఇళ్ల స్థల పట్టాలు మంజూరు చేయాలని గౌరవ మంత్రి గారికి తమ ద్వారా తెలియజేస్తున్నాను.

గత ప్రభుత్వంలో నేను ప్రతిపక్ష శాసనసభ్యునిగా పనిచేశాను. అప్పట్లో జన్మభూమి కమిటీలు ఉండేవి. ప్రతి పనికీ స్థానిక జన్మభూమి కమిటీల సిఫార్స్ లేకుండా పనులు జరిగేవి కావు. అనేక ఇబ్బందులు ఉండేవి. ఇల్లు మంజూరు చేయాలంటే జన్మభూమి కమిటీ సిఫార్స్ లేనిదే ఏమీ చేయలేమని జిల్లా కలెక్టరు చెప్పేవారు. ఈ రోజు ఎటువంటి సిఫార్స్‌లు లేకుండా ఇళ్లు నిర్మిస్తున్నాం. పీలేరు నియోజకవర్గ కేంద్రంలో చేపట్టిన పదివేల ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి భూమి చదును చేసిన

కాంట్రాక్టర్లకు బిల్లులు రాలేదు, ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి గౌరవ గృహ నిర్మాణ శాఖ మంత్రి వెంటనే బిల్లులు చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని తమ ద్వారా కోరుతున్నాను. సొంత స్థలం ఉన్న వారికి కూడా ఈ ప్రభుత్వం ఇల్లు నిర్మించి ఇస్తుంది. గడప, గడపకు తిరుగుతున్న సమయంలో లబ్ధిదారులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కూడా ఎటువంటి సిఫార్సు లేకుండా ఇళ్లు మంజూరు చేస్తున్నారని మాతో చెబుతున్నారు. గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గారి ప్రభుత్వంలో ఇళ్ల నిర్మాణ పనులు ఎంత వేగంగా జరుగుతున్నాయో అంతే వేగంగా ఆ యా కాలనీల్లో రహదారులు, సైడ్ కాలువలు, విద్యుత్, మంచినీటి సరఫరా, పార్కుల ఏర్పాటు వంటి ఇతర మౌలిక సదుపాయాల కల్పన కూడా అంతే వేగంగా చేయాలని తమ ద్వారా గౌరవ గృహ నిర్మాణ శాఖ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ జక్కంపూడి రాజా (SRI JAKKAMPUDI RAJA): అధ్యక్షా, ప్రతి ఒక్కరికీ ఒక సొంత గూడు ఉండాలన్న కల ఉంటుంది. ప్రతి పేదవాడు తన జీవిత కాలంలో ఒక సొంత ఇల్లు నిర్మించుకోవాలని కోరుకుంటాడు. పేద వారు నిజంగా ఎప్పుడు అప్పులపాలు అవుతాడంటే సొంత ఇల్లు నిర్మించుకునేందుకు, తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలనుకున్నప్పుడు లేదా అనారోగ్యం పాలైనప్పుడో అప్పు చేస్తారు. దివంగత ముఖ్యమంత్రి డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు ఆ మూడు అంశాలను పరిశీలించి నేనున్నాను అంటూ పేదవాడికి భరోసా కల్పించారు. ఆ తరవాతి ప్రభుత్వాలు ఈ మూడు అంశాలను నిర్లక్ష్యం చేయగా, మళ్లీ ఈ రోజు జగన్మోహన్‌రెడ్డి గారి నాయకత్వంలో ఈ మూడు అంశాలకు ప్రాధాన్యతనిస్తూ పేదవారికి ఇళ్లు నిర్మించే విషయమై ప్రత్యేక దృష్టి సారించింది. అందులో భాగస్వాములయినందుకు శాసనసభ్యులుగా మేమంతా గర్వపడుతున్నాం. చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వ కాలంలో పేదవానికి ఒక్క అంగుళం భూమిని కూడా పంచిన పరిస్థితి లేదు. కానీ ఆయన మాత్రం రూ.100కోట్ల ఖర్చుపెట్టి ఖరీదు కలిగిన మార్బుల్స్, షాండ్లియర్స్ వంటివి పెట్టుకుని ఇల్లు కట్టుకున్నారు. ఈ రోజు కుల, మత, ప్రాంతాలకు అతీతంగా అర్హత కలిగిన వారందరికీ ఇల్లు నిర్మించి ఇవ్వడం ఒక గొప్ప కార్యక్రమం. నేను మంత్రి గారిని కోరేదేమనగా పెద్దలు రామచంద్రారెడ్డి గారు చెప్పినట్లుగా అన్ని మౌలిక సదుపాయాలతో జగనన్న కాలనీలను నిర్మించగలిగితే బాగుంటుందని తమ ద్వారా తెలియజేసుకుంటున్నాను.

ఈ ప్రభుత్వం తలపెట్టిన గృహనిర్మాణాలన్నీ పూర్తయితే రాబోయే 25-30 సంవత్సరాలు కచ్చితంగా జగన్మోహన్‌రెడ్డి గారిని ముఖ్యమంత్రి స్థానం నుండి ఎవరూ కదిలించలేరు, కదిపే అవకాశం ఉండదనే దుర్బుద్ధితో కొన్నిచోట్ల కోర్టుల్లో కేసులు వేసి ఇళ్ల పట్టాలు ఇవ్వనీయకుండా

అడ్డుకుంటున్నారు. ప్రభుత్వం ప్రత్యేకంగా దీనిపై శ్రద్ధపెట్టి త్వరగా ఆ కేసులను పరిష్కరించుకోవాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ మల్లాది విష్ణు (SRI MALLADI VISHNU)(విజయవాడ సెంట్రల్): అధ్యక్షా, గత మూడున్నర సంవత్సరాలుగా విజయవాడ పట్టణంలోని మూడు నియోజకవర్గాలకు కలిపి సుమారు 90వేల మందికి విజయవాడ చుట్టు ప్రక్కల అందుబాటులో ఉన్న స్థలాలను గుర్తించి పట్టాలు ఇచ్చాము. అదే విధంగా విజయవాడ నుండి అసెంబ్లీకి వచ్చే రహదారి పక్కనే 20వేల మందికి ఇళ్ల పట్టాలు ఇవ్వగా, కోర్టులో కేసు ఫైల్ అయిన కారణంగా ఇంకా ఆ పనులు పెండింగ్‌లో ఉన్నాయి. త్వరితగతిన ఆ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయాలని తమ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. జగన్మోహన్‌రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరవాతనే విజయవాడ నగరంలో లక్ష మందికి ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరిగింది ఆ ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుంది. ఇంటి నిర్మాణాలు ఫస్ట్ ఫేజ్, సెకెండ్ ఫేజ్ క్రింద చేపట్టడమైనది. అధికారుల అలసత్వం కారణంగా పనులు ముందుకు సాగడం లేదు. లేఅవుట్స్ వేసిన ప్రదేశాల్లో గృహనిర్మాణాలు ప్రారంభించాలి. ఆలస్యం అవుతున్న పనులను గుర్తించి వెంటనే పూర్తి చేయాలని తమ ద్వారా గౌరవ గృహ నిర్మాణశాఖమంత్రి గారిని కోరుతున్నాను. అంతే కాకుండా విజయవాడ పట్టణంలో పేదలకు నిర్మించి ఇవ్వదలచిన గృహనిర్మాణాలపై గౌరవ మంత్రిగారి అధ్యక్షతన స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కూడిన ఒక సమావేశాన్ని నిర్వహించి సమస్యను పరిష్కరించాలని తమ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

ఉ.10.20

మిస్టర్ స్పీకర్ (MR SPEAKER): మినిస్టరు గారూ, సెకెండ్ ఫేజ్ అనేది 90రోజుల్లో ఇచ్చే ఇళ్ళు, Distribution of Pattas మీద లోకల్ అడ్మినిస్ట్రేషన్ సమైక్యం అవుతున్నట్టు లేదు. మల్లాది విష్ణుగారు చెప్పింది యదార్థం. కొద్దిగా దానిని మీరు పర్స్యూ చేయవలసిన అవసరం ఉందని నేను కూడా ఫీలవుతున్నాను. దయచేసి చూడండి.

శ్రీ జోగి రమేశ్ (SRI JOGI RAMESH) (MINISTER FOR HOUSING): సరే సర్. సభ్యులు చాలామంది మాట్లాడారు. ఇది ఒక యజ్ఞం. ఒక వ్యక్తికి విశాల హృదయం ఉంటే ఏ విధంగా ఉంటుందో అది చూపించిన కార్యక్రమమే నవరత్నాలు - పేదలందరికీ ఇళ్లు. ఇది మనకు తెలిసినంతవరకూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము, భారతదేశమే కాదు, ప్రపంచంలోనే ఒకేసారి ఇంతమందికి 30,65,000మంది అక్కచెల్లెమ్మలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఈ రోజున సుమారుగా 21,25,000మంది ఒక యజ్ఞంలా ఇల్లు కట్టుకునే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డిగారి ప్రభుత్వం

అని చెప్పడానికి గర్వపడుతున్నాము. ఇందులో ఇప్పటికే 4,40,000 ఇళ్ల నిర్మాణం పూర్తిచేసి, మిగిలిన ఇళ్లకు సంబంధించిన పనులను కూడా శరవేగంగా చేస్తున్న పరిస్థితులను కూడా మీద్వారా సభకు, ప్రజలందరికీ ఒకసారి తెలియజేయాలి. (కొన్ని ఇళ్ల నిర్మాణాల ఫొటోలను సభకు చూపిస్తూ) ఎందుకంటే, పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాలు చేపడుతోన్న ఈ పరిస్థితిలో ఎన్నో ఇబ్బందులు, ఎన్నో కోర్టు కేసులు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారు ప్రారంభించిన ఈ కార్యక్రమం ముందుకు వెళ్లకూడదని చాలామంది***, ***అడ్డు వచ్చిన పరిస్థితులను మనం చూశాము. ఇవన్నీ అధిగమించాము. శరవేగంగా ముందుకు వెళుతున్న ఈ పరిస్థితుల్లో ఈ రోజు ఒక చిరునామా. ఎవరైనా భార్యాభర్తలు, పిల్లలు కోరుకునేది వారికి ఒక సొంత ఇల్లు కావాలి, వారికి ఒక చిరునామా కావాలని కలలు కంటారు. ఆ కలలన్నీ నెరవేర్చింది మన గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారు. ఈ రోజు కొన్ని ఇళ్లు పూర్తయిన అక్కచెల్లెమ్మల కుటుంబాలు వారి పిల్ల పాపలతో సంతోషంగా గృహ ప్రవేశాలు చేసుకుంటూ ఉంటే వాళ్ల ఆనందానికి అవధులు లేవు. అత్యంత ఆనందంతో ఆ ఇళ్లల్లో గృహ ప్రవేశాలు చేసుకుంటున్న పరిస్థితులు. ఏదో ఇళ్లు ఇచ్చేశాము, కట్టుకున్నారులే అని అనుకోవడానికి వీలు లేదు. ఆ కాలనీకి సంబంధించి మౌలిక వసతులు డ్రైనేజ్ సిస్టం, మంచినీరు, విద్యుత్ గురించి ప్రతి నెల ముఖ్యమంత్రిగారు సమీక్ష చేస్తూ, ఎక్కడెక్కడ ఏయే జిల్లాల్లో, ఏయే నియోజకవర్గాల్లో వాటి పురోగతికి సంబంధించి ఆయనే స్వయంగా పరిశీలన చేసిన పరిస్థితులు. అంటే, క్షేత్రస్థాయికి వెళ్లి ప్రతీ అణువు పరిశీలిస్తున్న పరిస్థితులు ముఖ్యమంత్రిగారిది. ఇది ఒక గొప్ప యజ్ఞం. ఈ యజ్ఞానికి ప్రజల దీవెనలు, దేవుడి సహకారం... ఈ రోజు చాలామంది సభ్యులు మాట్లాడారు. అదీప్‌రాజ్‌గారు కూడా మాట్లాడారు. వారి నియోజకవర్గంలోనే నవరత్నాలు - పేదలందరికీ ఇళ్లు కార్యక్రమాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రారంభించారు. సభ్యులు అడిగిన విధంగా ఆయన నియోజకవర్గానికి సంబంధించి ల్యాండ్ అక్వయిర్ చేయాల్సి ఉంది. తప్పనిసరిగా ల్యాండ్ అక్వయిర్ చేసి ఇంకా మిగిలిన వారికి కూడా కూడా ఇచ్చే కార్యక్రమం చేస్తాము.

అలాగే పెద్దలు చింతల రామచంద్రా రెడ్డిగారు మాట్లాడుతూ మౌలికవసతుల కల్పనలో ముందుకు వెళ్లాలని చెప్పారు. తప్పనిసరిగా ఇంకా వేగంగా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళతాము. OTS Registration పత్రాలు వెనువెంటనే ఇప్పించే కార్యక్రమం కూడా చేయిస్తాము. ఇప్పటికి ఒక్క నయా పైసా కూడా బకాయి లేకుండా లబ్ధిదారులందరికీ బిల్లులన్నీ క్లియర్ చేశామని సభ ద్వారా సభ్యులందరికీ తెలియజేస్తున్నాను.

*** Expunged as ordered by the Chair

మరో సభ్యులు జక్కంపూడి రాజాగారు మాట్లాడుతూ మౌలిక వసతులు కల్పించాలని అడిగారు. అవి కూడా త్వరితగతిన కల్పించి, కోర్టు కేసులను కూడా వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపడతాము.

మరో సభ్యులు మల్లాది విష్ణుగారు మాట్లాడారు. విజయవాడ నగరంలో సుమారు లక్ష మంది నిరు పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళ్లు కట్టించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. త్వరితగతిన విజయవాడలో ఉన్న ఎమ్మెల్యేలందరితోను, కలెక్టరుగారితో కూర్చొని సమీక్షా సమావేశాన్ని ఏర్పాటుచేసి దీనిమీద కూడా రెవ్యూ చేస్తామని మీద్వారా సభకు తెలియజేస్తున్నాను.

MR. SPEAKER: Now, the Question Hour is over. Remaining Questions are deemed to have been answered.

CONSTRUCTION OF HOUSES BY ROCKRIDGE INFRA

L.A.Q No.1782(37)

Dr. Nimmala Rama Naidu, Dr. Dola Sree Bala Veeranjaneya Swamy, Sri Payyavula Keshav, M.L.A's.

Will the Minister for Housing be pleased to state:

a. Whether it is a fact that Rockridge infra and Logistics Private Limited Company has come forward to complete the incomplete houses that were taken up under Pedalandariki illu scheme in the State;
b. The district wise details of houses allotted to that company;
c. The amount of bills paid to that company by the Government; and
d. The number of houses completed and the time by which the construction of remaining houses will be completed?

MINISTER FOR HOUSING (SRI JOGI RAMESH) :

a. No Sir, there is no company by name M/s Rockridge Infra and Logistics Private Limited associated with Navaratnalu – Pedalandariki illu scheme in the State.
b. Does not arise.
c. Does not arise.
d. Does not arise.

VETERINARY AMBULANCES

L.A.Q No.1869(38)

Sri Dwarampudi Chandrashekar Reddy, Sri Ponnada Venkata Satish Kumar, Sri Grandhi Srinivas, M.L.A's.

Will the Minister for Animal Husbandry, Dairy Development and Fisheries be pleased to state:

a. Whether the Mobile Veterinary Ambulances proved to be helpful to the farmers in the State;
b. The details of such ambulances that have been launced so far and the services provided through the said ambulances?

The particulars of amount spent on these vehicles and the proposed annual expenditure?

MINISTER FOR ANIMAL HUSBANDRY, DAIRY DEVELOPMENT AND FISHERIES (DR. SEEDIRI APPALARAJU):

a. Yes Sir.
b. **340** Mobile Veterinary Ambulances have been launched and services provided:
   i. To examine the general health condition and to treat the livestock.
   ii. To provide "On the Spot" free diagnostic service to ascertain the disease.
   iii. To detect the common diseases prevalent in the area.
   iv. To provide doorstep Ambulatory service (Breeding, Curative).
   v. To educate people to adopt appropriate modern technology for improving the productivity.
   vi. To make disease surveillance and monitoring of livestock and poultry diseases.
   vii. To control and contain disease outbreak.
   viii. To popularize the departmental schemes.
   ix. To create awareness on livestock preventive healthcare and other department services available.
c. 340 Mobile Veterinary Clinics:

Vehicles cost: Rs.110,39,70,781/-
Central Share: Rs.54,40,00,000/-
State Share: Rs.55,99,70,781/-
Annual Operation and maintenance: Rs.65,14,88,130/-
Central Share (60 percent): Rs.39,08,92,878/-
State Share (40 percent): Rs.26,05,95,252/-

GLOBAL INVESTORS SUMMIT

L.A.Q No.1912(39)

Sri Payyavula Keshav, Sri Anagani Satya Prasad, Sri Atchannaidu Kinjarapu, Sri Ashok Bendalam, M.L.A's.

Will the Minister for Industries and Commerce be pleased to state:

a. The number of organizations and value of investments for which Memoranda of Understanding were signed by those organizations with the Government in the recently held Global Investors Summit in Visakhapatnam;
b. Organization-wise details of financial capacity and jobs that have already been generated by those organizations; and
c. The time by which the said organizations will establish their industries?

MINISTER FOR INDUSTRIES, INVESTMENT, INFRASTRUCTURE, & COMMERCE; INFORMATION TECHNOLOGY (SRI AMARNATH GUDIVADA):

a. 386 orgnisations with an investment of Rs.13,11,468Crore have signed Memorandums of Understandings in the recently held Global Investors Summit – 2023.
b. Government of Andhra Pradesh have entered into MoUs for making investments in the State. The companies are in the process of preparing Detailed Project Reports (DPRs) along with the investment plan. The Government is committed to take it forward to realise all the MoUs. A Monitoring Committee to fast track the implementation of the projects under the Chairmanship of Chief Secretary has been constituted. The details as requested will be made available as and when the companies submit the DPRs and the units get grounded.
c. The Government will ensure and facilities the grounding of the projects with in six months toone year and make sure that the grounded units start commercial production within a period of 1 to 3 years.

వాయిదా తీర్మానం

తేదిః17.03.2023నాటి ముఖ్యమంత్రిగారి ఢిల్లీ పర్యటనలో ప్రధాన మంత్రి మరియు హోంశాఖ మంత్రిగారితో చర్చించిన విషయాలను సభకు తెలియజేయుట గూర్చి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తిరస్కరించడమయినది.

All the papers included in the agenda are deemed to have been laid on the Table of the House.

PAPERS LAID ON THE TABLE

1. "The copies of Annual reports of Andhra Pradesh State Council of Higher Education for the years 2014-2019 (along with the reasons for delay), 2019-2020, 2020-2021 & 2021-2022, as required under section 16 of the Andhra Pradesh State Council of Higher Education Act, 1988."

2. "The copies of Annual Accounts of Andhra Pradesh Food Processing Society for the years 2018-2019, 2019-2020 & 2020-2021, as required under Bylaw No.8 of Andhra Pradesh Food Processing Society."

Now, the House is adjourned for tea-break.

(The House then adjourned at 10.26 a.m.)

ఉ. 11.30

(THE HOUSE RE-ASSEMBLED AT 11.34 A.M. WITH THE HON'BLE SPEAKER IN THE CHAIR)

MR.SPEAKER: Now, moving of demands. I shall now request the Minister for Roads and Building to move the Demand No.XI(11) – Roads and Buildings.

SRI DADISETTI RAMALINGESWA RAO) (RAJA) (MINISTER FOR ROADS AND BUILDINGS): Sir, I beg to move:

""That the Government be granted a sum not exceeding Rs.9,165,78,70,000/- under Demand No. XI (11) – Roads, Buildings."

MR.SPEAKER: I shall now request the Minister for Water Resources (Irrigation) to move the Demand No.XXXIII(33) - Major & Medium Irrigation and Demand No. XXXIV(34) - Minor Irrigation.

SRI AMBATI RAMBABU (MINISTER FOR WATER RESOURCES (IRRIGATION): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.11,079,59,29,000/- under Demand No. XXXIII (33) - Major & Medium Irrigation".

"That the Government be granted a sum not exceeding Rs.843,25,23,000/- under Demand No. XXXIV (34) -Minor Irrigation".

MR.SPEAKER: I shall now request the Minister for Energy, Forests, Environment, Science & Technology, Mines & Geology to move the Demand No. XXXV (35) – Energy.

SRI PEDDIREDDY RAMACHANDRA REDDY (MINISTER FOR ENERGY, FORESTS, ENVIRONMENT, SCIENCE & TECHNOLOGY, MINES & GEOLOGY): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.6,555,05,42,000/- under Demand No. XXXV (35) - Energy".

MR.SPEAKER: I shall now request the Minister for Housing to move the Demand No.XVIII (18) – Housing.

SRI JOGI RAMESH (MINISTER FOR HOUSING): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.6,291,70,19,000/- under Demand No.XVIII (18) – Housing."

MR.SPEAKER: I shall now request the Minister for Social Welfare to move the Demand No. XXI (21) - Social Welfare.

SRI MERUGA NAGARJUNA (MINISTER FOR SOCIAL WELFARE): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.10,388,06,85,000/- under Demand No. XXI (21) - Social Welfare".

MR.SPEAKER: I shall now request the Deputy Chief Minister (Tribal Welfare) to move the Demand No. XXII (22) - Tribal Welfare.

SRI PEEDIKA RAJANNA DORA (DEPUTY CHIEF MINISTER (TRIBAL WELFARE) : Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.4,123,38,65,000/- under Demand No. XXII (22) - Tribal Welfare".

MR.SPEAKER: I shall now request the Minister for Social Welfare on behalf of the Minster for Backward Classes Welfare, Cinematography, Information and Public Relations to move the Demand No. XXIII (23) - Backward Classes Welfare.

SRI MERUGA NAGARJUNA (MINISTER FOR SOCIAL WELFARE): Sir, on behalf of the Minster for Backward Classes Welfare, Cinematography, Information and Public Relations, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.34,594,34,58,000/- under Demand No. XXIII (23) - Backward Classes Welfare".

MR.SPEAKER: I shall now request the Minister for Social Welfare on behalf of the Deputy Chief Minister (Minority Welfare) to move the Demand No. XXIV (24) - Minority Welfare.

SRI MERUGA NAGARJUNA (MINISTER FOR SOCIAL WELFARE) : Sir, on behalf of the Deputy Chief Minister (Minority Welfare), I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.2240,08,69,000/- under Demand No. XXIV (24) - Minorities Welfare".

MR.SPEAKER: I shall now request the Minister for Women, Children, Differently abled and Senior Citizens Welfare to move the Demand No. XXV (25) - Women, Child and Disabled Welfare.

SMT. K.V.USHASRI CHARAN (MINISTER FOR WOMEN, CHILDREN, DIFFERENTLY ABLED AND SENIOR CITIZENS WELFARE): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.3,951,29,31,000/- under Demand No. XXV (25) - Women, Child and Disabled Welfare".

MR.SPEAKER: Demands are moved. Cut Motion Nos. 01 to 05 are deemed to have been moved.

DEMAND NO.XI – ROADS, BUILDINGS

1. Sri Manthena Rama Raju: Sir, I beg to move:

To reduce the allotment of Rs.9,165,78,70,000/- for Roads, Buildings by Rs.100/-

భీమవరం ప్రధాన రహదారి మరమ్మతులు చేయనందుకు నిరసనగా

DEMAND NO.XXXIII – MAJOR AND MEDIUM IRRIGATION

2. Sri Nimmakayala China Rajappa: Sir, I beg to move:

To reduce the allotment of Rs.11,079,59,29,000/- for Major and Medium Irrigation by Rs.100/-

పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేయనందుకు నిరసనగా

3. Sri Gottipati RaviKumar: Sir, I beg to move:

To reduce the allotment of Rs.11,079,59,29,000/- for Major and Medium Irrigation by Rs.100/-

వెలిగొండ ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేయనందుకు నిరసనగా

4. Sri Kinjarapu Atchannaidu: Sir, I beg to move:

To reduce the allotment of Rs.11,079,59,29,000/- for Major and Medium Irrigation by Rs.100/-

వంశధార ప్రాజెక్ట్ సకాలంలో పూర్తి చేయనందుకు నిరసనగా

5. Sri Gadde Rama Mohan: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 11,079,59,29,000/- for Major and Medium Irrigation by Rs.100/-

చింతలపూడి ఎత్తిపోతల పథకం నిర్మాణం పూర్తి చేయనందుకు నిరసనగా

MR.SPEAKER: Now, discussion on demands. Sri K. Dharma Sri...

ఉ.11.40

శ్రీ కరణం ధర్మశ్రీ (SRI KARANAM DHARMASRI) (GOVERNMENT WHIP): ధన్యవాదాలు అధ్యక్ష. ఈ రోజు గౌరవ రోడ్లు మరియు భవనాల శాఖా మంత్రి గారు డిమాండ్స్‌లో ఆర్ అండ్ బి కి సంబంధించి రూ.9165 కోట్లు కేటాయించడం, దానిని డిమాండ్‌గా సభ ముందుంచడం జరిగింది. అసెంబ్లీ పరంగా 13 పాత జిల్లాలకు సంబంధించిన రోడ్ల వివరాలు చూస్తే నేషనల్ హైవేస్‌కు

సంబంధించి 53 రోడ్లలో లెంగ్త్ 8,154 కిలోమీటర్లు, స్టేట్ హైవేస్‌కి సంబంధించి 12,592 కిలోమీటర్లు, మేజర్ డిస్ట్రిక్ట్ రోడ్లకు సంబంధించి 32,765 కిలోమీటర్లు మొత్తం 45,000 కిలోమీటర్లు ఆర్ అండ్ బి మెయిన్‌టెయిన్ చేస్తోంది.

స్టేట్ హైవేస్‌కు రూ.300 కోట్లు కేటాయించినట్లుగా డిమాండ్‌లో ప్రతిపాదించడం జరిగింది. మేజర్ డిస్ట్రిక్ట్ రోడ్లకు సంబంధించి రూ.6776 కోట్లు కేటాయించినట్లు చూపించారు. నేషనల్ హైవేస్‌కు సంబంధించి మన ప్రభుత్వం వచ్చిన తరవాత ఆరోజుకి, ఈరోజుకి మనం లెక్కేసుకుంటే, 2017-18, 2018-19 సంవత్సరాల్లో చంద్రబాబు నాయుడు గారి హయాంలో కేంద్రం ఇచ్చిన నిధులు రూ.470 కోట్లు. కానీ ఆరోజు ఆయన ఆన్ రికార్డు రూ.393 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి నేతృత్వంలో ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంటుకు 2019-20, 2020-21 సంవత్సరాల వరకు రూ.579 కోట్లు కేంద్రం ఇస్తే, ఈ ప్రభుత్వం వచ్చాక రూ.1244.40 కోట్లు మనం ఖర్చు పెట్టాం. 2021-22 వరకు ఎక్స్‌పెండిచర్ అయిపోయింది. కానీ ఎల్లో పత్రికలో... ఈనాడు పేపర్‌లో రోడ్లపై గుంతలా, రామోజీ కళ్లకు గంతలా అని వచ్చింది. నాడు నేడు మనం చూస్తే మా చోడవరం నియోజక వర్గానికి సంబంధించి రాజాం – చట్టబండ రోడ్డుకు సంబంధించి నాడు అలా ఉండేది, నేడు ఇలా ఉంది. (పేపర్‌ను సభలో చూపించారు) అంటే రోడ్లకు సంబంధించిన పూర్తి కేటాయింపులు చేయాలన్న ఉద్దేశంతో 5 సంవత్సరాల్లో వాళ్లు రూ.1600 కోట్లు ఖర్చు పెడితే ఒక్క సంవత్సరంలో రూ.2205 కోట్లు ఇంత పెద్ద మొత్తంలో ఖర్చు పెట్టడం రాష్ట్ర చరిత్రలో మొదటిసారి జరిగింది. ఇది ఆన్‌రికార్డు. వెరిఫై చేసుకోవచ్చు. కేవలం లేనిపోని ప్రచారాలు చేయడం, అసత్య కథనం రాయించడం చేస్తున్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక 33 ఆర్‌ఓబిలను పూర్తి చేసి రూ.570 కోట్లు ఇచ్చాం. గత సర్కారులో ఒక్క పైసా కూడా ఇవ్వని పరిస్థితి. హఠాత్తుగా రోడ్లన్నీ ఇప్పుడే పాడైపోయినట్లు ప్రతిపక్షం మాట్లాడుతోంది. వారి 5 సంవత్సరాల కాలంలో రూపాయి కూడా కేటాయించక పోవడం వలన ఆ రోడ్లని ఈరోజు మనం భరిస్తున్నాం. ఆరోజు స్పెషల్ రిపేర్స్ కింద ఆర్ అండ్ బి రోడ్లకు డబ్బులు ఖర్చు పెట్టి ఉంటే మనకు ఇన్ని తిప్పలు లేకపోను. తిప్పలు, అప్పులు మనకే వచ్చాయి. గొప్పలు వాళ్లకు మిగిలాయి. వాళ్లు రూపాయి కూడా ఖర్చు పెట్టలేదు. గొప్పలు వాళ్లకు, తిప్పలు, అప్పులు మనకు వచ్చాయి. ఈరోజు రూ.9165 కోట్లు కేటాయించి మంత్రి గారు డిమాండ్‌లో పెట్టినప్పుడు రోడ్లు ఎక్కడ అభివృద్ధి చెందుతాయో, అక్కడ ఎప్పుడైతే మౌలిక సదుపాయాలు వస్తాయో తద్వారా మనకు పరిశ్రమలు వస్తాయి. విశాఖపట్టణంలో గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ జరిగిందంటే అక్కడ మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఈ ప్రభుత్వం ఎంత చిత్తశుద్ధితో ఉందో తెలుస్తుంది. సుమారు 7000 మంది ప్రతినిధులు హాజరై రూ.13 లక్షల కోట్లు ఇన్వెస్ట్ చేయడానికి ముందుకు వచ్చారు. రోడ్డు

కనెక్టివిటీ, ఎయిర్‌పోర్టు కనెక్టివిటీ, సీపోర్టు కనెక్టివిటీ ఉంటేనే ఆ ప్రాంతం డెవలప్ అవుతుందనే విషయం అందరికీ తెలుసు. అందుకనే బడ్జెట్‌లో రూ.9000 కోట్లు కేటాయించారు. నా సలహా ఏమిటంటే మరో రూ.4000 కోట్లు అదనంగా ఇస్తే 13 జిల్లాలున్నాయి కాబట్టి ఒక్కో జిల్లాకు రూ.1000 కోట్లు ఇచ్చినట్లు అవుతుంది కాబట్టి దయచేసి కేటాయింపులు పెంచితే బాగుంటుంది. గత ప్రభుత్వం చేసిన నిర్వాకం వలన ఈరోజు మనం చాలా తిప్పలు పడుతున్నాం. అందుకనే గౌరవ ముఖ్యమంత్రి గారు బడ్జెట్‌లో రూ.9000 కోట్లు కేటాయించడం నిజంగా ఆనందదాయకం. మే, జూన్ లోపల రోడ్లు పూర్తి చేయాల్సిన అవసరముంది. దానిలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రోడ్డు అభివృద్ధి సంస్థ రహదారుల నిమిత్తం 13,500 కిలోమీటర్లు నెట్‌వర్క్ నిర్వహించింది. ఆరోడ్డు కూడా మన రాష్ట్ర ప్రభుత్వమే టేకప్ చేసింది. దీనిలో భాగంగానే స్టేట్ హైవేలను, నేషనల్ హైవేలుగా కన్వర్ట్ చేయమని ఇప్పటికే ముఖ్యమంత్రి గారు ప్రధానమంత్రి గారికి లిఖిత పూర్వకంగా రాశారు. నితిన్ గడ్కరీ గారికి కూడా రాశారు. సబ్బవరం టు తుని వయా చోడవరం, నర్సీపట్నం రోడ్డుకి సంబంధించి రూ.2200 కోట్లు కేటాయించమని ఇప్పటికే ఒక కన్సల్టెంట్‌ని ఏర్పాటు చేసి వివరంగా ఎస్టిమేషన్ సమర్పించడం జరిగింది. దూరదృష్టితో నేషనల్ హైవే కింద సబ్బవరం నుంచి నర్సీపట్నం వయా చోడవరం ఉన్న స్టేట్ హైవేని నేషనల్ హైవే కింద కన్వర్ట్ చేస్తే అన్ని రకాలుగా బాగుంటుంది. అంటే మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తే మిగిలిన పెట్టుబడిదారులు ముందుకు వస్తారు. మన ఉత్తరాంధ్రతో పాటు ఆంధ్రప్రదేశ్‌కి కూడా అన్ని రకాలుగా ఆదాయ వనరులు రూ.3 లక్షల కోట్లు జనరేట్ అవుతున్న ఏకైక మహానగరం విశాఖపట్టణం. దానిలో భాగంగానే చేయమని చెప్పడం జరిగింది. రోడ్లు మరియు భవనాల శాఖకు సంబంధించి 46,239 కిలోమీటర్ల ఆర్ అండ్ బి రోడ్లు నిర్వహిస్తూ 8614 కిలోమీటర్ల రోడ్లను జాతీయ రహదారిగా మార్చింది. మాది అనకాపల్లి. అనకాపల్లి కొత్త జిల్లాగా ఏర్పడింది. అనకాపల్లి జిల్లాకు ఎన్‌డిబి (New Development Bank) కింద రూ.120 కోట్లు మంజూరై టెండర్లు ఖరారు చేశారు. ఆ రోడ్డు పూర్తైతే చాలా బాగుంటుంది. నిన్న క్వశ్చన్ అవర్‌లో కూడా ఇదే సబ్జెక్టు వచ్చింది. దీనిలో భాగంగానే స్పెషల్ రిపేర్స్ కింద రావికమతం నుంచి.... ఎందుకంటే రోడ్లు చాలా చాలా ఇంపార్టెంట్. రోడ్లు బాగలేక గోతుల వలన మన తలరాతలు మారిపోయే ప్రమాదం ఉందని గమనించి రాజా గారు రూ.9000 కోట్లు కేటాయించామన్నారు. నేను ఇస్తున్న సలహా ఏమిటంటే మరో రూ.4000 కోట్లు అదనంగా నాబార్డు ద్వారా ఏదో రకంగా తీసుకు రావాలి. నాబార్డు తాలూకు రోడ్లు కూడా ఈ డిమాండ్‌లో టేకప్ చేస్తున్నారు. (బెల్) అధ్యక్షా, ఒక్క నిమిషంలో పూర్తి చేస్తాను. నేను ప్రొలాంగ్ చేయడం లేదు. సబ్జెక్టు డీవియేట్ కావడం లేదు. రావికమతం నుంచి తోటకూరపాలెం వయా గుడ్డిప రోడ్డు చాలా ప్రధానమైంది. మా దగ్గర 21 క్వారీలున్నాయి. DMF fund ఇవ్వాలి. కానీ మాకు DMF fund

కేటాయించలేదు. అక్కడున్న క్వారీలన్నీ తెలుగుదేశం వాళ్ల అనుయాయులకు కేటాయించారు. వాళ్లకు క్వారీలున్నాయి గానీ మాకు ఒక్క లారీ కూడా లేదు. అక్కడ పెద్ద పెద్ద గోతులు, కాదు కాదు అక్కడున్నవి నూతులు... అవి పూర్తి చేయాలి. ఈ నిర్వాకం అంతా టీడీపీ హయాంలో రూపాయి కూడా కేటాయించకపోవడం వలన జరిగిన పరిస్థితి. కాబట్టి ఈ విషయంలో దృష్టి కేంద్రీకరించవలసిన అవసరముందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, నాబార్డు ద్వారా చోడవరంకు సంబంధించి రూ.18 కోట్లకు ప్రతిపాదనలు ఇచ్చాము. చోడవరం నుంచి గౌరవరం–కోడూరు రోడ్డుకి కేటాయించారు. ఆ రోడ్డు ఇంకా పూర్తి కాలేదు. ఎస్ఆర్ కింద మొన్ననే రూ.80 లక్షలు ఇచ్చారు. ఇంకా ఆ రోడ్డుకి సంబంధించిన పనులు పెండింగ్ ఉన్నాయి. బడ్జెట్‌లో రూ.9000 కోట్లు కేటాయించారు కానీ మాకు కొత్తగా ఏర్పడిన జిల్లా కాబట్టి అనకాపల్లి జిల్లాకు నిధులు కేటాయించాలని కోరుతున్నాను. పాత నేషనల్ హైవే కింద ఉన్న యలమంచిలి బ్రిడ్జి 50 శాతం మాత్రమే పూర్తయింది. ఆ బ్రిడ్జి దిష్టిబొమ్మలాగా కనిపిస్తున్నది. ఆ బ్రిడ్జి పడిపోయే ప్రమాదం ఉంది కాబట్టి దానికి 50 శాతం నిధులు కేటాయించేందుకు దానిని కూడా డిమాండ్‌లో పొందుపరిస్తే ఆ బ్రిడ్జి కూడా పూర్తవుతుంది.

ఉ.11.50

గతంలో ఉన్న 13 జిల్లాలను 26 జిల్లాలుగా ప్రభుత్వం మార్చింది కాబట్టి డిమాండ్‌లో పొందుపర్చిన వాటివన్నీ రిమాండ్‌లో లేకుండా సంబంధిత శాఖ మంత్రిగారైన దాడిశెట్టి రాజా గారు సత్వరమే నేను ప్రస్తావించిన అంశాలకు సంబంధించిన పనులు స్పీడప్ చేయాలని వినయపూర్వకంగా కోరుకుంటూ నాడు ప్రభుత్వ నిర్వాకంలో జరిగిన విషయాలను కూడా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఎందుకంటే, వాళ్లు పూర్తిచేయని పనులను కూడా ప్రభుత్వం నిర్వహించింది. నేను ప్రస్తావించిన డిమాండ్లన్నీ సహేతుకం అని భావిస్తున్నాం కాబట్టి ప్రస్తావించిన అంశాల్లో ప్రధానంగా చోడవరం ప్రధాన రోడ్డుతో పాటు చోడవరం నుండి గవరవరం వరకు ఉన్న రోడ్డు పనులు అలాగే తోటకూరపాలెం రోడ్డు పనులకు డిమాండ్‌లోని కేటాయింపుల్లో ప్రాధాన్యతనివ్వాలని తెలియజేసుకుంటూ NDB (New Development Bank) ద్వారా మంజూరు కాబడిన రూ.120కోట్లు నిధులు కూడా అందు నిమిత్తం ఖర్చు చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ధర్మశ్రీ గారూ, మీ డిమాండే కాదు, మిమ్మల్ని కూర్చోమన్న మా డిమాండ్, రిక్వెస్ట్‌ను కూడా మీరు కన్సిడర్ చేయాలి.

(సభ్యుల నవ్వులు)

శ్రీ కరణం ధర్మశ్రీ (SRI KARANAM DHARMASRI) (GOVERNMENT WHIP): అలాగే సార్. అవకాశం ఇచ్చారు. వాస్తవాలను సభ ద్వారా గౌరవ మంత్రి గారి దృష్టికి తీసుకురావాలని భావిస్తున్నాను. బడ్జెట్‌లో సంబంధిత డిమాండ్ చర్చకు వచ్చింది కాబట్టి నాలుగు మాటలు చెప్పాలని అనుకున్నాను. నేను ప్రస్తావించిన అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని కోరుకుంటూ, మంత్రి గారు ప్రవేశపెట్టిన డిమాండ్ సహేతుకమని భావించి సమర్థిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): టీఆర్అండ్‌బీ శాఖ మినిస్టర్ గారూ.

శ్రీ దాడిశెట్టి రామలింగేశ్వరరావు(రాజా) (SRI DADISETTI RAMALINGESWARA RAO) (RAJA) (MINISTER FOR ROADS AND BUILDINGS) : గౌరవ సభ్యులు ఇచ్చిన సూచనలు నోట్ చేసుకున్నాను. తప్పకుండా చర్యలు చేపడతాం.

MR. SPEAKER: Demand for Irrigation, Sri Ch. Jaggi Reddy. ఇక్కడ గౌరవ సభ్యులు గుర్తుంచుకోవలసినది ఒకటి ఉంది. 5 నిమిషాల చొప్పున సమయాన్ని మాట్లాడే సభ్యులకు చీఫ్‌విప్ గారు కేటాయించారు. Kindly confine to the subject.

శ్రీ చిర్ల జగ్గిరెడ్డి (SRI CHIRLA JAGGIREDDY) (GOVERNMENT WHIP): ధన్యవాదాలు అధ్యక్షా. ఈరోజు మేజర్ అండ్ మైనర్ ఇరిగేషన్ శాఖకు సంబంధించిన డిమాండ్స్ పైన మాట్లాడే అవకాశం కల్పించిన స్పీకర్ గారికి, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

వాస్తవంగా రాష్ట్రంలో ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌పైన పేటెంట్ రైట్ ఉన్నది స్వర్గీయ డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారికే. రాష్ట్రానికి ముఖ్యంగా ఉభయ గోదావరి జిల్లాలకు వరప్రదాయినిగా ఉన్న పోలవరం ప్రాజెక్టుతో పాటు రాష్ట్రంలోని ప్రాజెక్టుల మోడ్రనైజేషన్ పనులపైన పూర్తిగా శ్రద్ధపెట్టి 2004నుంచి 2009వరకు స్వర్గీయ రాజశేఖరరెడ్డి గారి హయాంలో జరిగిన కార్యక్రమాలే ఈరోజు ఎవరి పరిపాలన ఉందో వారికి ఆదర్శంగా ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ముఖ్యంగా మేజర్ అండ్ మైనర్ ఇరిగేషన్ శాఖకు సంబంధించి రూ.11,908కోట్లు నేడు డిమాండ్స్‌లో ప్రభుత్వం పెట్టింది. కానీ మొట్టమొదట అందరం మాట్లాడుకోవాల్సింది ఒకటి ఉంది. రాష్ట్రంలో ప్రధానంగా రైతు వ్యవసాయం చేసినప్పుడే మనమంతా సస్యశ్యామలంగా ఉంటామనే విషయం అందరికీ తెలిసిందే. అందులో భాగంగానే సర్ ఆర్థర్ కాటన్ గారు మా ప్రాంతంలో ముఖ్యంగా ధవళేశ్వరం బ్యారేజీని నిర్మించిన తరవాత మళ్లీ అంత భారీ స్థాయిలో ఇరిగేషన్ శాఖకు నిధులు రాజశేఖరరెడ్డి గారి హయాంలోనే వెచ్చించారు. ముఖ్యంగా మోడ్రనైజేషన్‌లో భాగంగా ఆరోజు

రూ.1,600కోట్లు తూర్పు గోదావరి జిల్లాకు రూ.1,500కోట్లు పశ్చిమ గోదావరి జిల్లాకు రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో నిధుల కేటాయింపు జరిపిన కారణంగా ఆనాడు సర్ ఆర్థర్ కాటన్ గారు కట్టిన కట్టడాలను మళ్లీ పునఃనిర్మించే కార్యక్రమాలను నిర్వహించారు. తరవాత రాష్ట్రానికి వరప్రదాయినిగా ఉన్న పోలవరం ప్రాజెక్టు.

అధ్యక్షా, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం గురించి మనం కూడా ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉంది. అందరికీ ఉన్న ఇబ్బందులు తొలగుతాయనే ఆలోచనతో స్వర్గీయ రాజశేఖరరెడ్డి గారు ఆనాడు పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి పూనుకున్నారు. అందుకు కావల్సిన పర్మిషన్స్ అన్నీ వారి కాలంలోనే తీసుకురావడం జరిగింది. తదుపరి పాలన సాగించిన చంద్రబాబు నాయుడు గారి హయాంలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని కేవలం ఏటీఎంగా ఉపయోగించుకుని, ఆయనకు అవసరమైన నిధులను కేంద్ర ప్రభుత్వం నుండి తీసుకువచ్చి కాంట్రాక్ట్ పనులను తన అనుయాయులకు కట్టబెట్టే విధంగా కార్యక్రమాలను చేశారు. ముఖ్యంగా ఆ విషయాలను ప్రస్తావించవలసిన అవసరం ఉంది. ఉదాహరణకు మనం ఇల్లు కట్టాలంటే మొదట పునాది వేసి దానిమీద ఇంటి నిర్మాణం చేయాలి. ఆ రకంగా కాకుండా చంద్రబాబు నాయుడు గారి హయాంలో ఇంజనీరింగ్ టెక్నికల్ కమిటీ ఇచ్చిన సిఫార్సులను పూర్తిగా పక్కనబెట్టి కేవలం తన అనుయాయులకు ముఖ్యంగా రామోజీ సంస్థకు అనుబంధంగా ఉన్న నవయుగ కన్‌స్ట్రక్షన్స్‌కు లబ్ధిచేకూర్చడం కోసం పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను అప్పగించారు. ఆయన చేసిన తప్పుల్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేశారు. గౌరవ ముఖ్యమంత్రి, జగన్మోహన్‌రెడ్డి గారు కేంద్ర ప్రభుత్వం నుంచి పోలవరం ప్రాజెక్టు నిర్మాణం నిమిత్తం నిధులు తీసుకువచ్చి గతంలో జరిగిన తప్పులను సరిచేసి రాష్ట్ర ప్రజానీకానికి పోలవరం ప్రాజెక్టు ద్వారా భవిష్యత్తులో అందబోయే సత్వర ఫలితాల కోసం కృషిచేస్తున్నారనే విషయాన్ని ఈ సందర్భంగా తమరి ద్వారా రాష్ట్ర ప్రజానీకానికి తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఆనాడు చంద్రబాబు నాయుడు గారి హయాంలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన పనుల గురించి చర్చించుకోవాలి. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన గేట్లు ఏర్పాటుచేయడంలో, స్పిల్‌వే, కాఫర్‌డ్యామ్ నిర్మాణంలో నాణ్యత లోపం వల్ల వరదల కారణంగా పూర్తిగా ధ్వంసమైనాయి. తద్వారా ప్రాజెక్టుకు సంబంధించి చేసిన నిర్మాణ పనుల కారణంగా ప్రభుత్వానికి నష్టం వాటిల్లిన విషయం మనందరికీ తెలిసిందే. వాటిని సరిచేసుకునేందుకు ప్రభుత్వానికి చాలా సమయం పట్టింది. జగన్మోహన్‌రెడ్డిగారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరవాత పోలవరం కాంట్రాక్టర్లను పక్కనబెట్టి, టెండర్లను కాన్సిల్ చేసి, రివర్స్ టెండరింగ్ పద్ధతిన పనులను కొత్త కాంట్రాక్టర్లకు అప్పగించిన కారణంగా సుమారు రూ.830కోట్లు ప్రభుత్వానికి ఆదా చేకూరింది.

అధ్యక్షా, జగన్మోహన్ రెడ్డిగారు నిన్న ఢిల్లీకి ఎందుకు వెళ్లారనే విషయమై ఇవాళ ప్రతిపక్ష సభ్యులు సభలో మాట్లాడుతున్నారు. జగన్మోహన్ రెడ్డి గారి ఢిల్లీ పర్యటనకు సంబంధించిన విషయాలు మాట్లాడుకోవాల్సి వస్తే, మొట్టమొదటి అంశం పోలవరం ప్రాజెక్టు నిర్మాణ విషయమేనని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ విషయంలో ప్రభుత్వం దృఢసంకల్పంతో ఉంది. ప్రాజెక్టు నిర్మాణం సత్వరమే పూర్తిచేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సొంత ఖజానా నుంచి రూ.2,600కోట్లు వెచ్చించింది. జాతీయ హోదా కల్గిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం కూడా అవసరం మేరకు నిధులు సకాలంలో విడుదల చేస్తే నిర్మాణ పనులను మరింత ముందుకు నడిపించే అవకాశం ఉంటుంది.

అలాగే రెండవ అంశంగా పోలవరం ప్రాజెక్టు విషయంలో టెక్నికల్ అడ్వైయిజరీ కమిటీ రూ.55,548కోట్లుగా నిర్మాణ వ్యయాన్ని నిర్ధారించింది. అందుకు వెంటనే ఆమోదం తెలుపవలసిందిగా కేంద్రప్రభుత్వాన్ని గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారు అడగటం జరిగింది. తాగునీటి సరఫరా దగ్గర్నుంచి అన్నీ ప్రాజెక్టు నిర్మాణంలో కలిపి కాంపొనెంట్‌వారీగా నిబంధనలు సడలించమని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.

పోలవరం ప్రాజెక్టులో ముంపు బాధితుల విషయాన్ని చర్చించాలి. గతంలో చంద్రబాబు నాయుడు గారు కేవలం పోలవరం ప్రాజెక్టునే కాదు పోలవరం ప్రాజెక్టు క్రింద నిర్వాసితులను కూడా దారుణంగా మోసం చేసిన పరిస్థితులున్నాయి. వీలైనంత త్వరగా నిర్వాసితులకు పరిహారం అందించాలని, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పరిహారంతో సరిపెట్టకుండా అదనంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ప్రతి నిర్వాసిత కుటుంబానికి రూ.10లక్షల ఇస్తానని మాటిచ్చారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని మరింత వేగవంతంగా ముందుకు తీసుకుపోవడం కోసం రూ.10వేల కోట్ల రుణాన్ని మంజూరు చేయమని కేంద్ర ప్రభుత్వాన్ని అడిగేందుకే ముఖ్యమంత్రి గారు ఢిల్లీ పర్యటనకు వెళ్లారని ఈ సందర్భంగా ప్రతిపక్ష సభ్యులకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, గత ప్రభుత్వంలో పాలకులు చేసిన తప్పిదాల వల్ల ఇవాళ మా ప్రాంతంలో ప్రజానీకానికి తాగునీరు, సాగునీరు అందని పరిస్థితి ఉంది. ముఖ్యంగా మా ప్రాంతానికి ఎగువన నిర్మించిన ప్రాజెక్టుల వల్ల అవసరం మేరకు నీరందని పరిస్థితుల్లో గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారిని మా ప్రాంత రైతులంతా కలిసి వాస్తవ పరిస్థితిని వారి దృష్టికి తీసుకువెళ్లాం. వారు వెంటనే స్పందించి జెన్కో ద్వారా సీలేరు నుంచి నీటిని విడుదల చేయించారు. అయినప్పటికీ విడుదల చేసిన నీరు అవసరాలకు సరిపోని కారణంగా అదనంగా ఆయిల్ ఇంజన్ల కొనుగోలుకు డబ్బులిచ్చి రైతులకు నీరు అందించే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేస్తోంది. జెన్కో ద్వారా 4 వేల క్యూసెక్కుల నీరు ప్రతి నిత్యం అందిస్తున్నారు. దాన్ని

మున్ముందు కొనసాగించాలని గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. అదే విధంగా కోనసీమ ప్రాంతంలో పంటలకు నీరందని పరిస్థితుల్లో రైతులకు సంబంధించిన ఆయిల్ ఇంజన్ల కొనుగోలుకు డబ్బులివ్వడంతో పాటు వరద ముంపుకు గురైన ప్రాంతాల్లో సత్వర చర్యలు తీసుకోవాలని కూడా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. సకాలంలో పంటలకు నీరు అందకపోవడం ఒక కారణమైతే, వర్షాలు పడితే చేతికి వచ్చే పంటలన్నీ మునిగిపోయే పరిస్థితి ఉంటుంది. కాబట్టి మా ప్రాంతంలో ముంపును శాశ్వతంగా నివారించడం కోసం ప్రభుత్వం నిధులు కేటాయింపుచేసి సకాలంలో పనులు పూర్తిచేసి రైతులను ఆదుకోవాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

చివరిగా ఒక విషయం చెప్పాల్సి ఉంది. సర్ ఆర్థర్ కాటన్ గారు సాగు, తాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి నిర్మించిన కట్టడాలకు పునఃనిర్మాణ పనులకు స్వర్గీయ రాజశేఖరరెడ్డి గారి హయాంలో నిధులు మంజూరు అయ్యాయి. ముఖ్యంగా నీటి లెవెల్స్ మెయిన్‌టెయిన్ చేయడానికి గేట్లు దెబ్బతిన్న కారణంగా వాటర్ లెవెల్స్ కనబడకుండా పోయిన పరిస్థితి మా ప్రాంతంలో కనబడుతోంది. చాలా మంది రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిచ్చి పాడైపోయిన గేట్ల పునఃనిర్మాణ పనులకు మోడ్రనైజేషన్ నిమిత్తం నిధులు కేటాయించి, సత్వరమే పనులను పూర్తిచేయాలి. ముఖ్యంగా ముంపు ప్రాంతాన్ని దృష్టిలో ఉంచుకుని, మా ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించే అవకాశం ఉంటుంది కనుక తాను ప్రస్తావించిన అంశాలను గౌరవ మంత్రి గారు గుర్తుంచుకుని అందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ అంబటి రాంబాబు (SRI AMBATI RAMBABU) (MINISTER FOR WATER RESOURCES (IRRIGATION): అధ్యక్షా, గౌరవ సభ్యులు చాలా విషయాలు చెప్పారు. ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి చాలా వివరంగా చెప్పారు. వారు చెప్పినవన్నీ నోట్ చేసుకున్నాం. అందుకు తగినన్ని చర్యలు తీసుకుంటామని కూడా మనవి చేస్తున్నాను.

మ.12.00

MR. SPEAKER: Now, discussion on Demand No. XXXVI (36) - Energy and Forests. శ్రీ కిలారి వెంకట రోశయ్య గారు...

శ్రీ కిలారి వెంకట రోశయ్య (SRI KILARI VENKATA ROSAIAH)(పొన్నూరు): అధ్యక్షా, ధన్యవాదాలు. ఇంధన, అటవీ, పర్యావరణ, శాస్త్ర మరియు సాంకేతిక విజ్ఞానం కోసం డిమాండు రూ.6,555,05,42,000లకు గౌరవ మంత్రి గారు పెట్టారు. దానికి నేను పూర్తిగా మద్దతునిస్తున్నాను. నేడు మన రాష్ట్రంలో విద్యుత్ శాఖ ఏ విధంగా పనిచేస్తోందో మనందరికీ అర్థమవుతోంది. గత మూడు

సంవత్సరాల నుంచి ఎక్కడా కూడా అంతరాయం లేకుండా రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ సరఫరా జరుగుతోంది. దీనికి కారణం సభ్యులందరికీ తెలుసు. హైడెల్ ఎనర్జీ, సోలార్ ఎనర్జీ, థర్మల్ ఎనర్జీ వారికి ఉన్న జనరేషన్ కెపాసిటీని మించి విద్యుదుత్పత్తి చేస్తున్నారు. వరుణుడు కూడా గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి తోడుగా ఉండడం వల్ల రాష్ట్రంలో బ్రహ్మాండంగా వర్షాలు పడి డ్యామ్‌లన్నీ పూర్తిస్థాయిలో నిండి హైడెల్ పవర్ జనరేషన్ బాగా తయారవుతోంది. థర్మల్ పవర్ జనరేషన్ కూడా బ్రహ్మాండంగా జరుగుతోంది.

అధ్యక్షా, రాష్ట్రంలో దాదాపు 6,38,164 కిలోమీటర్ల డిస్ట్రిబ్యూషన్ లైన్లు ఉన్నాయి. మన రాష్ట్రంలో దాదాపు 11,77,868 ట్రాన్స్‌ఫార్మర్‌లు పనిచేస్తున్నాయి. మన రాష్ట్రంలో వ్యవసాయంపై 62శాతం కుటుంబాలు ఆధారపడి ఉన్నాయి. స్వర్గీయ వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు ఆరోజు వ్యవసాయం కోసం ఉచిత విద్యుత్‌ను ప్రారంభించారు. నేడు వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వంలో కూడా రైతులకు నిర్విరామంగా ఉచిత విద్యుత్‌ను మన రాష్ట్రంలో అందించడం జరుగుతోంది. డాక్టర్ వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు ప్రవేశపెట్టిన ఉచిత విద్యుత్ పథకం దేశంలోని అన్ని రాష్ట్రాలు కూడా నేడు అవలంబిస్తున్నాయి. వ్యవసాయాధారిత దేశమైన మన భారతదేశంలో డాక్టర్ వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు ఒక ల్యాండ్ మార్క్‌గా నిలిచారు. రైతులకు ఉచిత విద్యుత్ పథకం కోసం దాదాపు 27,800కోట్లు మన రాష్ట్ర ప్రభుత్వం గత మూడున్నర సంవత్సరాల్లో ఖర్చుచేసిందంటే ఇది సామాన్యమైన విషయం కాదు. ఈ బడ్జెట్‌లో కూడా రూ.6,546కోట్లు రానున్న సంవత్సరానికి కేటాయించారు. ఒక రైతుకు ఉచిత విద్యుత్ కోసం ఒక మోటరు ఇవ్వడం వల్ల సంవత్సరానికి దాదాపు రూ.49,600లు ఖర్చవుతోంది. నెలకు రూ.4,133లు ఖర్చుచేసి ఒక రైతుకు ఉచిత విద్యుత్‌ను సరఫరా చేస్తున్నారు. ట్రాన్స్‌మిషన్ లాసెస్, డిస్ట్రిబ్యూషన్ లాసెస్ తగ్గించడం కోసం స్మార్ట్ మీటర్లు పెట్టాలని కేంద్రప్రభుత్వం రికమెండ్ చేసింది. ఆ మీటర్లను మన ప్రభుత్వం సమకూర్చడానికి సిద్ధమైతే దాని మీద కూడా తెలుగుదేశం పార్టీ సభ్యులు ఎన్నో విమర్శలు చేస్తున్నారు. ఆ రోజు స్వర్గీయ వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు ఉచిత విద్యుత్ పథకాన్ని రైతులకు అమలుచేస్తామని చెబితే ఆ పథకం గురించి అవహేళనగా మాట్లాడుతూ, ఆ కరెంటు వైర్ల మీద బట్టలు ఆరవేసుకోవాలని చెప్పిన ఘనత చంద్రబాబు నాయుడు గారికి దక్కుతుంది. ప్రజలకు మంచి పనులు చేసే విషయంలో కాకుండా ప్రజలను మోసం చేసే విషయంలో మాత్రం చంద్రబాబు నాయుడు గారు ప్రథమ స్థానంలో ఉంటారు. ప్రజలకు హామీలిచ్చి వాటిని సరిగా అమలు చేయకుండా పథకాలకు సినిమాటిక్ పేర్లతో మళ్లీ కొత్త కొత్త హామీలిచ్చి ప్రజలను ఆయన మోసం చేస్తూ ఉంటాడు. స్మార్ట్ మీటర్లకు రైతు నుంచి ఒక్క రూపాయి కూడా వసూలు

చేయకుండా ఆ మొత్తాన్ని రైతు అకౌంట్‌లోనే ప్రభుత్వం జమచేసి దానిని విద్యుత్ శాఖకు కట్టే విధంగా చేస్తుంటే దానిపై కూడా వారు విమర్శిస్తున్నారు. వారు గతంలో అమలు చేయకపోగా నేడు గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గారు పేద ప్రజల కోసం బ్రహ్మాండమైన పథకాలను అమలు చేస్తుంటే వారు విమర్శిస్తున్నారు. విజయవంతంగా నేడు మన ప్రభుత్వం అమలుచేస్తోన్న నవరత్నాల పథకంపై వారు మాట్లాడలేని పరిస్థితి ఉంది. అందువల్లనే ఎక్కడ జగన్మోహన్‌రెడ్డి గారికి ప్రజాదరణ పెరిగిపోతుందో అనే ఉద్దేశంతో ఆయనపై ప్రతిపక్షాలు ఎన్నో రకాల అభాండాలు వేస్తున్నాయి.

అధ్యక్షా, జగన్మోహన్ రెడ్డి గారు తీసుకున్న నిర్ణయాల వల్ల మన రాష్ట్రంలో ఉన్న 11.43శాతం వృద్ధి రేటును బేస్ చేసుకుని ఇటీవల విశాఖపట్నంలో జరిగిన ఇన్వెస్టర్ల మీట్‌లో దాదాపు రూ.13.5లక్షల కోట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడం కోసం పారిశ్రామిక వేత్తలు ముందుకు వస్తే, ఆ మొత్తంలో సుమారు రూ.9.57లక్షల కోట్లు కేవలం పవర్ సెక్టార్‌కు సంబంధించిన పెట్టుబడులు ఉన్నాయి. గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయాల వల్ల రూ.13,42,000కోట్లలో రూ.9,57,112కోట్లు ఒక్క పవర్ సెక్టార్‌లో పెట్టుబడులతో పాటు సుమారు 1,80,000 మందికి ఉద్యోగావకాశాలు రాబోతున్నాయి. రానున్న కాలంలో అభివృద్ధి విషయంలో మన రాష్ట్రంలో పెను మార్పులు రాబోతున్నాయి. మన రాష్ట్రం యావత్ భారతదేశంలోనే నెంబర్ వన్ స్థాయికి ఎదగడానికి పూర్తిస్థాయిలో జగన్మోహన్ రెడ్డి గారు పునాది వేశారు. ఆంధ్రప్రదేశ్ సోలార్ పవర్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియాతో సంవత్సరానికి 17వేల మిలియన్ యూనిట్ల ఉత్పత్తి కోసం ఒక్కొక్క యూనిట్‌కు రూ.2.49పైసల చొప్పున అతి తక్కువ ధరకు ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. దీనివల్ల ఎంత సర్‌ప్లస్ పవర్ ఉత్పత్తి కాబోతుందనేది మనకు తెలుస్తుంది.

అధ్యక్షా, గత సంవత్సరం తీసుకున్న నిర్ణయాల వల్ల 800 మెగావాట్ల దామోదర సంజీవయ్య పవర్ హౌజ్, 800 మెగావాట్ల నార్ల తాతారావు పవర్ హౌజ్ కలిపి మొత్తం 1600 మెగావాట్ల విద్యుదుత్పత్తి నేడు పూర్తయి మన రాష్ట్రానికి అందుబాటులోకి వస్తుంది. భారతదేశంలోనే మన రాష్ట్రానికి National Energy Conservation Award వచ్చింది. ఎన్నో విప్లవాత్మకమైన మార్పుల వల్ల మన రాష్ట్రానికి బెస్ట్ ట్రాన్స్‌మిషన్, బెస్ట్ ఎనర్జీ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ విషయంలో కూడా మనమే ప్రథమస్థానంలో నిలిచాము. టాన్స్‌మిషన్ మరియు డిస్ట్రిబ్యూషన్ లాసెస్ లేకుండా ఉండడం కోసం రూ.1700కోట్లు ఖర్చుచేసి కొత్త కొత్త ట్రాన్స్‌ఫార్మర్స్ ఏర్పాటు చేసినందుకు మనం భారతదేశంలోనే నెంబర్ వన్ స్థాయిలో ఉన్నాము. స్వచ్ఛ సర్వేక్షన్, 2022లో రాష్ట్రానికి 7వ ర్యాంకు వచ్చింది. మన ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల పరిసరాల పరిశుభ్రత విషయంలో లక్ష జనాభా కంటే ఎక్కువ మంది జనాభా ఉన్న కేటగిరీలో విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి నగరాలు దేశంలోనే

మొదటి 10 నగరాల్లో చోటు సంపాదించాయి. విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ కూడా cleanest State capitalగా పేరుగాంచింది. విశాఖపట్నం నగరానికి 10 నుంచి 40లక్షల జనాభాలో clean big city కేటగిరీలో నెంబర్ వన్ ర్యాంకు వచ్చింది. మన రాష్ట్రంలోని ఈ నగరాలన్నింటికీ ఇంత మంచి ర్యాంకులు వచ్చాయంటే దీని వెనుక మన ప్రభుత్వం మరియు అధికారులంతా చాలా బ్రహ్మాండంగా పనిచేస్తున్నారు. మంచి నిర్ణయాలు తీసుకుని మన రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న గౌరవ ముఖ్యమంత్రి గారిని మనమంతా అభినందించాలి. గౌరవ మంత్రిగారు ప్రవేశపెట్టిన ఇంధన, అటవీ, పర్యావరణ, శాస్త్ర మరియు సాంకేతిక విజ్ఞానం డిమాండుకు నా మద్ధతు తెలుపుతున్నాను.

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి (SRI PEDDIREDDI RAMACHANDRA REDDY) (MINISTER FOR ENERGY, FORESTS, ENVIRONMENT; SCIENCE & TECHNOLOGY): అధ్యక్షా, నేను ఏమి చెప్పాలో ఆ సమాచారాన్ని గౌరవసభ్యులు కిలారి వెంకట రోశయ్య గారే చెప్పేశారు. కాబట్టి ఈ డిమాండుపై ప్రత్యేకంగా చర్చ అవసరం లేదు.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): హౌసింగ్‌కు సంబంధించి శ్రీ కాపు రామచంద్రా రెడ్డి గారు....

శ్రీ కాపు రామచంద్రారెడ్డి (SRI KAPU RAMACHANDRA REDDY) (GOVERNMENT WHIP): అధ్యక్షా, ధన్యవాదాలు. మనమంతా ఇల్లే కదా స్వర్గసీమ అని అంటాము. జీవితంలో అతి ముఖ్యమైన ఘట్టం. ఒక స్వంత ఇల్లు కట్టుకుని, గృహప్రవేశం చేసుకుని కుటుంబమంతా ఎంత సంతోషపడతామో అందరికీ తెలిసిన విషయం. ప్రభుత్వం ఇచ్చే ఇల్లు గురించి ఆలోచిస్తే స్వర్గీయ వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారికి ముందు, వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారి తర్వాత అని చెప్పవచ్చు. ఆరోజు దివంగత నేత వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు ఇందిరమ్మ ఇళ్లు పేరుతో కాలనీల మాదిరి కాక కొత్త కొత్త ఊళ్లే నిర్మించారు. ఈరోజు మా ప్రాంతంలో ఏ గ్రామంలో చూసినా కొత్త ఊరు, పాత ఊరు ఉదాహరణకు, నాగిరెడ్డి పల్లి కొత్త ఊరు, పాత ఊరు ఈ విధంగా గ్రామం రెండు భాగాలుగా ఉంది. పాత ఊరు అంటే అంతకు ముందు ఉన్న గ్రామం. కొత్త ఊరు అంటే రాజశేఖర రెడ్డి గారి చలవ వల్ల కొత్తగా ఏర్పడిన కొత్త ఊరులో అన్ని రకాలుగా మౌలిక సదుపాయాలతో పాటు నేడు పాత గ్రామం కంటే కొత్త గ్రామమే చాలా బాగా కనపడుతోంది. గతంలో ఆ విధంగా స్వర్గీయ వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు ఉమ్మడి రాష్ట్రంలో పేద ప్రజల కోసం ఇళ్లు నిర్మించారు.

మ.12.10

తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అప్పటి రాయదుర్గం శాసనసభ్యులు గృహనిర్మాణశాఖ మంత్రిగా పనిచేశారు. సాధారణంగా ఇళ్లల్లో అన్నం ఉడికిందా లేదా అని చూడాలంటే

ఒక మెతుకును పట్టుకుని చూస్తే సరిపోతుందని చెబుతుంటారు. తెలుగుదేశం ప్రభుత్వంలో గృహనిర్మాణశాఖ ఎలా పనిచేసిందో రాయదుర్గంలో చూస్తే సరిపోతుంది. అప్పటి రాయదుర్గం శాసనసభ్యులుగా, గృహనిర్మాణశాఖ మంత్రిగా తన నియోజకవర్గంలో ఎన్ని ఇళ్లు నిర్మించారనేది చూడాలి. కానీ ఈ ప్రభుత్వంలో 13వేల ఇళ్లు మంజూరు చేశాం, అదనంగా మరికొన్ని ఇస్తున్నాం. జగన్మోహన్‌రెడ్డి గారు అధికారంలోకి వచ్చిన తరవాత ఇల్లు కావాలంటూ విపరీతంగా దరఖాస్తులు వచ్చాయి. దానిని బట్టి ఆనాటి గృహనిర్మాణ శాఖ, అప్పటి ప్రభుత్వం ఏ విధంగా పనిచేసిందో గమనిస్తే ఘోరంగా విఫలం అయిందని చెప్పవచ్చు. రాయదుర్గం నియోజకవర్గంలో ఇప్పటికే మూడు వేల ఇళ్లు నిర్మాణాలు పూర్తయ్యాయి. జగన్మోహన్‌రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరవాత రాష్ట్రంలో ఇప్పటి వరకు 30,65,000 ఇళ్ల పట్టాలను ఇవ్వడం జరిగింది. మంజూరు చేసిన ఇళ్లు 21,25,000 ఇవన్నీ అక్కచెల్లెమ్మల పేరుతో పర్మినెంట్ రికార్డు ఉండే విధంగా మహిళల పేరుతో రిజిస్ట్రేషన్ చేశాము. సాధారణంగా మహిళలకు ఎంత ఉన్నా కూడా వాళ్ల పుట్టింటి వారు ఏమైనా ఇచ్చినప్పుడు చాలా సంతోషపడతారు. ఇది పుట్టింటి వారు ఆడపడుచుకు ఇచ్చిన ఆస్తిగా జగన్మోహన్‌రెడ్డి గారు మహిళల పేరుతో రిజిస్ట్రేషన్ చేశారు. అందుకు వారంతా మా పుట్టిల్లు అంటే జగనన్న అని భావోద్వేగంతో మాట్లాడే పరిస్థితులు ఈ రోజు కనపడుతున్నాయి.

సాధారణంగా ఇల్లంటే ఒక బెడ్ రూమ్, లివింగ్ రూమ్, వంట గది, టాయ్‌లెట్ కం బాత్ రూమ్‌తో కూడి ఉంటుంది. దానికి తోడు, రెండు ఫాన్స్, రెండు ట్యూబ్ లైట్స్, నాలుగు బల్బ్‌ల సౌకర్యాలు కలిగిన ఇళ్లను ఈ ప్రభుత్వం నిర్మిస్తోంది. కేవలం ఇల్లు నిర్మించడమే కాదు, ఆ యింటికి వెళ్లేందుకు రహదారి, మంచినీటి సరఫరా చేయడం తోపాటు, స్వాగత తోరణాలు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్‌లు, వీధి లైట్లు, విద్యుత్ లైన్లు వంటి మౌలిక సదుపాయాలను ప్రభుత్వమే కల్పిస్తోంది. ప్రతి ఇంటికి ఇంటర్నెట్ సదుపాయం కూడా కల్పించడం జరుగుతోంది. భారతదేశంలో ఎక్కడా లేని విధంగా అమెరికా, లండన్‌లో ఎటువంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తారో అలాంటి సదుపాయాలు గ్రామ, గ్రామానికి వస్తున్నాయి. అందుకు రాష్ట్ర ప్రజలంతా సంతోషిస్తున్నారు. అందుకుగాను ప్రభుత్వం మొదటి ఫేజ్‌లో రూ.25,000ల కోట్లు, సెకండ్ ఫేజ్‌లో7,990కోట్లు మొత్తం కలిపి రూ.32,909కోట్లు ఖర్చుపెడుతున్నాం. తామే ఇల్లు నిర్మించుకుంటామని ముందుకు వచ్చిన లబ్ధిదారునికి తక్కువ ధరతో మెటీరియల్‌ను కొని ఇవ్వడం జరుగుతోంది. వడ్డీ రాయితీ కూడా కల్పిస్తున్నాం. దాని ద్వారా రూ.3,514కోట్లు లబ్ధి చేకూరుతుంది. రూ.3,142కోట్లు స్వయం సహాయక బృందాలకు (ఎస్‌హెచ్‌జి)లకు రుణం ఇవ్వడమయింది. రాష్ట్రంలోని మహిళల పేరున ఉన్న రుణాలపై చెల్లించాల్సిన

వడ్డీపై రాయితీ కూడా ఈ ప్రభుత్వం కల్పిస్తుంది. వడ్డీ రాయితీ రూ.303.28 కోట్లు ఇవ్వబడింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గృహనిర్మాణాలు, నవరత్నాలు, పేదలందరికీ ఇళ్లు కార్యక్రమం చేపడుతోంది. ఆ విధంగా ఇప్పటి వరకు పేదలందరికీ చేరిన లబ్ధి దాదాపు రూ.40,000కోట్లు. భారతదేశ చరిత్రలో ఇంతటి లబ్ధి చేకూర్చిన ప్రభుత్వం ఇప్పటి వరకు లేదు. అటువంటి ప్రభుత్వాన్ని ఈ రోజు మన కళ్లతో చూస్తున్నాం. ఇళ్లు నిర్మించుకునేందుకు 26వేల కోట్ల విలువ కలిగిన పనిదినాలు కల్పించడమైనది. తద్వారా లబ్ధిదారునికి ఆదాయం సమకూరింది. ఎకానమి ఎంత బూస్ట్‌అప్ అయ్యి ఉంటుందో గమనించవచ్చు. పరోక్షంగా ఎంతమందికి లబ్ధి చేకూరిందో కూడా మనం ఆలోచన చేయాలి.

తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలో రాజశేఖరరెడ్డి గారు ఎక్కడెక్కడైతే కాలనీలు నిర్మించి ఉన్నారో, పేదలకు పంపిణీ చేయగా మిగిలిన ఇళ్ల స్థలాల్లో పాఠశాలల నిర్మాణం కోసమో, అంగన్వాడీ కేంద్రాల కోసమో, గుడి నిర్మాణాల కోసమో స్థలాలు వదిలితే ఆ స్థలాలను కబ్జా చేసి తెలుగుదేశం పార్టీ నాయకులు రూ.30-40వేలకు అమ్ముకోవడం జరిగింది. ఇల్లు ఇవ్వక పోగా, ఇళ్ల కాలనీల మధ్య ఉండే స్థలాలను దొంగతనంగా అమ్ముకున్నారు. రాష్ట్రాన్ని దోచుకున్నారు. అప్పటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కాలువ శ్రీనివాసులు గారు పేదలకు ఇళ్లు ఇచ్చే డ్యూటీని మరిచి ఆయన డబ్బులు సంపాదించుకోడానికి సమయాన్ని ఉపయోగించుకున్నారు. నిన్న, మొన్న ఈనాడు దిన పత్రిక గురించి సభలో చర్చ జరిగింది. ఈనాడు అంటే తెలుగుదేశం పార్టీ గెజిట్, భగవద్గీత. అప్పటి గృహనిర్మాణ శాఖ మంత్రి కాలువ శ్రీనివాసులు గారిపై ఈనాడు పత్రికలో "మంత్రి ఇలాకా కంత్రీల కులాసా" అని రాయబడింది. (తన చేతిలోని పత్రికా ప్రతిని గౌరవ సభాపతి వైపు చూపించారు) తెలుగుదేశం పార్టీ వారు ఏమిచేసినా నోరు విప్పనటువంటి ఈనాడు పత్రికనే ఈ విధంగా రాసిందంటే వారి సంపాదన ఏవిధంగా ఉందో చూడండి.

దుర్గంలో ఇసుకాసురుల రాజ్యం, తవ్వుకున్నోడికి తవ్వుకున్నంత జల వనరులు కలిగించిన దందాతో, రోజుకు తరలివెళ్లే ట్రాక్టర్లు 500, అక్రమార్కుల తరలింపు మూడు వందలు. ఖర్చులు పోగా వచ్చే లాభం రోజుకు రూ.10లక్షలు. నెలకు మూడు కోట్ల రూపాయల చొప్పున ఆనాటి గృహనిర్మాణ శాఖ మంత్రి సంపాదించుకున్నారు. ఈనాడు పత్రిక ఇచ్చిన లెక్కల ప్రకారం ఆనాటి గృహ నిర్మాణ శాఖ మంత్రి సంపాదించింది రూ.160 కోట్లు. ఈనాడు పత్రిక కాబట్టే తగ్గించే రాశారు. మినిమమ్‌గా చూస్తే రూ.320కోట్లు. అప్పటి గృహనిర్మాణ శాఖ మంత్రి సంపాదించారు. దోపిడీకి పాల్పడ్డారు కాని పనులు చేయలేదు.

అధ్యక్షా, భారతదేశంలోనే అత్యంత పారదర్శకంగా పనిచేసే గృహనిర్మాణ శాఖ కేవలం మన రాష్ట్రంలోనే ఉంది. జగన్మోహన్‌రెడ్డి గారి నాయకత్వంలో ఇప్పటికి రూ.45వేల కోట్లు ఖర్చుపెట్టి నవరత్నాల పేరుతో పేదలందరికీ పథకాలు అందిస్తున్నారు. ఇప్పటికీ కొన్ని చోట్ల భూముల ధరలు అధికంగా ఉన్నందు వలన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వలేని పరిస్థితి ఉంది. అందుబాటులో ఉన్న భూముల పంపిణీ జరిగిన తరవాత కొని ఇవ్వవలసిన అవసరం మా నియోజకవర్గంలో ఉంది. ఎవరైతే గ్రామ సచివాలయాలలో ఇళ్ల స్థలాలు కావాలని దరఖాస్తులు చేసికొని ఉన్నారో వారందరికీ భూములు కొనుగోలు చేసి ఇచ్చినట్లైతే ఇక ఈ ప్రభుత్వానికి తిరుగుండదని తమ ద్వారా గౌరవ గృహనిర్మాణ శాఖ మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

శ్రీ జోగి రమేశ్ (SRI JOGI RAMESH) (MINISTER FOR HOUSING): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుమరు 13వేల గ్రామ పంచాయితీలు ఉన్నాయి. మన రాష్ట్రంలో 1,74,005 జగనన్న కాలనీలు రూపాంతరం చెందబోతున్నాయి. ఒక్కొక్క అక్క చెల్లెమ్మ పేరు మీద రూ.5 నుండి 10లక్షల ఆస్తిని ఇచ్చే కార్యక్రమం చేస్తున్నారు. గౌరవ సభ్యులు, పెద్దలు రామచంద్రారెడ్డి గారు నాకన్నా చాలా విషయాలు చెప్పారు. భూమి కొనుగోలు చేసి ఇంకా చాలా మందికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని చెప్పారు. ఆ విషయాన్ని నోట్ చేసుకున్నాను తప్పని సరిగా చేసి తీరుతామని తెలియజేస్తున్నాను.

మ.12.20

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): సోషల్ వెల్ఫేర్ డిమాండ్ మీద కొరముట్ల శ్రీనివాసులు గారు మాట్లాడతారు.

శ్రీ కొరముట్ల శ్రీనివాసులు (SRI KORAMUTLA SREENIVASULU) (GOVERNMENT WHIP): ధన్యవాదాలు అధ్యక్షా. ఈ రోజు రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఎస్సీ కులానికి బడ్జెట్‌లో ఎక్కువ కేటాయింపులు చేసినందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. దానితోపాటు షెడ్యూల్డ్ కులాల విద్యాభివృద్ధి, సాంఘికాభివృద్ధి, వారి సంక్షేమం, పరిరక్షణ, పేదరిక నిర్మూలన, వెట్టిచాకిరి నిర్మూలన ప్రధాన లక్ష్యాలుగా ఉన్నాయి.

అదే విధంగా బలహీనవర్గాలకు ఇళ్ల స్థలాలు, సామాజిక రక్షణ లాంటి అనేక అంశాల్లో ప్రభుత్వం ముందడుగు వేస్తోంది. 2011 జనాభా లెక్కల ప్రకారం దాదాపు 89లక్షల జనాభాలో 17.5శాతం ఉన్న ఎస్సీ కులానికి జగన్మోహన్ రెడ్డిగారు అధికారంలోకి వచ్చిన తరవాత ప్రతి బడ్జెట్‌లో కూడా ఎక్కువ కేటాయింపులు చేస్తున్నారు. దాంట్లో భాగంగానే, ప్రతి సంక్షేమ పథకంలో ఎస్సీలు ఎక్కువగా

అర్హులవుతున్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో 2014 నుంచి 2019వరకు తీసుకుంటే, వాళ్లు గత 5సంవత్సరాల్లో ఎస్సీలకు ఖర్చు పెట్టింది కేవలం రూ.33,000కోట్లే. మన పార్టీ అధికారంలోకి వచ్చిన తరవాత ఈ నాలుగు సంవత్సరాల్లో బడ్జెట్‌లో దాదాపు రూ.52,000కోట్లు ఎస్సీ కులానికి కేటాయించారు. డిబిటి పథకాల ద్వారా రూ.32,000కోట్లకు పైగా, నాన్ డిబిటి ద్వారా రూ.18,000కోట్లు, ఇతర సంక్షేమ పథకాల ద్వారా దాదాపు రూ.13,000కోట్లు ఎస్సీలకు ఖర్చు చేసింది. దానితో ప్రతీ రంగంలో ఈ రోజు ఎస్సీలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా, విద్యా పరంగా కూడా ముందంజలో ఉందన్నారు.

అధ్యక్షా, వీకర్ సెక్షన్స్ ముందుకు వెళ్లాలంటే విద్య అతి ముఖ్యమైనది. గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు మొదటి నుంచీ విద్యను కొలమానంగా తీసుకొన్నారు. తన పాదయాత్రలో, అనేక కష్టనష్టాలు పడుతున్న ప్రజలను గమనించారు. ఆయన ప్రమాణస్వీకారం చేసిన రోజు నుంచీ కూడా ఎస్సీ, బీసీ, అగ్రవర్ణాల పేదలకు పెద్దపీట వేస్తూ అనేక రంగాల్లో వారికి సమాన అవకాశాలు కల్పించారు.

ఈ రోజు జగనన్న స్కూల్స్ అంశం తీసుకుంటే, 1051హాస్టల్స్, 752ప్రీమెట్రిక్ స్కూల్స్, 209పోస్ట్ మెట్రిక్ స్కూల్స్ ఉన్నాయి. మూడవ తరగతి నుంచి ఇంటర్మీడియట్, డిగ్రీ, పోస్ట్‌గ్రాడ్యుయేషన్, పిహెచ్‌డీ వరకు సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా దాదాపు 70,000మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వాళ్లకు క్వాలిటీ ఎడ్యుకేషన్ ఇవ్వాలని, ప్రపంచంలో ఉన్న పోటీని తట్టుకునేందుకు విదేశీ విద్యతోపాటు అనేక పథకాలలో జగన్మోహన్ రెడ్డిగారు సంస్కరణలు తీసుకొచ్చారు.

ఈ రోజు TOEFL, GMAT, వివిధ కోర్సుల్లో విదేశాల్లో, అమెరికా, యుకె, ఫ్రాన్స్ కావచ్చు, ఇతర దేశాల్లో కూడా చదువుకోడానికి ఈ ప్రభుత్వం ఆస్కారం కల్పించింది. వీటితోపాటు అట్టడుగున ఉన్న పేద ప్రజలందరినీ జగనన్న బడుగు వికాసం, జగనన్న స్టార్టప్ పథకాల ద్వారా వాళ్లందరినీ ముందుకు తీసుకొచ్చే కార్యక్రమం ఈ ప్రభుత్వం చేస్తుంది.

వీటితోపాటు అమ్మ ఒడి, విద్యాదీవెన, వసతి దీవెన కార్యక్రమాలు. గతంలో స్కూల్‌కు వెళ్లాలంటే చాలా ఇబ్బందులు పడిన పరిస్థితులు ఉండేవి. ఈ రోజు తల్లులను ప్రోత్సహించడం వల్ల ఆ పథకం ఒక రకంగా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఎక్కువగా ఉపయోగపడుతుంది. ఎందుకంటే చాలామంది తల్లులు, వారి ఆర్థిక విధానంలో లోపాల వల్ల, వేసిన పంటకు గిట్టుబాటు ధర రాకపోవడం వలన గ్రామాల్లో చాలామంది పిల్లలను చదివించలేని పరిస్థితులను మనం చూస్తున్నాము. ఈ రోజు తల్లులను ప్రోత్సహిస్తూ

అమ్మ ఒడి కార్యక్రమం పెట్టారు. దాని ఫలితమే తల్లులు ఉదయాన్నే పిల్లలను నిద్ర లేపి రెడీ చేసి స్కూల్‌కు పంపించే పరిస్థితులను మనం చూస్తున్నాము. అదే విధంగా ఈ రోజు స్కూల్ పిల్లలకు 1నుంచి 10వ తరగతి వరకు హాస్టల్ సదుపాయం కల్పిస్తున్నాము. గతంలో నేను ఎస్సీ కమిషన్‌లో పనిచేసినప్పుడు పిల్లలకు చెప్పులు ప్రొవైడ్ చేయమని చాలా సందర్భాల్లో చెప్పాను. ముఖ్యమంత్రిగారితో చాలా సందర్భాల్లో చెప్పిన తరవాత ఆయన అంగీకరించిన పిదప మొట్టమొదటిసారిగా పిల్లలకు ట్రంకుపెట్టెలతో సహా చెప్పులు, బెడ్‌షీట్లు, క్వాలిటీతో కూడిన పోషకాహారాన్ని అందించడంలో ఈ ప్రభుత్వం ముందుంది.

అదే విధంగా ఈ రోజు రాజకీయంగా కూడా చూస్తున్నాము. రాజకీయంగా ఈ రోజు హోం మినిస్టర్ వనితగారు, ఇంతకుముందు సుచరితగారు, అదే విధంగా ఇద్దరు ఉప ముఖ్యమంత్రుల పదవులు ఎస్సీ, ఎస్టీలకు ఇవ్వడం మనం చూస్తున్నాము. అంటే ఈ ప్రభుత్వం అన్ని సేవా రంగాల్లో పేద, బడుగు, బలహీనవర్గాలందరికీ ముందుచూపుతో వాళ్ల భవిష్యత్తుకు ఒక పునాది, ఆసరా కల్పించే విధంగా గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారు చేస్తున్నారు. ఉదాహరణకు ఒకటి చెబుతాను. కేవలం అంకెల గారడీ చూపించిన ప్రభుత్వం గత తెలుగుదేశం ప్రభుత్వం. గత ప్రభుత్వంలో ఒక పథకం కావాలన్నా, ఒక ఇల్లు కావాలన్నా, ఒక పింఛను కావాలన్నా, ఒక హాస్టల్ సీటు కావాలన్నా, ఏది కావాలన్నా తెలుగుదేశం పార్టీకి సంబంధించిన పెద్దలు, ప్రజా ప్రతినిధులు రెకమెండ్ చేస్తే తప్ప సీటు వచ్చే పరిస్థితి ఉండేది కాదు. వాళ్లు రెకమెండ్ చేస్తే తప్ప ఒక పథకం వచ్చేది కాదు, వాళ్లు రెకమెండ్ చేస్తే తప్ప ఎటువంటి ఆర్థిక స్వావలంబన కలిగేది కాదు. కానీ, ఈ రోజు ట్రాన్స్‌పరెన్సీ. ఒకరితో సంబంధం లేకుండా, అర్హతే ప్రామాణికంగా, అర్హతే కొలమానంగా తీసుకొని ఈ ప్రభుత్వం చేస్తుంది. అంటే, ముఖ్యమంత్రిగారికి బడుగు, బలహీనవర్గాలపైన ఎంత ప్రేమ, అభిమానం ఉందో దీనిని బట్టి మనకు తెలుస్తుంది.

అదే విధంగా హౌసింగ్ విషయంలో మనం చూస్తే, ఎస్సీ కమ్యూనిటీలో ఎవరికీ తీసిపోని విధంగా కొన్ని లక్షలమంది సొంతంగా ఇళ్లు కట్టుకుంటున్నారు. ఒకసారి మనం లబ్ధిదారుల్లో గమనిస్తే ఎస్సీలే మొదటి స్థానంలో ఉన్నారు. ఈ రోజు ఎస్సీ కాంపొనెంట్ అమలులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో ఉంది. దేశంలో ఉన్న 22రాష్ట్రాల్లో ఎస్సీ కాంపొనెంట్ ద్వారా దేశం మొత్తం 37.64లక్షల మందికి మేలు జరుగుతుంటే, ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే 35లక్షల మందికి ఈ ప్రభుత్వం ద్వారా మేలు జరుగుతోంది. అంటే దాని అర్థం జగన్మోహన్ రెడ్డిగారి పరిపాలన ద్వారానే మేలు జరుగుతుందన్న విషయం మీకు తెలియజేస్తున్నాను. (బెల్స్)

అదే విధంగా ఎస్సీ కాంపొనెంట్ ద్వారా దేశంలో దాదాపు 12,41,000మందికి స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేస్తే, ఒక్క ఆంధ్రప్రదేశ్‌లో ఏకంగా 9లక్షల స్వయం సహాయక సంఘాలు ఏర్పాటుచేసిన ఘనత ఈ ప్రభుత్వానిది. అంటే, మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ, ఏమాత్రం పురుషులకు తీసిపోకుండా మహిళలను యుద్ధప్రాతిపదికన ఆర్థికంగా, రాజకీయంగా అనేక రంగాల్లో ముందంజలో పెట్టిన ఘనత ఈ ప్రభుత్వానిదని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను, ధన్యవాదాలు అధ్యక్షా.

డా. మేరుగు నాగార్జున (DR. MERUGU NAGARJUNA)(MINISTER FOR SOCIAL WELFARE): ధన్యవాదాలు అధ్యక్షా. గౌరవ సీనియర్ శాసనసభ్యులు శ్రీనివాసులు గారు ఇంతకుముందు ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు మెంబరుగా చేయడం వలన, దళితుల సమస్యల మీద అవగాహన ఉండటం వలన సాంఘిక సంక్షేమం మీద సుదీర్ఘంగా వారికున్న అనుభవ రీత్యా చాలా వివరంగా మాట్లాడారు. వారు ఇచ్చిన సలహాలను కూడా తీసుకొని ఇంతకుముందు కన్నా, గడిచిన ఆర్థిక సంవత్సరం కన్నా ఈ రోజు 12.60శాతం పెంచి బడ్జెట్‌లో కేటాయించాము. తప్పకుండా గ్రౌండ్ లెవల్‌కు వెళ్లి గౌరవ ముఖ్యమంత్రిగారి ఆలోచనలను అమలుచేసే విధంగా పనిచేస్తామని ఈ సభ ద్వారా మీకు తెలియజేస్తున్నాను. ధన్యవాదాలు.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ట్రైబల్ వెల్ఫేర్ డిమాండ్‌కు సంబంధించి శ్రీమతి విశ్వాసరాయి కళావతిగారు మాట్లాడతారు.

శ్రీమతి విశ్వాసరాయి కళావతి (SMT. VISWASARAYI KALAVATHI)(పాలకొండ): ధన్యవాదాలు అధ్యక్షా. ఈ రోజు గౌరవ ముఖ్యమంత్రివర్యులు గిరిజన సంక్షేమానికి రూ.4,123.39కోట్లు కేటాయించడం చాలా సంతోషదాయకం. మా కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు, అనేక సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాల కల్పన గురించి ఆలోచించిన ముఖ్యమంత్రిగారు ఈ సంవత్సరం కూడా మంచి చేస్తారని, దీనికంటే ఇంకా ఏమైనా అవసరాలుంటే వాటిని కూడా మాకోసం కల్పిస్తారని మేము ఎంతో నమ్మకంతో ఉన్నాము. ఎందుకంటే, మాకోసం ఇంతవరకూ అన్ని ప్రభుత్వాలు కాలయాపన చేసిన పరిస్థితులను మేము చూశాము. ఈ రోజు ఈ ప్రభుత్వం ద్వారా సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా మాకు గౌరవాన్ని ఇచ్చారు. మాకు అనుకూలంగానే ఉప ముఖ్యమంత్రి పదవిలో ముందుగా శ్రీమతి పాముల పుష్ప శ్రీవాణిగారిని, తరవాత సీనియర్ సభ్యులుగా ఉన్న గౌరవనీయులు శ్రీ పీడిక రాజన్న దొరగారికి ఈ రోజు ఉప ముఖ్యమంత్రి హోదా ఇచ్చి గిరిజనులకు అత్యంత గౌరవం కల్పించారు. దానితోపాటు

బాధ్యతాయుతమైన జీసీసీలో ట్రైకార్ చైర్మన్ పదవిని ఇవ్వడం, ఇలా ప్రతి ఒక్క దానిలో మమ్మల్ని గౌరవించి మా ఉన్నతి కోసం అనుక్షణం గౌరవ ముఖ్యమంత్రి తపిస్తున్నారు. ఈ రోజు ఈ కేటాయింపులన్నీ చాలా బాగున్నాయి.

మ.12.30

అన్ని శాఖల వారీగా మాకు కేటాయింపులు జరిగాయి. వాటన్నింటినీ మంత్రివర్యులు సక్రమంగా ముందుకు తీసుకువెళ్తారని మేం నమ్ముతున్నాం. ఈ సందర్భంగా మాకు ఉన్న అవసరాలను డిమాండ్ల రూపంలో మీ ద్వారా మంత్రివర్యులకు తెలియజేసుకుంటున్నాం. ప్రభుత్వం మా గురించి పద్దులను సవరించి న్యాయం చేస్తారని అనుకుంటున్నాం. విద్యకు చాలా రకాలుగా కేటాయింపులు జరిపి అన్ని సదుపాయాలు కల్పించినప్పటికీ మాకున్న అవసరాలను మీ ద్వారా తెలియజేసుకుంటున్నాం. మాకు నైట్ వాచ్‌మెన్‌ల దగ్గర నుంచి క్లాస్-4 ఉద్యోగుల వరకు కొరత ఉంది. రెసిడెన్షియల్ స్కూల్స్‌కు వాచ్‌మెన్‌లను నియమించారు. కానీ ఇంతవరకు భద్రత దృష్ట్యా గర్ల్స్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో నైట్‌వాచ్‌మెన్స్, నైట్‌గార్డ్స్‌కు ఎటువంటి ప్రతిపాదన లేకపోవడం బాధాకరం. మెర్జ్ చేసిన హాస్టల్స్‌లో మూడవ తరగతి నుంచి పిల్లలు హాస్టల్స్‌లో ఉండడం వల్ల వారి ఆరోగ్యం, భద్రత విషయంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఆరోగ్య రీత్యా చిన్నపిల్లలు చెప్పుకోలేని పరిస్థితి ఉన్నప్పుడు అక్కడ వీలుగా ఆరోగ్య పరిరక్షణ కోసం సేవకులను, ఏఎన్ఎమ్‌లను, నర్సులను నియమించాలని ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరుతున్నాను.

మా నియోజకవర్గంలో టెన్త్ క్లాస్ వరకు ఇంగ్లీషు మీడియం స్కూల్స్ ఉన్నాయి. ఇంటర్మీడియట్‌కు ఇంగ్లీష్ మీడియంను అప్‌గ్రేడ్ చేయమని తమ ద్వారా కోరుకుంటున్నాను. సిఎం గారు మండలానికి ఒక ఇంగ్లీషు మీడియం స్కూల్‌ను ప్రకటించినప్పటికీ మా ప్రాంత వాసులు దూరా భారం వల్ల వెళ్లడానికి కొంత ఫైనెన్స్ వల్ల అక్కడే ఉండి చదువుకోవాలనుకుంటున్నారు. కాబట్టి బాయ్స్‌కు, గర్ల్స్‌కు ఇంగ్లీషు మీడియం స్కూల్స్‌ను, వాటికి సంబంధించిన అప్‌గ్రెడేషన్‌ను త్వరితగతిన చేస్తే రానున్న అకడమిక్ ఇయర్‌లో చాలామంది కాలేజీలకు వెళ్లడానికి వెసులుబాటు కల్పించినట్లవుతుంది. స్కూల్స్, కాలేజీలలో సీట్లు పెంచడంతో సహా హాస్టల్‌ను కూడా ఇచ్చి ఆదుకోమని కోరుతున్నాం. అలాగే గిరిజన సంఘాలు, నిరుద్యోగులు ఎప్పటినుంచో స్పెషల్ డిఎస్సీ ఇవ్వాలని కోరుకుంటున్నారు. త్వరితగతిన స్పెషల్ డిఎస్సీని ఇప్పించమని, అలాగే మా ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌లో, స్కూల్స్‌లో జూనియర్ అసిస్టెంట్‌లు, కంప్యూటర్ ఆపరేటర్‌ల కొరత ఉంది. మాకు

స్పెషల్ డిఎస్సీతోపాటు జూనియర్ అసిస్టెంట్‌లు, కంప్యూటర్ ఆపరేటర్లను కూడా నియమించాలని కోరుకుంటున్నాను. అలాగే GCCలో (Girijan Cooperative Corportation) ఉద్యోగ నియమాకాల కోసం చాలా రోజుల నుంచి ఎదురుచూస్తున్నాం. ఈ ఖాళీలన్నీ భర్తీ చేస్తే నిరుద్యోగుల కొరత తగ్గుతుందని తెలియజేస్తున్నాను.

చివరగా రెండు విన్నపాలు. గిరిజన ప్రాంతంలో సబ్‌ప్లాన్ నిధులతోపాటు సెంట్రల్ గవర్నమెంట్ ఇచ్చిన నిధులలో సిసిడిపి (Conservation cum Development Particularly Vulnerable Tribal Groups) నిధులను శాచ్యురేషన్ ప్రకారం గౌరవ ముఖ్యమంత్రివర్యుల ఆలోచనలకు అనుగుణంగా మా ప్రాంతంలో కమ్యూనిటీ హాల్స్ అంటే మల్టీపర్పస్ బిల్డింగ్స్, వరద గోడలు(retaining walls) అవసరమని కోరుకుంటున్నాం. అటవీ ఉత్పత్తుల కోసం సంతల ఆధునీకరణతోపాటు, ప్రాసెసింగ్ యూనిట్‌లను, గోడౌన్స్‌ను ఏర్పాటు చెయ్యాలని మీ ద్వారా కోరుకుంటున్నాం. గౌరవ ముఖ్యమంత్రిగారు మాకు ఇచ్చిన ఆర్‌ఓఎఫ్‌ఆర్ పట్టాలలో, దరఖాస్తు పట్టాలలో రైతు భరోసా పడుతున్నప్పటికీ ఈరోజు ఆరోఓఎఫ్‌ఆర్ పట్టాల గురించి ఒక ఐటిడిఏ పరిధిలో ఉన్న 18మండలాల్లో ఉన్న పట్టాల్లో ఏవైనా లోపాలు ఉంటే సచివాలయ, మండల స్థాయిలో ఉన్న ఐటిడిఏల్లో సరిచేయాలని, మాకు ఇంకా మరికొన్ని ఆర్‌ఓఎఫ్‌ఆర్ పట్టాలు మంజూరు చేయవలసిందిగా మీద్వారా కోరుకుంటున్నాం.(బెల్)

మాకు కొత్తగా మన్యం జిల్లా ఏర్పడినప్పుడు కొన్ని సమస్యలు ఏర్పడ్డాయి. పార్వతీపురం నుంచి మన్యం వెళ్లడానికి వీలుగా కనెక్టవిటీ రోడ్లను ఇచ్చి, వాటిని వైడెనింగ్ చెయ్యాలి. మేం పార్వతీపురం వెళ్లడానికి కొంచెం ఇబ్బందిగా ఉంది. కనెక్టివిటీ రోడ్లు పెరిగితే మా సమస్య పరిష్కారం అవుతుంది. భామిని నుండి కురుపాం వెళ్లడానికి వీలుగా ఎక్స్‌ప్రెస్ సర్వీసులు, రవాణా సౌకర్యం పెంపొందించాలని తమరి ద్వారా అడుగుతున్నాం.

అలాగే PESA Act(Panchayat Extention to Scheduled Areas)కు కేటాయింపులు జరిపారు. PESA Act మమ్మల్ని పటిష్ట పరిచే విధంగా ప్రచారం ఎక్కువగా ఉండాలని దానిపై అందరికీ అవగాహన కల్పించవలసిందిగా కోరుకుంటున్నాం. మా ఐటిడిఏ పరిధిలో విద్య పట్ల పిల్లలకు 10వ తరగతి వరకు అవగాహన వస్తుంది కానీ, 10వ తరగతి తరవాత ఏ కాలేజ్‌లో చేరాలి, ఏ చదువులు చదువుకోవాలి అనే దానిపై అవగాహన ఉండదు. అలాగే మా ఐటిడిఏ పరిధిలో, మా నియోజకవర్గ స్థాయిలో స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేయవలసిందిగా కోరుకుంటున్నాను. స్టడీ సర్కిల్స్‌ను ఏర్పాటు

చెయ్యడం వలన కొంత అవగాహన పెరిగి తద్వారా ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగాలకు అనుగుణమైన చదువులు, డిప్లొమా కోర్సులు చేయడానికి వీలవుతుంది. మా ప్రాంతంలోని ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతున్నాం. ఇంకా మా ప్రాంతానికి ఫైబర్ నెట్, కరెంట్ రెండూ అత్యంత ఆవశ్యకమైన అంశాలు. పూర్తి స్థాయిలో ప్రభుత్వం సేవలు అందిస్తున్నప్పటికీ మా ప్రాంతంలోని సచివాలయాల ద్వారా మాకు సేవలు అందడం లేదు. కాబట్టి మా ప్రాంతంలో విద్యుత్ కోతలు లేకుండా మాకు త్రీ ఫేజ్ కరెంట్ ఇవ్వాలని కోరుతున్నాం. అలాగే మా ప్రాంతంలో పవర్ కవర్ చేసే కండక్టర్ల కొరత ఉంది. హైటెన్షన్ వైర్లు మా కొండ ప్రాంతంలోని ఇళ్ల మీద నుంచి వెళుతున్నాయి. వాటన్నింటినీ సెంట్రల్ గవర్నమెంట్ స్కీమ్ క్రిందకు తీసుకురావాలని కోరుకుంటూ ఈ బడ్జెట్ ద్వారా మాకు మరింత మేలు జరిగే విధంగా ఆలోచన చెయ్యాలని మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పీడిక రాజన్న దొర (SRI PEEDIKA RAJANNA DORA) (DEPUTY CHIEF MINISTER (TRIBAL WELFARE)): ధన్యవాదాలు అధ్యక్షా, గౌరవసభ్యులు చాలా విషయాలు చెప్పారు. అవన్నీ కూడా మేం నోట్ చేసుకున్నాం. ఇప్పటికే అవన్నీ ప్రభుత్వ పరిశీలనలో ఉన్న అంశాలేనని, అవన్నీ కూడా చేస్తామని చెబుతున్నాను. దీనితోపాటు ఇప్పుడే తమరు మాకు డిమాండ్ ద్వారా రూ.4,123.39కోట్లు గ్రాంట్ చేశారు. గతంలో కన్నా రూ.620.40కోట్లు అంటే సుమారు 18శాతం బడ్జెట్ ఎక్కువ ఇచ్చారు. గతంలో సబ్‌ప్లాన్‌ని ఇప్పుడు ఎస్టీ కాంపొనెంట్ అంటున్నారు. గత సంవత్సరంలో రూ.6,144.90కోట్లు మంజూరు చేస్తే, ఈసారి 39లైన్ డిపార్ట్‌మెంట్స్‌తో కలిపి రూ.6,929.09కోట్లు అంటే గతం కన్నా 13శాతం ఎక్కువ మంజూరు చేశారు. గౌరవ ముఖ్యమంత్రి గిరిజనుల మీద ఉన్న ప్రేమతో, అభిమానంతో, అంకితభావంతో రూ.784.19కోట్లు ఎక్కువ మంజూరు చేశారు. ఇందాక గౌరవ సభ్యులు చెప్పారు కాబట్టి నేను ఒక రెండు నిమిషాలు మాట్లాడతాను. గౌరవసభ్యులు చెప్పినట్లు గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు గిరిజన సంక్షేమానికి, అభివృద్ధికి కట్టుబడి అనేక పథకాలను అమలు చెయ్యడానికి కంకణం కట్టారు. వారు గిరిజన విద్యను ప్రోత్సహిస్తున్నారు. అదే విధంగా గిరిజనుల ఆరోగ్యాన్ని పరిరక్షిస్తున్నారు. అలాగే గిరిజన ప్రాంతంలో సురక్షిత మంచినీరు, రోడ్లు నిర్మించడం, వారికి ఇళ్ళు, ఇళ్ల స్థలాలు మంజూరు చెయ్యడం జరుగుతోంది ఇప్పుడు వారు చెప్పినట్లు గిరిజనులకు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఈ ప్రభుత్వం వచ్చిన తరవాత గౌరవ ముఖ్యమంత్రి ఏవిధంగా న్యాయం చేశారో సభ్యులు వివరించారు. అవన్నీ కూడా సభకు తెలుసు. అలాగే గిరిజనులకు రాజ్యాంగ పరంగా, చట్టపరంగా సంక్రమించే హక్కులను పరిరక్షించడం,

కాపాడడం ఎవరికైనా నష్టం వచ్చినప్పుడు మా అధికారులకు గానీ, మాకు గానీ గౌరవసభ్యులు చెబితే మేము దానిని పరిరక్షించి ఇంకా అవసరమైతే గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి, తమరి దృష్టికి కూడా తీసుకొస్తాము. అదే విధంగా గిరిజనుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అనేక పథకాలు గిరిజనులకు సక్రమంగా అందేటట్టు, వారి చెంతకు చేరేటట్లుగా, మా ప్రభుత్వంతోపాటు ప్రేమ్‌జీ ఫౌండేషన్ సంస్థ కూడా గిరిజనులకు సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాలు తీసుకువచ్చి గిరిజనులకు అందేవిధంగా, మా జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం ప్రజల కోసం కృషి చేస్తోంది. ఇక ఒక నిమిషంలో ముగిస్తున్నాను. గతం కూడా ఒకసారి మనం చూసుకోవాలి.

మ.12.40

అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారి ఆశయం ఒక్కటే. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల్లో ఏ ఒక్కరూ వెనుకబడి ఉండకూడదన్న అభిప్రాయం గౌరవ ముఖ్యమంత్రి గారిది. అందరూ బాగుండాలి, అందరూ ఎదగాలి అనే నినాదం మా ప్రభుత్వ విధానం, ముఖ్యమంత్రి గారి విధానం. ఆ విధంగానే అర్హతను ప్రామాణికంగా తీసుకుని ప్రజలందరికీ ఏవిధంగా అయితే సంక్షేమ పథకాలు ఇస్తున్నారో గిరిజనులకు కూడా అర్హతే ప్రామాణికంగా అవినీతిరహితంగా, పారదర్శకంగా ఇచ్చి ఈ పథకాలన్నీ గిరిజనులకు అందేటట్లు చేస్తున్నారు. మా ప్రభుత్వంలో 2022-23 వరకు 45 నెలల్లోనే రూ.16,917.75 కోట్లు గిరిజనుల కోసం ఖర్చు పెట్టారు. గత ప్రభుత్వంలో 5 సంవత్సరాల కాలంలో రూ.12,600 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. మేము 45 నెలలకు ఖర్చు పెడితే వాళ్లు 5 సంవత్సరాలకు ఖర్చు పెట్టింది చెప్పాను. తేడా రూ.4316 కోట్లు ఉంది. ఈ సంవత్సరం రూ.6600 కోట్లు కొత్తగా బడ్జెట్‌లో పెట్టారు. అంటే 5 సంవత్సరాలు పూర్తయ్యే సరికి సుమారు రూ.22,000 కోట్లు గిరిజనుల కోసం వెచ్చించడానికి సిద్ధంగా ఉండాలని గౌరవ ముఖ్యమంత్రి గారు మాకు ఆదేశాలిచ్చారు. గిరిజనుల కోసం మా ప్రభుత్వం, మా అధికారులు అందరం కృషి చేస్తున్నాం. గౌరవ సభ్యులు చెప్పినవన్నీ నోట్ చేసుకున్నాను. ఇప్పటికే పరిశీలనలో ఉన్నాయి. అవన్నీ నెరవేర్చడానికి గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాలు, సూచనలు తీసుకుని గత ప్రభుత్వం కన్నా వెయ్యి రెట్లు అధికంగా గిరిజనులకు సంక్షేమం, అభివృద్ధి అందిస్తామని తెలియచేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను. జైహింద్. జై జగన్.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): బీసీ వెల్ఫేర్..

శ్రీ పెట్ల ఉమా శంకర్ గణేశ్ (SRI PETLA UMA SANKAR GANESH)(నర్సీపట్నం): ధన్యవాదాలు అధ్యక్ష. బీసీల సంక్షేమం మీద మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. రాష్ట్ర బడ్జెట్‌లో బీసీలకు అత్యధిక శాతం నిధులు సుమారు రూ.34,594 కోట్లు కేటాయించినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. మనందరికీ తెలుసు. ఆ రోజు గౌరవ ముఖ్యమంత్రి గారు సుమారుగా 3648 కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. ఆ పాదయాత్రలో ఎంతో మంది కష్టాలు విన్నారు, ఆ రోజు ఒకే ఒక మాటన్నారు. మనందరి ప్రభుత్వం రాగానే అర్హులైన ప్రతి ఒక్కరికీ పార్టీలు, రాజకీయాలు చూడకుండా సంక్షేమ ఫలాలు అందిస్తామని మాట ఇచ్చారు. ఆ మాట ప్రకారం ఇప్పటికే ఈ మూడున్నర సంవత్సరాల కాలంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలితాలు అందిస్తున్న ఘనత గౌరవ ముఖ్యమంత్రి గారికే దక్కుతుంది. 2019లో అధికారంలోకి రాక ముందు గౌరవ ముఖ్యమంత్రి గారు ఏలూరులో జరిగిన బీసీ గర్జనలో పార్టీ తరఫున అప్పట్లో తీర్మానం చేశారు. ఆ రోజు బీసీలంటే బ్యాక్‌వర్డ్ క్లాసులు కాదు వారిని బ్యాక్‌బోన్ క్లాసులుగా మారుస్తామని ఆ సభలో తీర్మానం చేశారు. ఆ విధంగానే ముఖ్యమంత్రి గారు అధికారం చేపట్టిన ఈ మూడున్నర సంవత్సరాలలో మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమం కోసం అధిక ప్రాధాన్యం కల్పిస్తున్నారని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. భారతదేశ చరిత్రలో తొలిసారిగా బీసీల కోసం, బీసీలుగా 139 కులాలకు 56 కార్పోరేషన్లను ఏర్పాటు చేసి సామాజిక, ఆర్థిక ప్రాధాన్యత కల్పించి బీసీల హృదయాల్లో చిరస్థాయిగా గౌరవ ముఖ్యమంత్రి గారు నిలిచిపోయారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు నామినేటెడ్ పదవుల్లో 50 శాతం అవకాశం కల్పిస్తూ చట్టం కూడా చేశారు. ముఖ్యంగా బలమైన నాయకత్వంగా బీసీలను బలోపేతం చేయడం ద్వారా రాష్ట్రంలో ఒక నూతన రాజకీయ శకానికి శ్రీకారం చుట్టింది గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు. ఈ మూడున్నర సంవత్సరాల కాలంలో జగనన్న పాలనలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో ఏ ఒక్క అవినీతి ఆరోపణ లేకుండా దేశానికే ఆదర్శంగా గ్రామ స్వరాజ్యంతో సుపరిపాలన అందిస్తున్న ఏకైక జననేత గౌరవ ముఖ్యమంత్రి గారు. ముఖ్యమంత్రి గారు ఈ రోజు ప్రజల కోసం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా రాష్ట్రంలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. బీసీలంటే బ్యాక్‌వర్డ్ క్లాసులు కాదు. బ్యాక్‌బోన్ క్లాసులని దేశంలో మొట్టమొదటి సారిగా నిరూపించిన వ్యక్తి గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు. ఆనాడు బీసీలను ఎలా మోసం చేయాలని నిత్యం చంద్రబాబు నాయుడు గారు ఆలోచిస్తే నేడు బీసీలకు ఎలా మేలు చేయాలని నిత్యం పరితపించే వ్యక్తి గౌరవ ముఖ్యమంత్రి గారు. ఆనాడు చంద్రబాబు నాయుడు గారు అధికారం కోసం బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకుంటే, నేడు గౌరవ ముఖ్యమంత్రి

జగన్మోహన్‌రెడ్డిగారు, బీసీల జీవితాల్లో వెలుగు నింపేందుకు ప్రతి క్షణం తాపత్రయపడుతున్న సంగతి ఈ మూడున్నర సంవత్సరాల్లో చూస్తున్నాం.

అధ్యక్షా, ఆనాడు చంద్రబాబు నాయుడు గారు బీసీలకు తోకలు కత్తిరిస్తాను, తోలు తీస్తాను అని బెదిరిస్తే, నేడు బీసీలకు ఉన్నతమైన పదవులు కట్టబెట్టి గుండెలకు హత్తుకున్న గొప్ప నాయకుడు గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు. ఆనాడు రామరాజ్యంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని మనం విన్నాం. కానీ నేడు జగనన్న పరిపాలనలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండటం మరలా చూస్తున్నాను. చివరగా ఒక విషయం చెప్పాలి. ఈ రోజు గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి వెళుతున్నాం. ప్రతి గ్రామంలో ఏ ఇంటికి వెళ్లినా సరే ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉన్నారు. అందులో ముఖ్యంగా మహిళలతో మేము మాట్లాడుతున్నప్పుడు, చాలా మంది తెలుగుదేశం పార్టీ మహిళలు మేము తెలుగుదేశం పార్టీ మహిళలమైనప్పటికీ మాకు జగనన్న నాలుగు లక్షల రూపాయలు ఇస్తున్నారు, మేము రాబోయే రోజుల్లో జగనన్నని గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం అని అంటున్నారు. 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా కాదు మరో 30 సంవత్సరాలు జగనన్న ముఖ్యమంత్రిగా ఉండాలని తెలుగుదేశం పార్టీ మహిళలు కూడా కోరుకుంటున్నారంటే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రంగాల వారు జగనన్న ప్రభుత్వం బాగుండాలి, మరో 30 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉండాలని కోరుకుంటున్నారు. చివరిగా రాష్ట్ర బడ్జెట్‌లో బీసీలకు అత్యధిక శాతం రూ.34,594 కోట్లు కేటాయించినందుకు మరొక్కసారి గౌరవ ముఖ్యమంత్రి గారికి నా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ (SRI CHELLUBOINA SRINIVASA VENUGOPALA KRISHNA) (MINISTER FOR BC WELFARE, INFORMATION AND PUBLIC RELATIONS AND CINEMATOGRAPHY): అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయం బీసీల జీవితాల్లో మార్పు రావడం కోసం, ప్రధానంగా బీసీల్లో ఉన్న 139 కులాలను గుర్తించి 56 కార్పోరేషన్లను ఏర్పాటు చేయడం ద్వారా వారికి కావలసిన ఆర్థిక తోడ్పాటునందిస్తేనే వారి జీవితాల్లో మార్పు వస్తుందని నవరత్నాలను ప్రకటించారు. ముఖ్యమంత్రి గారు తీసుకున్న ప్రతి నిర్ణయం ద్వారా బీసీల జీవితాల్లో మార్పు ప్రారంభమైంది. ఇవాళ గౌరవసభ్యులు కేటాయించిన నిధుల గురించి ప్రస్తావన చేశారో..... అంటే ముఖ్యమంత్రి గారు బీసీల పట్ల ప్రేమతోపాటు వారి జీవితాల కోసం నిరంతరం ఆలోచించే వ్యక్తిగా చరిత్రలో నిలుస్తారు. బీసీలకు ఏ చిన్న సమస్య ఎదురైనా ఎప్పటికప్పుడు వాటిని పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందనేది ముఖ్యమంత్రి గారి నిర్ణయంగా ఈ సందర్భంగా చెబుతున్నాను.

جناب عبدالحفیظ خان (JANAB ABDUL HAFEEZ KHAN): مجھے بولنے کے لئے یہ موقع دئے جانے پر میں اسپیکر صاحب کا بہت شکریہ ادا کرتا ہوں۔ میں سی ایم صحیب اور ڈپٹی سی ایم صاحب کا بہش شکریہ ادا کرتا ہوں۔ آج کے ان ڈیمانڈس میں خاص طور پر اسٹیٹ کامپونینٹ کا پردھان منترس جن وکاس کاریکرم کے تحت اقلیتوں کے لئے جو الوکیشن ہوا ہے، اس کا میں تہہ دل سے شکریہ ادا کرتا ہوں۔ اس سے اقلیتوں کو بہت فائدہ ہوگا۔

صاحب! ریاست آندھرا پردیش میں جب سے جگن موہن ریڈی صاحب کی حکومت آئی ہے، اس میں کوئی شک نہیں ہے کہ آج ہر غریب شخص خوش ہے۔ poverty education کے لئے، تعلیم کے لئے welfare کے لئے health care کے لئے، housing کے لئے کام کئے جارہے ہیں اور کس طریقہ سے ان کو uplift کیا جارہا ہے، یہ ہم سب پچھلے چار سال سے دیکھتے آرہے ہیں۔ This is a success story with the willpower of Sri Jagan Mohan Reddy اس میں کوئی شک کی بات ہی نہیں ہے کہ ہمارے جو پردہ نشین نہیں تھیں، جو کبھی، ایم آر او آفس یا کلکٹر آفس یا میونسپل پالٹی آفس، کہیں بھی نہیں جاسکتی تھی، ان کو اتنے سارے اسکیمس کے بارے میں معلوم نہیں تھا جن کے ذریعہ فائدہ اٹھایا جاسکتا ہے، ان کے گھر پر دستک دے کے سارے نورتنالو اسکیمس کی وجہ سے آج ان کا welfare ہورہا ہے۔ بالخصوص اس باروائی ایس آر شادی تحفہ اسکیم جو ذیراء تھی، آج اس پر بھی عمل آوری ہورہی ہے۔ اس میں سی ایم صاحب کی ایک سوچ ہے کہ لڑکوں اور لڑکیوں کو دسویں جماعت پاس ہونا چاہئے جبکہ لوگوں کی اس میں الگ رائے ہے۔ سی ایم صاحب کی ایک long sighted سوچ ہے کہ مسلم قوم جو تعلیم میں پیچھے ہے، وہ سو فیصد تعلیم یافتہ ہو جائے۔ اسی لئے ان کو اماووڈی دے رہے ہیں، جگن انا ودیا دیونا دے رہے ہیں، وساتی دیونا، ناڈونیڈ واسکولس دے رہے ہیں۔ اسی طریقہ سے ہم لوگ شادی تحفہ بھی دے رہے ہیں، تو اس میں یہ شرط رکھی گئے ہے کہ لڑکا اور لڑکی کم سے کم دسویں جماعت پاس ہو۔ جس طریقہ سے اس اسکیم پر عمل آوری کی جارہی ہے، اس کا میں شکریہ ادا کرتا ہوں۔ نورتنالو اسکیمس کے ساتھ خاص طور سے پنشن اسکیمس پر جو عمل آوری کی جارہی ہے، وہ اقعی قابل تعریف ہے کیونکہ چاہے وہ تنہا عورتیں ہوں یا ایڈس کے مریض ہوں یا تلسمیا کے مریض ہوں یا severe homophobia کے مریض ہوں، پہلے اتنے سارے لوگوں کو کوئی فائدہ حاصل نہیں ہوتا تھا۔ وہ لوگ بالکل مجبور حالت میں جیتے تھے اور welfare ان کے گھر تک نہیں پہنچتا تھا۔ اگر کوئی مرد کام کرکے اپنے گھر کو چلاتا تھا، جب خود اس کا چلنا مشکل ہو جائے تو اس کے گھر کو چلانا تو بالکل ہش ناممکن بات تھی۔ سی ایم صاحب ان سارے اسکیمس کے تحت خاموش طریقہ سے لوگوں کے گھروں تک پیسہ پہنچارہے ہیں۔ ہمارے سی ایم صاحب کے ذریعہ ریاست اندھرا پردیش میں جو کام ہورہا ہے، لوگوں کی جانب سے اس کی دعا جگن موہن ریڈی صاحب کو اور اس حکومت کو ضرور ملے گی۔ خص طور پر اماموں اور موذنوں کے جو دین کا کام کیتے ہیں، ان کے کوئی زیادہ خواہشات نہیں رہتے۔ وہ صرف اللہ کو راضی کرنے کے لئے کام کرتے، ان کے بارے میں سوچ کر ان کو 15,000 اور 10,000 روپئے honorarium دینا بہت اچھی چیز ہے۔ اس میں اضافہ بھی کیا جارہا ہے۔ میں اس کے لئے بھی شکریہ ادا کرتا ہوں۔ مگر میں اس کے ساتھ ہی ساتھ ایک گزارش بھی کرنا چاہتا ہوں کہ مسجدوں اور قبرستانوں کے maintenance اور

construction کے لئے بھی اگر کچھ فنڈس مختص کریں تو مناسب ہوگا۔ اسی طرح Centre for Education Development of Minorities کے تحت اقلیتی طلبہ کے لئے اسٹڈی سرکل کا جو concept ہے، یہ بہت ہی successful کام ہورہا ہے۔ اس کا جو الوکیشن ہوا ہے اس کا بھی بہت فائدہ ہمارے بے روزگار نوجوانوں کو ہورہا ہے۔ وہ لوگ نہ صرف سیول سرویس، پولیس رکروٹمنٹ، بینکنگ، APPSC Groups اور دیگر جو مسابقتی امتحانات اور چیزیں ہیں، ان کے بارے میں ان کو معلومات فراہم کی جارہی ہیں۔ اس الوکیشن کے لئے بھی میں شکریہ ادا کرتا ہوں۔ خاص طور پر ہماری جو اوقافی جائیدادیں ہیں، کئی ریاستوں میں پہلا سروے ہی مکمل نہیں ہوا، لیکن ہماری ریاست میں دوسرا سروے بھی ہورہا ہے اور اس کے ساتھ ہی ساتھ Digitilization of Records بھی ہورہا ہے جس کی وجہ سے اوقافی جائیدادیں محفوظ رہیں گی۔ اوقافی جائیدادوں کے سروے کے لئے بھی ڈیمانڈس میں جو الوکیشن ہوا ہے، میں اس کا شکریہ ادا کرتا ہوں۔ اسی طریقہ سے میں آپ کے ذریعہ ڈپٹی سی ایم صاحب سے گزارش کرنا چاہتا ہوں کہ اوقافی جائیدادوں کے تحفظ کے لئے محکمہ ریونیو، رجسٹریشن، پولیس، میونسی پالٹی، پنچایت راج وغیرہ سب کو ملا کر میٹنگ کرکے اور clear guidelines دے کر کہیں پر بھی اوقافی جائیدادیں ہوں، ان کو بچانے کے لئے ground level پر کوشش کی جائے تو اور اچھا ہوگا۔ اسی طریقہ سے کئی کیسس زیر التوا تھے لیکن آج وقف ٹربیونا کا کام بھی شروع ہوچکا ہے۔ میں آپ کے ذریعہ محترم سی ایم صاحب کو یہ بتانا چاہتا ہوں کہ ابھی بھی ہائی کورٹ میں کئی کیسس dormant stage میں ہیں۔ Legal process کو strengthen کرتے ہوئے اور ان کیسس کو expedite کرتے ہوئے آگے لے جانے کی ضرورت ہے۔ اسی طریقہ سے ہم خاص طور پر شکریہ ادا کرتے ہیں ہمارے ہردلعزیز سی ایم جناب جگن موہن ریڈی صاحب کا کہ ہمارے پاس حاجیوں کو 30,000 اور 60,000 روپے کا جو فائدہ پہنچایا جارہا ہے، وہ کئی ریاستوں میں نہیں ہے، مگر یہاں ہماری ریاست میں ہے۔ کئی غریب لوگ حج کے لئے جانا چاہتے ہیں، مگر ان کو ملی حالات سے تکلیف ہوتی ہے، تو ان کے لئے بھی آسانی پیدا کرتے ہوئے جو الوکیشن کیا گیا ہے، میں اس کا بھی شکریہ ادا کرتا ہوں۔ اسش طرح حج ہاؤز کے لئے بھی کام کیا گیا ہے۔ خصوصاً ہماری identity کے لئے جو کارپوریشنس بنائے گئے ہیں جس کی وجہ سے ہمارے political representation اور ہماری political voice آرہی ہے اور ہماری شناخت کو ہم ظاہر کرسکتے ہیں، جیسا کہ کوآپریٹیو سوسائیٹیز فیڈریشن ہو، یا شیخ کارپوریشن ہو، سنچار جاتی کارپوریشن ہو، جن کی وجہ سے حکومت ہمیں ایک identity دے رہی ہے، میں اس کے لئے بھی شکریہ ادا کرتا ہوں۔ اقلیتوں کے overall welfare and development کے لئے، ان کی تعلیم، صحت، women empowerment اور وغیرہ کے لئے حکومت کی جانب سے آج جو کام کئے جارہے ہیں، اس سے پہلے کبھی کسی حکومت نے نہیں کئے تھے۔ اس سلسلہ میں میری جانب سے ایک دو گزارشات ہیں جو میں آپ کے ذریعہ ڈپٹی سی ایم صاحب کے علم میں لانا چاہتا ہوں۔ اس پر بھی اگر کام ہوتو مسلم کمیونٹی کو اور بھی زیادہ فائدہ ہوگا۔ آپ نے مجھے یہ جو موقع دیا ہے، اس کے لئے میں آپ کا شکریہ ادا کرتا ہوں۔ شکریہ۔

మ.12.50

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ఉప ముఖ్యమంత్రి గారూ, మైనారిటీ వెల్ఫేర్...

శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి (SRI AMZATH BASHA SHAIK BEPARI) (DEPUTY CHIEF MINISTER (MINORITY WELFARE): అధ్యక్షా, ఈ రోజు మైనారిటీ సంక్షేమం గురించి డిమాండ్ ప్రవేశపెట్టడం జరిగింది. చర్చ సందర్భంగా గౌరవ సభ్యులు కొన్ని సూచనలు, సలహాలు ఇచ్చారు.

అధ్యక్షా, మైనారిటీ సంక్షేమం అంటే మొదట గుర్తుకు వచ్చేది ఆనాటి స్వర్గీయ డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు కాగా నేడు గౌరవ ప్రియతమ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు ఒక్కరే గుర్తుకు వస్తారు.

అధ్యక్షా, అభివృద్ధిని కాంక్షించే నాయకుడికి జాతి, కుటుంబం అనే భేదం ఏమీ ఉండదు. ప్రజలనే తన జాతిగా, కుటుంబంగా నాయకుడు భావిస్తాడు. ఆ కోవకు చెందుతారు మన ప్రియతమ గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు. అదే విధంగా సాహిత్యంలో ఒక నోబుల్ గ్రహీత, French Philosopher, Albert Camus గారు చెప్పిన మాటలు ప్రస్తావిస్తున్నాను. "Democracy is not the law of the majority but the protection of the minority." -*Albert Camus*.

ఇటువంటి సూక్తులన్నీ ఈ రోజు గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకుంటున్న నిర్ణయాలకు అనుగుణంగా ఉన్నాయి. గతంలో ఏ ప్రభుత్వం కూడా మైనారిటీల చెయ్యి పట్టుకుని నడిపించిన దాఖలాలు లేవు. కేవలం మైనారిటీలను ఓటు బ్యాంకుగా వాడుకున్న ప్రభుత్వాలను మనం చూశాం. గతంలో స్వర్గీయ డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు మైనారిటీల జీవితాల్లో వెలుగు నింపారు. వారి హయాంలో మైనారిటీలకు అన్నింటిలో 4 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని అమలుచేసిన కారణంగా ఇవాళ మైనారిటీ విద్యార్థులు డాక్టర్లుగా, ఇంజనీర్లుగా పెద్ద పెద్ద చదువులు చదవగలుగుతున్నారు. తద్వారా జీవితంలో స్థిరపడగలుగుతున్నారు. అందుకు కారణం ఆనాడు స్వర్గీయ రాజశేఖరరెడ్డి గారు ప్రవేశపెట్టి అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలని చెప్పక తప్పదు. ఇవాళ గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా తండ్రి బాటలో పయనిస్తున్నారు. ముఖ్యమంత్రి గారి తండ్రి గారు ఆనాడు మైనారిటీలకు రిజర్వేషన్ కల్పించిన కారణంగా విద్యా, ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పిస్తే, ఇవాళ గౌరవ ముఖ్యమంత్రి గారు మరో అడుగు ముందుకేసి రాజకీయంగా కూడా తనతో సమానంగా రాజకీయ ప్రస్థానం చేయాలనే ఉద్దేశంతో చెయ్యి పట్టుకుని నడిపిస్తున్నారు. రాజకీయంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు పెద్ద పీట వేసిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి గారికి దక్కుతుంది. మంత్రివర్గ కూర్పు దగ్గర్నుంచి రాష్ట్ర స్థాయిలో రాజకీయంగా ఉన్న అన్ని చైర్మన్ పదవులతో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, స్థానిక సంస్థల్లో అవకాశాలు కల్పించారు. మన ముఖ్యమంత్రి గారు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు అన్నింటిలో 50శాతం రిజర్వేషన్లు కల్పించడమే కాకుండా రాజ్యాధికారం వైపు నడిపిస్తున్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకుంటున్న నిర్ణయాలు అన్ని వర్గాలకు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నాయి. దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి గారు పేదల అభ్యున్నతికి, సంక్షేమానికి కట్టుబడి ఉన్నారు. ఒకటైతే మనం కచ్చితంగా

మాట్లాడుకోవాలి. గత ఐదేళ్ల చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వ పాలనలో మైనారిటీలకు చేసిన ఉపకారం ఏమిటనేది మనం చర్చించుకోవాల్సిన అవసరం ఉంది.

మ.1.00

మొట్టమొదటిసారి గత ఐదేళ్ల పాలనలో మైనారిటీలకు ఒక్క మంత్రి పదవి కూడా ఇవ్వకపోవడమనేది చంద్రబాబు నాయుడు గారి హయాంలోనే జరిగింది. మైనారిటీల ఓట్లతో గద్దెను ఎక్కే పరిస్థితి ఉంటుంది కాబట్టి 2019 ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో 3 నెలలకు ముందు మాత్రమే మైనారిటీలకు మంత్రి పదవిని ఆయన ఇచ్చాడు. మన ముఖ్యమంత్రి గారు ప్రారంభం నుంచి మైనారిటీలకు ఒక ఉప ముఖ్యమంత్రి పదవిని ఇవ్వడం, నలుగురు మైనారిటీలకు శాసనసభ్యులుగా, మరో నలుగురు మైనారిటీలకు శాసనపరిషత్తు సభ్యులుగా, ఒకరికి రాష్ట్రస్థాయి చైర్మన్‌గా, ఒక మైనారిటీ మహిళ శ్రీమతి జకియా ఖానమ్ గారికి శాసనపరిషత్తు డెప్యూటి చైర్మన్‌గా అవకాశమిచ్చారు. గతంలో ఎన్నడూ ఈ విధంగా జరగలేదు. ఒక సామాన్యమైన మార్కెటింగ్ చైర్మన్ పదవి ఒక మైనారిటీకి దక్కాలంటే గతంలో ఎంతో కష్టపడవలసి వచ్చేది. నేడు మన ముఖ్యమంత్రి గారు మైనారిటీలను రాజ్యాధికారం వైపు తన చేయి పట్టుకుని నడిపిస్తున్నారు.

అధ్యక్షా, 2014 నుంచి 2019 వరకు చంద్రబాబు నాయుడు గారి హయాంలో మైనారిటీల సంక్షేమం కోసం కేవలం రూ.2,665కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. మన ముఖ్యమంత్రి గారు గత 45 నెలల కాలంలో సుమారు 21,756.69కోట్లు మైనారిటీల సంక్షేమం కోసం ఖర్చు చేశారు. డిబిటి ద్వారా రూ.11,188కోట్లు, నాన్ డిబిటి ద్వారా రూ.10568కోట్లు, నవరత్నాలు వంటి వివిధ పథకాల ద్వారా మైనారిటీల సంక్షేమం కోసం వెచ్చించారు. భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా ఎస్సీ, ఎస్టీ, బీసీల తరహాలోనే మైనారిటీలకు కూడా సబ్‌ప్లాన్‌ను తీసుకొచ్చిన ఘనత వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వానికే దక్కుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. మైనారిటీల సబ్‌ప్లాన్ కోసం రూ.4203కోట్లు ఈ బడ్జెట్‌లో కేటాయింపులు చేశారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇంత పెద్ద స్థాయిలో మైనారిటీల సంక్షేమం కోసం బడ్జెట్‌ను కేటాయించలేదు. రాష్ట్రంలో ఉన్న మైనారిటీ సోదర, సోదరీమణులందరి తరఫున గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ డిమాండుపై నాకు మాట్లాడే అవకాశం కల్పించిన తమరికి నా ధన్యవాదాలు.

MR. SPEAKER: Now, discussion on Demand No.XXV (25) - Woman and Child Welfare. శ్రీమతి కంగాటి శ్రీదేవి.

శ్రీమతి కంగాటి శ్రీదేవి (SMT. KANGATI SREEDEVI)(పత్తికొండ): అధ్యక్షా, ధన్యవాదాలు. ఎన్నడూ లేని విధంగా మన ప్రభుత్వం ఇంత భారీ బడ్జెట్‌ను ప్రవేశపెట్టినందుకు చాలా సంతోషంగా ఉంది. మహిళా సాధికారత గురించి చెప్పేముందు రెండు విషయాలు సభ దృష్టికి తీసుకొస్తాను. దాదాపు 1200 సంవత్సరాల క్రితం నిర్మించిన ఖజురహో దేవాలయంలోని శిల్పాల్లో ఒక మహిళ పుస్తకం మరియు పెన్నును పోలి ఉన్న వాటితో వ్రాస్తూ ఉండడం, మరోచోట హ్యాండ్ బ్యాగ్ లాంటి వస్తువును తగిలించుకుని ఉండడం కనిపిస్తాయి. రెండవది, Organization for Economic Cooperation and Development (OECD) అనే సంస్థ 38 దేశాలతో ఏర్పడింది. ఈ సంస్థలో అమెరికా, బ్రిటన్‌తో పాటు ఫ్రాన్స్, జర్మనీ వంటి దేశాలు సభ్యత్వం కలిగి ఉన్నాయి. మన భారతదేశానికి ఇందులో సభ్యత్వం లేదు. ఆర్థికాభివృద్ధి మరియు వరల్డ్ ట్రేడ్ స్టిమ్యులేట్ చేయాలనే ముఖ్య ఉద్దేశంతో ఇది ఏర్పాటైంది. OECD మిలీనియం డెవలప్‌మెంట్ గోల్స్‌ను 2015 నాటికల్లా సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీనిలో అత్యంత ముఖ్యమైన విషయం ఏమిటంటే, మహిళల సమానత్వం, సాధికారత సాధించకపోతే ఈ లక్ష్యాలను సాధించడం సాధ్యం కాదని స్పష్టంగా తెలిపింది. ఇందుకు అవసరమైన పెట్టుబడులను, వనరులను సమకూర్చవలసిన అవసరం ఉందని ఇది రాజకీయంగా జరగాల్సి ఉందని చెప్పింది. నాలుగు కీలకమైన రంగాల్లో పెట్టుబడులను పెంచడం ద్వారా మాత్రమే మిలీనియం డెవలప్‌మెంట్ గోల్స్ సాధించవచ్చని OECD స్పష్టం చేసింది. 1.ఆర్థికపరమైన ఆస్తులన్నీ మహిళల చేతుల్లో ఉండాలి. 2.బాలికలను చదివించాలి. 3.మహిళల సంతానోత్పత్తికి సంబంధించి ఆరోగ్యం బాగుండాలి. 4.మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహించాలి.

అధ్యక్షా, ఆర్థికంగా మహిళలు భాగస్వాములుగా, యజమానులుగా ఉండాలని, ఆర్థికపరమైన కంట్రోల్ ఉండడం వల్ల అభివృద్ధి సాధ్యమవుతుందని పేదరికం, అసమానతలు తగ్గుతాయని, పిల్లలకు మంచి విద్య, ఆరోగ్యం అందుతాయని OECD చెప్పింది. అలాగే, మహిళలు పురుషులతో పోల్చుకుంటే తమ సంపాదనలో ఎక్కువ భాగాన్ని కుటుంబానికి మరియు సమాజానికి ఖర్చు పెడతారు. అయితే, వారు ఆర్థికంగా ఎదగడానికి అవసరమైన అన్ని బ్యాంకింగ్ మరియు ఫైనాన్షియల్ సర్వీసులు కల్పించవలసి ఉంటుంది. సరిగ్గా ఇదే మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతోంది. ఆర్థికంగా అభివృద్ధి చెందిన 35 దేశాలు వేసుకునే యాక్షన్ ప్లాన్ మన దేశంలో కాదు, ఇతర దేశాలతో పోలిస్తే అతి చిన్నదైన మన రాష్ట్రంలో అమలుకావడం ఆశ్చర్యకరంగా అనిపిస్తుంది. మన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారి విజన్‌కు సలాం చేస్తున్నాము.

అధ్యక్షా, నేడు జగనన్న పాలనలో మహిళలే మహారాణులు. దాదాపు ప్రభుత్వ పథకాలన్నీ చివరకు మహిళలకే చేరుతున్నాయని ఈ రోజు గర్వంగా చెబుతున్నాను. ఈ రోజు ఆంధ్రప్రదేశ్ మహిళ ఆర్థికంగా అగ్రస్థానంలో ఉందని సగర్వంగా తెలియజేస్తున్నాను. మన రాష్ట్రంలో జగనన్న పాలనలో పేదలందరికీ ఇళ్లు పథకం ద్వారా రాష్ట్రంలోని ఇల్లు లేని పేదవారికి స్థలంతో పాటు ఇల్లు మంజూరు చేస్తూ ఆ కుటుంబంలోని మహిళ పేరుమీద పట్టా మంజూరుచేసి మహిళల చేతుల్లో ఆస్తిని పెట్టడం వల్ల నేడు రాష్ట్రంలోని మహిళలంతా చాలా సంతోషంగా ఉన్నారు. ఇది జగనన్నకే సాధ్యమైందని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, 45 నుంచి 60 సంవత్సరాల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళలకు ప్రతి సంవత్సరం రూ.18,750ల చొప్పున మొత్తం నాలుగు సంవత్సరాలకు ఒక్కొక్క మహిళకు రూ.75వేల ఆర్థిక ప్రయోజనం చేకూరేలా చేసి కంపెనీలతో ఎంఒయులు కూడా చేసుకుని వారి వ్యాపారానికి తోడ్పాటును అందిస్తున్నారు. దీని ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదుగుతున్నారని తెలియజేస్తున్నాను. వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ సున్నా వడ్డీ, స్త్రీ నిధి రుణాల వంటి ఎన్నో పథకాల ద్వారా మహిళల చేతుల్లో ఆర్థికపరమైన ఆస్తులు సమకూర్చడం మన గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికే సాధ్యమైందని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, గ్రామాల్లో మనం చూస్తూ ఉంటాము. నామమాత్రంగా చదువుకున్న మహిళలు కూడా తమ పిల్లలను పాఠశాలలకు చక్కగా పంపుతుంటారు. తమ కుటుంబాన్ని ఆ మహిళలు చక్కగా నడుపుతుంటారు. బాలికలు ఉన్నతస్థాయి చదువులు చదివితే కుటుంబ అభివృద్ధికి, సమాజ అభివృద్ధికి ఉపయోగపడుతుందని అమ్మ ఒడి అనే ఒక చక్కని పథకాన్ని రూపొందించి తల్లులకు ప్రోత్సాహం అందిస్తోన్న మన జగనన్నకు నేడు మహిళలంతా చాలా సంతోషంగా సలాం చేస్తున్నాము. విద్యకు జగనన్న ఎంత ప్రాధాన్యమిస్తున్నారో ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. మారుమూల పల్లెల్లో నివసించే పేద కుటుంబాల్లో కూడా ఉన్నత చదువులు చదివే వారు ఉన్నారు. అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన వంటి పథకాల సాయంతో పేద పిల్లలు ఉచిత విద్యను అభ్యసిస్తున్నారని చెప్పడానికి చాలా గర్వంగా ఉంది.

అధ్యక్షా, మహిళల్లో సంతానోత్పత్తికి సంబంధించిన ఆరోగ్యం బాగుండాలనే మంచి ఆలోచనతో మన జగనన్న వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం ద్వారా మహిళలకు చక్కటి పౌష్టికాహారాన్ని అందిస్తూ అన్ని రకాల ఆరోగ్య సౌకర్యాలను కల్పిస్తూ గర్భంలో ఉన్న బిడ్డ నుంచి ఆ తల్లి క్షేమంగా ఉండాలంటే

మంచి పోషకాహారాన్ని అందించే జగనన్న మన ముఖ్యమంత్రిగా ఉండడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల అదృష్టమని భావిస్తున్నాను.

తమ కుటుంబంలో మాత్రమే కాక, సమాజంలో, దేశంలో మార్పు తీసుకొచ్చే సత్తా మహిళలకు ఉంది. జాతీయ స్థాయిలోనే మహిళల సమస్యలపై చర్చ జరిగి పరిష్కార మార్గాలు రావాలి. ఇది కావాలంటే రాజకీయ చైతన్యం అందించాలని మన జగనన్న ఒక గొప్ప ఆలోచన చేశారని తెలియజేస్తున్నాను. మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహించడమనేది చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో జగనన్న పాలనలోనే జరిగింది. 50శాతం మహిళా రిజర్వేషన్ల బిల్లు పార్లమెంటులో ఇంకా పెండింగ్‌లో ఉన్నా ప్రాక్టికల్‌గా అమలుచేసి నిరూపించిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి జగనన్నకే దక్కింది. మహిళా దినోత్సవం రోజున మనమంతా చూశాము. సర్పంచుల నుంచి మంత్రుల వరకూ మహిళా ప్రాతినిధ్యం ఏ విధంగా పెరిగిందో 50శాతం రిజర్వేషన్లు కేవలం పదవుల్లోనే కాక కాంట్రాక్టు వర్కులకు కూడా అమలు చేయడం జగనన్నకు అక్కచెల్లెమ్మలపై ఉన్న ప్రేమాభిమానాలకు నిదర్శనమని చెప్పవచ్చు. మహిళల రక్షణ, భద్రతకు మన ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోంది. ఇందుకోసం తీసుకొచ్చిన దిశ బిల్లు మహిళలకు శ్రీరామరక్షగా ఉందని చెప్పవచ్చు.

మ.1.10

ప్రస్తుతం మహిళలు ధైర్యంగా పనిచేసుకునే విధానం స్పష్టంగా కనిపిస్తోంది. రామాయణంలో ఒక మహిళను అవమానించినందుకు రామ, రావణయుద్ధం జరిగింది. చివరకు రావణాసురుడు తన సర్వస్వాన్ని పోగొట్టుకున్నాడు. మహాభారతంలో ఒక మహిళను అవమానించినందుకు కురుక్షేత్ర యుద్ధం జరిగింది. కౌరవ సామ్రాజ్యం మొత్తం సర్వనాశనం అయింది. గత ప్రభుత్వ కాలంలో లెక్కలేనంత మంది మహిళలకు అన్యాయం జరిగింది. ఆ మహిళల ఉసురు తగిలే చంద్రబాబు నాయుడు ఎంత శిక్ష అనుభవించాలో అంత శిక్ష అనుభవిస్తున్నారు. మహిళలకు సంబంధించి చంద్రబాబుగారి పాలన ఒక చీకటి అధ్యాయమని చెప్పవచ్చు. మహిళా అధికారులను అవమానించారు. కాల్‌మనీ వంటి చర్యలకు పాల్పడి సాధారణ మహిళలను కూడా చిత్ర హింసల పాలు చేశారు. స్త్రీలను అవమానించారు. శాసనసభ్యులను కూడా ఎన్నో రకాలుగా వెకిలి కామెంట్స్ చేశారు. ఈనాటి జగనన్న పాలనలో స్త్రీలు తలెత్తుకుని జీవిస్తున్నారు. ఆత్మవిశ్వాసంతో ప్రతి మహిళ ముందడుగు వేస్తోందని చెప్పవచ్చు. మహిళల్లో ధైర్యాన్ని, ఉత్సాహాన్ని నింపిన గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గారికి రెండు రాష్ట్రాల్లోని మహిళలు అందరి తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

2022వ సంవత్సరంలో కర్నూలు జిల్లాలో ఇప్పటి వరకు 73మంది దివ్యాంగులకు మూడు చక్రాల మోటారు సైకిళ్లను ఇచ్చారు. పత్తికొండ నియోజకవర్గానికి చెందిన 40 మంది దివ్యాంగులకు గాను ఇంకా 10 మంది దివ్యాంగులకు మూడు చక్రాల సైకిల్ ఇవ్వవలసి ఉంది. జిల్లా అధికారులను అడిగినప్పుడు జిల్లాలో ఇంకా 335 మంది దివ్యాంగులకు చక్రాల మోటారు సైకిల్స్ ఇవ్వాల్సి ఉందని చెప్పారు. అర్హతలున్న దివ్యాంగులకు మూడు చక్రాల మోటార్ సైకిల్‌ను ఇవ్వాలని తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి కె.వి. ఉష శ్రీ చరణ్ (SMT. K.V. USHA SRICHARAN) (MINISTER FOR WOMEN, CHILDREN, DIFFERENTLY ABLED AND SENIOR CITIZENS): అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నాను. Every woman should be empowered and the first empowered woman should be from Andhra Pradesh అనే విధంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయడంలోనూ మహిళలకు ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నాము. గౌరవ సభ్యులు చెప్పిన Financially, Socially, Economically and Health పరంగా మహిళల్ని ఏవిధంగా ముందుకు తీసుకురావాలని చెప్పారో ఆ విషయాలన్నీ నోట్ చేసుకున్నాను. గౌరవ సభ్యులు దివ్యాంగులకు మూడు చక్రాల మోటార్ సైకిల్స్ కావాలని అడిగారు. తప్పకుండా చర్యలు తీసుకుంటామని మీద్వారా తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: Now, voting on Demands for Grants. The question is:

"That the Cut Motion Nos:01 to 05 are before the House"

DEMAND NO.XI – ROADS, BUILDINGS

1. Sri Manthena Rama Raju:

To reduce the allotment of Rs.9,165,78,70,000/- for Roads, Buildings by Rs.100/-

భీమవరం ప్రధాన రహదారి మరమ్మత్తులు చేయనందుకు నిరసనగా

DEMAND NO.XXXIII – MAJOR AND MEDIUM IRRIGATION

2. Sri Nimmakayala China Rajappa:

To reduce the allotment of Rs.11,079,59,29,000/- for Major and Medium Irrigation by Rs.100/-

పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేయనందుకు నిరసనగా

3. Sri Gottipati RaviKumar:

To reduce the allotment of Rs.11,079,59,29,000/- for Major and Medium Irrigation by Rs.100/-

వెలిగొండ ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేయనందుకు నిరసనగా

4. Sri Kinjarapu Atchannaidu:

To reduce the allotment of Rs.11,079,59,29,000/- for Major and Medium Irrigation by Rs.100/-

వంశధార ప్రాజెక్ట్ సకాలంలో పూర్తి చేయనందుకు నిరసనగా

5. Sri Gadde Rama Mohan:

To reduce the allotment of Rs. 11,079,59,29,000/- for Major and Medium Irrigation by Rs.100/-

చింతలపూడి ఎత్తిపోతల పథకం నిర్మాణం పూర్తి చేయనందుకు నిరసనగా

Those who are for the Cut motions, please say 'Aye'

Those who are against, please say 'No'

'Noes' have it, 'Noes' have it.

The motion is negatived and the Cut motions are lost.

MR.SPEAKER: The question is:

""That the Government be granted a sum not exceeding Rs.9,165,78,70,000/- under Demand No. XI (11) – Roads, Buildings."

"That the Government be granted a sum not exceeding Rs.11,079,59,29,000/- under Demand No. XXXIII (33) - Major & Medium Irrigation".

"That the Government be granted a sum not exceeding Rs.843,25,23,000/- under Demand No. XXXIV (34) -Minor Irrigation".

"That the Government be granted a sum not exceeding Rs.6,555,05,42,000/- under Demand No. XXXV (35) - Energy".

"That the Government be granted a sum not exceeding Rs.6,291,70,19,000/- under Demand No.XVIII (18) – Housing."

"That the Government be granted a sum not exceeding Rs.10,388,06,85,000/- under Demand No. XXI (21) - Social Welfare".

"That the Government be granted a sum not exceeding Rs.4,123,38,65,000/- under Demand No. XXII (22) - Tribal Welfare".

"That the Government be granted a sum not exceeding Rs.34,594,34,58,000/- under Demand No. XXIII (23) - Backward Classes Welfare".

"That the Government be granted a sum not exceeding Rs.2240,08,69,000/- under Demand No. XXIV (24) - Minorities Welfare".

"That the Government be granted a sum not exceeding Rs.3,951,29,31,000/- under Demand No. XXV (25) - Women, Child and Disabled Welfare".

Those who are for the Demands, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Demands for Grants are granted.

MR.SPEAKER: Now, let us take up Government Bills.

GOVERNMENT BILLS

1. THE ANDHRA PRADESH DOTTED LANDS (UPDATION IN RE-SETTLEMENT REGISTER) (AMENDMENT) BILL, 2023.

MR.SPEAKER: I shall now request the Minister for Revenue, Registrations and Stamps to move the motion for leave to introduce the Andhra Pradesh Dotted Lands (Updation in Re-Settlement Register) (Amendment) Bill, 2023.

SRI DHARMANA PRASADA RAO (MINISTER FOR REVENUE, REGISTRATIONS AND STAMPS): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Lands (Updation in Re-Settlement Register) (Amendment) Bill, 2023."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Lands (Updation in Re-Settlement Register) (Amendment) Bill, 2023."

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Introduced.

2. THE ANDHRA PRADESH RIGHTS IN LAND AND PATTADAR PASS BOOKS (AMENDMENT) BILL, 2023.

MR.SPEAKER: I shall now request the Minister for Revenue, Registrations and Stamps to move the motion for leave to introduce the Andhra Pradesh Rights in Land and Pattadar Pass Books (Amendment) Bill, 2023.

SRI DHARMANA PRASADA RAO (MINISTER FOR REVENUE, REGISTRATIONS AND STAMPS): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Rights in Land and Pattadar Pass Books (Amendment) Bill, 2023."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Rights in Land and Pattadar Pass Books (Amendment) Bill, 2023."

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Introduced.

3. THE ANDHRA PRADESH (ANDHRA AREA) INAMS (ABOLITION AND CONVERSION INTO RYOTWARI) (AMENDMENT) BILL, 2023.

MR.SPEAKER: I shall now request the Minister for Revenue, Registrations and Stamps to move the motion for leave to introduce the Andhra Pradesh (Andhra Area) Inams (Abolition and Conversion into Ryotwari) (Amendment) Bill, 2023.

SRI DHARMANA PRASADA RAO (MINISTER FOR REVENUE, REGISTRATIONS AND STAMPS): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh (Andhra Area) Inams (Abolition and Conversion into Ryotwari) (Amendment) Bill, 2023."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh (Andhra Area) Inams (Abolition and Conversion into Ryotwari) (Amendment) Bill, 2023."

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Introduced.

4. THE ANDHRA PRADESH VALUE ADDED TAX (AMENDMENT) BILL, 2023. (L.A. BILL NO.1 OF 2023)

MR.SPEAKER: I shall now request the Minister for Finance, Planning, Commercial Taxes, Skill Development, Training and Legislative Affairs to move the

motion for taking into consideration the Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2023.

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING, COMMERCIAL TAXES, SKILL DEVELOPMENT, TRAINING AND LEGISLATIVE AFFAIRS): Sir, I beg to move:

"That the Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2023 be taken into consideration."

MR.SPEAKER: Motion moved. Now, Minister shall explain the salient features of the Bill.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH) (MINISTER FOR FINANCE, PLANNING, COMMERCIAL TAXES, SKILL DEVELOPMENT, TRAINING AND LEGISLATIVE AFFAIRS): అధ్యక్షా, Objects and reasons. After introducing the A.P.GST Act, 2017 ఐదు ఐటమ్స్ ముఖ్యంగా petroleum products viz., Crude oil, Petrol, Diesel, Natural Gas and Aviation Turbine Fuel and Liquor for Human Consumption ఇవి GSTలో Subsume అయ్యాయి. అయితే ఒక ఆయిల్ కంపెనీ మాత్రము రెండు రకాల definitions ఉన్నాయి. 1. ఎప్పుడైతే ఆయిల్‌ను ఇంకొక ఆయిల్ కంపెనీకి విక్రయిస్తే ఆ క్లాసిఫికేషన్ వేరే ఉంది. ఆయిల్‌ను ఒకవేళ Private retail saleకు విక్రయిస్తే అది Petrol, HSD (High Speed Diesel) or Diesel ఇందులో 14మంది డీలర్లు ఒక ఆయిల్ కంపెనీ కింద register అయ్యి ఉన్నారు. అందులో భాగంగా Mangalore Refineries and Petro Chemicals వారు కూడా ఈ 14 కంపెనీస్ కింద కలపమని అభ్యర్థించారు.

మ.1.20

MRPL వచ్చేసి Joint Venture of Hindustan Petroleum Corporation Limited and ONGC. Oil and Natural Gas Company (ONGC) కు 71.63శాతం, Hindustan Petroleum Corporation Limited (HPCL)కు 16.96శాతం ఈక్విటీ ఉంది. మిగతాది పబ్లిక్‌ది ఉంది. MRPL also is registered as a schedule in Mini Ratna Central Public Sector Enterprises, ఇది పబ్లిక్ సెక్టార్ కంపెనీ. వీళ్ల అభ్యర్థన ఏమంటే, వాళ్లు కూడా ఆయిల్ కంపెనీకి అమ్మేందుకు అవకాశం ఇవ్వమని, వాళ్ల సేల్స్ ఏవైతే ఉన్నాయో అవి రిటైల్ సేల్స్ కాదు కాబట్టి, taxable under the GST Act రాకుండా ఉండేందుకు అవకాశం ఇవ్వండి అని వారు అడిగారు. అందుకోసం ఈ చట్టంలో ఈ సవరణ చేస్తున్నాము.

MR.SPEAKER: Now, the question is:

"That the Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2023 be taken into consideration."

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Considered.

I shall now put the Clauses to vote. There are no amendments to Clause 2, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

Those who are for Clause 2, Clause 1, Enacting Formula and Long Title

Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

"The motion is carried and Clause 2, Clause 1, Enacting Formula and Long Title form part of the Bill".

MR.SPEAKER: I shall now request the Minister for Finance, Planning, Commercial Taxes, Skill Development, Training and Legislative Affairs to move the motion for passing the Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2023.

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING, COMMERCIAL TAXES, SKILL DEVELOPMENT, TRAINING AND LEGISLATIVE AFFAIRS): ఒక చిన్న కరెక్షన్ అధ్యక్షా. ఇంతకుముందు నేను Objects and Reasons లో explain చేసినప్పుడు, Crudeoil, Petrol, Diesel, Natural gas and Aviation turbine fuel and Liquor for human consumption ఇవి మాత్రం GSTలో subsume కాలేదు. మిగతా ఐటమ్స్ అన్నీ subsume అయ్యాయి. ఇదీ కరెక్షన్ అధ్యక్షా. Sir, I beg to move:

"That the Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2023 be Passed."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2023 be passed."

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Passed.

5. THE ANDHRA PRADESH PARA VETERINARY AND ALLIED COUNCIL BILL, 2023.

MR.SPEAKER: I shall now request the Minister for Animal Husbandry, Dairy Development and Fisheries to move the motion for taking into consideration the Andhra Pradesh Para Veterinary and Allied Council Bill, 2023.

DR. SEEDIRI APPALA RAJU (MINISTER FOR ANIMAL HUSBANDRY, DAIRY DEVELOPMENT AND FISHERIES): Sir, I beg to move:

"That the Andhra Pradesh Para Veterinary and Allied Council Bill, 2023 be taken into consideration."

MR.SPEAKER: Motion moved. Now, Minister shall explain the salient features of the Bill.

డా. సీదిరి అప్పల రాజు (DR. SEEDIRI APPALA RAJU) (MINISTER FOR ANIMAL HUSBANDRY, DAIRY DEVELOPMENT AND FISHERIES): స్పీకర్ సర్, మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుమారు 46.45లక్షల కుటుంబాలు లైవ్‌స్టాక్ మీద ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ఇందులో సుమారు నాలుగు లక్షల షెపార్డ్ ఫ్యామిలీస్ కూడా ఇన్‌క్లూడ్ అయి ఉన్నాయి. వీళ్లందరి లైవ్‌స్టాక్, వాళ్ల ఎకనామిక్, సోషల్ డెవలప్‌మెంట్‌కు సంబంధించి that is playing a primary role in the rural employment. At the same time, Livestock sector in Andhra Pradesh is contributing about Rs.60,900crore of GSDP per year. ఎన్ని లక్షల కుటుంబాలున్నాయో వీళ్లందరికీ production and productivity low costలో, అలాగే క్వాలిటీ అస్యూర్ చేసే విధంగా, ఇప్పుడున్న global economy and liberalized economyలో increased production ఉండేందుకు అవసరమైన టెక్నికల్ మాన్‌పవర్ కల్పించేందుకు 2005లో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీని ఎస్టాబ్లిష్ చేశారు. ఈ యూనివర్సిటీ ద్వారా we are offering Graduate and Post Graduate Courses. ఇవి కాకుండా Animal Husbandaryలో డిప్లమా కోర్సులను ఇస్తున్నాము. డెయిరీ ప్రాసెసింగ్‌లో కూడా డిప్లమా కోర్సులను అందుబాటులోకి తీసుకొచ్చాము. గతంలో ఫిషరీస్ కూడా ఇదే యూనివర్సిటీలో ఉండేది. ఇప్పుడు దానిని వేరే ఫిషరీస్ యూనివర్సిటీ ఒకటి కొత్తగా పెట్టి ఫిషరీస్ కాలేజీలన్నింటినీ ఫిషరీస్ యూనివర్సిటీ కిందకు తీసుకురావడం జరుగుతుంది.

అధ్యక్షా, ఈ యూనివర్సిటీ అన్నది ప్రధానంగా, వెటర్నరీ కోర్సుల్లో ఉన్న హయ్యర్ ఎడ్యుకేషన్‌కు సంబంధించిన అన్ని అవసరాలకు చాలా చక్కగా చేసింది. ఇది కాకుండా, ఇటీవల కాలంలో మన ప్రభుత్వం వచ్చిన తరవాత కొత్తగా రైతు భరోసా కేంద్రాలను కూడా అందుబాటులోకి తీసుకొచ్చాము. Almost more than 10,000 RBKsలో మేము Animal Husbandary Assitantsను పెట్టి రూరల్ నీడ్స్ cater చేయడానికి ఈ ప్రభుత్వం కృషి చేస్తోంది. మరి ఇలాంటి పరిస్థితుల్లో ఆర్‌బీకేలకు సంబంధించి ట్రెయిన్డ్ మాన్ పవర్ ఉండాలనే ఒక లక్ష్యంతో ఈ రోజు కొత్తగా Para Veterinary and Allied Councilను ఇటీవల కేబినెట్ ముందుకు తీసుకొచ్చాము.

అధ్యక్షా, ఈ కౌన్సిల్ ఫంక్షనింగ్ ఏవిధంగా ఉంటుందంటే, యానిమల్ హజ్బెండరీ లేదా డెయిరీ, లేదా ఫిషరీస్‌కు సంబంధించిన డిప్లమా హోల్డర్స్ రిజిస్ట్రేషన్ చేయడం, అలాగే ఈ కోర్సులను ఆఫర్ చేస్తున్న ఇన్‌స్టిట్యూట్స్ ఏవైతే ఉన్నాయో వాటన్నింటికి రిజిస్ట్రేషన్ చేయడం. ఇది కాకుండా డిప్లమా హోల్డర్స్ అందరికీ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ ఇవ్వడానికి అవసరమైన కార్యక్రమాలు చేయడం అతి ముఖ్యమైనది; ఈ కౌన్సిల్ క్వాలిఫికేషన్స్ కూడా prescribe చేస్తుంది. దీనికి సంబంధించిన అన్ని అంశాలను, ఏవైతే మనకు హ్యూమన్ హెల్త్‌లో మెడికల్ కౌన్సిల్, అలాగే పారా మెడికల్ బోర్డు ఉందో on par with para medical Board, Veterinary Healthలో కూడా Para Vaterinary and Allied Council కూడా తీసుకురావాలని గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశాలు. అలాగే ఈ రాష్ట్ర అవసరాల మేరకు ఒక స్పెసిఫిక్ లెజిస్లేషన్‌ను తయారుచేయాలని ఈ రోజు అసెంబ్లీ ముందుకు ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగింది.

MR. SPEAKER: Now, the question is:

"That the Andhra Pradesh Para Veterinary and Allied Council Bill, 2023 be taken into consideration."

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Considered.

I shall now put the Clauses to vote. There are no amendments to Clauses 2 to 43, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

Those who are for Clause 2, Clause 1, Enacting Formula and Long Title

Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

"The motion is carried and Clauses 2 to 43, Clause 1, Enacting Formula and Long Title form part of the Bill".

MR.SPEAKER: I shall now request the Minister for Animal Husbandry, Dairy Development and Fisheries to move the motion for passing the Andhra Pradesh Para Veterinary and Allied Council Bill, 2023.

DR. SEEDIRI APPALA RAJU (MINISTER FOR ANIMAL HUSBANDRY, DAIRY DEVELOPMENT AND FISHERIES): Sir, I beg to move:

"That the Andhra Pradesh Para Veterinary and Allied Council Bill, 2023 be passed."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Para Veterinary and Allied Council Bill, 2023 be passed."

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Passed.

MR.SPEAKER: Now, Short Discussion on "Global Investors Summit – Investments – Skill Development for youth – Employment". Minister for Industries.

శ్రీ అమర్‌నాథ్ గుడివాడ (SRI AMARNATH GUDIVADA) (MINISTER FOR INDUSTRIES, INVESTMENT, INFRASTRUCTURE, & COMMERCE; INFORMATION TECHNOLOGY): ధన్యవాదాలు అధ్యక్షా. గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ -2023 మొన్న విశాఖపట్టణం వేదికగా మార్చి 3, 4 తేదీల్లో గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిగారి అధ్యక్షతన దేశంలో ఉన్న ప్రముఖ పారిశ్రామికవేత్తలు, ప్రపంచంలో ఉన్న ఇతర దేశాల నుంచి కొంతమంది ప్రముఖులు, అలాగే రాష్ట్రంలో పరిశ్రమలు నడుపుతున్న పారిశ్రామికవేత్తలు, వీరందరి సమక్షంలో మనం నిర్వహించుకున్న సందర్భం రాష్ట్రం, దేశం, ప్రపంచమంతా చూసింది. 2019లో జగన్మోహన్ రెడ్డిగారు అధికారంలోకి వచ్చిన తరవాత మొట్టమొదటిసారిగా నిర్వహించిన ఒక పెట్టుబడి సదస్సు గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్. దాదాపు మూడున్నర సంవత్సరాలుగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆర్థిక పరిస్థితులు, కొవిడ్ పరిస్థితుల్లో వచ్చిన ఆర్థిక పరమైన ఇబ్బందులు, అనేక రకాలైన ఇబ్బందికర

పరిస్థితులు, ప్లాంట్లు నడుపుకునే పరిస్థితుల్లో రిస్క్ ఉన్న పరిస్థితులు, ఇటువంటి సందర్భాల్లో ఇబ్బందులు పడుతున్న అనేక పరిస్థితుల నుంచి 2019, తరవాత 2020లో కొవిడ్ మొదటి వేవ్, 2021లో సెకెండ్ వేవ్, 2022లో జనవరి మొదటి అంకంలోనే మూడవ వేవ్‌ను కూడా ఎదుర్కొన్నాం.

మ.1.30

కరోనా పరిస్థితులను అధిగమించి ప్రపంచమంతా ఓపెన్ అవుతున్నప్పుడు ప్రపంచంలో ఉన్న అనేక దేశాలు కానీ, దేశంలో ఉన్న అనేక రాష్ట్రాలు కానీ పెట్టుబడులను ఆకర్షించే క్రమంలో అనేక పారిశ్రామిక దిగ్గజాలను ఆయా ప్రాంతాలకు తీసుకొచ్చి, పెట్టుబడులు పెట్టించాలనే తపనతో అనేక సదస్సులు నిర్వహించిన సందర్భాలను మనం చూశాం. ఈవిధంగా అన్ని రాష్ట్రాలు పోటీ పడుతున్నప్పుడు మన రాష్ట్రం కూడా ఇటువంటి సదస్సు నిర్వహించి పెట్టుబడులను ఆకర్షించాలి, రాష్ట్రంలోని పారిశ్రామిక వాతావరణానికి అనుగుణంగా రాష్ట్రంలో ఉన్న సహజ వనరులను, సదుపాయాలను, అవకాశాలను ప్రపంచానికి తెలియజెప్పాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టమని ముఖ్యమంత్రి గారు ఆదేశిచారు. బహుశా గత సంవత్సరం అక్టోబర్ మాసంలో వారు ఆదేశించడం, దానికి సంబంధించి అన్నింటినీ ప్రిపేర్ చేసుకున్నాం. దేశంలో ఏ రాష్ట్రంలో సమ్మిట్ జరిగినా సహజంగా సిఐఐ (Confederation of Indian Industry) ఆధ్వర్యంలో జరుగుతాయి. ఆ సమావేశాల్లో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు CIIతో కలిసి సదస్సులు నిర్వహించడం, తద్వారా అక్కడకు వచ్చిన పారిశ్రామికవేత్తలకు ఆయా రాష్ట్రాల గురించి చెప్పడమనేది జరుగుతుంది. మొట్టమొదటిసారిగా ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం తరఫున నిర్వహించిన మొదటి సదస్సు ఈ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సదస్సు.

దేశంలో అనేక రాష్ట్రాలలో గడిచిన 4,5 మాసాలలో ఈ సదస్సులు నిర్వహించారు. కర్ణాటక, ఒడిశా, ఉత్తర్‌ప్రదేశ్, రాజస్థాన్, పంజాబ్, అస్సాం రాష్ట్రాలలో కూడా సదస్సులు నిర్వహించారు. వారు నిర్వహిస్తున్న సదస్సుల తేదీలకి ఎక్కడా కొలైడ్ అవ్వకుండా సదస్సుకు అందరినీ తీసుకురావాలనే ఉద్దేశంతో మార్చి 3,4 తేదీలలో మనం ఈ సదస్సును పెట్టుకున్నాము. ముఖ్యమంత్రి గారు సదస్సును నిర్వహించే క్రమంలో ఎక్కడా అవకాశం లేని సెక్టార్స్ గానీ లేదా పరిశ్రమలకు అవకాశం లేని ఏ సెక్టార్‌ని కూడా పెద్దగా ఫోకస్ చెయ్యవద్దు అని క్లియర్‌గా చెప్పారు. రాష్ట్రంలో అవకాశం ఉన్న సెక్టార్స్‌ని మాత్రమే ఫోకస్ చెయ్యండి. తద్వారా వచ్చిన వాళ్లకు పెట్టుబడి పెట్టాలనే ఉద్దేశం ఉంటుంది. అనవసరంగా సమయం వృథా కాదు అని చెప్పి, ఆ సదస్సుకు ఒక 14 సెక్టార్స్‌ను మనం ఎంపిక చేసుకోవడం, ఆ ఎంపిక చేసుకున్న 14 సెక్టార్లకు సంబంధించి మనం అనేక వేదికల మీద దేశంలో అనేక ప్రాంతాలలో

రోడ్‌షోస్ నిర్వహించాము. మొదట జనవరి 31వ తేదీన ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో ఒక Diplomatic Alliance Meetను ఢిల్లీలో నిర్వహించాము. ఢిల్లీలో నిర్వహించిన ఆ సమావేశానికి 49 దేశాల నుంచి అంబాసిడర్స్ వచ్చి ముఖ్యమంత్రి గారితో సమావేశమయ్యారని ఈ వేదిక ద్వారా ప్రజలందరికీ తెలియజేస్తున్నాను. 49 దేశాలకు సంబంధించిన అంబాసిడర్స్, హై కమీషనర్స్, డిప్యూటీ హై కమీషనర్స్ లేదా వాళ్ల ట్రేడ్ కమీషనర్స్ అందరూ రావడం, వారితో సమావేశం అవ్వడం తరవాత అదే రోజు సాయంత్రం దేశంలో ఉన్న ప్రముఖ ఇండస్ట్రియల్ అసోసియేషన్‌కు సంబంధించిన ప్రతినిధులందరూ ముఖ్యమంత్రి గారి సమక్షంలో ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రానికి ఉన్న అవకాశాల పట్ల, ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రంలో ప్రభుత్వం అందిస్తున్న సహకారం పట్ల వారు మాట్లాడడం జరిగింది.

Confederation of Indian Industry (CII) నుంచి, Associated Chambers of Commerce & Industry of India (ASSOCHAM) నుంచి, National Association of Software and Service Companies (NASSCOM) నుంచి, వివిధ రంగాలకు సంబంధించిన అనేక పెద్దలు విచ్చేసి వారు మాట్లాడడం జరిగింది. వచ్చిన వాళ్లలో మన రాష్ట్రం నుంచి రాష్ట్రంలో పరిశ్రమలు నడుపుతున్న అనేకమంది పారిశ్రామికవేత్తల అభిప్రాయాలను కూడా దేశంలో ఉన్న ప్రజలకు, ప్రముఖ పారిశ్రామికవేత్తలకు, ప్రపంచానికి తెలియజెప్పాలనే ఉద్దేశంతో Kia Motors, MD and CEO, Mr.Park, Toray Industries, MD & CEO, Mr.Yamaguchi, Cadbury Indiaకు సంబంధించిన President Mr.Deepak Ayyar, Apache & Hilltop Group, Director Mr.Sergio Lee, Saint Gobain Asia Pacific & India CEO Mr.Santhanam వీరందరూ సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్రంలో ఉన్న పారిశ్రామిక వాతావరణం గురించి, మనం చేసిన ప్రమోషన్స్ కూడా వాడడం జరిగింది. రాష్ట్రానికి సంబంధించి అనేక సందర్భాలలో ఢిల్లీలో జరిగిన సమావేశం తరవాత, బెంగళూరు, చెన్నై, ముంబాయిలో సమావేశాలు నిర్వహించాం. చివరగా గత నెల 24వ తారీఖున హైదరాబాదులో కూడా ఒక సమావేశాన్ని నిర్వహించాం. పెద్దయెత్తున ఆ యా ప్రాంతాల్లో ఉన్న వారు, ఆ యా రాష్ట్రాలకు సంబంధించిన పారిశ్రామిక సోదరులందరూ కూడా విచ్చేశారు.

మనం ఈ సదస్సు ద్వారా మనకు ఉన్న స్ట్రెంథ్స్ అన్నీ, అంటే రాష్ట్రంలో ఉన్న సహజ వనరులు, రిసోర్సెస్ గురించి వారికి తెలియజెయ్యాలనే ఉద్దేశంతో వాటిపై ఫోకస్ చెయ్యడం, అలాగే రాష్ట్రానికి ఉన్న అవకాశాలను జాతీయ స్థాయిలో, అంతర్జాతీయ స్థాయిలో బ్రాండ్ చెయ్యాలనే ఉద్దేశంతో ఆ సదస్సును మనం వినియోగించుకునే కార్యక్రమం చేశాం. అది జరిగిన క్రమంలో మనం advantage ap.in అనే వెబ్‌సైట్‌ను లాంచ్ చేసి తద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న వాళ్లు, ఆ సమావేశానికి రావడానికి ఎవరైతే

అనుకూలంగా ఉన్నారు, ఇష్టపడుతున్నారు అని తెలుసుకోవడానికి registrations open చేస్తే మార్చి 2 తేదీ వరకు మనం రిజిస్ట్రేషన్స్ ఇస్తే 22,000మంది ఆ సదస్సుకు హాజరవ్వడానికి register చేసుకోవడం అనేది ఈ రాష్ట్రం పట్ల, ఈ రాష్ట్రంలో ఉన్న అవకాశాల పట్ల ఏ రకమైన వాతావరణం, పరిస్థితులు ఉన్నాయనేది ఒక ఉదాహరణగా మనం చూడవచ్చు. దాదాపు 16,000మంది Industrial Associations నుంచి, 600 మంది Foreign delegates, దాదాపు 10,000మంది Private Organizations నుంచి అప్లై చేసుకున్నారు. ఇంక ఇతరత్రా Business Associations నుంచి, మీడియా నుంచి ఇవన్నీ కలిపి దాదాపు 22,000 మంది ఆ సదస్సుకు రావడానికి నమోదు చేసుకున్న సందర్భాన్ని గుర్తు చేస్తున్నాను.

ఇక కార్యక్రమం ఏ రకంగా జరిగింది, ఎవరెవరు వచ్చారు అనేది ప్రపంచం, దేశం, రాష్ట్రం అంతా చూశారు. ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో జరిగిన మొదటిరోజు సదస్సుకు హాజరైన కొంతమంది ప్రముఖుల పేర్లు మీ ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నాను. కేంద్ర మంత్రివర్యులు Mr.Nitin Gadkari, Minister of Road Transport and Highways of India. ఈరోజు భారతదేశం గర్వించదగ్గ పారిశ్రామికవేత్త, ప్రపంచంలో ఉన్న టాప్ టెన్ ధనవంతుల్లో ఒకరుగా ఉన్న వ్యక్తి Reliance Industries Chairman, Mr.Mukesh Ambani ఆ కార్యక్రమానికి వచ్చిన సందర్భాన్ని మీ ద్వారా తెలియజేస్తున్నాను. అలాగే Adani Ports & SEZకు సంబంధించి Mr.Karan Adani, Zindal Steel & Powerకు సంబంధించి Mr.Naveen Zindal, Bharath Biotechకు సంబంధించి CEO, Mr.Krishna Ella, మన రాష్ట్రానికి సంబంధించి Head of the GMR Group Mr.Mallikarjuna, Dalmia Cementsకు సంబంధించి Mr.Puneet Dalmia, Re-New Power, Mr.Sumant Sinha, ఈ రోజు గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు బద్వేల్ జిల్లాలో ఏర్పాటు చేస్తున్న Century Ply-boards కు సంబంధించి Chairman, Mr.Sajjan Bhajanka, Sri Cementsకు సంబంధించి Mr.Bangur, Apolo Hospital నుంచి Mrs.Preethi Reddy, Kia Motors నుంచి Lee గారు, Tesla నుంచి Cofounder Mr.Tesla Martin Aberhard వీరందరూ మొదటి రోజు సమావేశంలో పాల్గొన్న సందర్భాన్ని మీకు గుర్తు చేస్తున్నాను.

మ.1.40

అధ్యక్షా, రెండవ రోజు కేంద్ర మంత్రులు సోనోవాల్ గారు, కిషన్‌రెడ్డి గారు, డాక్టర్ రెడ్డీస్ లేబరేటరీ నుంచి సతీష్‌రెడ్డి గారు, లారస్ ల్యాబ్స్ నుంచి చావా సత్యనారాయణ గారు, అవాడ నుంచి వినీత్‌మిట్టల్ గారు, అపాచీ హిల్‌టాప్ నుంచి లీ గారు, హెటిరో గ్రూపు నుంచి వంశీకృష్ణ గారు భారత్

బయోటెక్ నుంచి సుచిత్రాఎల్ల గారు వీరందరూ పార్టిసిపేట్ చేశారు. ఈ గ్లోబల్ సమ్మిట్‌లో నాలుగు దేశాలకు సంబంధించిన సెషన్స్ యుఎఇ, నెదర్లాండ్స్, వియత్నాం, వెస్టర్న్ ఆస్ట్రేలియా దేశాలకు సంబంధించిన సెషన్స్‌ని మనం నిర్వహించుకున్నాం. దాదాపు 25 దేశాల నుంచి అంబాసిడర్స్, డిప్లమాటిక్ ఆఫీసర్స్ కూడా ఈ కార్యక్రమానికి విచ్చేశారు. ఇజ్రాయిల్, పోలండ్, డెన్మార్క్, నార్వే, నెదర్లాండ్స్, సింగపూర్, జపాన్‌ల నుంచి 50 మంది డెలిగేట్స్ సమావేశంలో పాల్గొన్నారు. 40 దేశాల నుంచి ఫారిన్ డెలిగేట్స్ కూడా పార్టిసిపేట్ చేశారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా 137 స్టాల్స్‌తో ఎగ్జిబిషన్‌ని ముఖ్యమంత్రి గారు, నితిన్ గడ్కరీ గారు ప్రారంభించారు. రాష్ట్రంలో ఉన్న అనేక అవకాశాలకు సంబంధించిన స్టాల్స్‌ను మనం ఏర్పాటు చేశాము. ఈ స్టాల్స్ ద్వారా రాష్ట్రంలో ఏయే రకాలైన పరిశ్రమలు నడుస్తున్నాయి, ఏయే పరిశ్రమలకు రాష్ట్రంలో అవకాశాలున్నాయి, వీటన్నింటినీ షోకేస్ చేసే కార్యక్రమం రెండు రోజుల పాటు జరిగిన ఎగ్జిబిషన్ ఒక ప్రత్యేక ఆకర్షణగా వచ్చిన ప్రముఖులకు, డెలిగేట్స్‌కు ఉపయోగపడిందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ఇంత పెద్దఎత్తున నిర్వహించిన ఈ సమ్మిట్ ద్వారా ఏ రకంగా పెట్టుబడులు వస్తాయి, ఏ రకంగా ఇందులో వచ్చే పారిశ్రామికవేత్తలు రాష్ట్ర ప్రభుత్వం మీద, రాష్ట్రంలో ఉన్న నాయకత్వం మీద ఉన్న నమ్మకం, రాష్ట్రంలో ఉన్న రిసోర్సెస్‌ని, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ని ఏ రకంగా సద్వినియోగం చేసుకుని ముందుకు వస్తారని ఆలోచన చేసినప్పుడు ప్రధానంగా రెండు రోజులు జరిగిన సదస్సు ద్వారా 386 ఎంఒయులు, ఎంఒఎలలో సైన్ చేయడం జరిగింది. రూ.13,11,468 కోట్ల పెట్టుబడులు రాష్ట్రంలో పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకొచ్చారు. తద్వారా 6 లక్షల మందికి ఈ రాష్ట్రంలో యువతకు ఉపాధి కల్పించే కార్యక్రమం ఈ సదస్సు ద్వారా జరగబోతుందని మీకు తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, సాధారణంగా చాలా మంది దేనికోసం సదస్సు చేస్తున్నారని అడిగారు. దీనికి రెండే రెండు కారణాలున్నాయి. ముఖ్యమంత్రి గారు కూడా అనేక సందర్భాల్లో చెప్పారు. రాష్ట్రానికి సంబంధించిన ఎకానమీని మరింత బలోపేతం చేయడం కోసం, రెండవది రాష్ట్రంలో ఉన్న యువతకు ఉపాధి కల్పించడం కోసం చేసిన కార్యక్రమం ఇది. అగ్రికల్చర్ డిపార్ట్‌మెంటుకి సంబంధించి దాదాపు 37 ఎంఒయులు, రూ.3435 కోట్ల ఇన్వెస్ట్‌మెంటు ద్వారా 12,938 మందికి ఉపాధి లభిస్తుంది. యానిమల్ హజ్బెండరీకి సంబంధించి 8 ఎంఒయులు, రూ.1000 కోట్లు, 3750 మందికి ఉపాధి, ఎనర్జీ డిపార్ట్‌మెంటుకి సంబంధించి 39 ఎంఒయులు, రూ.9,05,115 కోట్లు, 1,69,850 మందికి ఉపాధి, ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ డిపార్ట్‌మెంటుకి సంబంధించి 99 ఎంఒయులు, రూ.3,38,054 కోట్ల పెట్టుబడులతో 2,29,259 మందికి ఉపాధి, ఐ.టి. అండ్ ఎలక్ట్రానిక్స్‌కు సంబంధించి 86 ఎంఒయులు,

రూ.41,748 కోట్ల పెట్టుబడుల ద్వారా 1,60,000 మందికి ఉపాధి, టూరిజమ్ డిపార్ట్‌మెంటుకి సంబంధించి 117 ఎంఒయులు, రూ.22,096 కోట్లు, 30,000 మందికి ఉపాధి లభిస్తుంది. ఈ విధంగా 386 ఎంఒయులు చేసుకోవడం జరిగింది. ఇవి ప్రధానమైన డిపార్ట్‌మెంట్స్. ఈ ఆరు శాఖలకు సంబంధించి దాదాపు 18 సెక్టార్లలో ఇన్వెస్ట్‌మెంట్స్ రావడం జరిగింది. ఓవరాల్‌గా వచ్చిన వాటిలో ఫారిన్ ఇన్వెస్ట్‌మెంట్స్ కూడా 36 ఎంఒయులు గానీ, ఎంఒఎలు చేసుకున్నవి FDI ద్వారా రూ.1,95,542 కోట్లు అట్రాక్ట్ చేసాం. తద్వారా 81,213 మందికి ఉపాధి కల్పించేందుకు మనకు ఈ సదస్సు ఉపయోగపడిందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంలో మాట్లాడేటప్పుడు చెప్పడం జరిగింది. రాష్ట్రానికి సంబంధించిన జిఎస్‌డిపి గ్రోత్ రేటుకి సంబంధించి మనం ఇతర ప్రాంతాలకు వెళ్లినప్పుడు గానీ, లేదా మేము 5 నగరాల్లో రోడ్ షో చేసినప్పుడు గానీ, లేదా గతంలో జరిగిన సమావేశాల్లో మాట్లాడినప్పుడు మన గ్రోత్ రేటు దేశం యొక్క యావరేజి గ్రోత్ రేటు కంటే బాగా ముందున్నది. 11.43 శాతం జిఎస్‌డిపి గ్రోత్ రేటుతో ఫాస్టెస్ట్ స్టేట్‌గా దేశంలో ఆంధ్రప్రదేశ్ ఉండటమనేది గర్వ కారణమని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. సహజ సిద్ధంగా ప్రకృతి ప్రసాదించిన వనరులు మనకున్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో కూడా మనకు సముద్ర తీరం, వనరులున్నాయి. కానీ ఏ రోజు ఏ రకంగా వీటిల్ని ఫోకస్ చేయాలి, ఏ రకంగా వీటన్నింటినీ షోకేస్ చేసుకోవాలి, తద్వారా ఇన్వెస్ట్‌మెంట్స్‌ని ఏ రకంగా రాష్ట్రానికి తెప్పించాలన్న దానిమీద ఫోకస్ పెట్టినప్పుడు భారతదేశంలో రెండో అతి పెద్ద సముద్ర తీరం కలిగిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. 974 కిలోమీటర్ల సముద్ర తీరం కలిగిన రాష్ట్రంగా గుజరాత్ దేశంలో మొదటి స్థానంలో ఉన్నప్పటికీ సముద్ర తీరాన్ని వినియోగించుకునే దానికి ఎక్కువగా మనం యాక్టివిటీ క్రియేట్ చేసుకున్న దానికి ఎక్కువ అవకాశం ఉన్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. దీనిని కూడా మనం ఫోకస్ చేసుకుని భారతదేశానికి సౌత్ ఈస్ట్ గేట్‌వేగా..... ఎందుకంటే సౌత్‌ఈస్ట్ ఏషియాలో ఇతర దేశాలు ఏవైతే ఉన్నాయో ఆ దేశాల నుంచి మన దేశానికి రావడానికి ఆంధ్రప్రదేశ్ ఒక గేట్‌వేగా మనం వినియోగించుకోవాలన్న ఉద్దేశంతో ఏ రకంగా దీనిని మనం సద్వినియోగం చేసుకోవాలన్న ఉద్దేశంతో చేపట్టిన కార్యక్రమంలో భాగంగా దీనిని మనం ఫోకస్ చేస్తున్నాం. ఈ రోజు రాష్ట్రంలో ఉన్న జనాభాలో 75 శాతం పాపులేషన్ వర్కింగ్ ఏజ్ గ్రూపులో ఉన్న రాష్ట్రం. దేశం నుంచి ఎగుమతులు చేస్తున్న రాష్ట్రాల్లో 8 శాతం ఆంధ్రప్రదేశ్ నుంచి కంట్రిబ్యూట్ చేస్తున్న రాష్ట్రంగా మనకు ఉన్న అవకాశాన్ని దానితోబాటు బిజినెస్ రిఫార్మ్స్ యాక్షన్ ప్లానులో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో దేశంలో మొట్ట మొదటి స్థానంలో గడచిన మూడు సంవత్సరాలుగా ఉన్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని చెప్పడానికి గర్వపడుతున్నాను. ఎందుకు మొదటి స్థానంలో ఉన్నామంటే ఊరికినే

ప్రాజెక్టు రిపోర్టు సమర్పిస్తేనో లేదా మనం ఏదో రిపోర్టు బాగా రాసి కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తేనో ఇచ్చిన ర్యాంకింగ్స్ కాదు. నూటికి నూరు శాతం ఈ రాష్ట్రంలో ఉన్న పారిశ్రామికవేత్తల దగ్గర తీసుకున్న ఫీడ్‌బ్యాక్ స్కోరుని బేస్ చేసుకుని, అంటే రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారాల గురించి గానీ, ఇస్తున్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్‌కు సంబంధించి గానీ లేదా రాష్ట్ర ప్రభుత్వం దగ్గరకు వెళ్లి ఏదైనా పర్మిషన్ కావాలని అప్లై చేసుకునే క్రమంలో గానీ ఈ విధంగా వివిధ యాస్పెక్ట్స్ అన్నీ వారు పరిగణనలోకి తీసుకుంటారు. థర్డ్‌పార్టీ టీమ్‌ని పెట్టి వంద శాతం perception base చేసుకుని గడచిన మూడు సంవత్సరాలుగా వారు సర్వే చేస్తే గడచిన ఆగష్టు మాసంలో ఇచ్చిన ర్యాంకింగ్స్‌లో 2020-21కి సంబంధించి 97.89 శాతంతో మొదటి స్థానంలో భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ ఉండటమనేది కేవలం రాష్ట్ర ప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి నేతృత్వంలో మనం తీసుకొచ్చిన YSR AP One పోర్టల్ ద్వారా 23 డిపార్ట్‌మెంట్స్‌కు సంబంధించి 96 క్లియరెన్స్‌లు, 21 రోజుల్లో ఇచ్చిన ఏకైక ప్రభుత్వం దేశంలో ఏదైనా ఉందంటే అది జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం.

మ.1.50

సహజంగా రాష్ట్రంలో కొత్తగా ఒక పరిశ్రమ ఏర్పాటుచేయాలంటే ప్రభుత్వం నుంచి భూమిని తీసుకుంటారు. మిగిలిన పర్మిషన్ల కోసం రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని అనేక ప్రభుత్వ విభాగాలను తిరిగేసరికి చాలా సమయం పడుతుంది. Initialగా capital expenditure లేదా వారు అనుకున్న సమయానికి పరిశ్రమను ఏర్పాటు చేసుకునేందుకు సహజంగా ఆలస్యం అవుతున్న క్రమంలో ప్రభుత్వం సింగిల్ విండో సిస్టమ్ తీసుకొచ్చింది. ఈ రోజు దేశానికే ఆదర్శంగా పోర్టల్ ఉందని చెప్పేందుకు గర్వపడుతున్నాను.

దానితోపాటు ఎక్స్‌పోర్ట్స్‌లో కూడా గడచిన మూడు సంవత్సరాలుగా పెరుగుదల కనిపిస్తుంది. 2019-20లో రూ.1,04,829కోట్ల ఎక్స్‌పోర్ట్స్ రాష్ట్రం నుంచి జరిగింది. 2020-21లో రూ.1,24,744కోట్ల ఎక్స్‌పోర్ట్స్ జరిగాయి. అదే విధంగా 2021-22కు సంబంధించి రూ.1,43,843కోట్ల ఎక్స్‌పోర్ట్స్ జరిగాయి. 2022-23 అంటే ఇంకా మార్చి 31తేదీ వరకు సమయం ఉంది. కానీ డిసెంబర్ 2022 లెక్కల వరకు చూస్తే రూ.1,18,705కోట్ల ఎక్స్‌పోర్ట్స్ రాష్ట్రం నుంచి మనం చేశాం. గడచిన ప్రభుత్వ హయాంలో ఓవరాల్‌గా చూస్తే సంవత్సరానికి రూ.85 నుంచి రూ.90వేల కోట్ల ఎక్స్‌పోర్ట్స్ జరిగాయి. దాదాపు 75 శాతం గ్రోత్ అనేది గడచిన ప్రభుత్వానికి ఇప్పటి వరకు మన ప్రభుత్వ హయాంలో జరిగిన ఎక్స్‌పోర్ట్స్‌లో మన ప్రభుత్వమే ముందు ఉందని చెప్పడానికి గర్వపడుతున్నాను.

అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు అనేక సందర్భాల్లో మాట్లాడుతూ చెప్పారు. దేశంలో 11 Industrial Corridors అభివృద్ధి చెందుతున్నాయి. అందులో మూడు Industrial Corridors కలిగి ఉన్న ఏకైక రాష్ట్రం దేశంలో ఉందంటే అది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమని చెప్పడానికి ఈ రోజు గర్వపడుతున్నాం. మూడు ఇండస్ట్రియల్ కారిడార్స్ పేరుకే కాదు ఈ రోజున పారిశ్రామిక వేత్తలు రాష్ట్రానికి వచ్చి పెట్టుబడులు పెడతామంటే రాష్ట్ర ప్రభుత్వం దగ్గర మూడు ఇండస్ట్రియల్ కారిడార్స్ పరిధిలో 48వేల ఎకరాల భూమి allotment కు సిద్ధంగా ఉంది. పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి ఉద్దేశించిన భూమిని సేకరించి సిద్ధం చేసి ఉంచాం. ముఖ్యంగా విశాఖపట్టణం-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్; చెన్నై-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్‌తో పాటు బెంగళూరు-హైదరాబాద్‌కు సంబంధించిన ఇండస్ట్రియల్ కారిడార్ రాష్ట్రంలో almost అన్ని జిల్లాలను కలుపుతూ ఏ ఒక్క జిల్లాను విడచిపెట్టకుండా ఏదో ఒక రకంగా పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రిగారు చేసిన ప్రణాళిక ద్వారా సాధ్యపడింది. తద్వారా ప్రతి జిల్లాలో కూడా కనీసం వెయ్యి ఎకరాల భూమికి పైగా సేకరించి అందుబాటులో ఉంచాం. ఉదాహరణకు శ్రీకాకుళం జిల్లాలో 1,311ఎకరాలు; విశాఖపట్టణంలో 1,754ఎకరాలు; అనకాపల్లి జిల్లాలో దాదాపు 8,380ఎకరాలు; కడప జిల్లాలో 6వేల ఎకరాలు, తిరుపతిలో 12వేల ఎకరాలు; సత్యసాయి జిల్లాలో 2,700 ఎకరాలు; కర్నూలు జిల్లాలో 3,800ఎకరాల భూమి అందుబాటులో ఉంది. ఆ విధంగా యావరేజ్‌గా ప్రతి జిల్లాలో ఇండస్ట్రియల్ కారిడార్స్‌ను అభివృద్ధి చేయడం కోసం ప్రభుత్వం భూమిని సేకరించింది.

అధ్యక్షా, మొన్న విశాఖపట్టణంలో ప్రభుత్వం నిర్వహించిన సమ్మిట్ ద్వారా ప్రభుత్వం MoUs చేసుకున్న పారిశ్రామికవేత్తలకు కూడా వాళ్లు కంపెనీలు పెట్టేందుకు రాష్ట్రానికి వచ్చిన తక్షణమే ప్రభుత్వం భూమిని మంజూరు చేయడానికి 48వేల ఎకరాల భూమి ప్రభుత్వం దగ్గర సిద్ధంగా ఉందని చెప్పడానికి గర్వపడుతున్నాం.

గడచిన మూడు సంవత్సరాల కాలంలో ప్రభుత్వం రాష్ట్రానికి తీసుకొచ్చిన పరిశ్రమలు లేదా ఏర్పాటైన పరిశ్రమల విషయానికి వస్తే 111భారీపరిశ్రమలు ఉత్పత్తిని ప్రారంభించి దాదాపు రూ.56,534కోట్ల పెట్టుబడితో మొత్తం 73,286మందికి ఉపాధి కల్పించిన Large and Mega Industries ఇప్పటికే రాష్ట్రంలో ఏర్పాటై ఉన్నాయి. అలాగే మరో 88పరిశ్రమలు నిర్మాణ పనులు లేదా ప్రొడక్షన్ వైపుకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నవి రూ.2,35,000కోట్ల పెట్టుబడి గలిగినవి ఉన్నాయి. ఆయా పరిశ్రమల ద్వారా మరో 2,36,000వేల మందికి ఉపాధి కల్పించే పరిశ్రమలు కూడా progressలో ఉన్నాయి. అందులో కొన్ని పరిశ్రమలు ప్రొడక్షన్‌కు సిద్ధంగా ఉన్నవి కూడా ఉన్నాయి.

ముఖ్యమంత్రి గారు అనేక సందర్భాల్లో మాతో జరిగిన రెవ్యూ మీటింగ్స్‌లో మాట్లాడినప్పుడు కూడా ఎక్కువగా ఫోకస్ చేసే అంశం MSME Sectorను hand hold చేయాలి, అది చాలా అవసరం, ఎందుకంటే Large and Mega Industries వంటివి anchor companies. అవి పెద్దయెత్తున రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడానికి ఉపయోగపడతాయని తద్వారా రాష్ట్రంలోని యువతకు ఎక్కువగా ఉపయోగపడే సెక్టార్ MSME Sector కాబట్టి ఎక్కువ మందికి ఉపాధి కల్పించేందుకు అవకాశం ఉంటుందని మొదటి నుంచి MSME Sectorను ముఖ్యమంత్రి గారు hand hold చేయమని చెప్పారు. తదనుగుణంగా గడచిన మూడు సంవత్సరాల కాలంలో 1,52,000యూనిట్లు అటు manufacturing and service sectorsలో ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించింది. అందులో దాదాపు రూ.20వేల కోట్లు పెట్టుబడి పెట్టి తద్వారా 13,63,700మందికి ఉపాధి కల్పించే కార్యక్రమం MSME Sector ద్వారా చేశామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, కేవలం మాటల్లో చెప్పడమే కాదు. ఎందుకంటే MSME Sector అనేది చాలా సెన్సిటివ్. ఎంత బాగా ఎంప్లాయ్‌మెంట్ క్రియేట్ చేస్తుందో, ఏదైనా ఇబ్బందో, ఆపదో వస్తే downfall కావడానికి, కుప్పకూలిపోవడానికి ఎక్కువ ఆస్కారం ఉండే సెక్టార్ MSME Sector. ముఖ్యంగా కొవిడ్ -19 సమయంలో బాగా ఇబ్బంది పడిన క్రమంలో ముఖ్యమంత్రి గారు ప్రత్యేక చొరవ తీసుకుని initialగా రూ.960కోట్లు పెద్దయెత్తున ఆయా సెక్టార్‌కు re-start package క్రింద hand hold చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వపరంగా సహాయం చేయడం జరిగింది. కొవిడ్-19 సమయంలో బహుశా భారతదేశంలో నాకు తెలిసి ఏ రాష్ట్ర ప్రభుత్వం సహకరించి ఉండదు. బకాయిలతో కలిపి MSME Sectorకు రావల్సిన incentives ప్రభుత్వం కల్పించింది. సహజంగా దేశంలో మిగిలిన రాష్ట్రాల్లో కూడా ఇన్సెంటివ్స్ అనేవి ఉంటాయి. ఆ సమయంలో ఒక సాకుతో ఇన్సెంటివ్స్ ఇవ్వకుండా కూడా ఉండొచ్చు. కొవిడ్ కాబట్టి ఫైనాన్షియల్ ఇష్యూస్ ఉన్నాయనే కారణంగా ఇన్సెంటివ్స్ ఇవ్వడం కుదరదు, సమయంలో పరిశ్రమలు నడుపుకోండి తరవాత చూద్దామనే మాటలు చెప్పవచ్చు. కానీ మన ప్రభుత్వం ఆ సమయంలో కూడా సదుద్దేశంతో ఆలోచించి పరిశ్రమలకు ఉన్న బకాయిల మొత్తాన్ని చెల్లించింది. బకాయి మొత్తం చెల్లించకుంటే అప్పుల్లో కూరుకుపోయి పరిశ్రమలు మూతపడే అవకాశం ఉందనే విషయాన్ని ప్రభుత్వం పసిగట్టి వాటికి ప్రభుత్వం సహాయం చేసింది. కొవిడ్ సమయంలో ప్రభుత్వం రూ.960కోట్లు దాదాపు 26వేల MSME sectorకు ఇచ్చింది. గత ప్రభుత్వ హయాంలో బకాయి పెట్టిన మొత్తం రూ.3,600కోట్లు మన ప్రభుత్వం చెల్లించింది. MSME Sectorకు బకాయి పడ్డ మొత్తం రూ.960కోట్లతో పాటు, అంతకు ముందు ఉన్న బకాయి మొత్తం మరో వెయ్యికోట్లు, power

adjustmentలో రూ.800కోట్లు కలిపి overallగా రూ.2,800కోట్ల ఇన్సెంటివ్స్ ప్రభుత్వం రిలీజ్ చేసే కార్యక్రమాన్ని చేసింది. తద్వారా ఈ రోజున 13లక్షల మందికి MSME Sector ద్వారా ఎంప్లాయ్‌మెంట్ క్రియేట్ చేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేసింది.

ఇందాక చెప్పినట్లుగా రాష్ట్రానికి సంబంధించి గ్రీన్ ఎనర్జీ విషయంలో ప్రభుత్వం ఆలోచన చేసింది. గౌరవ విద్యుత్‌శాఖ మంత్రి గారు మాట్లాడతారు. Green Energyకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న అవకాశాలన్నింటిని కూడా గౌరవ ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో దావోస్ సదస్సుకు వెళ్లినప్పుడు వారి ఆధ్వర్యంలో ఒక సెషన్ జరిగినప్పుడు former Chief Executive Officer, Niti Aayog, Sri Amitabh Kant గారు కూడా ఆ సమావేశంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి గారి ఆలోచనా విధానం చూసి గ్రీన్ ఎనర్జీ పట్ల, రాష్ట్ర ప్రభుత్వం చూపిస్తున్న చొరవను చూసి రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసిన లొకేషన్స్, మనకున్న geographical conditions ద్వారా మనకున్న advantages, ఈ రోజు విండ్ ఎనర్జీకి సంబంధించి దాదాపు 44Giga wattsకు సంబంధించిన అవకాశాలు, సోలార్ ఎనర్జీకి సంబంధించి దాదాపు 38-39 Giga wattsకు ఉన్న అవకాశాలతో పాటు పంప్ స్టోరేజ్ ప్రాజెక్ట్స్ క్రింద 29లొకేషన్స్‌ను రాష్ట్రంలో మనం ఎంపిక చేసుకున్నా, మరో 32-33Giga Watts కెపాసిటీ కల్గిన రాష్ట్రంగా ఉందనే విషయాలన్నీ సమావేశంలో ముఖ్యమంత్రి గారు మాట్లాడినప్పుడు Amitabh Kant గారు ముఖ్యమంత్రి గారిని ఉద్దేశిస్తూ ఒక మాట చెప్పారు. పర్యావరణానికి, లేదా ఇతరత్రా దేశ విదేశ అవసరాలకు సంబంధించింది మీరు తీసుకున్న చొరవను చూసి రేపొద్దున భారతదేశానికి గ్రీన్ ఎనర్జీ క్యాపిటల్‌గా ఆంధ్రప్రదేశ్ కాబోతుందనే మాట ఆ రోజున former CEO Niti Aayog, Sri Amitabh Kant గారు చెప్పారు. ఈ మాటలు నేను చెప్పినవి కావు. ఆ రోజు Amitabh Kant గారు చెప్పిన మాటలను కూడా ఈ సందర్భంగా కోట్ చేయాల్సిన అవసరం ఉంది.

మ.2.00

రాష్ట్రంలో ఉన్న 974 కిలోమీటర్ల తీరప్రాంతాన్ని పారిశ్రామికాభివృద్ధి పరంగా మనం ఏ విధంగా సద్వినియోగం చేసుకుంటున్నామంటే, జగన్మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చిన తర్వాత 2019 జూన్‌లో ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డును స్థాపించి రాష్ట్రంలో ఉన్న 6 పోర్టులతో పాటు అదనంగా మరో 4 పోర్టుల నిర్మాణం చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. దీనిలో భాగంగా కాకినాడలో పబ్లిక్ ప్రయివేటు భాగస్వామ్యంతో ఒక పోర్టు నిర్మాణం జరుగుతోంది. రామాయపట్నం, మచిలీపట్నం, ఉత్తరాంధ్రలో భావనపాడు పోర్టు నిర్మాణ పనులు మరియు 9 ఫిషింగ్ హార్బర్లు చేపట్టడం కోసం

రూ.16వేల కోట్లు ఖర్చు పెట్టబోతున్నాము. రామాయపట్నం పోర్టుకు గత సంవత్సరం జూలై 20వ తేదీన ముఖ్యమంత్రి గారు శంకుస్థాపన చేశారు. రామాయపట్నం పోర్టు మొదటి దశ పనులు డిశంబరు, 2023లోగా పూర్తిచేస్తామని ముఖ్యమంత్రి గారు కూడా చెప్పారు. మచిలీపట్నం పోర్టు పనుల కోసం అన్ని రకాల క్లియరెన్స్‌లు వచ్చాయి. మరో 15రోజుల్లో గౌరవ ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా మచిలీపట్నం పోర్టుకు కూడా శంకుస్థాపన చేయబోతున్నాము. జువ్వెలదిన్నె ఫిషింగ్ హార్బరు పనులు చివరి దశలో ఉన్నాయి.

అధ్యక్షా, బిర్లా గ్రూపుకు సంబంధించి గ్రాసిమ్ ఇండస్ట్రీస్, తిరుపతిలో ఎలక్ట్రానిక్ మాన్యుఫాక్చరింగ్ క్లస్టర్స్‌లో టెలివిజన్ డిస్‌ప్లే విడి భాగాలను తయారుచేసే టిసిఎల్ కంపెనీ, మొబైల్ ఫోన్ల కెమేరాలను తయారుచేసే పరిశ్రమ సన్నీ ఒప్పొటెక్ కంపెనీ, ఛార్జింగ్ వైర్లు, ఇయర్‌ఫోన్ల తయారీ సంస్థ ఫాక్స్‌లింక్స్ వంటి కంపెనీలు మన రాష్ట్రానికి వచ్చాయి. దాదాపు 120 దేశాలకు ఎక్స్‌పోర్ట్ చేసే యొకొహామా టైర్ల కంపెనీని విశాఖపట్నం అచ్యుతాపురంలో గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రారంభించిన విషయాన్ని కూడా ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

అధ్యక్షా, మన ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రం నుంచి పరిశ్రమలు వెళ్లిపోతున్నాయని, మన రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమలకు తగిన ప్రోత్సాహం ఇవ్వడం లేదని ప్రతిపక్షాలు చేసిన ప్రచారం మనం చూశాము. విశాఖపట్నంలో ఐ.టి. పార్కులు, హెల్త్ సిటీని ప్రతిపాదించడం జరిగింది. నేడు ప్రపంచంలో ఎక్కడకు వెళ్లినా శ్రీ సిటీ గురించి మాట్లాడుకునే పరిస్థితి ఉంది. ఇటువంటి మోడల్స్ రెండే రెండు ఉన్నాయి. ఒకటి ఆంధ్రప్రదేశ్‌లో, రెండవది చైనాలో ఉన్నాయి. శ్రీ సిటీలో నేడు బ్లూస్టార్ ఏసీలు, పానసోనిక్ ఏసీలు, పిల్లలు ఇష్టంగా తినే కాడ్‌బరీ చాక్లెట్లు, డైరీ మిల్క్ చాక్లెట్లు నేడు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే తయారవుతున్నాయి.

అధ్యక్షా, స్వర్గీయ వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారి సమయంలో వచ్చిన హిల్‌టాప్ ఫుట్‌వేర్ కంపెనీ, ప్రపంచంలో ప్రసిద్ధి చెందిన adidas షూ కంపెనీ నేడు మన రాష్ట్రంలో ఉన్నాయి. అప్పరెల్స్‌కు సంబంధించి స్వర్గీయ వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారి హయాంలో విశాఖపట్నం అచ్యుతాపురంలో 60వేల మందికి ఉద్యోగాల కల్పన కోసం బ్రాండిక్స్ సంస్థను స్థాపించారు. సుమారు 22వేల మంది స్థానిక మహిళలు నేడు ఆ సంస్థలో ఉద్యోగాలు చేస్తున్నారు. ప్రతిపక్షాలు మాట్లాడుతూ, మన రాష్ట్రం నుంచి అంబానీ వెళ్లిపోయారు, అదానీ వెళ్లిపోయారని, మరో పరిశ్రమ వెళ్లిపోయిందని అంటారు. ఇటీవల విశాఖపట్నంలో జరిగిన ఇన్వెస్టర్ల మీట్‌కు వారంతా రావడం మనమంతా చూశాము. ఆ సమావేశంలో దాదాపు రెండున్నర గంటలు అంబానీ గారు ముఖ్యమంత్రి గారి పక్కనే కూర్చుని మాట్లాడారు. ఈ రాష్ట్రం గురించి ఆయన ఏమనుకుంటున్నారో చెప్పారు. రానున్న కాలంలో మన రాష్ట్రంలో మరో

రూ.40వేల కోట్ల పెట్టుబడులు పెడుతున్నామని ఆయన చెప్పారు. మన రాష్ట్రం నుంచి పారిశ్రామిక వేత్తలు వెళ్లిపోతున్నారని ప్రతిపక్షం వారే చెబుతున్నారు. వాళ్లు మన రాష్ట్రానికి వస్తుంటే కూడా వారే బాధపడుతున్నారు. వాళ్లు ఎందుకు బాధపడుతున్నారో మాకు అర్థం కావడం లేదు. అంబానీ గారు వచ్చి ముఖ్యమంత్రి గారి పక్కన అంతసేపు ఎందుకు కూర్చున్నారనే బాధ వారికి ఉంది.

అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు గతంలో మూడు, నాలుగు సమ్మిట్‌లు విశాఖపట్నంలో నిర్వహించారు. గతంలో నిర్వహించిన ఆ సమ్మిట్‌లో ఎవరెవరు వచ్చారని నేను వెతికి చూశాను. 2016-17లో జరిగిన ఆ సమ్మిట్‌కు ఆయన, వెంకయ్యనాయుడు గారు కూర్చున్నారు. మరో సమ్మిట్‌లో ఆయన, మరొకాయన వచ్చి కూర్చున్నారు. మరొకాయన పేరు కూడా నాకు తెలియదు. ఇప్పుడు మనం నిర్వహించిన సమ్మిట్‌కు అంబానీ ఎందుకు వచ్చారు, అదానీ ఎందుకు వచ్చారు, జిందాల్ ఎందుకు వచ్చారు, దాల్మియా ఎందుకు వచ్చారు, కియా మరియు ఇతర సంస్థల నుంచి వారంతా ఎందుకు వచ్చారని ప్రతిపక్షాలు ఆలోచిస్తున్నాయి. మన జగన్మోహన్‌రెడ్డిగారి బ్రాండ్ చూసి ఎవరైనా సరే మన రాష్ట్రానికి తప్పకుండా రావలసిందే.

(సభలో హర్షధ్వానాలు)

అధ్యక్షా, ఏ రాష్ట్రంలో లేదా ఏ దేశంలోనైనా పెట్టుబడి పెట్టడం కోసం పారిశ్రామిక వేత్తలు ఎందుకు వెళతారంటే అక్కడ గవర్నన్స్ ఏ విధంగా ఉందో చూస్తారు. ఆ రాష్ట్రానికి నాయకత్వం వహించే వ్యక్తి ఎవరనేది మొట్టమొదటగా చూస్తారు. మన రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి గారి లాంటి డైనమిక్ లీడర్ ఉన్నప్పుడు ఇక్కడకు రావడానికి ఎవరైనా ఎందుకు ఆలోచిస్తారు? నేడు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో నెంబర్ వన్ స్థానం ఏ రాష్ట్రానికి వస్తుంది? ఏ ఇబ్బంది వచ్చినా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక్క ఫోన్‌కాల్ దూరంలో మాత్రమే ఉన్నానని పారిశ్రామిక వేత్తలతో చెప్పిన ముఖ్యమంత్రిని మనం ఏనాడైనా చూశామా? మేము పెట్టే పెట్టుబడికి ఆ రాష్ట్రం నుంచి సహకారం లభిస్తుందో లేదో, ఆ రాష్ట్ర నాయకత్వం నాకు సహకరిస్తుందో లేదో, ఏదైనా ఆపద వస్తే వారు ఆదుకుంటారో లేదో అని ఎవరైనా ముందు ఆలోచిస్తారు.

అధ్యక్షా, కడపలో జిందాల్ స్టీలు ప్లాంటు ఫౌండేషన్ స్టోన్ వేయడానికి ముఖ్యమంత్రి గారు వెళ్లినపుడు ఆనాడు వేదికపై నుంచి స్థానిక ప్రజలను, జిల్లా నాయకత్వాన్ని, జిందాల్ కంపెనీని ఉద్దేశించి గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లడడం జరిగింది. స్థానిక ప్రజలందరి తరపున జిందాల్ కంపెనీకి నేను మాటిస్తున్నాను. ఏ ఇబ్బంది వచ్చినా ముఖ్యమంత్రి గారు జిందాల్ కంపెనీకి తోడుగా ఉన్నారని, ఒక్క ఫోన్ కాల్ దూరంలో మాత్రమే ఉన్నారని, ఏ రకమైన అడ్డంకి లేకుండా స్టీల్‌ప్లాంటు పనులను పూర్తిచేసి

కడపను ఉక్కు నగరంగా మార్చాలని ఆనాడు ముఖ్యమంత్రి గారు కడపలో సజ్జన్ జిందాల్ గారికి చెప్పారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఒక ప్రాంతం అభివృద్ధి గురించి ఆ ప్రాంత ప్రజల తరపున మాటిచ్చి, ఆ ప్రాంతానికి మంచి చేయాలనే ఆలోచన చేస్తున్న సందర్భాన్ని అందరూ గుర్తించాలని నేను కోరుతున్నాను. నాకు తెలిసి దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఈ విధంగా లేదు. ఏ పరిశ్రమ స్థాపించాలన్నా స్థానికులకు 75శాతం ఉద్యోగాలిస్తామని ముందుగా చెబితేనే ఈ రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించండని, ఇది ఒక చట్టం అని ఇదే శాసనసభ ద్వారా 75శాతం లోకల్ ఎంప్లాయిమెంట్ బిల్లును తీసుకొచ్చి అమలుచేస్తోన్న కార్యక్రమాన్ని కూడా ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను.

మ.2.10

ఈ రాష్ట్రం నుండి అమర రాజా కంపెనీ వెళ్లిపోయిందని ప్రచారం చేస్తున్నారు, ఆ కంపెనీ నేను ఈ రాష్ట్రం నుండి వెళ్లిపోతున్నాను అని ఎప్పుడన్నా చెప్పిందా? లేదా ఆ కంపెనీ యజమాని ఏమైనా చెప్పారా? ఆయన చెప్పడు. ఆయన ప్రతిపక్ష పార్టీకి చెందిన ఒక నాయకుడే కదా ఎందుకు చెప్పడు? మరో ప్లాంట్ పక్క రాష్ట్రంలో ఏర్పాటు చేసుకుంటూ ఆ రాష్ట్రానికి అమర రాజా ప్లాంట్ తరలిపోయింది అని దుష్ప్రచారం చేస్తారు.

ఈ రాష్ట్రంలో ప్రతిపక్ష నాయకుడికి హెరిటేజ్ సంస్థ ఉంది. హెరిటేజ్ సంస్థ పాల సేకరణ, ఇతర పాల ఉత్పత్తుల తయారీ చేపడుతోంది. అనకాపల్లి, చిత్తూరు, ఇతర ప్రాంతాల్లో హెరిటేజ్ సంస్థలు ఉన్నాయి. గత మూడున్నర సంవత్సరాలుగా ఈ ప్రభుత్వం రాష్ట్రంలోని హెరిటేజ్ సంస్థల్ని ఇబ్బందులు పెడుతున్నట్లు చంద్రబాబు నాయుడు గారిని చెప్పమనండి. ఆయన ఈ సభకు రాకపోయినా సభ వెలుపల నుండి అయినా ఏవైనా ఇబ్బందులు కలిగించిందని చెప్పమనండి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆయనకు చెందిన హెరిటేజ్ సంస్థల్ని ఈ రాష్ట్రంలోని స్థానిక నాయకులు, జగన్మోహన్‌రెడ్డిగారు, వైఎస్ఆర్ కార్యకర్తలు, శాసనసభ్యులు కానీ ఈ ప్రభుత్వం ఇబ్బందులు పెడుతున్నదని చెప్పమనండి. ఈ ప్రభుత్వం మాట్లాడేందుకు అవకాశం ఇవ్వలేదు. ఈ సందర్భంగా ఒక విషయం చెప్పాల్సి వస్తుంది. అనకాపల్లిలోని హెరిటేజ్ సంస్థ స్థానిక పంచాయతీకి చెల్లించాల్సిన పన్నులు చెల్లించకపోయినా ఏమీ అనలేదు. ప్రభుత్వం ఇబ్బందులు పెడుతుందని అనలేదు. నోటీసు ఇచ్చి వదిలేయండి గట్టిగా అడిగితే ఇబ్బందులు పెట్టామని అంటారు అని నోటీసులతో సరిపెట్టుకున్నాము.

అన్నీ సవ్యంగా ఉన్నాయనుకున్నప్పుడు ఎవరైనా ఏమైనా చేస్తారు. ఆయన 1995-2004 సంవత్సర కాలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆ సమయంలో

రాష్ట్రానికి సెల్ ఫోన్స్ మార్కెట్‌లోకి వచ్చాయి. అంటే చంద్రబాబు వల్ల కాదు, ప్రపంచ వ్యాప్తంగా సెల్‌ఫోన్ వాడుకలోకి వచ్చింది. కానీ ఇప్పటికీ చంద్రబాబు నాయుడు గారు ఆయన ద్వారానే సెల్ ఫోన్ వచ్చిందని చెప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు, ఆయనే కనిపెట్టాను అని చెప్పుకుంటారు. ఫోన్ తిప్పమంటాడు, లైట్స్ వేయండంటారు, బాగా చేశారా అంటాడు, అన్నీ తానే చేస్తున్నట్లుగా ఫోటో తీయించుకుంటారు. అటువంటి అనుకూల పరిస్థితులు, వాతావరణం ఆనాడు ఉన్నాయి కాబట్టే అన్నీ ఆయనే చేశాడని చెప్పుకుంటాడు. ఐటీ రంగాన్ని ఆయనే తీసుకొచ్చానని చెప్పుకుంటాడు. ఆయన ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో టాప్ ఫైవ్ సిటీస్‌లో హైదరాబాద్ ఉందేమో చెప్పమనండి? ఐటీ పరంగా రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో టాప్ ఫైవ్ సిటీస్‌లో ఒకటిగా హైదరాబాద్ పేరు సంపాదించుకుంది. అన్నీ అనుకూలంగా ఉన్నాయి కాబట్టి అప్పుడెవరో ఫోన్ కనిపెట్టాడు, ఇప్పుడెవరో లైట్ కనిపెట్టాడు అని చెప్పుకోగలుగుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా కోవిడ్ లాంటి పరిస్థితుల్లో, ప్రతికూల పరిస్థితుల్లో, ఆర్థికపరమైన ఇబ్బందుల మధ్య ఇంత పెద్ద ఎత్తున పరిశ్రమల స్థాపన కోసం పెట్టుబడులను ఆకర్షించడం కోసం రాష్ట్రంలో ఉన్న అనుకూల వనరులను అనేక సందర్భాల్లో పెట్టుబడిదారులకు వివరించడం జరిగింది. పెట్టుబడిదారులకు ప్రభుత్వం నుండి అందాల్సిన సహాయ, సహకారాలను ఎప్పటికప్పుడు, ఎక్కడికక్కడ తెలియజేస్తున్నాం. ఇవన్నీ చేస్తుంటే 2014-2019 మధ్య కాలంలో ఒకసారి సత్య నాదెండ్ల మైక్రోసాఫ్ట్ సీఈఓ హోదాతో భారతదేశానికి వచ్చారు. ఢిల్లీలోనో ఎక్కడో చంద్రబాబు నాయుడు గారికి కలిసినట్లున్నాడు. ఆ తరవాత సత్య నాదెండ్ల నా వల్లనే ఈ స్థాయికి వచ్చాడు, నన్ను ఆదర్శంగా తీసుకుని ఈ స్థాయికి చేరుకున్నాడంటూ ప్రచారం చేసుకున్నాడు. ఆయన 1991వ సంవత్సరంలోనే అమెరికాకు వెళ్లాడు.

హైదరాబాద్‌కు వచ్చి ఆంధ్రప్రదేశ్‌కు మైక్రోసాఫ్ట్ వస్తుంది. మైక్రోసాఫ్ట్ కార్యకలాపాలను స్థాపించబోతున్నారంటూ ప్రకటన చేశారు. చేసిన గంటలోనే మైక్రోసాఫ్ట్ నుండి తామెక్కడా ఆంధ్రప్రదేశ్‌లో ఎటువంటి కార్యకలాపాలు ప్రారంభిస్తున్నామని చెప్పలేదు, ఇది కేవలం ఒక తప్పుడు వార్త అని ఒక ముఖ్యమంత్రి గురించి చెప్పారు. సిగ్గు ఉండాలి కదా అధ్యక్షా! Bill Gates ఆయన్ని చూసి వచ్చారంటారు, Bill Clinton ఆయన్ని చూసి వచ్చారంటారు. ఆయన ఇప్పుడు పిలిస్తే బిల్ కలెక్టరు కూడా రారు. స్థాయిని దించుకుని.. ప్రకాశం జిల్లా దొనకొండకు 70 దేశాలకు సంబంధించిన ఏరో స్పేస్ కంపెనీలు వస్తున్నాయి పెద్ద ఎత్తున రూ.60,000కోట్లు పెట్టుబడులు పెడుతున్నాయంటూ ప్రచారం చేశారు. ఇటువంటి విషయాలపై సభా సమయం వృథా చేసుకోకూడదు.

2016-2018 మధ్యలో జరిగిన ఎంఓయూస్ 1,739. అందులో ఎన్ని వచ్చాయి, ఎన్ని రాలేదు అనే విషయం ప్రజలకు తెలియదు. ఆ ఎంఓయూల్లో కొన్ని మాత్రమే సభ దృష్టికి తీసుకువస్తాను. విశాఖపట్నం కేంద్రంగా VCR Cancer Research Private Limited line of activity ఏమిటంటే Cancer Research Park Investment Rs.3035 crores క్యాన్సర్ వ్యాధి పరిశోధనా కేంద్రం. సుమారు 50 నుండి 100మంది డాక్టర్లు పనిచేయాల్సి ఉంటుందనుకుందాం. 12వేల మందికి ఇందులో ఉపాధి కల్పించబడుతుందని చెప్పుకున్నారు. రోగులు గురించి చెప్పుకున్నారా, డాక్టర్లు గురించి చెప్పుకున్నారా? గతంలో మన ఆర్థిక శాఖ మంత్రి గారు కూడా ఈ విషయాన్ని కోట్ చేశారు. మరో సంస్థ గురించి చెప్పాల్సి వస్తే గుంటూరు కేంద్రంగా పనిచేసే సంస్థ. దీని గురించి చెప్పుకోవల్సిన ఇతర వివరాలను పక్కన పెడితే ఈ సంస్థలో తయారయ్యే ఉత్పత్తులేమిటంటే బొబ్బట్లు తయారు. నేనేదో కావాలని చెబుతున్నది కాదు అధ్యక్షా, ఇది ఆయన డ్యాష్‌బోర్డులోనుండి తీసింది.

ఈ విధంగా చెప్పుకుంటూ పోతే పచ్చళ్లు, అప్పళ్లు, అల్లం, వెల్లుల్లి పేస్ట్ తయారు చేసే కంపెనీతో ఎం ఓయూలు కూడా ఉన్నాయి. మామిడి తాండ్ర పరిశ్రమ ఏర్పాటుపై ఎంఓయూలు కూడా ఉన్నాయి. లేనివి ఉన్నట్లు, రాని కంపెనీలను వచ్చినట్లుగా చూపించుకోవడం, ప్రజలను మభ్యపెట్టడం, మోసం చేయడం ఏదో విధంగా వారు రాజకీయ లబ్ధి పొందాలనుకునే ప్రయత్నం చేశారు. 2016 నుండి 2019 వరకు ఒప్పందం చేసుకున్నవి సుమారు 900 కంపెనీలు వెనుకకు పోయాయి.

ఇటీవల విశాఖపట్నంలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ మొదటిరోజు సుమారు రూ.11 లక్షల కోట్లు, రెండవ రోజు ఉదయం రూ.2లక్షల కోట్లు, మొత్తం రూ.13 లక్షల కోట్ల పెట్టుబడి పెట్టేందుకు వివిధ కంపెనీలతో ఈ ప్రభుత్వం అవగాహనా ఒప్పందాలు కుదుర్చుకుంది. గౌరవ ముఖ్యమంత్రి గారు నాల్గవ తేదీన జరిగిన valedictory sessionలో ఒక మాట చెప్పారు.

మ.2.20

రాష్ట్రానికి రూ.13లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయి, ఆరు లక్షల మందికి ఎంప్లాయిమెంట్ క్రియేట్ చేయాల్సిన బాధ్యత ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది కాబట్టి త్వరితగతిన ప్రాజెక్టులన్నింటినీ గ్రౌండ్ చేయడానికి ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటుచేస్తున్నానని ముఖ్యమంత్రిగారు నాల్గవ తేదీన ప్రకటిస్తే ఏడవ తేదీన జీఓ వచ్చింది. ప్రధాన కార్యదర్శిగారి నేతృత్వంలో ఏడవ తేదీన జీఓ ఇచ్చి, చేసుకున్న 386 MoUs లేదా MoAs ఏవైతే ఉన్నాయో, వీటన్నిటికీ ప్రతి 15రోజులకొకసారి సమీక్ష నిర్వహించడం, వారికి ఏమి కావాలో అడగడం, ఆయా పరిశ్రమలతో

మాట్లాడటం, పాలసీ ప్రకారం వారికి భూమి లేదా ఇతరత్రా అవసరాలు ఏవైతే ఉంటాయో, రేపు రానున్న కాలంలో కావలసిన అనుమతులు, వీటన్నిటికి సంబంధించి త్వరితగతిన గ్రౌండ్ చేయాలన్న ఉద్దేశంతో వివిధ విభాగాలకు సంబంధించి ఒక కమిటీని నియమించి, మా Industries and Commerce Special Chief Secretary, MA&UD Special Chief Secretary, Agricluture Principal Secretary, Energy, Finance, Water Resources, Tourism and Revenue, వివిధ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ఎక్కడా ఏ రకమైన ఇబ్బంది కలుగకుండా వచ్చే పారిశ్రామికవేత్తలు పెట్టుబడి పెట్టుకునేందుకు చిత్తశుద్ధితో ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది. ఆ కమిటీ ద్వారా పరిశ్రమలను స్థాపించుకునేదానికి సులభంగా ఉంటుందన్న విధంగా వారు చేసిన ఈ కార్యక్రమం, ప్రభుత్వానికి ఏ రకమైన చిత్తశుద్ధి ఉందో చెప్పేందుకు ఇదొక నిదర్శనమని మీద్వారా తెలియజేస్తున్నాను. ఇవన్నీ ఇంత పెద్ద ఎత్తున చేసిన కార్యక్రమాలు.

ఇందాక మీకు చెప్పినట్లు గడిచిన మూడున్నర సంవత్సరాలుగా చేపడుతున్న కార్యక్రమాలు, ఇప్పటికే వస్తున్న పెట్టుబడులు, ఇవన్నీ రేపు రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి సంబంధించినవి. ఒక స్నేహితుడు నాతో మాట్లాడుతూ అడిగాడు. మీ ఇన్వెస్ట్‌మెంట్స్ సమ్మిట్‌కు సంబంధించి టార్గెట్ ఎంత అని అడిగితే, మా ఇనీషియల్ టార్గెట్ రూ.2లక్షల కోట్లు అని చెప్పాను. సమావేశాలు అయిన తరవాత నా స్నేహితులు ఫోన్ చేసి నువ్వు రూ.2లక్షల కోట్లు అన్నావు, ఇంత పెద్ద ఎత్తున రూ.13లక్షల కోట్లు ఎలా వచ్చాయి అంటే, అది వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారి మాస్టర్ స్ట్రోక్ అని చెప్పాను.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారి బ్రాండ్‌ను చూసి, ఆయన మాస్టర్ స్ట్రోక్‌ను చూసి వచ్చిన పెట్టుబడులు ఇవి అని చెప్పాను. ముఖ్యమంత్రిగారు మాకు ఎంత క్లియర్‌గా ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చారంటే, ఏదీ కూడా ముందు scrutinize చేయకుండా MoUs రూపంలో తీసుకురావద్దు అని చెప్పారు. అన్ని డిపార్ట్‌మెంట్లకు సంబంధించిన సెక్రటరీలు ఇక్కడే ఉన్నారు. ఒకవేళ scrutiny చేయకుండా ఉంటే ఏమి వచ్చేదో తెలుసు కదా అధ్యక్షా! బొబ్బట్లు, అప్పడాలు. ఇవన్నీ రికార్డు అధ్యక్షా. కాబట్టి ఈ రకమైనవి రావడానికి వీలు లేదు, scrutinize చేయమని చెప్పారు. మినిమం రూ.50కోట్ల ఇన్వెస్ట్‌మెంట్ అయితే తప్ప MoUs రూపంలో పెట్టొద్దని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఇవన్నీ scrutinize చేసి, తీసుకొని వచ్చి, రానున్న ఆరు నెలల నుంచి సంవత్సరం లోపు పెద్ద ఎత్తున MoAs చేసుకున్న ఈ ఇండస్ట్రీస్‌ను వచ్చే మార్చి లోపు ప్రారంభించాలని ముఖ్యమంత్రిగారు ఆదేశించారు. 33 ఇండస్ట్రీలకు సంబంధించి వాటిని కూడా త్వరితగతిన తీసుకొచ్చే కార్యక్రమం చేయబోతున్నాము. రానున్న కాలంలో రాష్ట్రానికి సంబంధించిన

పారిశ్రామిక ప్రగతి ఏ రకంగా ఉండబోతుందో, జగన్మోహన్‌రెడ్డిగారి బ్రాండ్ ద్వారా పారిశ్రామికవేత్తలు అనుకున్న విధానాలు, అదే విధంగా మేము ఇతర రాష్ట్రాలకు వెళ్లినప్పుడు వారి మాటల్లో చూసిన సందర్భాలు, ప్రముఖులను కలిసినప్పుడు ముఖ్యమంత్రిగారి గురించి మాట్లాడిన సందర్భాలు చూశాము. టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖర్‌గారు, మహీంద్రా అండ్ మహీంద్ర గ్రూప్ చైర్మన్ ఆనంద్ మహీంద్ర గారు ఒక రకంగా బాధ పడ్డారు. వారికి మార్చి మూడు, నాల్గవ తేదీలలో టాటా ఫౌండేషన్ డే ఉంది రాలేకపోతున్నామని, అదే విధంగా ఆనంద్ మహీంద్ర గారు Bahrain వెళ్తున్నాను రాలేకపోతున్నానని, ముఖ్యమంత్రిగారు తీసుకున్న ఇనీషియేటివ్‌కు తప్పకుండా మళ్లీ వచ్చి ఆయన్ని కలుస్తామని కూడా చెప్పారు. మొన్న జరిగిన సమ్మిట్ ద్వారా రాష్ట్రానికి, రాష్ట్ర భవిష్యత్తుకు, రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇది ఒక Game Changerగా ఉండబోతుందని బలంగా నమ్ముతున్నాము. ఒక్క విషయాన్ని ఈ సందర్భంగా చెబుతూ ముగిస్తాను. ఒక రాజకీయ నాయకుడు ఒక యాక్టివిటీ చేసినప్పుడు సహజంగా వచ్చే ఎన్నికల కోసం ఆలోచిస్తాడు. కానీ, వచ్చే తరాల కోసం ఆలోచించిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డిగారు.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అటువంటి జగన్మోహన్ రెడ్డిగారి నేతృత్వంలో పరిశ్రమల శాఖ మంత్రిగా ఈ రోజు రాష్ట్ర చరిత్రలో ఒక చారిత్రాత్మక కార్యక్రమంలో పాలుపంచుకునే అవకాశం నాకు ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని నడిపించేందుకు సహకరించిన మా అధికారులకు, స్ఫూర్తినిచ్చి ముందుండి నడిపించిన గౌరవ ముఖ్యమంత్రిగారికి దేవుడి ఆశీస్సులు, ప్రజల దీవెనలతో, పారిశ్రామికవేత్తల సహకారంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు దేశంలోనే మొదటి స్థానానికి వెళ్లేందుకు అందరం కలిసికట్టుగా కృషి చేస్తామని మీద్వారా ప్రజలకు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ (MR.DEPUTY SPEAKER): మరి గత ప్రభుత్వంలో బొబ్బట్లు, తాండ్రకు చేసిన MoUsను ఉంచారా, రద్దు చేశారా? వాటిని ఏమి చేశారనేది మంత్రి గారిని తెలుసుకోవడానికి అడిగాను.

(సభలో నవ్వులు)

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి (SRI PEDDIREDDI RAMACHANDRA REDDY) (MINISTER FOR ENERGY, FORESTS, ENVIRONMENT; SCIENCE & TECHNOLOGY): ధన్యవాదాలు అధ్యక్షా. ఇప్పుడే పరిశ్రమల శాఖ మంత్రిగారు చెప్పినట్లు ఈ రోజు రాష్ట్రంలో అన్ని రకాల అనుకూలతలు ఉన్నాయి కాబట్టే అన్ని రంగాల్లో ఈ రోజు అనేక MoUs, MoAలు చేసుకోవడం జరిగింది. పరిశ్రమలకు విద్యుత్ శాఖ వెన్నెముక లాంటిది. ప్రతి పరిశ్రమకు అవసరమైన విద్యుత్ సౌకర్యం అందించేది విద్యుత్ శాఖ. దీంట్లో ముఖ్యమంత్రిగారికున్న ఆలోచనతో, నిజం చెప్పాలంటే వారి బ్రెయిన్ చైల్డ్ ఎనర్జీ డిపార్ట్‌మెంట్. ఆయనకు అనేక వినూత్న ఆలోచలు వచ్చాయి కాబట్టి ఈ రోజు విప్లవాత్మక మార్పులను, సంస్కరణలను తీసుకొచ్చారు. మన రాష్ట్రంలో చాలా అనుకూలతలు ఉన్నాయి. బంజరు భూమి లభ్యత, నీటి లభ్యత ఇవన్నీ మనకు పుష్కలంగా ఉన్నాయి. మొన్న జరిగిన సమ్మిట్‌లో మన విద్యుత్ శాఖకు అగ్ర భాగంగా రూ.13లక్షల కోట్లకు గాను MoUs రూ.7,69,815కోట్లు, MoAs రూ.1,15,700కోట్లు, మొత్తం దాదాపు రూ.8,85,515కోట్లు రావడం జరిగింది. ఇది అగ్రగామిగా ఉందని మీకు తెలియజేస్తున్నాను.

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానం వహించారు)

గతంలో చంద్రబాబునాయుడుగారు కూడా చాలా MoUs చేశారు. చేయడం కాదు, ప్రగతిని కూడా మనం చూడాలి. 2016లో ఆయన రూ.88,182కోట్ల విలువ గల MoUs చేస్తే 23,705మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం అంటే, కేవలం ఆయన 28శాతం మాత్రమే ప్రగతిని సాధించారు. 2017లో రూ.85,571కోట్ల విలువ గల MoUs చేస్తే 45,895మందికి ఉద్యోగావకాశాలు కల్పించాలనుకున్నారు, కాని ప్రగతి చూస్తే జీరో. ఏదీ గ్రౌండ్ కాలేదు. అదే విధంగా 2018లో రూ.67,117కోట్లతో MoUs చేసి 32,611మందికి ఉద్యోగావకాశాలు కల్పించాలనుకున్నారు. దాంట్లో ప్రగతి కూడా జీరో. మరి ఈ MoUs అన్నీ ఇందాక మంత్రిగారు చెప్పినట్లు ఏమనాలో వారే ఆలోచించాలి. మేము MoUs చేయడమే కాదు, మాది మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం. అందుకే ముఖ్యమంత్రిగారి అవగాహనా ఒప్పందాలన్నీ వాస్తవరూపం దాల్చేలా నిరంతరం విభాగాల వారీగా సమీక్షించేందుకు ప్రధాన కార్యదర్శిగారి ఆధ్వర్యంలో కమిటీలు ఏర్పాటుచేయమని సదస్సు ముగింపు సమావేశంలో చెప్పారు. దీంట్లో భాగంగానే ఆ ఒప్పందాలన్నింటినీ సమీక్షించి త్వరితగతిన పరిశ్రమలు ఏర్పాటుచేసేందుకు మా ఇంధనశాఖ తరఫున కమిటీని నియమిస్తూ తేది:15.03.2023న జీఓ ఎంఎస్ నం.5ను తీసుకొచ్చాము.

మ.2.30

దీనికి సంబంధించిన కమిటీలు నిరంతరం సమీక్షించే విధంగా, పారిశ్రామికవేత్తలకు అవసరమైన సౌకర్యాలు కల్పించి, వారికి ఏ విధమైన సమస్యలు ఉన్నా అవన్నీ పరిష్కరించే విధంగా మా శాఖ చర్యలు తీసుకుంటుంది. అంతే కాకుండా ప్రతీ వారం లేదా పదిహేను రోజులకు సమీక్షలు నిర్వహించి తప్పనిసరిగా ఇవన్నీ పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని మీకు తెలియజేస్తున్నాను. ఇంధన శాఖలో ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో కొన్ని పాలసీలు తీసుకొచ్చాము. తేదీః17.07.2020న జీవో ఎంఎస్ నం.20 ద్వారా వినియోగంలో ఉండే భూమిని, నీటిని వాడుకునే విధంగా ఆంధ్రప్రదేశ్ రెన్యువబుల్ ఎనర్జీ ఎక్స్‌పోర్ట్ పాలసీ 2020-21 ప్రకటించాం. ఈ పాలసీ వచ్చిన తరవాత చాలా సంస్థలు డిస్కంలకే పవర్ ఇవ్వడం కాకుండా వాళ్లు ఏ రాష్ట్రానికైనా పవర్ ఇచ్చుకునే విధంగా పాలసీలో మార్పులు తెచ్చాం. సోలార్, విండ్, సోలార్ హైడ్రో ప్రాజెక్ట్‌లన్నీ మన రాష్ట్రానికి వచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. ఇవన్నీ చేయబట్టే మనం దాదాపు రూ.9లక్షలు ఎమ్ఓయూలు, మెమోరాండం ఆఫ్ అగ్రిమెంట్‌లు చేసుకున్నాం. మనకు అందుబాటులో ఉన్న అన్ని సౌకర్యాలతో మన రాష్ట్రం పంప్డ్ హైడ్రో స్టోరేజ్ ప్రాజెక్ట్స్‌లో అగ్రగామిగా ఉంది. భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ అన్ని రాష్ట్రాలకన్నా ఒకడుగు ముందే ఉందని చెప్పాలి. 33,140మెగావాట్ల సామర్థ్యం గల 29 పంప్డ్ హైడ్రో స్టోరేజ్ ప్రాజెక్ట్ యూనిట్‌లకు సంబంధించి టెక్నికల్ కమర్షియల్ ఫీజిబిలిటీ రిపోర్ట్‌ను ఇప్పటికే రూపొందించాం. మంచి ఫలితాలు వచ్చేందుకు ప్రాజెక్ట్‌లకు సంబంధించి సమగ్ర నివేదికలు కూడా తయారు చేశాము. పంప్డ్ హైడ్రో స్టోరేజ్ పవర్ ప్రాజెక్ట్‌లకు భారీ పెట్టుబడులు అవసరం. పెట్టుబడిదారులందరూ మన రాష్ట్రానికి వచ్చి ఇక్కడ ఉన్న సౌకర్యాలన్నీ చూసి ఈ 29 పంప్డ్ హైడ్రో స్టోరేజ్‌లే కాకుండా, 100 నుంచి 300 మెగావాట్ల ఉత్పత్తి ఉన్న కెనాల్స్ మీద, చిన్న చిన్న రిజర్వాయర్స్ దగ్గర మరికొన్ని ఏర్పాటు చెయ్యడానికి ఫీజిబిలిటీ రిపోర్ట్‌లు అన్నీ తెప్పించుకుంటున్నాం. త్వరలో వాటిని కూడా ఏర్పాటు చెయ్యడానికి మనం జీవో ఎంఎస్ నం.25, తేదీః20.12.2022న పంప్డ్ స్టోరేజ్ ప్రమోషన్ పాలసీని కూడా తీసుకొచ్చాం.

ప్రధాన ప్రత్యామ్నాయంగా గ్రీన్ హైడ్రోజన్ ప్రపంచ వ్యాప్తంగా ఇంధనాలలో ఒకటిగా అభివృద్ధి చెందుతోంది. మన దేశంలో కూడా 2030 నాటికి ఏడాదికి 5మిలియన్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్‌ను ఉత్పత్తి చెయ్యాలని కేంద్రప్రభుత్వం భావిస్తోంది. కేంద్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా మనకు ప్రస్తుతమున్న, రాబోయే ఓడరేవులకు సమీపంలోని ప్రాంతాలలో ఈ గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తిని ప్రోత్సహించాలని మన ప్రభుత్వం భావిస్తోంది.

ఇప్పుడు ఉత్పాదక శక్తి అంటే రెన్యువబుల్ ఎనర్జీ పంప్డ్ స్టోరేజ్ హైడ్రో పవర్ ప్రాజెక్ట్‌లు, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా, ఎలక్ట్రికల్ మొబిలిటీలలో పెట్టుబడులు పెట్టేందుకు ఎవరైతే ఆసక్తిని చూపించారో వారితో రూ.7,69,817కోట్లకు అవగాహన ఒప్పందాలు జరిగాయి. పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్ట్‌లకు సంబంధించి 76,995మెగావాట్ల కెపాసిటీ అయితే పెట్టుబడి రూ.3,72,925కోట్లు. దీనివల్ల 57,600 మందికి ఉద్యోగవకాశాలు వస్తాయి. ఈ పంప్డ్ స్టోరేజ్ హైడ్రో పవర్ ప్రాజెక్ట్స్‌లో 18,550 మెగావాట్ల కెపాసిటీకి సంబంధించి ఒప్పందాలు జరిగితే దాంట్లో రూ.1,15,500 పెట్టుబడులు వచ్చాయి. దీనివల్ల 16,150మందికి ఉద్యోగవకాశాలు వస్తాయి. గ్రీన్ హైడ్రోజన్‌లో రూ.2,65,476కోట్లు పెట్టుబడులు అయితే 29,850 మందికి ఉద్యోగవకాశాలు వస్తాయి. అలాగే ఇతర ఎలక్ట్రిక్ మొబిలిటీ, బ్యాటరీ మానుఫాక్చరింగ్‌లలో రూ.17,914కోట్ల పెట్టుబడులు వస్తే దీంట్లో 425 మందికి ఉద్యోగావకాశాలు వస్తాయి. మొత్తం మీద రూ.7,69,880కోట్ల పెట్టుబడులకు గాను 1,28,850 మందికి ఉద్యోగావకాశాలు కల్పించడం జరుగుతుంది.

అదేవిధంగా మనం ఇప్పటికే పంప్డ్ స్టోరేజ్ హైడ్రో పవర్ ప్రాజెక్ట్స్ కేటాయించడం, ఈ సమ్మిట్‌లో పెట్టుబడుదారులు ప్రభుత్వంతో రూ.1,15,700కోట్లతో 21,800 మందికి ఉద్యోగావకాశాలు లభించే 8 ప్రాజెక్ట్‌లపై ఈ మెమోరాండం ఆఫ్ అగ్రిమెంట్ చెయ్యడం జరిగింది. వాటికి సంబంధించిన వివరాలు కూడా ఉన్నాయి. రెన్యువబుల్ ఎనర్జీ 9,300 మెగావాట్ల కెపాసిటీ అయితే రూ.50,700కోట్లు పెట్టుబడులతో 9,300 మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి. పంప్డ్ స్టోరేజ్ హైడ్రో పవర్ ప్రాజెక్ట్స్ 13,480 మెగావాట్ల కెపాసిటీ అయితే రూ.65,000కోట్లు పెట్టుబడులతో 12,500 మందికి ఉద్యోగవకాశాలు లభిస్తాయి. మొత్తం మీద ఈ మెమోరాండం ఆఫ్ అగ్రిమెంట్‌కు వచ్చే రూ.1,15,700కోట్లు పెట్టుబడుల ద్వారా 21,800 మందికి ఉద్యోగావకాశాలు కల్పించడం జరుగుతుంది. ఇందాక పెద్ద, పెద్ద వాళ్లంతా వచ్చారని చెప్పారు. ప్రధానంగా మనకు ఈ సమ్మిట్‌లో రిలయన్స్ గ్రూప్ అంబానీ గారి ఆధ్వర్యంలో 10గిగా వాట్ల ఉత్పాదక విద్యుత్ ప్రాజెక్ట్‌ను చేయడానికి వారు కూడా ఎమ్ఓయూ చేశారు. తద్వారా రూ.50,000కోట్లు పెట్టుబడులు, 10,000మందికి ఉద్యోగావకాశాలు కూడా లభిస్తాయి. ఈ గ్రీన్ ఎనర్జీ కూడా చాలా ముఖ్యమైనది కాబట్టి మనం పోర్టుల దగ్గర చెయ్యాలనుకున్న పనులకు తొందర్లోనే అన్ని రకాల అనుమతులు తీసుకుని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి పూర్తి చెయ్యడం జరుగుతుంది.

పునరుత్పాదక రంగంలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా నిలిపే పరిశ్రమల ఏర్పాటుకు, రాష్ట్రాన్ని స్వర్గధామంగా మార్చే విధంగా మన ముఖ్యమంత్రిగారు చర్యలు తీసుకున్నారు. అటు

రైతులకు, ఇటు పెట్టుబడిదారులకు, పారిశ్రామికవేత్తలకు ఉభయతారకంగా పునరుత్పాదక ఇంధన రంగంలో ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో సంస్కరణలు తెచ్చాం. శతాబ్దాలుగా బీడు భూముల్లో ఉన్న రాళ్లు, రప్పలు, గుట్టలు ఉన్న భూములన్నింటికీ ఈ రోజు రైతులకు ఎకరాకు రూ.31,000ల చొప్పున లీజు ఇచ్చే విధంగా ఈ రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్‌కు ఇవ్వడం జరుగుతుంది. అదే విధంగా ఈ ఒప్పందాలన్నీ కార్యరూపం దాల్చి రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందే విధంగా ఇంధన శాఖ అన్ని రకాలుగా ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో ముందుండి నడిపిస్తుందని తెలియజేస్తూ వారికి, మీకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మ.2.40

శ్రీమతి ఆర్.కె.రోజా (SMT. R.K.ROJA) (MINISTER FOR TOURISM, CULTURE & YOUTH ADVANCEMENT) : అధ్యక్షా, ఈ నెల 3, 4 తేదీల్లో విశాఖపట్టణంలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ గ్రాండ్ సక్సెస్ అవడం చాలా సంతోషంగా ఉంది. అధ్యక్షా, జగనన్న బ్రాండ్ ఎలా ఉంటుందో ఈ సమ్మిట్‌తో దేశ వ్యాప్తంగా, ప్రపంచమంతా చూశారని చెప్పవచ్చు. ప్రభుత్వానికి ఆదాయం, యువతకు ఉద్యోగం, ప్రజలకు ఆనందం అందించే రంగం పర్యాటక రంగం. మా పర్యాటక శాఖకు పెద్దఎత్తున పెట్టుబడులు రావడం చాలా సంతోషంగా ఉంది. ఎందుకంటే రూ.13,41,000 కోట్ల పెట్టుబడులు, 352 ఎంఒయులు జరగడం అందరూ చూశారు. దాదాపు 6 లక్షల మందికి ఉద్యోగావకాశాలు రాబోతున్నాయంటే చాలా సంతోషంగా ఉంది. ఎందుకంటే యువత గురించి ఎక్కువ ఆలోచించే వ్యక్తి మన యూత్ ఐకాన్ జగన్మోహన్ రెడ్డి గారు. తను అధికారంలోకి రాగానే సచివాలయ వ్యవస్థను తీసుకుని వచ్చి యువతకు ఏ విధంగా ఉద్యోగావకాశాలు కల్పించారో మనందరం చూశాం. పరిశ్రమల్లో స్థానికులకు 75 శాతం రిజర్వేషన్ కల్పించాలని చెప్పడమే కాకుండా అటు పారిశ్రామికవేత్తలు ఇబ్బందిపడకుండా ఆ పరిశ్రమలకు సంబంధించిన స్కిల్ డెవలప్‌మెంటు కూడా యువతకు అందించి, యువతకు ఉద్యోగావకాశాలు కల్పించిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి గారు.

అధ్యక్షా, ఈ రాష్ట్రంలో గతంలో ఎన్ని సమ్మిట్‌లు జరిగాయో మీ అందరికీ తెలుసు. కానీ వాటికి రాని పారిశ్రామిక దిగ్గజాలు దేశంలోనే అతి పెద్ద పారిశ్రామికవేత్తలైన ముకేశ్ అంబానీ గారు, కరణ్ ఆదానీ గారు, నవీన్ జిందాల్ గారు, పునీత్ దాల్మియా గారు, ఒబెరాయ్ గారు, జిఎంఆర్ లాంటి వాళ్లు జగనన్న నాయకత్వంలో నడుస్తున్న ఈ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సమ్మిట్‌కు మాత్రమే వచ్చారంటే రాష్ట్ర ప్రభుత్వం పట్ల, జగనన్న పట్ల పారిశ్రామికవేత్తలు ఎంత నమ్మకంగా ఉన్నారో, ఎంత సానుకూలంగా ఉన్నారో మనం అర్థం చేసుకోవాలి. మొన్న ఒక నాయకుడు తన పార్టీ స్థాపించి పది సంవత్సరాలు

అయిందని ఆవిర్భావ సభ పెట్టి దారినపోయే వారితో ఎంఓయులు చేయించారని మాట్లాడారు. అధ్యక్షా, ముకేశ్ అంబానీ గారు, కరణ్ అదానీ గారు, నవీన్ జిందాల్ గారు, పునీత్ దాల్మియా గారు, ఒబెరాయ్ గారి లాంటి పెద్ద పెద్ద పారిశ్రామికవేత్తలు వచ్చి ఎంఓయులు చేసుకుంటే దారిన పోయేవాళ్లు అని అన్నాడంటే ఆ మనిషికి నిజంగా లోకజ్ఞానం ఉందా, అసలు అవగాహన ఉందా అని ఈ సందర్భంగా అడుగుతున్నాను. ఎందుకంటే గత మూడున్నర సంవత్సరాలలోనే జగనన్న సుపరిపాలన, జగనన్న తీసుకొచ్చిన ఎన్నో చారిత్రాత్మకమైన నిర్ణయాలు చూసి పారిశ్రామికవేత్తలు నమ్మకంతో మన రాష్ట్రానికి వచ్చి వారు కూడా మనకు సపోర్టివ్‌గా డెవలప్‌మెంటులో ఫాలు పంచుకుంటామని చెప్పారంటే ఇది జగనన్న విజయమని ఈ సందర్భంగా తెలియచేసుకుంటున్నాను.

అధ్యక్షా, గతంలో పారిశ్రామికవేత్తలు రావడం లేదు, ఉన్న పరిశ్రమలు వెళ్లిపోతున్నాయని తెలుగుదేశం పార్టీ వాళ్లు గోబెల్స్ ప్రచారం చేశారు. తెలుగుదేశం పార్టీ చేసిన గోబెల్స్ ప్రచారాన్ని, గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌తో తిప్పికొట్టాం. ఇది వాళ్లకు పెద్ద చెంపపెట్టు అని ఈ సందర్భంగా తెలియచేసుకుంటున్నాను. 40 ఇయర్స్ ఇండస్ట్రీ అని చెప్పుకునే చంద్రబాబు నాయుడు గారికి ఎప్పుడూ ఇలాంటి ఇండస్ట్రియలిస్టులు రాలేదు. కానీ 44 నెలల్లోనే తన నాయకత్వంతో తన పరిపాలనతో ఇంత మంది ఇండస్ట్రియలిస్టులను ఒకే వేదిక మీదకు తీసుకొచ్చారంటే జగన్ గారి ఇమేజ్ దేశ వ్యాప్తంగా ఎంత గొప్పగా ఉందో మనం అర్థం చేసుకోవచ్చు. ఈ రోజు సమ్మిట్‌లో పారిశ్రామికవేత్తలు చెప్పిన మాటలు వింటేనే వాళ్లు జగనన్నను ఎంత నమ్ముతున్నారో అర్థమవుతుంది. స్వయంగా అంబానీ గారే దేశంలోనే అత్యధిక వృద్ధి రేటుతో జగన్మోహన్ రెడ్డి గారు అద్భుతంగా పరిపాలిస్తున్నారని చెప్పారు. ఇంత కంటే నిదర్శనం ఇంకేమి కావాలి? జె అంటే జగన్, జె అంటే జోష్. జగన్ గారితోనే ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి సాధ్యమని పునీత్ దాల్మియా గారు ప్రశంసించారంటే ఇంతకన్నా సర్టిఫికేట్ ఏమి కావాలి? అటు సంక్షేమం, ఇటు అభివృద్ధి రెండింటినీ అద్భుతమైన రీతిలో ముందుకు తీసుకువెళుతున్నారు. జగన్మోహన్ రెడ్డి గారు ఎప్పుడు ఏమి చేసినా కూడా ట్రెండ్ సెట్ చేస్తారు. ఈ సమ్మిట్‌తో ఆయన ట్రెండ్ సెట్టర్ అని మరోసారి నిరూపించుకున్నారు. మా పర్యాటక శాఖకు సంబంధించిన కొన్ని కీలకమైన ఎంఓయులు చెప్పుకోవాలని ఆశపడుతున్నాను.

పర్యాటక రంగంలో 129 ఎంఓయులు చేసుకున్నాం. టూరిజమ్ రంగంలో రూ.21,941 కోట్ల పెట్టుబడులు వచ్చేలాగా ఈ 129 ఎంఓయులు ఉంటాయని గర్వంగా చెబుతున్నాను. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలోని పర్యాటక రంగంలో 41,412 మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయనడంలో ఎటువంటి సందేహం లేదని తెలియచేస్తున్నాను. దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌ని ఉత్తమ పర్యాటక రంగంగా

మార్చాలని జగనన్న దృష్టి పెట్టారని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. 2020-21లో 93.2 మిలియన్ల మంది దేశీయ పర్యాటకులు మన రాష్ట్రంలో పర్యటించారు. అంటే దేశంలో ప్రాధాన్యత గల పర్యాటక ప్రదేశాలలో ఆంధ్రప్రదేశ్ కూడా ఒకటిగా అవతరించిందని చెప్పవచ్చు. టూరిజమ్‌లో దేశంలో మూడవ స్థానంలో ఉన్నాం. దానిని నం.1 చేయడానికి జగనన్న దృష్టి సారించారని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ వలన టూరిజమ్‌లో కూడా చరిష్మా పెరిగింది. ఈ సమ్మిట్‌లో ప్రఖ్యాత కంపెనీలతో ఎంఒయులు కుదుర్చుకోవడం జరిగింది. వాటిల్లో కొన్ని ప్రాజెక్టులు చెప్పాలని అనుకుంటున్నాను. Hospitality & wellness రంగంలో ఒబెరాయ్ గ్రూపుతో ఒప్పందం చేసుకున్నాము. పిచుకలంక, గండికోట, విశాఖపట్టణం, తిరుపతి, హార్సిలీహిల్స్‌లో రూ.1350 కోట్లు పెట్టుబడులు పెట్టనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా 5 ప్రాంతాల్లో 1090 మందికి ఉపాధి లభిస్తుంది. Urban Developers Private Limited, తూర్పుగోదావరి జిల్లాలో destination, development project పెట్టేందుకు ముందుకు వచ్చింది. ఇందులో Have lock Bridge, కాకినాడ బీచ్ ప్రాంతాల్లో రూ.1000 కోట్లతో డెస్టినేషన్ టూరిజమ్ ప్రాజెక్టులను అభివృద్ధి చేయడం జరిగింది. ఇందులో 700 మందికి ఉపాధి లభిస్తుంది. దేవభూమి రోప్‌వేస్, విజయవాడ, శ్రీశైలం, శ్రీకాళహస్తి, కోటప్పకొండ, తిరుపతి, విశాఖపట్టణాలలో రూ.1250 కోట్లతో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కేబుల్ కార్ ప్రాజెక్టులను అభివృద్ధి చేస్తుంది. దీని ద్వారా 700 మందికి ప్రత్యక్షంగా ఉపాధి లభిస్తుంది. డ్రీమ్‌వ్యాలీ గ్రూప్, విశాఖపట్టణంలో రూ.1000 కోట్లతో కేబుల్‌కారు ప్రాజెక్టు ఏర్పాటు చేసుకునేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ప్రాజెక్టుతో 6500 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. తులి హోటల్స్ కంపెనీ, మారేడుమిల్లి ప్రాంతంలో రూ.1000 కోట్లతో 1000 మందికి ఉపాధి లభించేలాగా సఫారి టూరిజమ్ ప్రాజెక్టుని కూడా ఏర్పాటు చేయనుంది. MRKR Constructions & Industries, తిరుపతి, బాపట్ల, విశాఖపట్టణంలో రూ.1000 కోట్లతో సెవెన్‌స్టార్ హోటల్స్ కట్టేందుకు ముందుకు వచ్చింది. ఈ మూడు ప్రాంతాల్లో దాదాపు ఒక్కొక్క ప్రాంతంలో 1000 మందికి తక్కువ కాకుండా ఉద్యోగాలు లభిస్తాయి.

(ప్యానల్ స్పీకర్ శ్రీమతి విశ్వాసరాయి కళావతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

అధ్యక్షా, మంజీరా హోటల్స్ అండ్ ప్రాజెక్టు సంస్థ, విశాఖపట్టణం, తిరుపతిలో రూ.1000 కోట్ల పెట్టుబడితో హోటల్‌ని అభివృద్ధి చేసేందుకు ఒప్పందం చేసుకుంది. వీటితోపాటు ఇతర ఎంఒయులు కూడా ఉన్నాయి. దాదాపు 129 ఎంఒయులు ఉన్నాయి. ఉదాహరణగా కొన్ని చెప్పాను. అధ్యక్షా, ఒకటే చెప్పాలనుకుంటున్నాను. ఎంఒయులు చేసుకోవడమే కాదు, వాటిని వంద శాతం గ్రౌండ్ చేయాలి, అలాంటి వాటినే ఎంఒయులు చేసుకోండి అని మన ముఖ్యమంత్రి గారు చాలా స్ట్రిక్ట్‌గా చెప్పారు.

ఎందుకంటే మీ అందరికీ తెలుసు. ఒకటి మనం చెబితే కచ్చితంగా చేయాలి అనేది జగనన్న నినాదం. ఆ విధంగా గత మూడున్నర సంవత్సరాల కాలంలో మనం చేసుకున్న ఎంఒయులలో దాదాపు 89 శాతం గ్రౌండ్ చేసి చూపించాం. అది జగనన్న ట్రాక్ రికార్డు. తెలుగుదేశం పార్టీ వాళ్లు కూడా గతంలో MoUs చేసుకున్నారు. (సభలో ఫొటోలు చూపించారు) ఈ విధంగా గూర్ఖాలకి, వాళ్ల ఇళ్లల్లో పనిచేసే వాళ్లకి కోట్లు తగిలించి ఈ విధంగా ఎంఒయులు చేసుకున్నారు. జగనన్నతో ఎంఒయులు చేసుకున్న వాళ్లను చూడండి. అదీ జగన్మోహన్ రెడ్డి గారికి, చంద్రబాబు నాయుడు గారికి ఉన్న తేడా. ఆంధ్రజ్యోతిలోనే వచ్చింది. కింద కూర్చుని ఎంఒయులు చేసుకుంటున్నారు. పారిశ్రామికవేత్తలు ఎవరైనా ఈ విధంగా ఒకచోట కూర్చుని ఎంఒయుల్లో సంతకాలు చేసుకోవడం గతంలో ఎప్పుడైనా చూశారా? అంటే చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వంలో అడ్వర్టైజ్‌మెంట్స్ ఎక్కువ, ఇన్వెస్ట్‌మెంట్స్ తక్కువ. కేవలం తన పచ్చ ఛానళ్లకు డబ్బులిచ్చి ప్రచారాలు చేసుకోవడమే తప్ప తానేదైతే 40 లక్షల మందికి ఉద్యోగాలు, రూ.20 లక్షల కోట్ల ఎంఒయులు అని చెప్పారో 10 శాతం కూడా గ్రౌండ్ చేయలేదంటే దానినిబట్టి అర్థం చేసుకోవచ్చు. జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ఏవైతే వాళ్లు చేస్తారన్న నమ్మకం ఉందో వాళ్లతో చర్చించిన తరవాతే ఎంఒయులు చేసుకున్నాం. కచ్చితంగా ఒక్క సంవత్సరంలో ఇవన్నీ గ్రౌండ్ చేసేందుకు మేమంతా వంద శాతం టీమ్‌వర్క్‌గా కలిసి కృషి చేస్తామని తెలియచేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మ.2.50

శ్రీ కొఠారి అబ్బయ్య చౌదరి (SRI KOTHARI ABBAYYA CHOWDARY)(దెందులూరు): ధన్యవాదాలు అధ్యక్షా, ఇండస్ట్రీస్‌పై అదే విధంగా గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌పై షార్ట్ డిస్కషన్‌లో నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు, ముఖ్యమంత్రి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను.

అధ్యక్షా, రాష్ట్రంలో ఉన్న ఐదు కోట్ల ప్రజల ఆకాంక్ష, ఆశయాలతో పాటు రాష్ట్రంలో ఉన్న young generation జీవితాలన్నింటినీ తన భుజస్కంధాలపై వేసుకుని రాష్ట్రాన్ని పారిశ్రామికంగా ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి గారు చేస్తున్న ప్రయాణానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను. Because, "a leader is the one who knows the way, shows the way and goes the way " అన్నట్టుగా దానికి కరెక్టుగా ఉదాహరణ మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు. Why because, our leader is not only a torch bearer but also torchగా ఈ రోజు ప్రపంచానికి తెలిసే విధంగా చేసిన పరిస్థితిని మనం చూస్తున్నాం. రెండు రోజులు, 48గంటలు రాష్ట్ర

దిశను మార్చేసిన పరిస్థితిని మనం చూస్తున్నాం. అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ 2023 మార్చి 3,4 తారీఖుల్లో గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ వైజాగ్‌లో జరిగింది. సమ్మిట్ గురించి రీజనల్‌గా, నేషనల్‌గా, ఇంటర్నేషనల్‌గా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బ్రాండ్ ప్రపంచానికి తెలిసే విధంగా చేసినందుకు ముఖ్యమంత్రి గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఎందుకంటే రెండు రోజులపాటు జరిగిన సమ్మిట్‌లో ఎల్లో మీడియాతో పాటు పచ్చ బ్యాచ్ మొత్తానికి గ్యాస్ట్రిక్ ట్రబుల్ వచ్చిన పరిస్థితిని మనం చూస్తున్నాం. ముఖ్యంగా ముఖ్యమంత్రి గారు Best companies in India and abroadను కూడా ఆయన విజన్‌తో వైజాగ్ సమ్మిట్‌కు తీసుకురావడం సంతోషాన్ని కలిగించింది. Advantage Andhra Pradesh where abundance meets prosperity అనే ఒక క్యాప్షన్‌తో వెళ్లితే అక్కడకు వచ్చిన పెద్దలు Mr. Punneeth Dalmia, Managing Director, Dalmia Bharath Group ఒక మాట అన్నారు. If you are "J" for Jagan and "J" for Josh to Andhra Pradesh, abundance will meet prosperity అని వారు చెప్పడం సంతోషం కలిగించింది. ఈ ప్రభుత్వం గ్రాఫిక్స్ ప్రభుత్వం కాదు. ప్రజల మేలు కోసం పనిచేసే ప్రభుత్వం మన జగనన్న ప్రభుత్వం అని గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ ద్వారా మనం ప్రూవ్ చేసుకున్నాం.

అధ్యక్షా, దాదాపు 65శాతం మంది young generation ఉన్న భారతదేశం మనది. 65శాతం యువత 30 సంవత్సరాల వయస్సు కల్గినవారే. 30 సంవత్సరాల వయస్సుకంటే తక్కువ ఉన్న యువతను మనం చూస్తున్నాం. 50శాతం జనాభా ఈ రోజున 25సంవత్సరాలకంటే తక్కువ వయసు ఉన్న పరిస్థితిని మనం చూస్తున్నాం. any fortune 500 companies, if wants to do business across the globe కచ్చితంగా ఇండియాకు రావల్సిన ఆవశ్యకత ఉంది. ఇండియాకు వచ్చేముందు వాళ్లంతా ఒక్కటే ఆలోచిస్తున్నారు. What is the right gate way for us to enter into India? The right gateway for us to enter into India అనుకున్నప్పుడు వచ్చే వాళ్లు ఆలోచిస్తున్నది Where do we have a strong leadership, where do we have a trusted leadership across the State అని వాళ్లు చూస్తున్నప్పుడు the right destination for anybody to start their business or grow their business in India is Andhra Pradesh అని గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ ద్వారా మనం ప్రూవ్ చేయడం జరిగిందని మీకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, నిజమైన నాయకుడు స్ఫూర్తి కలిగించి తన వ్యక్తిత్వంతో పారిశ్రామికవేత్తలకు మంచి ప్రయోజనం కల్గించి పెట్టుబడికి ముందుండి నడిపిస్తారు. ఈ విధానంలో తన ప్రజలకు సౌభాగ్యాన్ని అందిస్తారు. "A true leader with his inspiring personality leads the way for investment that is beneficial to the industrialists. In this process, he achieves prosperity for his people" అని కూడా మీకు తెలియజేస్తున్నాను. దీనికి సరైన నిర్వచనం గౌరవ ముఖ్యమంత్రి

జగన్మోహన్ రెడ్డి గారే. Dream is not only to re-establish Andhra Pradesh as an industrial hub of India, but the globe అని ఇన్వెస్టర్స్ సమ్మిట్ ద్వారా మనం ప్రూవ్ చేయడం జరిగిందని ఈ రోజు మీకు తెలియజేసుకుంటున్నాను. అలుపెరుగని భగీరథ ప్రయత్నమే కచ్చితంగా. సామాన్యరీతిలో చెప్పాలంటే a super hit summitను ఈ రోజు మనం గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ ద్వారా చేయడం జరిగింది. Main things, the credibility of the Government, faith in the State leadership ఆ సమ్మిట్ ద్వారా ప్రూవ్ అయిందని ఈ రోజు మీకు తెలియజేస్తున్నాను. సమ్మిట్‌కు హాజరైన అనేకమంది పారిశ్రామికవేత్తలు, ప్రపంచంలోనే ప్రఖ్యాతి చెందిన పెద్దలు ఏ విధంగా మాట్లాడినారనేది కూడా ఈ రోజు రాష్ట్ర ప్రజానీకానికి అసెంబ్లీ వేదికగా మనం చెప్పాల్సిన ఆవశ్యకత ఉంది.

Sri G.M.Rao, Chairman of GMR Group has said, this is the best time to invest and we got a real transformation leader in Andhra Pradesh అని గౌరవ ముఖ్యమంత్రి గారిని ఆయన కొనియాడారు. Entrepreneur ఎవరైనా ఆలోచించేది ఒకటే. ఒక ఇంట్రపెన్యూర్‌గా అనేక సమ్మిట్‌లకు హాజరైనాను. గత 20సంవత్సరాలుగా దాదాపు వందలాది సమ్మిట్‌లకు నేను హాజరైనాను. ఎక్కడైతే నిజంగా రాష్ట్రంలోకి మీరు వచ్చి SWOT (Strengths, Weaknesses, Opportunities, and Threats) analysis అంటుంటాం. What is our strength and what is the opportunity here అని ఎక్స్‌లెంట్‌గా డిస్‌ప్లే చేసి, ఎక్స్‌లెంట్‌గా ప్రజెంట్ చేసిన సమ్మిట్ మనం నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ అని కూడా ఈ రోజు మీకు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా మనం చూస్తే ఆ రోజు Mr. Santhanam, the Chief Executive Officer of Saint – Gobain Asia – Pacific & India. ఆయన చెప్పిన మాటలు ఎంతో సంతోషానిచ్చాయి. He said that credibility is very important in the business sector. A.P. walks the top and it talks the walk. You know exactly once get in when we enter into Andhra Pradesh under the leadership of Sri Y.S. Jagan Mohan Reddy garu అని వారు ఉదహరించడం చాలా సంతోషమనిపించింది.

అదే విధంగా Mr. Karan Adani said, we are honoured to be participating in such a wonderful event organized and delivered by Sri Y.S. Jagan Mohan Reddy garu అని అదానీ గ్రూప్ నుంచి వారు కూడా మాట్లాడారు.

ఆ విధంగా సమ్మిట్‌కు వచ్చిన ప్రతి ఒక్క పారిశ్రామికవేత్త కూడా అదే అభిప్రాయంతో ఉన్నారు. గతంలో మేము చాలా సమ్మిట్స్‌కు హాజరైనాం. భారతదేశంలోని అనేక రాష్ట్రాల్లో సమ్మిట్స్ జరిగాయి. South Indiaలో జరిగిన ఏ సమ్మిట్‌కు కూడా అంబానీ గారే స్వయాన రావడమనేది జరగలేదు. It only happened because of the strong and determined leadership of our Y.S. Jagan

Mohan Reddy garu అని సమ్మిట్‌కు హాజరైన వారందరి అభిప్రాయంగా చెప్పకతప్పదు. వైజాగ్ సమ్మిట్‌కు పారిశ్రామిక దిగ్గజం అంబానీ గారిని స్వయంగా తీసుకొచ్చి వారితోనే ముచ్చటించిన విధానం ఆనందదాయకం అని చెప్పాల్సిన అవసరం ఉంది. అంబానీ గారు కూడా ఒక మాట అన్నారు. Andhra will emerge as the leading player in Indian growth history అని అంబానీ గారే స్వయాన సమ్మిట్‌లో చెప్పడం చాలా సంతోషం కల్గిస్తుంది. ఆయనే మరో మాట చెప్పారు. Under Jagan leadership, Andhra Pradesh has grown phenomenally in Ease of Doing Business. I want to congratulate you Andhra Pradesh will emerge as leading player in Indian growth history అని సాక్షాత్తు అంబానీ గారే చెప్పారు. ఇటువంటి స్టేట్‌మెంట్ అంబాని గారు ఇవ్వగానే కచ్చితంగా ప్రతిపక్ష పార్టీ నాయకులకు గ్యాస్ లెవెల్స్ పెరిగిపోయుంటాయి. ముఖ్యంగా తండ్రి, కొడుకులకు కచ్చితంగా డైజెస్టివ్ సిరప్‌లు తాగాల్సిన పరిస్థితి వచ్చి ఉంటుందని కూడా భావిస్తున్నాం.

నిజంగా ప్రభుత్వాన్ని appreciate చేస్తున్నాను. సమ్మిట్ గురించి గౌరవ మంత్రివర్యులు చాలా చక్కగా సభకు వివరించారు. Two days summitలో దాదాపు రూ.13,41,000కోట్ల ఇన్వెస్ట్‌మెంట్స్‌తో పాటు employment perspectiveలో 6.90లక్షల employment opportunities, MoUs around 378 in 20 different sectorsలో చేసుకోవడం ఆషామాషీ కాదనే విషయాన్ని మీద్వారా సభకు తెలియజేస్తున్నాను. 14 యూనిట్లను ముఖ్యమంత్రి గారు ప్రారంభించారు. They started commercial production, Kimberly-Clark; Blue Star; Amber; Havells; Excellent Pharma; NGC Transmission; Chart Industries; Laurus Labs; Amar Life; Wipro Alliance; Win Win Speciality; AOO Agro Foods ఈ విధంగా చెప్పుకుంటూపోతే చాలా సంస్థలు డైరెక్ట్‌గా ఇన్వెస్టర్స్ సమ్మిట్ నుంచే On a click of a button, 14 కంపెనీలను ప్రారంభోత్సవం చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికే దక్కుతుందనే విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అసలు ఇదంతా ఎలా సాధ్యపడిందనే ఆలోచన సమ్మిట్‌కు హాజరైన వారందరికీ కలిగింది. సమ్మిట్ సక్సెస్ అయిందనే భావన ప్రతి ఒక్కరిలో ఉంది. ముఖ్యమంత్రి గారు మాట ఇస్తే కచ్చితంగా చేస్తాడనే నమ్మకం అందరికీ ఉంది. మాట ఇస్తే చేస్తాడనే నమ్మకం రాష్ట్ర ప్రజలకే కాదు యావత్తు పారిశ్రామికరంగానికి కూడా ఉంది. ముఖ్యమంత్రి గారు మాట ఇచ్చారంటే తప్పకుండా చేస్తారు కాబట్టి Andhra Pradesh is the place where we have to be and where we can establish our industries అని పారిశ్రామికవేత్తలకు కాన్ఫిడెన్స్ ఇచ్చిన రాష్ట్రం ఆంధ్ర రాష్ట్రం, మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారనే విషయాన్ని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, "శ్రమ నీ ఆయుధమైతే లక్ష్యం నుండి నీ గురి మరల్చకపోతే అదృష్టం నీ బానిస అవుతుంది" అనే విధంగా ముఖ్యమంత్రి గారు తన విజన్‌తో, పాలనాదక్షతతో ఈ మాటలను నిజం చేసి చూపించారని కూడా ఈ సందర్భంగా మీకు తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, అలాగే absoluteగా "well begun is half done" అరిస్టాటిల్ అన్నట్టుగా excellent beginning మనం చేశాం. తప్పకుండా దాన్ని క్లోజ్ చేయాలి అని భావనతో ఒక మానిటరింగ్ కమిటీని ఏర్పాటుచేసి, చీఫ్ సెక్రటరీ గారిని చైర్మన్‌గా నియమించడంతోపాటు ప్రతి పదిహేను రోజులకొకసారి సమీక్షించండి all the MoUs that we have signed, have to shape into reality, well begun is half done అని ముఖ్యంగా ముఖ్యమంత్రి గారు చెప్పడం చాలా సంతోషం కలిగిస్తుంది.

మ.3.00

అధ్యక్షా, ప్రతిపక్షాలు, ఎల్లో మీడియా చేస్తోన్న విమర్శలను తిప్పి కొట్టవలసిన ఆవశ్యకత, బాధ్యత మనందరిపై ఉంది. ప్రపంచంలోనే ప్రఖ్యాతి గాంచిన ఇన్వెస్టర్లు, పారిశ్రామికవేత్తలు మన రాష్ట్రానికి వస్తే దానిపై కూడా వారు విమర్శలు చేస్తూ ఉన్నారు. ఈ ఇన్వెస్టర్ల సమ్మిట్‌ను చూసి లోకేష్ బాబుకు మైండ్ బ్లాక్ అయినట్లుగా ఉంది. ఆయన ఏమి మాట్లాడుతున్నాడో ఆయనకే తెలియడం లేదు. విశాఖపట్నంలో జరిగిన ఇన్వెస్టర్ల సమ్మిట్‌కు అంబానీ, అదానీ, జిందాల్ వంటి ప్రముఖ పారిశ్రామికవేత్తలు రాలేదు, ఆ వచ్చిన వారు డూప్‌లని చెప్పే పరిస్థితికి నేడు ప్రతిపక్షాలు దిగజారాయి. పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్లుగా ఈయన పాదయాత్ర చేసి లీడర్ అయిపోవచ్చని భావిస్తున్నాడు. ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందడుగులు వేస్తోంది. ఈ సమ్మిట్ ద్వారా మన ప్రభుత్వం దిశా, నిర్దేశం మార్చడం జరిగింది.

అధ్యక్షా, రెండు విషయాలు సభ దృష్టికి నేను తీసుకురావాలి. There were two scams from the last Government that need to be stated here. ఎందుకంటే, ఈ ప్రభుత్వం ఎంత చిత్తశుద్ధితో పనిచేస్తోందో, గత ప్రభుత్వంలో ఎటువంటి పరిస్థితులు ఉన్నాయో మీకు తెలియజేయవలసిన బాధ్యత మాపై ఉంది. గతంలో శాఖ బాబుది అయితే చిన్న బాబు గారు సంతకం చేయడం జరిగింది. APSFL సంస్థలో రూ.2వేల కోట్ల ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్టును పరిశీలిస్తే, పెట్టుబడులు, మౌలిక వసతుల శాఖ ఆ 5 సంవత్సరాలు చంద్రబాబు నాయుడు గారి వద్ద ఉంటే, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైబర్ నెట్‌వర్క్ లిమిటెడ్ సంస్థకు సంబంధించిన తండ్రి శాఖ ఫైలుపై కొడుకు సంతకం చేశాడు. రూరల్ ప్రాంతంలో ఉన్న ప్రతి పేద కుటుంబానికి సెట్‌టాప్ బాక్సులు పంపిణీ చేసే కార్యక్రమం

APSFL సంస్థ గతంలో చేపట్టింది. వారికి కావలసిన సంస్థకు ఆ కార్యక్రమాన్ని కట్టబెట్టి అటువంటి కార్యక్రమంలో కూడా ఆ ప్రభుత్వంలో దోపిడీ చేసిన పరిస్థితిని మనం చూస్తున్నాము.

(గౌరవ సభాపతి అధ్యక్షస్థానం వహించారు.)

అధ్యక్షా, సీమెన్స్ స్కామ్. ఏ విధంగా సీమెన్స్ స్కామ్ చేయడం జరిగిందో మనమంతా వింటున్నాము. నీతి లేని నాయకులు ఎన్ని రకాలుగా ప్రజలను మోసం చేయగలుగుతారనే దానికి గత ప్రభుత్వమే ఒక పెద్ద ఉదాహరణగా చెప్పవచ్చని నేను తెలియజేస్తున్నాను. సీమెన్స్ అనే జర్మన్ కంపెనీలో ఏ విధమైన పరిస్థితులు వచ్చాయో చెబుతున్నాను. మన రాష్ట్ర ప్రజలకు తేలికగా సీమెన్స్ కుంభకోణం గురించి తెలియడం కోసం ఒక ఉదాహరణ రూపంలో చెబుతాను. ఒక పెద్దాయనకు ఒక ఫోన్ కాల్ వస్తుంది. మేము మెర్సిడెస్ బెంజ్ కార్ల కంపెనీ నుంచి మాట్లాడుతున్నాము, మీరు లాటరీలో ఒక కారు గెల్చుకున్నారు, దాని ఖరీదు రూ.5కోట్లని ఆ పెద్దాయనకు ఫోన్ వస్తుంది. ఆ కారు మీకు కావాలంటే దానిలో 10శాతం రిజిస్ట్రేషన్ ఫీజు కట్టాలని ఆ పెద్దాయనకు చెబుతారు. ఆశపడిన ఆ పెద్దాయన రూ.50లక్షలు సదరు ఫోన్ చేసిన వ్యక్తి చెప్పిన బ్యాంకు ఖాతాకు బదిలీ చేస్తారు. ఆ తర్వాత కథ ఏమిటో మనకు తెలిసిందే. ఆ పెద్దాయన మెర్సిడెస్ కంపెనీకి వెళితే సదరు కంపెనీ మాకు ఈ విషయంలో ఎటువంటి సంబంధం లేదని ఖరాఖండిగా చెప్పేస్తుంది. ఆ పెద్దాయన కట్టిన రూ.50లక్షలు పోయినట్లే. ఇక్కడ ఒక గమ్మత్తైన విషయం చెప్పవలసి ఉంది. ఆ పెద్దాయనకు కార్ల పిచ్చి ఉందని తెలుసుకుని ఆయన కొడుకే తన స్నేహితుని ద్వారా ఫోన్ చేయించి రూ.50లక్షలు కొట్టేసి అతని స్నేహితుని ఖాతాలో పడినాక బినామీల ద్వారా నగదు తీసుకున్న పరిస్థితి జరిగింది. దాదాపు ఈ రకంగానే సీమెన్స్ కుంభకోణంలో కూడా జరిగింది. ఇక్కడ పెద్దాయన మాజీ ముఖ్యమంత్రి గారైతే ఆ కంపెనీ సీమెన్స్. యువతకు నైపుణ్యాభివృద్ధి కోసం శిక్షణ ఇస్తామని దాదాపు రూ.3,300కోట్లతో ఒప్పందం కుదుర్చుకుని కేవలం రూ.371కోట్లు మాత్రమే ఖర్చుచేసి ఆ రూ.371కోట్లు రాష్ట్ర ప్రభుత్వం నుంచి బదిలీ చేసుకుని అనేక బినామీ కంపెనీల ద్వారా సింగపూర్‌కు బదిలీ చేసి అటునుంచి మళ్లీ తమ ఖాతాల్లోకి బదిలీ చేసుకున్న విధానం మనం చూస్తున్నాము. ఇటువంటి స్కామ్‌లు గతంలో జరిగాయి. దీనిపై తప్పకుండా ఇ.డి., సి.బి.ఐ. విచారణ జరుగుతుంది. వాళ్లు పాదయాత్ర చేయడం కాదు. విచారణలో తేలిన తర్వాత తప్పకుండా జైలుకు వెళ్లడానికి దోషులు సిద్ధంగా ఉండాలి.

అధ్యక్షా, మన రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీలో, టూరిజం సెక్టార్‌లో మంచి అవకాశాలు రాబోతున్నాయి. పర్యాటక శాఖ మంత్రి గారు ఇంతకుముందు మాట్లాడిన తర్వాత మన రాష్ట్రంలో యువతకు భవిష్యత్తులో అనేక అద్భుతమైన గొప్ప అవకాశాలు రాబోతున్నాయని అనిపిస్తోంది. చక్కటి గోల్ఫ్

కోర్సులు, సఫారీ పార్కు, లండన్ ఐలాండ్ వంటివి విశాఖపట్నంలో రాబోతున్నాయి. గ్లోబల్ సమ్మిట్ ద్వారా మన ఆంధ్రప్రదేశ్‌కు టూరిజం రంగంలో అనేక పెట్టుబడులు రావడం చాలా సంతోషంగా అనిపిస్తుంది. గ్రీన్ ఎనర్జీలో ప్రపంచం మొత్తం మన వైపు చూసే విధంగా మన రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయి. అన్ని విధాలా పెట్టుబడులు మన రాష్ట్రానికి తీసుకొస్తున్నందుకు, గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌ను అద్భుతంగా నిర్వహించినందుకు ప్రత్యేకించి గౌరవ ముఖ్యమంత్రి గారికి, మంత్రులందరికీ, శాఖాధికారులందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ అబ్దుల్ హాఫీజ్ ఖాన్ (SRI ABDUL HAFEEZ KHAN) (కర్నూలు): అధ్యక్షా, గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌పై మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు నా ధన్యవాదాలు. The world is a canvas and India is shining in that canvas for each and every investor. But where we or Andhra Pradesh stands is what matters. గత 5 సంవత్సరాల్లో కనీసం ఈ రాష్ట్రం కోసం ఏదో సాధించాలనే ఆలోచన కూడా వారికి రాలేదు. మన ప్రభుత్వం ఈ గ్లోబల్ ఇన్వెస్టర్ల సమ్మిట్ ద్వారా అది సాధించగలిగింది. ఒక పెట్టుబడిదారుడు వందల కోట్ల నుంచి వేల కోట్ల వరకూ పెట్టుబడి పెట్టాలంటే చిత్తశుద్ధితో, నిజాయితీతో, క్రెడిబిలిటీతో, సిన్సియారిటీతో అక్కడున్న ప్రభుత్వం వారికి సహకరిస్తే తప్ప ఆ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే పరిస్థితి ఉండదు. గతంలో ఎన్నో రాష్ట్రాల్లో ఇటువంటి ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌లు జరిగినా ఏ రాష్ట్రం కూడా ఇన్ని లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించలేదు. మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి మంచి నాయకత్వ లక్షణాలు, నిజాయితీ, కమిట్‌మెంట్ ఉన్నాయి కాబట్టి మన రాష్ట్రంలో లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టడం కోసం అనేక మంది ప్రముఖ పారిశ్రామికవేత్తలు ముందుకొచ్చారు. ఈ గ్లోబల్ సమ్మిట్ ద్వారా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఒక బ్రాండ్ మాదిరిగా బిల్డ్ చేసుకోగలిగామని మీకు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా ఇండస్ట్రీ లీడర్లను, డిప్లమాట్లను, గవర్నమెంట్ రిప్రజెంటేటివ్‌లను, బిజినెస్ లీడర్లను, లార్జ్ అండ్ స్మాల్ స్కేల్ ఇన్వెస్టర్లను ప్రతి ఒక్కరినీ ఒకే ప్లాట్‌ఫామ్‌లోకి తీసుకొచ్చి ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భారతదేశంలో నంబర్ వన్ స్థానంలో మనం ఎందుకు ఉన్నామనే విషయాన్ని ఈ సమ్మిట్ ద్వారా మనం చూపించగలిగామని మీద్వారా సభకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, మన రాష్ట్రంలో ఉన్న పారిశ్రామికవేత్తలే మన బలం, మన అంబాసిడర్లు. న్యూఢిల్లీలో ఇటీవల గౌరవ ముఖ్యమంత్రి గారి అధ్వర్యంలో కర్టన్ రైజర్ అండ్ డిప్లమాట్ అలయన్స్ మీట్ జరిగింది. ఐటి, ఆటోమొబైల్, రెనెవబుల్ ఎనర్జీ, ఇండస్ట్రియల్ అండ్ లాజిస్టిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, స్టార్టప్ ఇన్నోవేషన్, హెల్త్‌కేర్ అండ్ ఎలక్ట్రానిక్స్, అగ్రికల్చర్ అండ్ ఫుడ్ ప్రాసెసింగ్, ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్, పెట్రో

అండ్ పెట్రో కెమికల్స్, హయ్యర్ ఎడ్యుకేషన్, టెక్స్‌టైల్ అండ్ అప్పారెల్, స్కిల్ డెవలప్‌మెంట్, టూరిజం సెక్టార్లలో ఏ సెక్టార్‌లో పెట్టుబడులు పెడితే మన రాష్ట్రంలో విన్-విన్ సిట్యుయేషన్ ఉంటుంది, మేము ముందుండి నడిపిస్తామని, పెట్టుబడిదారులతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూడా అభివృద్ధి చెందుతుందని మనం చెప్పడం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో ఇండస్ట్రియల్ రెవల్యూషన్ ఎవరూ చేయని విధంగా చేయడం కోసం పునాది వేసిన ఒక మంచి కార్యక్రమం గ్లోబల్ ఇన్వెస్టర్ల సమ్మిట్ గౌరవ ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో జరిగిందని తెలియజేస్తున్నాను.

మ.3.10

Not only national business leaders, but also International business leaders and diplomats have shown interest and expressed their commitment to invest in Andhra Pradesh State. ఎక్కువ సమయం తీసుకోకుండా ముగిస్తాను అధ్యక్షా. గౌరవ ఆర్థిక, పర్యాటక, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు అందరూ వారి వారి శాఖలకు సంబంధించి ఉన్న వనరులు, అవకాశాలను సవివరంగా గౌరవ ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో పెట్టుబడిదారుల ముందుకు తీసుకొచ్చారు, అందుకు సంతోషంగా ఉంది. గతంలో ఎప్పుడూ సిన్సియర్‌గా ఇటువంటి సమ్మిట్స్ జరగలేదు. ఇంతకు మునుపు తరహాలో ఎవరో కోటు వేసుకుని వచ్చి ఎంఓయూ చేసుకుని వెళ్లే పరిస్థితి కాదు. The top class national business leaders and the top class international business leaders, even the co-founder of Tesla కూడా మన విశాఖలోజరిగిన గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌కు వచ్చారంటే అది గౌరవ ముఖ్యమంత్రి గారి చిత్తశుద్ధి వల్లనే అని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను.

Andhra Pradesh is going to become the fastest growing state under the able and visionary leadership of our Hon'ble Chief Minister Sri Y.S.Jaganmohan Reddy Sir. Andhra Pradesh is growing in a positive direction. ఒక పారిశ్రామికవేత్త ఏమన్నాడంటే.. పరిశ్రమలు స్థాపిస్తాము అనుమతులు ఇవ్వండంటూ మేము ప్రభుత్వం చుట్టూ తిరగాల్సి ఉంది, కానీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాత్రం మా చుట్టూ తిరిగి మాకు hand holding చేసి, logistical support, confidence ఇచ్చి సహకరించి ముందుకు నడిపిస్తోందని చెప్పారు. That is the change in the mindset of the industrialists. పారిశ్రామికవేత్తల మైండ్ సెట్‌లో మార్పు వచ్చిందంటే అది కేవలం జగన్మోహన్‌రెడ్డి గారి వల్లనే వచ్చిందని మీకు తెలియజేస్తున్నాను.

గౌరవ సహచర సభ్యులు ఇంతకు మునుపే చెప్పినట్లు, Dalmia Industries MD, Mr. Puneet Dalmia has said, 'J' for Jagan 'J' for Josh. But we said in 2011, 'J' for Jagan, Jagan is not a name, Jagan is a brand అని చెప్పి నమ్మిన వాళ్లం మేమందరం. Sir, under his

able leadership, visionary leadership, forward thinking leadership, goal oriented focus leadership, we consider ourselves very lucky to work under his leadership. ఇంతకు మునుపు ఎప్పుడూ జరగని విధంగా పారిశ్రామికవేత్తలతో కుదుర్చుకుంటున్న ప్రతి అవగాహనా ఒప్పందంలోనూ ప్రత్యేకంగా ఒక ప్రభుత్వ ముఖ్యకార్యదర్శిని నియమించి ప్రతి ఒప్పందం కూడా ఎస్టాబ్లిష్ అయ్యే విధంగా చూడాలి, follow-up చేసుకోవాల్సిందిగా చెప్పారు. అంటే clear cut industrial Policy, Clear cut approach, vision ఉండటం వలన సాధ్యపడుతుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువతకు మేలు చేయాలని, భావితరాల యువతకు మంచి భవిష్యత్ ఒక అసెట్ ఇవ్వాలని గౌరవ ముఖ్యమంత్రి గారు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారు. Not only for the State of Andhra Pradesh, but for the country ఒక అసెట్‌ను సృష్టించే విధంగా Industrial policy తీసుకొచ్చారు.

Renewable Energy విషయంపై ప్రపంచ వ్యాప్తంగా అందరూ మాట్లాడుకుంటుంటారు. కానీ ముందడుగులు వేస్తున్నది మాత్రం మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాత్రమే అని ఈ సందర్భంగా చెప్పదలచుకున్నాను. Outlook India Paperలో వచ్చిన మాట ఏమంటే Under the stewardship of Chief Minister Jaganmohan Reddy, the state, which is criticized for not attracting enough industries, broke its own mould and ended up attracting 354 investment proposals to the tune of Rs.13 lakh crore, leading to the job creation for over 6 lakh people. The national media was so focussed to write as to what is happening in the State of Andhra Pradesh. Whereas our opposition parties కొవిడ్ సమయంలో first three years we were struggling with covid. అటువంటి సమయంలో కూడా MSMEలకు restart package ఇచ్చి ఏ ఒక్క పారిశ్రామికవేత్తకు ఇబ్బంది లేకుండా పారిశ్రామిక విధానాన్ని స్పష్టంగా తయారు చేసుకుని ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. రాష్ట్రానికి ఇటువంటి పరిస్థితుల్లో పెట్టుబడులు రావడం లేదు, రాష్ట్రానికి వచ్చిన పారిశ్రామికవేత్తలను ఆకర్షించలేక పోతున్నాము, వచ్చిన కంపెనీస్ వెనుకకు వెళ్లిపోతున్నాయంటూ ప్రతిపక్ష పార్టీ చెడు ప్రచారం చేస్తోంది. But today the same Outlook India పత్రిక ఏమి చెబుతుందంటే they have shattered all the records, they have changed the way they were doing it చెప్పింది.

వారికి తెలియనిది ఏమంటే we were waiting for the right and appropriate time, we were taking time to make it very clear to the whole country and to the whole world. Our Hon'ble Chief Minister Sri Y.S.Jaganmohan Reddy sir has arrived and he is very open for the industrial development, infrastructure development and investment in the state of Andhra Pradesh. We took our time, because we don't want to do anything for photo opportunity sir. We want to do things, where the history will remember that one Chief Minister Sri Y.S.Jaganmohan Reddy sir came and he has

done what know other Chief Ministers could do అని చెప్పడానికి మాత్రమే నేను సమయం తీసుకున్నాను. అధ్యక్షా, ఎప్పుడు వచ్చామని కాదు, ఎలా కొట్టామన్న విషయాన్నే ప్రతిపక్షం అర్థం చేసుకోవాలని తమ ద్వారా కోరుతున్నాను. గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా రాష్ట్రానికి రూ.13లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకురాలేక పోయారు, ఆ ఘనత గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్.జగన్మోహన్‌రెడ్డి గారికే దక్కింది. అయినప్పటికీ మన గౌరవ ముఖ్యమంత్రి గారు మాత్రం రాష్ట్రానికి అన్ని పెట్టుబడులతో కంపెనీలు ముందుకు వచ్చినప్పటికీ అంతే simplicityతో, అంతే grounded natureతో ఇంకా నేను సాధించాల్సినవి ఉన్నాయనే ఆలోచనతోనే ఆయన ఉంటారు.

అధ్యక్షా, తమ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి ఒకమాట చెప్పదలచుకున్నాను. మన సమీపంలో అంత శత్రువు, అంత దుర్మార్గులు ఉన్నప్పుడు.. ప్రభుత్వం ఇంత గొప్ప కార్యక్రమాలను చేస్తున్నప్పుడు ఆ కార్యక్రమాలు ప్రజలకు తెలియాల్సి ఉంది. ఆ కార్యక్రమాలన్నింటినీ ప్రజలకు వివరించే విధంగా వేదికలను సృష్టించాలని చెబుతున్నాను. ఆ వేదికల నుండి ముఖ్యమంత్రిగా తాను చేస్తున్న గొప్ప పనులను, ముఖ్యమంత్రి గారి క్యారెక్టర్ గురించి ప్రజలకు వేదికలద్వారా తెలియజేయాలి. ముఖ్యమంత్రి గారి Character assassination చేసే వారిని తిప్పికొట్టే విధంగా వేదికల ద్వారా ప్రజానీకానికి తెలియజెప్పాలనీ మీ ద్వారా తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): రేపు కూడా ఈ చర్చ కొనసాగుతుందని తెలియజేస్తున్నాను. Now, the House is adjourned to meet again at 9.00 a.m. on Sunday.

(The House then adjourned at 03.17 p.m. to meet again at 9.00 a.m. on Sunday, the 19th March, 2023)

"Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the AP Legislative Assembly Press, Velagapudi, Amaravati."